Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసన సంపుటి

(1. 2 భాగాలు)

బి. ఎన్. శాస్త్రి, ఎం. ఏ.

DONATION

ప్రచురణ :
మూసీ పబ్లికేషన్స్,
(మూసీ - చారిత్రక, సాంస్కృతిక మాసపత్రిక)
3-4-245/1, లింగంపల్లి, హైదరాబాదు - 500027.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8679

DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసన సంపుటి

1, 2 భాగములు

"Forwarded free of cost, and with the compliments of the department of Education, Government of India, New Delhi."

బి. యన్. శాస్త్రి. ఎం.ఏ

8679

సరస్వతి నిలయం
3-4-245/1
లింగంపల్లి, హైదరాబాదు 5000 27.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ 1974.
ద్వితీయ ముద్రణము
తృతీయ ముద్రణము 1989.

సర్వస్వామ్య సంకలితము

వెల రూ. 150-00

ముద్రణము
వేణుగోపాల్ ప్రింటింగ్ ప్రెస్
కాచిగూడ, హైద్రాబాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

राष्ट्रपति भवन, नई दिल्ली-4.
RASHTRAPATI BHAVAN,
NEW DELHI-4.

October 26, 1973.

Dear Shri Sastry,

Thank you for your letter and a copy of your book "Sasana Samputi", which I have gone through with interest. The book is instructive and useful. The inscriptions not only throw light on the rise and fall of the early dynasties that ruled over Andhra but also help in the study of the growth and development of Telugu script, language and literature. The book should, therefore, prove to be beneficial both to the historians and the philologists.

I wish your endeavours all success.

Yours sincerely,

V.V. Giri

Shri B.N. Sastry,
3-5-1027,
Narayanguda,
Hyderabad-500029,
ANDHRA PRADESH.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిప్రాయము

దేశ చరిత్ర నిర్మాణమునకుగల ముఖ్యాధారములలో తామ్రశిలాశాసనాలు ప్రథమగణ్యమైనవి. ఇవి అటనట పండిత గృహములలోను, శిథిల దేవాలయ ప్రాంగణములలోను ఉండి తెలుగువారి నిరాదరణవలన కాల గర్భమున కలియుచున్నవి. కేంద్ర ప్రభుత్వ పురాతత్వ శాఖవారు భారతదేశమునందలి, అన్ని ప్రాంతములలో నిపుణులైన శాసన పరిశోధకులను నియమించి, అనేక శాసనములను సేకరించి ప్రకటించుచున్నారు. వారిచే సేకరింపబడి ఇంకను ప్రకటనకు నోచుకోని శాసనాలు వేల సంఖ్యలో కలవు. కేంద్ర ప్రభుత్వముతో బాటు మైసూరు, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ప్రభుత్వ ఆర్షశాఖలవారు అప్పుడప్పుడు శాసనాలను ప్రకటించుచున్నారు. మైసూరు ప్రభుత్వమువారు "ఎపిగ్రాఫికా కర్నాటిక" పేరుతో చాలా కృషిచేసినారు. మన ప్రభుత్వమువారు ఆరంభించిన "ఎపిగ్రాఫికా ఆంధ్రికా", ఇంకను పురటిలోనే ఉన్నది. వీరి కృషి తాబేటి నడకతో సాగుచున్నది.

ప్రభుత్వమువారేకాక ఈ రంగములో అభిరుచి అధికారములుగల విద్వాంసులుగూడ వ్యక్తిగతముగ అనేక శాసనాలను పరిష్కరించి విపులవ్యాఖ్యలతో మాస పత్రికలయందు ప్రత్యేక సంచికలయందు ప్రకటించుచున్నారు. కొన్ని ప్రజా సంస్థలుగూడ ఈ కార్యమును చేబట్టి ప్రశంసనీయమైన కృషిచేయుచున్నవి. అట్టి సంస్థలలో రాజమండ్రి యందలి 'ఆంధ్రేతిహాస పరిశోధక మండలి' హైదరాబాద్‌లోని 'లక్ష్మణరాయ పరిశోధక మండలి' పేర్కొనదగినట్టివి. వ్యక్తిగతముగా ఈ రంగమున విశేష కృషిచేసి, నెల్లూరి శాసనములు 3 సంపుటాలుగా ప్రకటించిన కీ. శే. బట్టర్ వర్తు - వేణుగోపాలచెట్టిగారలు స్మరణీయులు. ఈ విధముగా ఒక్కొక్క జిల్లా సర్వే చేయించి ప్రతి జిల్లాకు వేరు వేరు శాసన సంపుటాలను ప్రకటించవలసిన అవసరము చాలా గలదు. ఇప్పటికి ఎన్నో తామ్ర శాసనాలు కరిగించబడి నష్టమైనవి. ఎన్నో శిలాశాసనాలు ముక్కలుచేయబడి ఇండ్ల గోడలకు - పాదులకు వినియోగింపబడినవి. ప్రత్యేకము ఇందుకే నియుక్తమైన ఆర్షశాఖ అనవసర విషయాలకు ప్రాధాన్యమిచ్చి అత్యంతావశ్యకమైన శాసన పరిరక్షణ, ప్రకటనలను నిర్లక్ష్యము చేయుచుండుట క్షమార్హము కాదు. వ్యక్తిగతముగా వ్యయప్రయాసలకు లోనై శాసన పాఠములను సేకరించి పరిష్కరించి అమూల్య వ్యాసములతో ప్రకటించుచున్న వారిలో ప్రామాణిక పరిశోధక విద్వాంసులు కీ. శే. మల్లంపల్లి సోమశేఖరశర్మగారు. పరిశోధనా రంగమునకే ఆచార్యపీఠము వంటివారు. వారు పరశ్శత శాసనములను ప్రకటించినారు. అవన్నియు భారతి మొదలైన పత్రికలలో వచ్చినవి. వ్యక్తిగతముగా పరిశోధనాభిరుచితో వ్యయప్రయాసాలు సహించి ఇంతవరకు అముద్రితములు ఆంధ్రదేశ చరిత్రకు చాలా ముఖ్యములు అయిన తామ్రశిలాశాసనాలను సేకరించి చక్కని వ్యాసములతో సొంత వ్యయముతో ఈ సంపుటి రూపమున ప్రకటించుచున్న శ్రీ బి. యన్. శాస్త్రిగారి సాహసోత్సాహములు ప్రశంసనీయములు.

శ్రీ శాస్త్రిగారు తెలంగాణమున ఈ రంగములో కృషిచేయుచున్న కొందరిలో ప్రథమగణ్యులు. వీరికి పరిశోధనలో తగిన అభినివేశము అధికారము గలదు. ఎంతో శ్రమకులోనై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సేకరించి ప్రకటించిన ఈ సంపుటిలో తామ్రశిలాశాసనములు రెండు భాగములుగా చేయబడినవి. మొదటి భాగమున తామ్ర శాసనాలు 2 విష్ణుకుండి వంశీయులవి. 1 మాఠర వంశీయులది. 2. కళింగ గాంగరాజులకు సంబంధించినవి ఉన్నవి. రెండవ భాగమునందు 10. కందూరి చోడులవి 12 కళ్యాణి చాళుక్యుల కాలమునాటివి. కాకతీయుల కాలమునకు చెందినవి10, ఒకటి గోలకొండ నవాబులకాలపు శిలాశాసనములు ప్రకటించబడినవి. ప్రతి శాసనమునకు చక్కని పాఠము, శాసన స్వరూప, లిపి, భాషా విశేష-కాలనిర్ణయ-శాసన విషయాదికములతో గూడిన విపులవ్యాఖ్య ఉండి చారిత్రకులకు, జిజ్ఞాసువులకు మిగుల ఉపయోగకరముగ ఉన్నవి.

తామ్ర శాసనములన్నియు సంస్కృత భాషలోను. శిలాశాసనములు చాలావరకు తెలుగు భాషలోను, కళ్యాణి చాళుక్య శాసనాలు 'హళెగన్నడ' భాషలోను యున్నవి. భాషా దృష్టితో కందూరు చోడుల శాసనాలు కాకతీయ శాసనాలు చాల ముఖ్యములై ఆనాటి తెలుగు భాష వ్యావహారిక రూపమును విదితము చేయుచున్నవి. చారిత్రిక దృష్టితో నివి చాలా విలువైనవి. ఇంతవరకు లోకమునకు తెలిసిన విష్ణుకుండిన రాజవంశము అమరావతి. విజయవాడ దెందులూరు, వేంగీ పురములు రాజధానులుగా ఆంధ్రదేశము నేలినట్లున్నది. వారి మూలస్థానమేదో తెలియుట లేదు. ఈ సంపుటిలోని ఇంద్రపాలనగర తామ్ర శాసనములవలన విష్ణుకుండినులు మహబూబ్‌నగర మండలములోని శ్రీ పర్వత ప్రాంతీయులనియు, ఇక్ష్వాకులకు సామంతులుగ నుండి నల్లగొండ జిల్లాలోని ఇంద్రపాల నగరమును రాజధానిగా రాజ్యముచేసినారనియు, అటునుండి క్రమముగా ఆంధ్రదేశమంతయు నాక్రమించి 'దక్షిణాపథ పతు' లైరనియు, తెలియుచున్నది. తెలంగాణముతో విష్ణుకుండినులకుగల ఘనిష్ట సంబంధము బయటపడినది. ఈ వంశములోని రాజులందరిని గూర్చి వారి కాలమును గూర్చి చేయబడిన చర్చలవలన అనేక నూతనాంశములు వెల్లడియైనవి. అట్లే కళింగదేశము నేలిక మాఠరులు, గాంగరాజుల వంశక్రమములు, వారి వివరాలు పూర్వాంధ్ర చరిత్రకు చాలా ముఖ్యమైనవి. కందూరి చోడుల శాసనాలలో ఆ వంశీయులు మొదట ఏ ప్రాంత ముల నేలిరో? తరువాత ఎవరికి సామంతులై ఏయే ప్రాంతములను పాలించిరో? మొదలైన విశేష విషయములు వివరింపబడినవి. ఇందు ప్రకటితములైన కల్యాణీ చాళుక్య శాసనాలు ఆ వంశములో కడపటి రాజుల కాలమునాటివి. అప్పటి ఆంధ్రదేశ పరిస్థితులు కాకతీయుల రాజ్యారంభ విశేషాలు కలవు. ఈ విధముగా అనేక నూతనాంశములను వెల్లడించి పశ్చిమాంధ్ర చరిత్రకు అపూర్వ ప్రకాశమును గూర్చుచున్న అముద్రిత శాసనాలను సేకరించి విలువైన వ్యాసములతో ప్రకటించిన శ్రీ బి. యన్. శాస్త్రిగారి నభినందించుచున్నాను. వీరికి ఆంధ్రలోకము చాల ఋణపడియున్నది.

విశ్వ విద్యాలయములలో - సాహిత్యముల నభిమాన విషయములుగ గ్రహించి విద్య నభ్యసించుచున్న విద్యార్థులకు, జిజ్ఞాసువులకు ఈ సంపుటి అత్యంతోపయుక్తమైనదనుట అతిశయోక్తి కాదు. శ్రీ శాస్త్రిగారివంటి ఔత్సాహికులకు ప్రభుత్వము సహాయముచేసినచో ఈ రంగమున చాల కృషి జరుగ గలదు. వీరు ఇట్లే జిల్లా శాసన సంపుటాలను ప్రకటించుటకు ఉత్సాహము, సహాయమును భగవాను డనుగ్రహించుగాత మని ప్రార్థించుచున్నాను.

అలంపూరు
ప్రమాదీచ-ఆశ్వీజము

గడియారం రామకృష్ణశర్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనవి మాటలు

"ఏ దేశ చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం" అని శ్రీ. శ్రీశ్రీ అన్నారుగాని, కొన్ని దేశాల చరిత్ర చదివినప్పుడు ఆ చరిత్ర మంచి పనులలో మరొక దేశానికి తార్కాణ అయినట్లు తెలిసినప్పుడు, నాబోటి జిజ్ఞాసువుకు చరిత్ర గర్వకారణంగానే కనిపిస్తుంది. ముఖ్యంగా సత్యగవేషణే నిత్యకృత్యమై ఎవరి సహాయ్య సహకారాలు లేక ఏకాంగి వీరులై పరిశోధన రంగంలో ముందుకు ఉరుకుతున్న యువ మిత్రులు శ్రీ బి.ఎన్. శాస్త్రి వంటి వారిని చూచినప్పుడు వారి పరిశ్రమ ఇయత్త తెలిసినప్పుడు నాకు గర్వం అఖర్వ మవుతుంది; కాలం వింతగా మారినా, ప్రలోభాలు మేఘ డంబారాలై ఎంతగానో ముసురుకొన్నా, సద్యఃఫలాల విద్యుదాఘాతాలు, కన్నుల మిరుమిట్లు గొల్పినా, సుదూర ఫలమూ, స్వల్ప ప్రయోజనమూ అయిన పరిశోధనవృత్తి శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారి వంటి వారి కాలధర్మంతో సమసిపోలేదనే విశ్వాసమూ నా మనసులో ముప్పేట అవుతుంది.

మిత్రులు శ్రీ బి.ఎస్. శాస్త్రి. భిన్నూరి నరసింహశాస్త్రి కేవలం 'తాళీ దళ ప్రకర కాంతార సంచారి, శాసన శిలాపత్ర, వాసనా హసితాంతః శరణుడు కాడు 'పాపాయి పతకం' వంటి బాలగేయాల సంపుటి మొదలు రాధ, జీవనపథం, తీరిన కోరిక. పరివర్తన. జీవితం-గమనం వంటి నవలలు. తపోభంగం వంటి గేయ కావ్యాలు, నీరాజనం వంటి గేయ నాటికలు, సహకారం గ్రామ జీవనం వంటి నాటికల . వాకాటక మహాదేవి వంటి చారిత్రక నవలలు, కాశీ ఖండము దాని ప్రాశస్త్యము, ఆంధ్రుల సాంఘిక చరిత్రవంటి విమర్శ పరిశోధన గ్రంథాలు మొదలయిన మరెన్నో కృతులతో ఆంధ్రావళిని అలరించి, రచనా వ్యాసంగంలో మునిగినవాడు. ఇలాంటి రచయితకు శాసన పరిశోధన వంటి శిరోవేదన, శిరావేధన వింతగా తోచవచ్చు కాని, ప్రాత స్మరణీయులు ఆదిరాజు వీరభద్రరావు గారన్నట్లు బ్రతి మారుమూల పల్లె ధర్మాపోలీ అయిన తెలంగాణాలో పుట్టిన శ్రీ శాస్త్రి "కవ్వడి" వలె రచన, పరిశోధన, పరిశోధన వ్యాసంగ వ్యసని కావడం నామటుకు నాకు వింతేమీ కాదు

శ్రీ శాస్త్రి ఇటీవలే స్వర్ణోత్సవాలలో ఓలలాడిన "భారతి" లోను, ఇతరత్రాను ప్రచురించిన తాను సేకరించి, సంస్కరించి, వ్యాఖ్యానించి ప్రచురించిన తామ్ర శిలా శాసనాలను ఈ "శాసన సంపుటి"గా ముద్రించారు. ఈ సంపుటిలో మొదటి భాగంలో తామ్ర శాసనాలు, రెండవ భాగంలో శిలాశాసనాలు ఉన్నాయి. తామ్ర శాసనాలలో రెండు విష్ణుకుండినులవి, ఒకటి మాఠర వంశీయులది, రెండు కళింగ గాంగులకు సంబంధిచినవి ఉన్నాయి. శిలా శాసనాలలో పది కందూరి చోడ రాజులవి, పన్నెండు కల్యాణీ చాళుక్యులకాలంవి, పది కాకతీయుల కాలంవి, ఒకటి గోలకొండ నవాబులది ఉన్నాయి. ఇవన్నీ నూతన విషయాలను ఎన్నింటినో లోకానికి తెలియజేసి. చరిత్రలో విడిపోయిన లంకెలను సమకూర్చి ఇంతవరకు వివాదగ్రస్తమైన విషయాలను పరిష్కరించుకోవడానికి తోడ్పడుతున్నాయి.

శ్రీ శాస్త్రి ఆయా శాసనాల చర్చకు మొదట ఆయా వంశీయుల చరిత్ర క్లుప్తంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పి, కాలాదులు చర్చించి, శాసనం లభించిన వివరాలు తెలిపి, శాసనం లభించడానికి తోడ్పడిన వారికి కృతజ్ఞత తెలిపి, శాసన స్వరూపం, లిపి, శాసన విషయం, కాలనిర్ణయం, శాసన పాఠం, శాసన ప్రతిబింబం ఇచ్చి తమ వ్యాఖ్యలు పొందుపరిచినారు. శాసన ప్రతిబింబాలు ఇవ్వడంవల్ల పాఠకులు స్వయంగా వాటిని చదువ గలిగిన వారు చదివి శ్రీ శాస్త్రి వ్యాఖ్యలలోని సాధుత్వా సాధుత్వాలను, ప్రశంసలు అభిశంసలు కురిపించడానికి అవకాశం కలిగింది,

ఆంధ్రదేశ చరిత్రలోని మహోజ్జ్వల ఘట్టాలలో ఒకటి విష్ణుకుండినుల పరిపాలనా కాలం. వీరు శాలంకాయనుల తరువాత ప్రబలులైనట్టివారు. వీరికి వేంగిపురం, అమరావతి, దెందులూరు, బెజవాడ, రాజధానులుగా ఉండేవి. కాని వీరి మూలస్థాన మేదో స్పష్టంగా తెలియదు. శ్రీ శాస్త్రి ఇంద్రపాల నగర తామ్ర శాసనాలు ప్రచురించి విష్ణుకుండినుల మొదటి రాజధాని, నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూగా, తుమ్మల గూడెం గ్రామం, చెఱువు, ఇంద్రపాల గుట్టల మధ్యనగల విశాల ప్రదేశం పూర్వపు ఇంద్రపాల నగరమని, అక్కడినుంచే విష్ణుకుండినులు ఆంధ్రదేశములో విస్తరించి, "దక్షిణాపథపతులు" అయ్యారని, మొదట బౌద్ధమతానుయాయులై, తర్వాత వైదిక మతానుయాయులు శ్రీ పర్వత స్వామి పాదానుధ్యాతులు, క్రతు సహస్రయాజినులు, అయ్యారని విపుల చర్చచేసి, ఈ వంశీయుల మూల పురుషుడు మహారాజేంద్రవర్మ ఇంద్రపాల నగరం స్థాపించినాడని క్రీస్తు శకం 388-390లో ఉన్నవాడని కొత్త విషయం నిరూపించి, చరిత్రకు మహోపకారం చేశారు,

సముద్రగుప్తుని దిగ్విజయ యాత్ర తరువాత కళింగంలో చిన్న చిన్న రాజ్యాలు తల యెత్తాయి. మాఠర వంశీయులు పిష్ఠపురం రాజధానిగా కొంత తెలుగుదేశాన్ని ఏలారు. వీరిలో మొదటివాడైన శక్తివర్మ తన రాజధానిని పిష్ఠపురం నుంచి సింహపురానికి మార్చాడు. ఈ సంపుటిలోని ఉమావర్మ మాఠరుని వోణరేంగ శాసనము క్రీ. శ. 439 లో వేయబడినదయి వుంటుందని శ్రీ శాస్త్రి నిర్ణయించి, మాఠరుల పరిపాలనా కాలం శక్తివర్మ నుండి ఉమావర్మ వరకు 90 సంవత్సరాలని నిర్ణయించారు.

వేములవాడ భీమకవి శాపానికి గురిఅయినట్లు చెప్పబడే అనంతవర్మ చోడ గంగదేవుని వంశమైన కళింగగాంగ వంశము దాదాపు వేయి సంవత్సరాలు కళింగ దేశాన్ని పాలించినది. ఈ రాజులు తమ శాసనాలలో తమ విజయరాజ్య సంవత్సరాలు తప్ప శకసంవత్సరాలు ఇవ్వనందున చరిత్రకారులకు చాల తికమక కలిగింది, శ్రీ శాస్త్రి కొత్తగా దొరికిన అనంతవర్మ సేవిది తామ్ర శాసనంలోను, అనంతవర్మ చోడ గంగదేవుని తెంబూరు తామ్ర శాసనంలోను, ఉన్న వంశ వృత్తాల పరిశీలనతో చాలా నూతన విషయాలు తెలియజేశారు.

నేటి నల్లగొండ, ఖమ్మం, మహబూబునగరం జిల్లాల ప్రాంతాన్ని తెలుగు చోడుల శాఖలలో ఒకటైన కందూరి శాఖవారు పదమూడు మంది దాదాపు రెండువందల యాభై సంవత్సరాలు పాలించారు. వీరు కొంతకాలం పశ్చిమ చాళుక్యులకు సామంతులుగా, కొంతకాలం స్వతంత్రులుగా, అటు తర్వాత కొంతకాలం కాకతీయ సామంతులుగా పాలించి తెలుగు సంస్కృతికి పోషకులయ్యారు. శ్రీ శాస్త్రి ఈ సంపుటిలో పది కొత్త కందూరి చోడుల శాసనాలు ప్రచురించి తొండరస చోళుడు (1078-1093) మొదలు రామనాథదేవ చోడ మహారాజు (1282) వరకు పాలించిన పదమూడు మందికి సంబంధించిన వివరాలు, కందూరు, కొలనుపాక, వర్ధమాన పురం, పానగల్లు పట్టణాలు రాజధానిగాచేసిన వివిధ సత్క్రియలను, తెలియచేసి తెలుగు చోడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరిత్రను సంపన్నం చేవారు. సమైక్యాన్ని మరింత దృఢం చేశారు. అగా మోతుకూరు శాసనం లోని భాష చూస్తే నాడు తెలుగునాడును తియ్యని తెలుగు ఏలా ఏలిందో నేడెందుకు ఆత్మ ప్రత్యయం లేక అంగలార్చుతున్నదో కనువిప్పు కలుగుతుంది. "మోంతుకూరి పడుమటి పాను గంటి తెరు వుత్తరానను తాం బెట్టించిన మామిడి తోంట అంగరంగ భోగానకుంను, అంగభోగానకు చలిపందిరి కుంట తూర్పునకు వెలివోలము రెండుపుట్లు సేనును యింతవట్టు ప్రవిత్తులును యిచ్చిరి. ఆ స్థానపతులు దేవరకు నడిపి నిత్యపడ్లు రాజనపు బియ్యము ముత్తుము పెసలు ముయ్యెడ, నేయి, మూడు తవ్వలు. రెండు పిండివంటలున్ను, పాసముంను, పది మేలోగిరాలుంను, ముయ్యెడ పెరుగుంను, మిరియాలు రెండుంను, ఇంగువ మూడు సిన్నాల ఎత్తున్ను, మంచి పోంకలు పదేనుంను. మంచాకులు నలుపదేను, గంధము ఎండాదికి, యిరవది తులములును, కస్తూరికిని. కప్పురమూను ఈ ధర్మ దప్పక నడిపేది.'' (పుట-177)

కల్యాణీ చాళుక్య, కాకతీయ శాసనాలు కూడా కొత్తవే కనుక పెక్కు విషయాలు కొత్తవే చరిత్రకు తెలిశాయ.

ఈ విధంగా శ్రీ బి. ఎస్. శాస్త్రి ఇదివరకు ప్రకటించని కొత్త శాసనాలను పరిశోధించి ప్రచురించి, ఆంధ్రదేశ చరిత్రకే కాక, జాతి సమైక్యానికి చాల తోడ్పడ్డారని నేను విశ్వసిస్తున్నాను. ఈయన పరిశోధన శృంఖలలో దేశాన్ని దిగ్భ్రమగొలపే మరెన్నో అపూర్వ విషయాలు వెలువడగలవని ఆశించే వారిలో నేనే ప్రథముణ్ణని భావిస్తున్నాను.

పత్రికా రచయితగా ఉన్న పరిచయంతో ఇలాంటి అపూర్వ పరిశోధన గ్రంథానికి మనవి మాటలు వ్రాసే అవకాశం కలిగించినందుకు శ్రీ శాస్త్రిగారికి ధన్యవాదాలర్పిస్తున్నాను,

69, ఆదర్శనగర్,

హైదరాబాదు-4.

ప్రమాది సంక్రాంతి

భాషాసేవకుడు

తిరుమల రామచంద్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతలు

సుమారు పది సంవత్సరములు ఉపాధ్యాయ వృత్తి నిర్వహించిన పిదప, 1959 వ సంవ
త్సరములో ఉస్మానియా విశ్వవిద్యాలయమున, ఎం. ఏ. చదువు అవకాశము నాకు కల్గినది.
ఎం. ఏ. ప్రథమ సంవత్సరము ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి" బోధించునపుడు, శాసన పరిశోధన
పై అభిరుచి కలిగించి, నన్ను ప్రోత్సహించినవారు ఆచార్య డా॥ బి. రామరాజుగారు, వారి
ఆదరముతో ఎం. ఏ. విద్యార్థులు నిర్వహించిన సెమీనార్ వ్యాసములను "మన సంస్కృతి
చరిత్ర" అను గ్రంథముగాను, ఎం. ఏ. రెండవ సంవత్సరమున ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీ
రంజనంగారి పర్యవేక్షణలో నిర్వహించిన సెమీనార్ వ్యాసములను "గోలకొండ" పత్రికా
సంపాదకులు, ఇప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులుగానున్న పూజ్యులు శ్రీ నూకల
నరోత్తమరెడ్డిగారి సహాయమున "శ్రీనాథ భారతము"గాను ప్రకటించుట జరిగినది. ఈ రెండు
గ్రంథములను ప్రకటించిన పిదప, శాసన ప్రతిబింబములను సేకరించి, అప్రకటిత శాసనములను
ప్రకటించి, ఆంధ్రదేశ చరిత్ర నిర్మాణమునకు తగిన సాధన సంపత్తిని కూర్చవలెనను భావముతో
శాసన పరిశోధనే జీవిత ధ్యేయముగా నిర్ణయించుకొనినాను,

నా అనుభవములో శాసన పరిశోధన కన్న శాసన ప్రతిబింబముల సేకరణ కష్టతరమైనది.
తెలంగాణములోని తొమ్మిది మండలములలో సుమారు నాలుగువేల గ్రామ పంచాయతీలను
చూచు అవకాశము నాకు కలిగినది. గ్రామ పంచాయతీ సరిహద్దులలో నున్న పురాతన దేవాలయ
ములను చూచినపుడా ప్రాంతమున శిథిల రూపమునమున్న శిలా శాసనముల ప్రతి బింబములను
తీయుట జరిగినది. కొన్ని గ్రామములలో ప్రజల మూఢ నమ్మకముల వలస, మూఢాచారముల
వలన, శాసన ప్రతి బింబములు తీయుటలో ఇబ్బందులకు గురికావలసి వచ్చినది. భూమిలో పాతుకు
పోయిన శాసన శిలలను, త్రవ్వి తీయవలసి వచ్చినపుడు, కూలివారు, గ్రామీణులు, శాసన శిలలను
ముట్టుకొనుటకు నిరాకరించుట వలనను, గడ్డపారలు, పారలు ఇచ్చుటకు సుముఖులుగా నుండక
పోవుటవలనను, కావలసిన పనిముట్లు కొని శాసన శిలలను త్రవ్వి తీయు పనిని స్వయముగా నిర్వ
హింపవలసి వచ్చినది. కొన్ని దేవాలయములలో శాసన శిలలకు సింధూరము పూయుటవలన, శాస
నాక్షరములు పూడిపోయి యుండ, సింధూరము కడిగివేయుట కొక రోజు, రెండు రోజులు ఆ
యూరి పాఠశాలలోనో, గ్రామ పంచాయతి కార్యాలయములోనో నివసింప వలసి వచ్చినది.

సిరికొండ, ఇదంపల్లి, కన్నెకల్లు, మల్లేపల్లి. బొల్లేపల్లి, గ్రామములలో శాసన ప్రతి
బింబములను తీయుటకు తోడ్పడిన, గ్రామీణుల ఉత్సాహము, చరిత్రపై వారికిగల అభిమానము
నన్ను ఉత్తేజ పరచినవి. బొల్లేపల్లి, దుప్పల్లి గ్రామములలో శాసన పాఠములను వ్రాసి యిచ్చిన
నేగాని కదల నివ్వమని పలికిన చరిత్రాభిమానులు కనిపించినారు. శాసన ప్రతి బింబములను తీయు
టకు దోడ్పడిన ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసన పరిశోధనకు నన్ను ప్రోత్సహించి తగిన సలహాల నొసంగిన పూజ్యులు శ్రీయుతులు డా॥ జి. ఎస్. గాయ్. పి. వి. పరబ్రహ్మశాస్త్రి. డా॥ పల్లా దుర్గయ్య, డా॥ బి. రామరాజు శొంఠి అచ్యుత రామయ్య, కీ. శే. డా॥ జి వి. సీతాపతి మున్నగు వారికి నా కృతజ్ఞతాపూర్వక నమస్కారములు.

ఈ శాసన సంపుటిలో ప్రకటింపబడిన తామ్ర శిలా శాసనములలో పేరూరు, కందుకూరు శాసనములు తప్ప, తక్కిన శాసనములన్నియు 1965వ సంవత్సరము నుండి 'భారతి' సంచికలలో ప్రకటింపబడినవి. భారతి పత్రికాధిపతులు, సహృదయులు, పూజ్యులు కీ. శే. శ్రీ శివలెంక శంభూ ప్రసాద్ గారికి నా హృదయ పూర్వక నమస్కారములు. వారి ఆదరము, ప్రోత్సాహము, నేను నాలుగు వందల శిలా శాసనముల ప్రతిబింబముల దియుటకు తోడ్పడినవి "భారతి" పత్రికాధిపతుల మేలు మరువరానిది.

ఈ సంపుటి మొదటి భాగములో విష్ణుకుండిన శాసనములు మూఠర వంశీయుల శాసన మొకటి తూర్పు గాంగ వంశీయుల శాసనములు రెండు ప్రకటింపబడినవి. ఇవి తామ్ర శాసనములు

రెండవ భాగమున కందూరి చోడుల శాసనములు 10. కల్యాణీ చాళుక్యుల శాసనములు 12. కాకతీయుల శాసనములు 10. గోలకొండ నవాబుల కాలపు శాసన మొకటి, ప్రకటింపబడినవి. ఇవి శిలా శాసనములు.

తెలంగాణమున విష్ణుకుండినులకు సంబంధించిన తామ్ర శాసనములు, మా గ్రామ ప్రాంతములో లభించుట విశేషము. విష్ణుకుండినుల ఇంద్రపాలనగర తామ్ర శాసనములు "భారతి" మాస పత్రికలో 1965 జూన్, జులై సంచికలలో ప్రకటింపబడిన తరువాత, సుప్రసిద్ధ పరిశోధకులు, డా॥ మారేమండ రామారావు, డా॥ మిరాశి. డా॥ డి. సి. సర్కారు, డా॥ నేలటూరి వేంకట రమణయ్య, డా॥ జి. ఎస్. గాయ్ వంటివారు, విష్ణుకుండిన వంశ నిర్ణయమున, తమ తమ అభిప్రాయములను తెలిపినారు. కొందరు వ్యాసములను ప్రకటించినారు. డా॥ మారేమండ రామారావుగారి "New light on Vishnukundins" అను వ్యాసమును Journal of Indian History Vol. XLIII part III లో చూచిన పిమ్మట "భారతి" లో విష్ణుకుండినులు - కాలనిర్ణయము" అను వ్యాసమును ప్రకటించినాను. పాఠకుల సౌలభ్యమునకై ఈ సంపుటిలో ఆ వ్యాసము చేర్చినాను.

కందూరి చోడులకు సంబంధించిన పది శాసనములీ సంపుటిలో ప్రకటింపబడినవి. ఇంతకు ముందు ప్రకటింపబడిన శాసనములు, ఈ సంపుటిలోని శాసనములు, కొంతవరకు కందూరి చోడ రాజుల చరిత్ర నిర్మాణమున కుపకరించునను భావముతో ఈ సంపుటిలో చేర్చబడినవి.

ఈ గ్రంథమును చదివి, దయతో తమ అభిప్రాయమొసగిన భారత రాష్ట్రపతి, పూజ్యులు శ్రీ వి. వి. గిరి గారికి నా హృదయపూర్వక నమస్కారములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోరిన వెంటనే తమ అమూల్యాభిప్రాయ మొసంగిన పూజ్యులు, గురుతుల్యులు, శాసన పరిశోధనలో అగ్రేసరులు, సంస్కృతాంధ్రాంగ్ల కన్నడ భాషలలో పండితులు శ్రీ గడియారం రామకృష్ణశర్మగారికి, 'భారతి' చర్చలద్వారా, లేఖలద్వారా, పరిచయమైన మిత్రులు, సంస్కృత ప్రాకృతాంధ్ర భాషాకోవిదులు, లిపి శాస్త్రజ్ఞులు శ్రీ తిరుమల రామచంద్రగారికి నా కృతజ్ఞతా పూర్వక ధన్యవాదములు.

గ్రంథ ప్రచురణలో తోడ్పడిన మిత్రులు నాగార్జున ప్రింటిగ్ వర్క్స్ అధిపతులు శ్రీ ఎన్. వి. నారాయణరావు. కార్యనిర్వాహకులు శ్రీ గండయ్య గారలకు నా కృతజ్ఞతలు.

ఈ గ్రంథమున నా అజ్ఞత వలన శాసన పఠనములోను, రచనలోను, దోషములు దొరలి యుండవచ్చును. సహృదయ విమర్శకులు. చారిత్రకులు, సాహితీవరులు దోషములను తెలిపిన మరియొక ముద్రణమున సవరించు కొందునని సవినయముగ మనవి చేయుచు, ఆంధ్రలోకమున కీ గ్రంథము నందించుచున్నాను.

నారాయణగూడ,
హైదరాబాదు-500 029.

బి. ఎన్. శాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

శాసన సంపుటి - మొదటి భాగము

తామ్ర శాసనము

1.	విష్ణుకుండినులు	1
2.	విష్ణుకుండిన గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్ర శాసనము	16
3.	విష్ణుకుండిన విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్ర శాసనము	31
4.	విష్ణుకుండినులు-కాలనిర్ణయము	47
5.	మాఠర వంశీయులు	64
6.	ఉమావర్మ హోణరేజ్జ తామ్రశాసనము	69
7.	కళింగము గాంగ వంశీయులు	77
8.	అనంతవర్మ సేవిధి తామ్ర శాసనము	92
9.	శ్రీ మదనంతవర్మ చోడగంగదేవుని తెంబూరు తామ్ర శాసనము	100

శాసన సంపుటి రెండవ భాగము

శిలా శాసనము

10.	కందూరు చోడులు	123
11.	సిరికొండ శాసనము	133
12.	రాచూరు శాసనములు 1-3	144
13.	మల్లేపల్లి శాసనము	150
14.	పడమటిపల్లి శాసనము	157
15.	ఇదంపల్లి శాసనములు 1-2	159
16.	ఆగామోతుకూరు శాసనము	166

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

		173
17.	పెరూరు శాసనములు 1-9	188
18.	మేడెయభట్టు బొల్లేపల్లి శాసనము	198
19.	శనిగరం శిలా శాసనము	206
20.	నల్లపయ్యనాయకరు రాచూరు శాసనము	211
21.	తుంగపాడు శాసనము	219
22.	ఇర్విన్ శాసనము	224
23.	బొల్లేపల్లి శాసనము	229
24.	తాడువాయి శాసనములు 1-2	235
25.	దుప్పల్లి శాసనము	241
26.	కందుకూరు శాసనము	247
27.	కన్నెకల్లు శాసనములు 1-2	252
28.	శనిగరం శాసనము	
29.	ఉపయుక్త గ్రంథలు Abbreviation	

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శ్రీ వేంకటేశ్వరస్వామి
పాదపద్మములకు
భక్తితో

—రచయిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండినులు

ఆంధ్రదేశ చరిత్రలో మహోజ్జ్వలముగ రాణించిన రాజవంశములలో విష్ణుకుండిన వంశ మొకటి. శాలంకాయన వంశమున బలహీనులైన రాజు లాంధ్రదేశము నేలుచున్న కాలమున విష్ణుకుండిన వంశీయులు కృష్ణానదికి ఉత్తరమున నున్న నేటి తెలంగాణములోని నల్లగొండ, మహబూబునగరు మండల ప్రాంతములను ఆక్రమించి రాజ్యము నెలకొల్పిరి. ఆ కాలమున దక్షిణాపథ పశ్చిమోత్తరములందు వాకాటక వంశీయులు రాజ్యమును విస్తరింపజేసి, శక్తిసమన్వితులై యుండిరి. విష్ణుకుండిన రెండవ మాధవవర్మ వాకాటక రాజ కుమార్తెను వివాహమాడెను. విష్ణుకుండినులు బలవంతులైన రాజులతో సంబంధబాంధవ్యముల నెఱపి తమ రాజ్యమును సురక్షిత మొనర్చుకొని పాలించిరి.

విష్ణుకుండినుల చరిత్ర నిర్మాణమునకు సాధనములనదగిన ఆఱు తామ్రశాసనములు[1] ఒక శిలా శాసనము[2] ఇంతవరకు ప్రకటింపబడినవి. ఈ శాసనముల వలన విష్ణుకుండినులు "దక్షిణాపథపతి" "త్రికూట మలయాధిప" "శ్రీపర్వతస్వామిపాదానుధ్యాత" లను బిరుదములు గలవారనియు వారు తమ రాజ్యమును కృష్ణా గోదావరి నదుల మధ్యప్రాంతమునందే కాక దక్షిణమునను విస్తరింపజేసిరనియు తెలియుచున్నది. ఈ వంశీయులకు సంబంధించిన శాసనములుగాని నగరములుగాని తెలంగాణమునం దున్నట్లింతవరకు తెలియదు. వేంగీపురము, అమరావతి, దెందులూరు, బెజవాద పట్టణములు వీరికి రాజధానులుగ నుండెడివి. ఇవి గాక కొన్ని ప్రసిద్ధనగరములా కాలమున నున్నట్లు తెలియుచున్నది. అట్టి నగరములలో నింద్రపాల నగర మతి ముఖ్యమైనది. ఈ నగరము తెలంగాణములో నున్నది.

విష్ణుకుండినుల నాటి ఆంధ్రుల యౌన్నత్యమునకు పతాకయై నిలచిన ప్రాచీనాంధ్ర మహానగరములలో నింద్రపాల నగర మొకటి. ఈ నగరము తరతరములనుండి శిథిలమై నేటికి నామమాత్రావశిష్టమై యున్నది. శిథిల నగర మిప్పటికిని స్పష్టముగ కనిపించుచున్నది.

---

1. A. ఈపూరు శాసనము E. I. Vol. XVII P-337
   B. ఈపూరు శాసనము E. I. Vol. XVII P-334
   C. రామతీర్థ శాసనము E. I. Vol. XII P-133
   D. చిక్కుళ్ళ శాసనము E. I. Vol. IV P-193
   E. తుండి శాసనము A. P. Govt. Archaeological Series No. 8
   F. పొలమూరు శాసనము J. A. H. R. S. Vol. VI P. 17.

2. వేల్పూరు శిలా శాసనము S. I. I. Vol. X No. 1

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంద్రపాల నగరము :

నల్లగొండ మండలములోని రామన్నపేట తాలూకాకు ఐదు మైళ్ళ దూరమున భువనగిరి-నల్లగొండ రోడ్డునానుకొని తుమ్మలగూడెమను గ్రామమున్నది. ఆ గ్రామమునంటి యొక చెఱువున్నది. ఆసఫ్‌నహర్[1] ద్వారా ఆ చెఱువులోనికి నీరు వచ్చును. చెఱువుకట్ట నానుకొని రెండుమైళ్ళ పొడవునను, చెఱువుకట్టకు మూసీ నదిని[2] ఆనుకొనియున్న ఇంద్రపాల గుట్టకును మధ్యగల సువిశాల ప్రదేశములో నీ ప్రాచీనాంధ్ర మహానగర శిథిలములున్నవి.

ఈ శిథిల నగరప్రాంతమొక ప్రత్యేక స్థలముగ కనిపించుచున్నది. చుట్టు పరిసరములు మధ్య నెత్తుగా నున్న విశాల ప్రదేశములో పెద్దపెద్ద చింతచెట్లు, జీర్ణదేవాలయములు, రాళ్ళు, రప్పలు, చిన్న చిన్న గుళ్ళు, దేవతా విగ్రహములు, శిథిలములు ఇండ్ల అడుగులు, పునాదులు, ఇటుకలు కనిపించును. దూరమునుండి చూచినను శిథిలనగర చిహ్నములను గుర్తింపవచ్చును. శిథిలనగర చిహ్నములను, జీర్ణదేవాలయములను జూచిన ఆనాటి వైభవము కన్నులకు గట్టినట్లుండును.

మూసీనదికి నాలుగు ఫర్లాంగుల దూరములో నాగవరమను గ్రామమున్నది. నాగవరమునకు, తుమ్మలగూడెమునకు మధ్యగల దూరము రెండుమైళ్ళు. నాగవరము ప్రక్క ఆసఫ్‌నహర్ నానుకొని మహాదేవి విహార శిథిల చిహ్నములు కనిపించుచున్నవి. ఇంద్రపాలగుట్ట, శిథిల నగరము, నాగవరము ఇంచుమించు కలిసియే యున్నవి. సుమారు మూడుమైళ్ళ వరకు వ్యాపించియున్న ఈ నగర శిథిల చిహ్నములు, నాగవరము లోను, తుమ్మలగూడెము చెఱువులోను, చెఱువుకట్టకును, ఇంద్రపాలగుట్టకును మధ్యగల విశాలప్రదేశములోను గుట్టపైనను కనిపించును.

ఇంద్రపాల గుట్ట :

నాగవరమునకు ఈశాన్యమునను, తుమ్మలగూడెమునకు ఉత్తరమునను మూసీనదిని ఆనుకొని యున్న ఒక ఎత్తైన గుట్ట సుమారు మైలు పొడవునను మధ్యభాగము ఎత్తుగను, గోపురాకారముగను ఉన్నది. గుట్టపైనికోట జాతితో కట్టబడినది. ఇట్టిదానిని గిరిదుర్గమందురు. ఈ దుర్గ మతి పురాతనమైనది. విష్ణుకుండి నుల నాటిది. గుట్టనెక్కుటకు పడమటి దిక్కునుండి మెట్లున్నవి. గుట్టపైకి ఎక్కితిమేని కోట విశాలముగ కనిపించును. కోట మధ్యభాగమున కట్టబడినది. కోటకు పండ్రెండు బురుజులున్నవి. గుట్టపైని పడమటి వైపు కోటకు రెండు వందల గజముల దూరములో లోతైన లంద[3] స్వచ్ఛమైన జలముతో నొప్పారు చున్నది. ఈ లందను ఏనుగుల బావి యని అందురు. గుట్టపైని పడమటి భాగమున పెద్దపెద్ద ఇటుకలు, రాళ్ళు. ఇండ్ల పునాదులు, గజము, రెండుగజముల ఎత్తువరకు లేపిన గోడలు, శిథిలములైన భవనములు, గదులు ఉన్నవి. గోపురాకారమున నున్న శిఖరమెక్కుటకు, కోట లోపలి భాగమునుండి మెట్లున్నవి. శిఖరము చుట్టు ఒక

---

1. ఆసఫ్జా వంశీయుల పేర త్రవ్వించిన కాలువ. నిజాం ఆసఫ్జా వంశీయుడు.
2. మూసీనదిని—ముచికుందానది, ముక్తానది యని వ్యవహరింతురు.
3. కోనేరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాతిగోడయున్నది. కోటకు పెద్దద్వారము, బురుజులు ఉన్నవి. ఒక పెద్దబాతిగుండుపై పూజారి శివార్చనకు అర్చన ద్రవ్యములు తీసికొని బయలుదేరుచున్నట్లు చెక్కఁబడినది. గుట్టపైని ఎల్లమ్మగుడి యున్నది. అచటనే పరశురాముని పాదములున్నవి. గుట్టపైకి వెళ్ళుదారిలో పండ్రెండు స్తంభముల మంటప మున్నది. మంటప ములో రెండు వైపుల కూర్చొనుటకు వీలుగా నుండునట్లు పెద్దపెద్ద బంకు[1] లున్నవి. మంటప ద్వారము సింహ ద్వారమువలె నున్నది.

తూర్పువైపున వ్యాపించియున్న పర్వతభాగము చాల పొడవుగను, పల్లముగను, విశాలముగను ఉన్నది. గుట్టపైని శివాలయమున్నది. అది కొండపైగల పెద్ద బాతిగుండ్లతో దానియంతట అదే ప్రకృతిసిద్ధ ముగ వెలసినట్లున్నది. శివలింగము నల్లబాతితో మలచఁ బడినది లింగము ఎత్తు రెండు అడుగులు. ఒక బాతి గుండుపై మరియొక బాతిగుండు నిలిచి దేవాలయముగా రూపుదిద్దుకొని అతి సహజముగా నున్నది. ఆలయ ములో నొక బాతిగుండుపైని తెలుఁగు శాసనము చెక్కఁబడి యున్నది.

శివాలయమున కెగువగా పురాతనమైన మంటపమొకటి యున్నది. మంటపమున కెగువ భాగము నందొక కోనేరు, దిగువ భాగము నందొక కోనేరును ఉన్నవి. శివాలయమున కెదురుగా నొక శిలాశాసనమున్నది. ఈశాసనము రెండు ముక్కలుగా విరిగి క్రిందపడియున్నది. శివాలయమునకు తూర్పుగా శిథిలములైన కట్టడము లున్నవి. ఆ కట్టడములకు తూర్పున మరియొక దేవాలయ మున్నది. అదియును శివాలయమే. ముందు మంట పము, గర్భగుడి చుట్టు ప్రాకారముగల ఈ దేవాలయమున గల శివలింగము భిన్నమై పోయినది. అచటనే మరికొన్ని శిథిలాలయము లున్నవి.

శివాలయమున కుత్తరముగా నున్న కోనేరు ప్రక్కనుండి మూసీనది లోనికి దిగుటకు దారి యున్నది. నదిలో స్నానము చేయుటకు వీలైన ఘట్టములున్నవి. ఇంద్రపాల గుట్టకు ఫర్లాంగు దూరములో మూసీనదిలో గుట్టకు ఎగువ భాగమున ఒక పరుపుబండపైని నూటఒక్క శివలింగములు చెక్కబడి యున్నవి. అచటనే గంగాదేవి విగ్రహమొక గుండుపై చెక్కబడి యున్నది.

శిథిల నగరము :

ఇంద్రపాల గుట్టకు దక్షిణభాగములో గుట్టనానుకొని యున్న విశాలప్రదేశములో శిథిలరూపములో నున్న ఇంద్రపాల నగర మున్నది. శిథిలమైనట్టివియు, జీర్ణావస్థలో నున్నట్టివియు నగు ఆలయము లా ప్రదేశ మున అడుగడుగున నున్నవి. ఈయాలయముల శిథిలములు నాగవరమువరకు వ్యాపించియున్నవి. నాగవరము తుమ్మలగూడెము చెఱువు, మూసీనదికి ఉత్తరమున నున్న వలిగొండ, తుమ్మల గూడెమునకు తూర్పున నున్న మల్లన్న గుట్టవరకును, ఇంద్రపాలనగర శిథిలములు కనిపించుచున్నవి. ఈ శిథిల ప్రాంతములను చూచిన పూర్వమీ ఇంద్రపాలనగరము మహానగరముగ ప్రసిద్ధిచెందియుండెనని తెలియును. మల్లన్న గుట్టకు దక్షిణమున భువనగిరి-నల్లగొండ రోడ్డు నానుకొని చరిత్రపూర్వయుగపు స్మశానవాటిక యున్నది.

పంచలింగేశ్వ రాలయము :

ఈ యాలయము బాతితో నిర్మింపఁబడినది. ఆలయ గోపురములు మాత్రము ఇటుక, సున్నము, కలిపి నిర్మించినట్టివి. ఆలయమతి విశాలమైనది. ఐదు ఆలయములు కలిసియే యున్నవి. నలుబది స్తంభములు

1. అరుగులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గల గర్భగుడి ముందు మంటపము విశాలమై సాధారణ శిల్పసంపదతో నొప్పారు చున్నది. ఆలయమునగల నందివిగ్రహము నల్లసరపు ఱాతితో మలచ బడినది. అది మహమ్మదీయుల దురంతములకు గురియైనది. దాని తల నరికివేయఁబడినది. ఆలయ మంతయు జీర్ణించి పోయినది. ఐనను ఆలయత్వమును గోల్పోలేదు. దూరము నుండి చూచినను పూర్వవైభవము చాటుటకు నిలిచియున్నట్లు గంభీరముగ కనిపించును. ముఖ్య ఆలయమున గల శివలింగము మానవ నిర్మితమైనట్టిదిగా లేదు. ప్రకృతిసిద్ధముగా నేర్పడినట్లున్నది. తక్కిన ఆలయముల లోని శివలింగములు భిన్నించినవి. ప్రధాన ఆలయములోని శివలింగము చెక్కుచెదరక నిలిచియున్నది.

ఆలయమున కెదురుగా రెండంతస్తుల మంటపమున్నది. పై మంటపమునకు నాలుగు స్తంభములు క్రింది మంటపమునకు ఆరు స్తంభములున్నవి. ఆలయమునకు చేరువగా నుత్తర భాగమున నాలుగు స్తంభములతో నిర్మింపఁబడిన విశాలమైన మంటప మున్నది. అది వివాహ మంటపము. ఆలయమునకు ముందు ఎడమ వైపున కోనేరు ఉన్నది. దాని ప్రక్కన శిలాశాసన మున్నది. శాసనము తెల్లఱాతిపై చెక్కఁబడి యున్నది. శాసనాక్షరములు చెదిరిపోయినవి. కోనేరు ప్రక్కన చింతచెట్లు, తుమ్మలు పెరిగినవి. కోనేరు పూడిపోయినది. కోనేరు చుట్టు కట్టిన తెట్టె కూలిపోకుండ నేటికిని నిలిచి యున్నది.

పంచలింగేశ్వరాలయమునకు ఈశాన్య దిక్కున వందగజముల దూరములో మరియొక శిలాశాసన మున్నది. దాని ఎత్తు ఎనిమిది అడుగులు. శాసనాక్షరములు చెదిరి పోయినవి. ఈ శాసన స్తంభమునకు నాలుగు గజముల దూరమున మరియొక శిలాశాసన మొకటి రెండు తునకలుగా విఱిగిపడి యున్నది.

ఈ శాసన స్తంభములకు తూర్పుదిశలో ఒక మసీదు ఉన్నది. అది నూతనముగా నిర్మింపఁబడి నట్టిది. ఈ మసీదుకు వందగజముల దూరములో గుట్టకు దగ్గరగా నున్న పొలము ప్రక్కన ఒరము పైని ఒక శిలాశాసన మున్నది. ఇది తెలుఁగు శాసనము.

వేంకటేశ్వరాలయము:

పంచలింగేశ్వరాలయమునకు పశ్చిమమున ఫర్లాంగు దూరములో ఉత్తర దిశాభిముఖముగా వేంకటేశ్వరాలయ మున్నది. ఇది జీర్ణావస్థలో నున్నది. ఇటుక సున్నముతో కట్టబడిన గోపురము గల ఈ దేవాలయము ఱాతితో నిర్మింపఁబడినది. ఆలయముయొక్క ముందుభాగము పదునాఱు స్తంభములతో నిర్మింపబడినది. ఆలయ సింహద్వారము ఆఱు స్తంభములపై కట్టబడినది. సింహద్వారమునకు తూర్పువైపుగా నున్న మూఁడు స్తంభములలో మధ్యనున్న స్తంభమునకు నాలుగువైపుల శాసనము చెక్కఁబడినది. శాసనముగల స్తంభమునకు మొదటివైపుగల శాసన భాగమును మరియొక స్తంభము ఆనుకొని యుండుటవలన చదువుటకు గాని, ప్రతిబింబము దీయుటకుఁగాని వీలులేకుండ నున్నది. ఈ శాసనము రాష్ట్రకూటులకు సంబంధించినది. వేంకటేశ్వరాలయమునకుగల స్తంభములలో రెండు స్తంభములపైని శాసనములు చెక్కఁబడినవి. ఇవి తెలుఁగు శాసనములు.

ఇంద్రపాల ముత్యాలమ్మ గుడి:

పంచలింగేశ్వరాలయమునకు దక్షిణముగా శిథిలమైయున్న ఇంద్రపాల ముత్యాలమ్మ గుడి యున్నది. దానికి ఏబది గజముల దూరమున పశ్చిమ దిశలో నూతనముగా నిర్మింపఁబడిన ముత్యాలమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవాలయ మున్నది. ప్రతి సంవత్సరము శ్రావణ మాసమున అచట ఉత్సవములు జరుగును. ప్రత్యేకించి హైదరాబాదు, సికింద్రాబాదు నగరములనుండి వందల కొలది భక్తులీ యుత్సవములను తిలకించుటకు వచ్చు చుందురు.

ఈ ఆలయములే గాక మనకు అడుగడుగున శిథిలాలయముల ఛాయలు గోచరించును హనుమ దాలయములు, భైరవస్వామి ఆలయములు, జాతివిగ్రహములు లెక్కకు మిక్కలిగా నిచట కనిపించును. తుమ్మల గూడెము చెఱువులో ఈ శిథిల నగరమునకు సమీపము నందొక శివలింగ మున్నది. నాగవరమున కుత్తరముగా ఆసఫ్‌నహర్ కట్ట ప్రక్కన శివలింగ మున్నది. ఇట్టి శిథిలాలయముల జాడ లచ్చటచ్చట కనిపించుటవలన పూర్వమచట శివాలయము లుండెనని చెప్పవచ్చును.

తుమ్మల గూడెమునకు దూర్పుగా మల్లన్నగుట్ట యున్నది. ఆ గుట్టపైనున్న శివాలయము ఇంద్రపాలగుట్టపై నున్న శివాలయము వలెనే యున్నది. ఇచటి ఆరాధ్య దైవము మల్లన్న దేవుడు లేక మల్లికార్జునస్వామి. ఇది విష్ణుకుండినులనాటి శివాలయము. ప్రతి సంవత్సరము శివరాత్రి పర్వదినమున చుట్టుప్రక్కలనున్న గ్రామములనుండి ప్రజలు వచ్చి గుట్టపైని వెలసిన మల్లికార్జున స్వామి నర్చింతురు. ఇచట మూడురోజు లతివైభవముగా తిరునాళ్ళ జరుగును.

ఆసఫ్‌నహర్ ప్రక్కగా తుమ్మల గూడెము గ్రామమునకు దూర్పుగా మైలు దూరములో రామేశ్వరతోటలో నొక శివాలయ మున్నది. ఆలయమునకు ముందు పెద్దకోనేరు ఉన్నది. ఈ ఆలయమును రామేశ్వరాలయ మందురు. ఇది ఇంద్రపాల గుట్ట మీద నున్న అమరేశ్వరాలయమువలె జాతిగుండ్లతో సహజముగా నేర్పడి యున్నది. శివలింగము పాలజాతితో నిర్మింపబడినది. తుమ్మలగూడెము గ్రామములో వేంకటేశ్వరాలయ మున్నది. ఆంజనేయస్వామి ఆలయము, కన్యకాపరమేశ్వరి ఆలయము, ఇంద్రపాల ముత్యాలమ్మగుడి తుమ్మల గూడెము గ్రామములో నున్నవి. కాని శివాలయము లేదు. గ్రామ ప్రజలు శివార్చనకు గ్రామమునకు మైలుదూరములోనున్న రామేశ్వరాలయమునకే వెళ్ళుచుందురు.

నాగవరమునకు మైలుదూరమున మూసీనదికి ఆవలిగట్టున వలిగొండ గ్రామ మున్నది. ఈ గ్రామ మతి ప్రాచీనమైనది. గ్రామమున శిథిల చిహ్నములు విశేషముగ నున్నవి. గ్రామము నానుకొని ఆరు ఎకరముల విస్తీర్ణముగల కోట ఉన్నది. కోట త్రిభుజాకారములో నుండి ఐదు బురుజులు గలిగి శిథిల రూపములో కనిపించుచున్నది. ఐదు బురుజులలో నొక బురుజు జాతితో కట్టబడినది. కోటలో రెండు లోతైన బావులున్నవి. కోటకు దక్షిణ భాగమున జగ్గమ్మ తోట యున్నది. ఆ తోటలో నాలుగు పురాతనమైన చేద బావులున్నవి. గ్రామమున అచ్చటచ్చట ఇండ్ల అరుగులు, బావులు, శివాలయ శిథిలములు కనిపించుచున్నవి. గ్రామములో మూసీనదిని ఆనుకొని కొండ యున్నది. కొండకు పడమటి వైపు కైరను లున్నవి.

వలిగొండ గ్రామమున రెండు శివాలయములు, ఒక రామాలయము, గ్రామమునకు రెండుమైళ్ళ విస్తీర్ణము లోపల ఎనిమిది దిక్కులలో ఆంజనేయస్వామి ఆలయము లున్నవి. గ్రామమున నున్న శివాలయ ముల కెదురుగా కోనేరు లున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పలికొండపై పలిబాషా వెలిసినాడు. మహమ్మదీయులు మొహర్రం పండుగ రోజులలో పలిబాషా నర్చింతురు. గుట్టపైని అతి పురాతనమైన శివాలయ మున్నది. శివాలయము నంచొక శిలాశాసన మున్నది. పలికొండ నానుకొని మూసీనది ప్రవహించుచున్నది. గుట్టపైకి ఎక్కుటకు మెట్లున్నవి. పలిగొండ, నాగవరము, ఇంద్రపాల నగరము, తుమ్మలగూడెము పూర్వము ఇంద్రపాల నగరముగ నుండెడివి. మూసీనదికి ఇరువైపుల ఈ ప్రాచీనాంధ్ర మహానగరము వ్యాపించి యుండెను. ఇంద్రపాలగుట్ట — ఇంద్రపాల నగరము విష్ణుకుండిన ప్రభువుల కావాసమై ఆంధ్రదేశమునం దానాటి మహానగరములలో నొక్కటిగా కీర్తింపబడినది. విష్ణుకుండినుల మొదటి రాజధాని ఇంద్రపాల నగరము. ఇక్ష్వాకు వంశీయులకు సామంతులుగనో, దండనాథులుగనో వ్యవహరించిన విష్ణుకుండిన వంశీయులు, ఏలేశ్వరము, అమరాబాదు, మున్ననూరు, ఇంద్రపాల నగర ప్రాంతముల నాక్రమించి, పాలించుచు, ఇక్ష్వాకు వంశపతనానంతరము స్వతంత్రులై, ఇంద్రపురి లేక ఇంద్రపాల నగరము రాజధానిగా కృష్ణానదికి ఉత్తరమున నున్న ప్రాంతమును పాలించి క్రమముగా ఆంధ్ర దేశమున కేకచ్ఛత్రాధిపతులైనారు.

విష్ణుకుండినుల శాసనములలో ఆఱు తామ్రశాసనము లింతవరకు ప్రకటింపబడినవి. ఈ శాసనములందలి రాజుల పేర్లు, శాసన విషయములును, సమన్వయపరచు కొనిన యెడల విష్ణుకుండినుల చరిత్ర నిర్మాణమునకు ఈ ఇంద్రపాల నగర తామ్రశాసనములు కొంతవరకుపయోగ పడుననుటలో సందేహము లేదు. ఈ ఇంద్రపాల నగర తామ్రశాసనములను 1965 జూన్, జూలై భారతి సంచికలలో ప్రకటించితిని.

విష్ణుకుండినుల తామ్ర శాసనములు

1. చిక్కుళ్ళ శాసనము — రెండవ విక్రమేంద్ర వర్మ.
2. రామతీర్థ శాసనము — మహారాజ ఇంద్రవర్మ
3. ఈపూరు శాసనము — మూఁడవ మాధవ వర్మ
4. ఈపూరు శాసనము — నాలుఁగవ మాధవ వర్మ
5. పొలమూరు శాసనము — నాలుఁగవ మాధవ వర్మ
6. తుండి శాసనము — విక్రమేంద్ర భట్టారక వర్మ
7. ఇంద్రపాల నగర శాసనము — గోవిందవర్మ - I
8. ఇంద్రపాలనగర శాసనము — విక్రమేంద్ర భట్టారక వర్మ

ఈ యెనిమిది తామ్రశాసనములును ప్రకటింపఁ బడినవి. శాసనములందు పేర్కొనఁ బడిన రాజుల పేర్ల వంశక్రమమును నిర్ణయించుటకు దోడ్పడుటయేగాక, ఆయా రాజుల కాల నిర్ణయమునకును ఉపకరించుచున్నవి. విష్ణుకుండిన ప్రభువులలో నలుగురు మాధవవర్మలు, ఇద్దరు గోవిందవర్మలు ఉన్నారు. ఈ శాసనములందు పేర్కొనబడిన రాజుల పేర్లు ప్రత్యేకముగ తెలుపఁబడుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనములందు పేర్కొనఁబడిన రాజులు

చిక్కుళ్ళ శాసనము

|

మహారాజ మాధవ వర్మ

|

విక్రమేంద్ర వర్మ

|

ఇంద్రభట్టారక వర్మ

|

విక్రమేంద్ర వర్మ

II రామతీర్థ శాసనము

|

మాధవ వర్మ

|

విక్రమేంద్ర వర్మ

|

ఇంద్ర వర్మ

III & IV ఈపూరు శాసనము, పొంమూరు శాసనము

|

విక్రమేంద్ర వర్మ

|

గోవింద వర్మ

|

మాధవ వర్మ

|

మంచన భట్టారకుడు

V ఈపూరు రెండవ శాసనము

|

మాధవ వర్మ

|

దేవ వర్మ

|

మాధవ వర్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

VI తుండి శాసనము

|
మాధవ వర్మ
|
విక్రమేంద్ర భట్టారక వర్మ
|
ఇంద్ర వర్మ
|
విక్రమేంద్ర భట్టారక వర్మ

VII గోవింద వర్మ ఇంద్రపాలనగర శాసనము

|
మహా రాజేంద్ర వర్మ
|
మాధవ వర్మ
|
గోవింద వర్మ

VIII విక్రమేంద్ర భట్టారక వర్మ ఇంద్రపాలనగర శాసనము

|
గోవింద వర్మ
|
మాధవ వర్మ
|
విక్రమేంద్ర వర్మ
|
ఇంద్రభట్టారక వర్మ
|
విక్రమేంద్ర భట్టారక వర్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన వంశ వృక్షము

- మహా రాజేంద్ర వర్మ
  - మాధవ వర్మ I
    - గోవింద వర్మ I
      - మాధవ వర్మ II
        - దేవ వర్మ
          - మాధవ వర్మ III
        - విక్రమేంద్ర వర్మ
          - ఇంద్రభట్టారక వర్మ
            - విక్రమేంద్ర భట్టారక వర్మ
              - మాధవ వర్మ
              - గోవింద వర్మ II
                - మాధవ వర్మ IV
                  - మంచన భట్టారక

"Forwarded free of cost, and with the compliments of the department of Education, Government of India, New Delhi."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక్ష్వాకు వంశ పతనానంతర మాంధ్రదేశములోని కొన్ని ప్రాంతములను పల్లవు లాక్రమించిరి. విష్ణుకుండిన రాజ్యస్థాపనము వఱకును, అటుపిమ్మటను కృష్ణానదికి దక్షిణమున నున్న రాజవంశీయులతో పల్లవ రాజులు కలహించుచుండిరి. బృహత్ఫలాయన ఆనందగోత్రిక రాజులతో పల్లవులు యుద్ధములు చేయుచుండిరి. పల్లవులాంధ్రదేశముపై నాధిపత్యము వహించుట కువ్విళ్ళూరుచుండ ఆంధ్రదేశ పాలకులగు రాజులు దేశము పల్లవ హస్తగతము కాకుండ వారితోయుద్ధము చేయుచుండిరి.

సముద్రగుప్తుని దక్షిణదేశ దిగ్విజయానంతరము శాలంకాయన, పల్లవ, ఆనందగోత్రికుల బలము క్షీణించుచున్న సమయమున విష్ణుకుండినులు కృష్ణానదికి ఉత్తరమున రాజ్యమును స్థాపించు ప్రయత్నములు చేయ సాగిరి. ఇక్ష్వాకుల సామంతులుగనో, సైన్యాధ్యక్షులుగనో నుండిన విష్ణుకుండిన వంశీయులు దేశపరిస్థితుల ననుసరించి స్వతంత్ర రాజ్యస్థాపనము నాశయముగాఁ బెట్టుకొని సమయమునకై ఎదురుచూచుచుండిరి. ఆనంద గోత్రికులు బలహీనులైనను పల్లవరాజులతో యుద్ధములు చేయుచుండిరి. కళింగులు, శాలంకాయనులు, పల్లవులు, ఆనందగోత్రికులు పరస్పరము కలహించుచుండుట వలన విష్ణుకుండినులు స్వతంత్ర రాజ్యమును స్థాపించుట కవకాశము కలిగినది.

మహా రాజేంద్ర వర్మ

విష్ణుకుండిన మహారాజేంద్రవర్మ ఆంధ్రదేశ పరిస్థితుల నర్థము చేసికొని, శాలంకాయన, ఆనంద గోత్రిక, పల్లవరాజులు యుద్ధములందు మునిఁగియున్న సమయమున ఏలేశ్వరము, నల్లగొండ, అమరాబాదు, ఇంద్రపాలనగర ప్రాంతములను తన అధికారము క్రిందికిఁ దెచ్చుకొని ఇంద్రపాల నగరమును రాజధానిగా క్రీ.శ. 388 ప్రాంతమున రాజ్యమును స్థాపించెను. ఇతఁడు రెండు, మూఁడు సంవత్సరములు పాలించిన యనంతర మీతని పుత్రుఁడు మొదటి మాధవవర్మ రాజయ్యెను.

మొదటి మాధవ వర్మ

తండ్రి యనంతర మీతఁడు రాజై సుమారు ఎనిమిది సంవత్సరములు విష్ణుకుండిన రాజ్యమును పాలించెను. ఇతని రాజధాని ఇంద్రపురి. ఏలేశ్వరము, అమరాబాదు, నల్లగొండ ప్రాంతములనే కాక ఈ మహారాజు నేఁటి మహబూబునగరము, వరంగల్, కరీంనగరము. ఖమ్మము మండలములను తన అధికారము క్రిందికి దెచ్చుకొని పాలించెను. ఇతని పరిపాలనా కాలము క్రీ.శ. 390-398.

మొదటి గోవింద వర్మ

ఇతఁడు మొదటి మాధవవర్మ కుమారుడు. సుమారు నలుబది సంవత్సరములు ఆంధ్రదేశమును పాలించెను. ఇతఁడు తన 37వ విజయరాజ్య సంవత్సరమున ఇంద్రపాలనగర తామ్రశాసనమును వేయించెను. ఈ రాజన్యుడు బౌద్ధమతానుయాయి, గొప్ప విజేత.

శాలంకాయన హస్తివర్మ యనంతర మాతని తనయుఁడు నందివర్మ రాజయ్యెను. నందివర్మ ధర్మప్రధానుఁడు. నందివర్మ తరువాత చండవర్మ, చండవర్మ యనంతరము విజయనందివర్మ శాలంకాయన రాజ్యము నేలిరి. విజయనందివర్మ కాలమున శాలంకాయన రాజ్యము క్షీణింప మొదలిడెను. ఆసమయమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన గోవిందవర్మ విజృంభించి, కృష్ణా, గోదావరినదుల మధ్యప్రాంతమును తన యేలుబడిలోనికిఁ దెచ్చుకొని కృష్ణానది దక్షిణముననున్న గుంటూరు మండలములోని కొన్ని ప్రాంతములను జయించెను. ఇతని పరిపాలనా కాలము క్రీ.శ. 398-435.

రెండవ మాధవ వర్మ

మొదటి గోవిందవర్మ కుమారుడు రెండవ మాధవ వర్మ. క్రీ.శ. 435లో రాజై క్రీ.శ. 470 వరకు పాలించెను. ఇతఁడు పరాక్రమశాలి, విజేత, వీరుఁడు, రాజ్యాంగవేత్త. ఇతనికి అనేక సామంతరాజు లుండిరి. ఇతఁడనేక రాజ్యములను జయించి దక్షిణాపథపతియై రాజసూయ, అశ్వమేధ, ఏకాదశాశ్వమేధ ములు, వాజపేయ, పౌణ్డరీక క్రతుసహస్రముల నొనర్చి పురుషమేధము కూడా చేసినట్లు శాసనముల వలనఁ దెలియుచున్నది.

మాధవవర్మ మహారాజు అశ్వమేధయాగ మొనరించుటకు ముందు పరిసర రాజ్యములను జయించి యుండును. శాలంకాయనులను, పల్లవులను, కళింగులను, ఆనందగోత్రికులను తదితర సామంతులను జయించి వాకాటకులతో యుద్ధమునకుఁ దలపడి యుండును. వాకాటక మహారాజు మాధవవర్మ బలపరాక్రమముల నెఱిఁగి తన కుమార్తెయగు మహాదేవి నిచ్చి వివాహము చేయుటవలన విష్ణుకుండిన వాకాటక వంశము లీవివాహ బంధము వలన కలిసిపోయినవి. వాకాటక రాజులు అశ్వమేధము లొనర్చినారు. మాధవవర్మ వాకాటక రాజకుమార్తెను వివాహమాడిన పిదప ఆమె ప్రోత్సాహమున యజ్ఞయాగాది క్రతువు లొనర్చి తన వైదికమత నిరతిని ప్రకటించుకొని, "దక్షిణాపథపతి" బిరుదము గాంచుటయే గాక, జగత్ప్రసిద్ధమైన బౌద్ధక్షేత్రమగు అమరావతిలోని బౌద్ధ స్తూపము అమరేశ్వరాలయముగా మార్పుచెందుటకు కారణభూతుఁడై వైదిక మతాభివృద్ధికిఁ దోడ్పడెను.

మాధవవర్మ మహారాజు కాలమున బౌద్ధమతము క్షీణించినది. శాసనము లందీరాజు "ఏకాదశాశ్వమేధావభృథావధౌత జగత్కల్మశస్యాగ్నిష్టోమ సహస్రయాజినోనేక సామన్తమకుట మణిఖచిత చరణయుగళ కమలస్య మహారాజ్యశ్రీ మాధవవర్మణః"[1] అనియు, ఏకాదశాశ్వమేధ బహుసువర్ణ పౌణ్డరీక వాజపేయ క్రతూసహస్ర సర్వమేధ రాజసూయ పురుషమేధాద్యాహరహ స్సమ్యగనుష్ఠితశ్రుతి విహితాశేష దుష్కరకర్మ కర్మానుష్ఠానస్య..."[2] అనియు వర్ణింపఁబడినాఁడు. ఇతఁడు తన రాజధానిని ఇంద్రపాల నగరము నుండి అమరావతికి మార్చెను.

దేవవర్మ

మాధవవర్మ కుమారుడు దేవవర్మ. తండ్రి యనంతరము విష్ణుకుండిన రాజ్యసింహాసన మధిష్ఠించెను. ఇతని పరిపాలనా కాలము మూడు సంవత్సరములు మాత్రమే. దేవవర్మ రెండవ మాధవవర్మ పట్టపు రాణి పుత్రుడు. ఈ రాజు "క్షత్రియ అవస్కంధ, ప్రవర్తత, అప్రతిమవిఖ్యాత, పరాక్రమస్య" అని మూడవ మాధవవర్మ వేయించిన ఈపూరు శాసనమున వర్ణింపబడినాడు. రెండవ మాధవవర్మ విజయములం దితడు తోడ్పడెననియు యజ్ఞములు క్రతువులు నిర్విఘ్నముగా కొనసాగుటకు సహకరించె ననియు భావింప వచ్చును.

1. E. I. Vol. XVII P. 337.
2. భారతి-జూలై, 1965.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతడు పల్లవుల దండయాత్రల నెదుర్కొనినను, వారితో జరిగిన ఒకానొక యుద్ధమున మరణించి యుండును. ఇతని పరిపాలనా కాలము క్రీ.శ. 470-473.

మూడవ మాధవవర్మ :

దేవవర్మ యనంతరము మూడవ మాధవవర్మ సింహాసన మధిష్ఠించెను. ఇతడు పరాక్రమవంతు డైనరాజు. పల్లవులు ఆక్రమించిన ఆంధ్ర భూభాగముల నీతడు తిరిగి జయించెను. ఇతడు సుదీర్ఘమైన కాలము పాలించి విష్ణుకుండిన సామ్రాజ్యమును విస్తృత మొనర్చెను. ఇతని పరిపాలనా కాలము క్రీ.శ. 473-522. ఈ రాజన్యుడు తన 47వ రాజ్యసంవత్సరమున ఈపూరు శాసనమును ఇంద్రశర్మ, అగ్నిశర్మ అను విప్రు లకు, మ్రొంతుకలిక గ్రామము నగ్రహారముగా జేసి ఇచ్చెను. శాసనమున "దేవవర్మ్మణః ప్రియపుత్రస్త్రి కూటమలయాధిపతిర్న్యవినయ సత్వసంపన్నో భగవచ్ఛ్రీ పర్వతస్వామిపాదానుధ్యాతో విష్ణుకుణ్డీ..." అని వర్ణింపబడినాడు. మాధవవర్మ పరిపాలనా కాలమున దేశమున సుస్థిర శాంతిభద్రతలు నెలకొల్పబడి ప్రజలు ప్రశాంత జీవనము గడుపుచుండిరి.

విక్రమేంద్రవర్మ :

మూడవ మాధవవర్మకు సంతతి లేకపోవుటవలననో లేక అతని కుమారులు రాజ్యపాలనకు దగిన వయస్సు వచ్చినవారు కాకపోవుట వలననో, రెండవ మాధవవర్మకు వాకాటక మహాదేవి వలన జన్మించిన విక్రమేంద్రవర్మ విష్ణుకుండిన సింహాసన మలంకరించెను. ఇతఁడు వృద్ధాప్యమున రాజై క్రీ.శ. 522-528 వరకు పాలించెను. ఇతడు శాసనములందు "మహారాజశ్రీ మాధవవర్మ్మణః ప్రియపుత్ర్యస్య వాకాటక మహాదేవీ సుతస్య సుహాకవేః పరమ సౌగతస్య మహారాజశ్రీ విక్రమేన్ద్రస్య"[1] అనియు "ఉభయవంశాత్మజాలంకార భూతః" "శ్రీమాధవవర్మ్మణః ప్రియసూనోర్విష్ణుకుండి వాకాటక వంశద్వయాలంకృతజన్మనః ప్రతాపోపనత సకలసామన్తమంజరీ పింజరితచరణ కమలయుగళస్య మహారాజశ్రీ విక్రమేంద్రభట్టారక వర్మణః"[2] అని వర్ణింప బడినాడు.

ఇంద్రభట్టారకవర్మ ;

ఇతడు విక్రమేంద్రవర్మ కుమారుడు. తండ్రి యనంతరము క్రీ.శ. 528లో రాజై క్రీ.శ. 556 వరకు పాలించెను. ఇంద్రభట్టారకుఁడు గొప్ప శూరుఁడు, రాజ్యతంత్రజ్ఞుఁడు. విష్ణుకుండిన రాజ్యము యొక్క కీర్తిప్రాభవములను బ్రతిష్ఠించి అనేకములైన యుద్ధములందు విజయుఁడై సుస్థిరమైన రాజ్యమును స్థాపించి పాలించెను. రామతీర్థ శాసనమం[3] దీమహారాజు "చతురుదధినృపతి మకుట మణిమయూఖ విచ్ఛురితపాదాంబురుహ పరమ మాహేశ్వరః శ్రీమానింద్రవర్మ్మాఖ్యరాజ..." అనియు, విక్రమేంద్ర భట్టారక వర్మ చిక్కుళ్ళ

---

1. భారతి-జూలై, 1965.
2. తుండి శాసనము : **A. P. Government Archaeological Series No. 8.**
3. **E. I. Vol. XII. P. 133.**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనమున,[1] "...స్ఫురన్నిసిత నిస్త్రింశ ప్రభావ భాసితాశేషజగన్మండలాధిష్ఠితస్య భ్రూభంగకారవినిర్ధూత సమగ్రదాయాదస్య అనేక చతుర్దంతసమర సంఘట్టద్విరదగణవిపుల విజయస్య యథావిధి వినిర్వ్యాపితఘటికా వాప్తపుణ్య సంచయస్య, సతతభూమి గో కన్యాహిరణ్య ప్రదాన ప్రతిలబ్ధపుణ్యా జీవితోపభోగస్య పరమ మాహే శ్వరస్య మహారాజస్య శ్రీ ఇంద్ర భట్టారకవర్మణః" అనియు ఇంద్రపాల నగర శాసనమున[2] "అనేక చాతుర్దన్త విజయాధి గతాశేష చక్రవర్తి క్షేత్రాధిపత్యస్యస్ఫురద్ఖడ్గకర సహస్రావలీ పరిగత స్వభుజదినకర ప్రభావ విధ్వస్తాశేషదాయాద మణ్డల ఘన తిమిర పటలస్య శ్రీన్ద్ర భట్టారకవర్మణః'' అనియు వర్ణింపబడినాడు. ఇంద్రవర్మ అగ్రహారములను, బంగారమును, గోవులను, కన్యలను దానము చేసెను. పెక్కు ఘటికాస్థానము లను నెలకొల్పి శాంతియుతముగ దేశమును పాలించెను.

విక్రమేంద్ర భట్టారక వర్మ :

ఈ మహారాజు ఇంద్రవర్మ జ్యేష్ఠ పుత్రుడు. బాల్యముననే రాజ్యభారము వహించి కడు సమర్థు డైన పాలకుడుగా ప్రఖ్యాతి వహించి పల్లవరాజు నోడించి, ఆంధ్రదేశమున సుస్థిర శాంతిభద్రతల నేర్పఱచి బ్రాహ్మణులకు దేవాలయముల కనేక అగ్రహారముల నొసంగి విష్ణుకుండిన వంశ ప్రతిష్ఠ నినుమడింప జేసెను. ఈతడు తన పదియవ విజయరాజ్య సంవత్సరమున చిక్కుళ్ళ శాసనమును, పదునొకండవ విజయరాజ్య సంవ త్సరమున ఇంద్రపాలనగర శాసనమును, పదునాలుగవ విజయరాజ్య సంవత్సరమున తుండి శాసనమును వేయించెను. చిక్కుళ్ళ శాసనమున[3] ''...మహారాజస్య శ్రీ ఇంద్రభట్టారకవర్మణః ప్రియజ్యేష్ఠ పుత్రో గరిష్ఠః శైశవఏవ సకలనృపగుణాలంకృతస్య సమ్యగధ్యారోపిత సకల రాజ్యభారః పరమ మాహేశ్వరో మహా రాజః శ్రీమాన్ విక్రమేన్ద్రవర్మణః'' అనియు, ఇంద్రపాల నగర సాసనమున[4] "శ్రీన్ద్రభట్టారకవర్మణః ప్రియ సూనుస్తదనురూపశౌర్యాతిశయ సమస్తరాజరిషి గుణసమ్పద్యోగ సామర్థ్య ప్రకృతిమణ్డలేన శైశవ ఏవారోపిత రాజ్యభారః పరమధార్మికో ధర్మ విజయీప్రణతానేక సామన్త మకుట మణిమయూఖోద్భాసిత వర చరణయుగళః శ్రీమాన్విక్రమేన్ద్రభట్టారకవర్మణః" అనియు వర్ణింపబడుటయేగాక పల్లవ సింహవర్మను జయించిన పిదప తన పదునొకండవ విజయరాజ్య సంవత్సరమున ''ఇరుణ్డెఱో'' గ్రామము నగ్రహారముగా జేసి బౌద్ధసంఘముల అనుభవము కొఱకు, మహాదేవి విహారమునకు దానమిచ్చి తన పరమత సహనమును ప్రక టించుకొనెను. ఇతని పరిపాలనా కాలము క్రీ.శ. 556-570.

రెండవ గోవింద వర్మ:

గోవిందవర్మ విక్రమేంద్ర భట్టారకవర్మ కుమారుడు. ఇతని అనుజుడు మాధవవర్మ బాల్య మున మరణించుటవలన, తండ్రి యనంతరము గోవిందవర్మరాజై క్రీ.శ. 570-573 వరకు పాలించెను. ఇతడు

---

1. E. I. Vol. IV P. 193.
2. భారతి-జూలై, 1965.
3. E. I. Vol. IV P. 193.
4. భారతి-జూలై, 1965.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాల తక్కువ కాలము పాలించెను. గోవిందవర్మ పొలమూరు శాసనమున[1] "అనేక సమరసంఘట్టవిజయినః పరనరపతి మకుటమణిమయూఖావదూత చరణయుగళస్య విక్రమాశ్రయస్య శ్రీగోవిందవర్మణః" అనియు ఈపూరు శాసనమున[2] "అపరిమిత బలపరాక్రమస్య పరమధార్మికస్య ప్రణత సకల సామంతస్యానేక గోహిరణ్య భూమి ప్రదానస్య మహారాజస్య శ్రీగోవింద వర్మణః'' అని వర్ణింపబడినాడు. దక్షిణా పథమున గోవింద వర్మ ప్రతిభావంతుడైన రాజుగా కీర్తిని పొందెను.

నాలుగవ మాధవవర్మ ;

గోవిందవర్మ కుమారుడు మాధవవర్మ బాల్యముననే సింహాసన మధిష్ఠించి సుదీర్ఘ కాలము వైభవముతో రాజ్యమును ఏలెను. ఇతడు సింహాసన మధిష్ఠించిన తరువాత సామంతరాజుల విజృంభణము నణచవలసి వచ్చెను. ఇతని కుమారుడు మంచన భట్టారకుడు. మాధవవర్మ వాక్యమును వేదవాక్యముగా ప్రజలు తదితర సామంతరాజులు పాలించుచుండిరి. ఇతడు తన శక్తిసామర్థ్యములతో విశాల సామ్రాజ్యము నేర్పరచి శాంతియుతముగ పాలించెను. ఇతడు రెండవ మాధవవర్మవలె ఏకాదశాశ్వమేధములు వేయి అగ్నిష్టోమములు, చేసినట్లు తెలియుచున్నది. ఇతనికి జనాశ్రయుడను బిరుదము కలదు. మాధవవర్మ రాజనీతిజ్ఞుడు. న్యాయధర్మాచరణములందు భక్తిశ్రద్ధలు కలవాడు. ఈతడు ఈపూరు శాసనమున[3] ''శ్రుతిమతి బలసత్వధైర్యవీర్య వినయసంపన్నః సకలమహీమండల మనుజపతి ప్రతిపూజిత శాసన, త్రిపరనగర భవనగతయువతి హృదయ నందనః స్వనయ బలమవిజిత సకల సామంతాతుల బలవినయనయ నియమ సత్వసంపన్నః సకలజగదవనిపతి ప్రతిపూజితావదూత జగత్కల్మషః సుస్థిరకర్మా మహారాజశ్రీ మాధవవర్మా''..."అనియు వర్ణింపబడినాడు.

పొలమూరు శాసనమున[4] ''అతుల బలపరాక్రమ యశోదాన వినయసంపన్నో దశశత సకల ధరణీతల నరపతి రవసిత వివిధ దివ్యస్త్రివరనగర భవనగతపరమయువతీజన విహరణరతిరనన్యనృపతిసాధారణ దాన మాన దయా ధర్మధృతి మతిక్షాంతి కాంతి శౌర్యౌదార్యగాంభీర్య ప్రభృత్యనేక గుణసంపజ్జనిత రయసముద్ధిత భూమండలవ్యాపి విపులయశో క్రతుసహస్రయాజి హిరణ్యగర్భప్రసూతః ఏకాదశాశ్వమేధావభృధస్నాన విగత జగదేనస్కః సర్వభూతపరిరక్షణ... విద్వద్విజ గురు వృద్ధతపస్వి జనాశ్రయో మహారాజ శ్రీ మాధవ వర్మా'' అని వర్ణింపబడినాడు. ఇతడు తన 37వ రాజ్యసంవత్సరమున ఈపూరు శాసనమును, 47వ రాజ్యసంవత్సరమున పొలమూరు శాసనమును వేయించెను. మాధవవర్మ మహారాజు సోమవంశీయుడగు చంద్రగుప్తుని ఓడించి అతని పుత్రికయగు చంద్రాదేవిని వివాహమాడెను. చంద్రగుప్తుడు పాలించిన ప్రాంతము నేటి కర్నూలు మండలములో నున్నది. శ్రీశైల పర్వతమునంటి చంద్రగుప్తుని కోట యున్నది. విష్ణుకుండిన మాధవవర్మ న్యాయపరిపాలనము చెప్పుకొనదగినది. న్యాయము చేకూర్చుటకు తన కుమారుని సహితము శిక్షించుటకు వెనుదీయని న్యాయశాలి. కావుననే మల్లికార్జునస్వామి మాధవవర్మ న్యాయమునకు మెచ్చి విజయవాడ యందు కనకవర్షము గురిపించినట్లు స్థానిక కథల వలన దెలియుచున్నది. ఇతని పరిపాలనా కాలము

1. J. A. H. R. S. Vol. VI P. 17.
2. E. I. Vol. XVII. P. 334.
3. E. I. Vol. XVII. P. 334.
4. J. A. H. R. S. Vol. VI. P. 17.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రీ.శ. 573-623. చాళుక్యు లాంధ్రదేశ మాక్రమించు నాటికి మాధవవర్మ వృద్ధుడయ్యెను. ఐనను పౌరుషముతో పోరాడి యుద్ధమున మరణించెను.

మంచన భట్టారకుఁడు:

విష్ణుకుండిన వంశములో మంచన భట్టారకుడు చివరివాడు. క్రీ.శ. 623లో జరిగిన యుద్ధమున మాధవవర్మ మరణింప రెండవ పులకేశి తమ్ముడు కుబ్జవిష్ణువర్ధనుడు విష్ణుకుండిన రాజ్యమాక్రమించెను. మంచన భట్టారకుడు సామంతుల సహాయమున చాళుక్యులతో పోరు సల్పుచుండెను. జయసింహవల్లభుడు రాజ్యమునకు వచ్చిన ఐదు సంవత్సరముల వరకును చాళుక్యులతో విష్ణుకుండిన వంశీయుడగు మంచన భట్టారకునితో యుద్ధములు జరుగుచుండెను. చివరకు జయసింహవల్లభుడు క్రీ. శ. 646 ప్రాంతమున మంచన భట్టారకుని సంహరించి విష్ణుకుండిన వంశము నంతరింప జేసెను. ఇట్లు అప్రతిహత శాసనులైన విష్ణుకుండినులు ఆంధ్రదేశమును సుమారు రెండున్నర శతాబ్దుల కాల మేకచ్ఛత్రముగ పాలించిరి. చాళుక్యులతో జరిగిన యుద్ధములం దోడిపోవుట వలన ఆంధ్రదేశమున విష్ణుకుండినుల పాలన మంతరించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము

శాసన స్వరూపము :

ఐదు రేకులుగల ఈ శాసనము నాగవరము నివాసియగు శ్రీ తమ్మళి ఆంజనేయులుకు లభించినది. నాగవరము ఇంద్రపాలగుట్ట, శిథిలమైన ఇంద్రపాలనగరము కలిసియే యున్నవి. శ్రీ తమ్మళి ఆంజనేయులు అసఫ్‌నహర్ కాలువ ప్రక్కన నున్న చేనిలో పునాది ఇటుకలు తీయించుచుండ మట్టికుండ బయలు పడినది. ఆ కుండ మట్టితో పూడియుండుటవలన, మట్టిని తీసివైచి చూడ ఉంక (ఉంగ) మధ్యన ఈ తామ్ర శాసనము భద్ర పరుపఁబడి యున్నది. కడియముతో నున్న ఈ శాసనము నతఁడు కడిగించి, అక్షరములను చదువుటకు ప్రయత్నించి విఫలుఁడై నాఁడు. నాలుఁగు సంవత్సరము లాతఁడీ శాసనమును తన ఇంటిలోని దేవుని గూటిలో నుంచి పూజించినాఁడు.

శ్రీ. పి. రాజారావుగారు. నాగవరమునకు దగ్గరలో నున్న కమ్మగూడెపు నివాసి. ఒక పర్యాయ మాయన శ్రీ ఆంజనేయులుగారింటికి వెళ్ళుట తటస్థించినది. మాటల సందర్భమున శ్రీ ఆంజనేయులుగారు రాజారావు గారికి తమ ఇంటనున్న శాసనముల విషయము చెప్పి వాటిని చూపించినారు. శ్రీ రాజారావుగారా శాసనములను తమ వద్దనుంచుకొని, కారణాంతరమున తమ ఇంటికి వచ్చిన శ్రీ కె. రమామనోహరరావుగారికి వప్పగించినారు. రెండుమాసముల కాలమీ శాసనములు శ్రీ రమామనోహరరావుగారి వద్దనే యుండెను.

ఒకనాఁడు శ్రీ రమామనోహరరావుగారు నాతో సంభాషించునప్పుడు "మా ఇంటిలో తామ్ర శాసనము లున్నవి" అనినారు. నా కెంతో ఆనందము కల్గినది శ్రీ రమామనోహరరావు గారితో వారి ఇంటికి వెళ్ళి దయతో వారొసంగిన రెండు శాసనములను తెచ్చినాను. అవి విష్ణుకుండినుల శాసనములు.

ఆకారాదికములు :

ఈ శాసనమున ఐదు రాగి రేకులున్నవి. ఒక్కొక్క రేకు పొడవు 25.8 సెం.మీ. వెడల్పు, 5.5 సెం.మీ. ఈ ఐదు రేకులును ఒక రాగి కడియమునకు దగిలించి యున్నవి. కడియము యొక్క చుట్టు కొలత 23.5 సెం.మీ. మొత్తము శాసనము తూకము కిలో 4 గ్రాములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదటిరేకు తూకము	167 గ్రాములు.
రెండవరేకు తూకము	165 గ్రాములు.
మూడవరేకు తూకము	158 గ్రాములు.
నాలుగవరేకు తూకము	168 గ్రాములు.
ఐదవరేకు తూకము	146 గ్రాములు.
కడియముసీలుతోకూడ	200 గ్రాములు.
మొత్తము.	1004 గ్రాములు.

కడియమునకు బిగించియున్న రాజముద్రికపై సింహలాంచన మున్నది.

ఈ శాసనమున ఐదు రాగిరేకులున్నను, ఒక రేకు మాత్రము వదిలివేయఁబడినది. శాసనము నాలుగవరేకు మొదటి ప్రక్కతో పూర్తిఐనది. శాసనము, మొదటిరేకు రెండవ ప్రక్కనుండి ప్రారంభింపఁబడినది. శాసనమున గల పంక్తుల మొత్తము సంఖ్య 32.

మొదటి రేకు రెండవ ప్రక్క	5 పంక్తులు.
రెండవ రేకు మొదటి ప్రక్క	6 పంక్తులు.
రెండవ రేకు రెండవ ప్రక్క	6 పంక్తులు.
మూడవ రేకు మొదటి ప్రక్క	6 పంక్తులు.
మూడవ రేకు రెండవ ప్రక్క	6 పంక్తులు.
నాలుగవ రేకు మొదటి ప్రక్క	3 పంక్తులు.
మొత్తము.	32 పంక్తులు.

శాసనపు రేకులకు ఎడమ వైపున. 1.2 సెం.మీ. వ్యాసముగల రంధ్రము లున్నవి.

ఈ శాసనమున రెండవ రేకు మొదటి ప్రక్క ఐదవ వరుసలోని చివరి అక్షరములు, చిలుముపట్టి చెడిపోయినవి. శాసనపు రేకుల కొసలు అక్షరములను కాపాడుట కంచులుగ తీర్పఁబడి యుండలేదు. విష్ణుకుండినుల శాసనము లన్నియు నిట్లే యున్నవి.

భాష:

ఈ శాసన భాష యంతయు సంస్కృతములో నున్నది. శాసనము మొదట శుభప్రతిపాదితమైన 'స్వస్తి' వాచకముతో ప్రారంభింపఁబడినది. 'జితంభగవతా' అను శ్లోకము తరువాత మూఁడవ రేకు రెండవ ప్రక్కలో ఐదవ వరుసలో నున్న మనుగీతా శ్లోకము వరకు గల శాసన భాగ మంతయు సంస్కృత వచనములో నున్నది. మూఁడు శ్లోకముల తరువాత ముగింపు వచనములో నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లిపి :

క్రీస్తుశకము నాలుగైదు శతాబ్దులలో నాంధ్రదేశమున వాడుకలో నుండిన తెలుఁగు లిపి లేక శాలంకాయనులనాటి వేంగీ లిపి ఈ శాసనమున వాడఁబడినది. శాసనాక్షరములు చక్కఁగా జెక్కఁబడినవి. పరిమాణమున కొన్ని వరుసలలో జిన్నవిగను మరికొన్ని వరుసలలో పెద్దవిగను ఉన్నను అక్షరములను శిల్పి కడు జాగరూకతతో జెక్కినాఁడు.

ఇవి గుండ్రఖత్తు అక్షరములు. ఈ యక్షరములు విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము[1] చిక్కుళ్ళ శాసనము[2] ఇంద్రభట్టారకవర్మ రామతీర్థ శాసనము[3]లోని అక్షరములను బోలి యున్నవి. ఈ శాసనమున సంఖ్యాసంకేతములు ప్రాచీన పద్ధతిలోనున్నవి. మొదటిరేకు రెండవప్రక్క ఎడమ వైపుననున్న రంధ్రమునకు పైభాగమున 'ఒకటి' గుర్తును, రెండవరేకు రెండవ ప్రక్క 'రెండు' గుర్తును మూఁడవరేకు రెండవప్రక్క 'మూడు' గుర్తును ఉన్నవి.

ఈ శాసనపు రేకులపైని చెక్కఁబడిన అంకెల గుర్తు లీ క్రింది విధముగ నున్నవి.

ఒకటికి-గుర్తు

రెండుకు-గుర్తు

మూడుకు-గుర్తు

విష్ణుకుండినుల ఇతర శాసనముల రేకులపైనను ఇట్టి గుర్తులున్నవి. ఈ సంఖ్యాసంకేతముల వలన శాసనపు రేకుల వరుసక్రమము తెలియును.

వర్ణక్రమము:

సంస్కృత భాషా సంప్రదాయము ననుసరించి శాసనమున వర్ణక్రమ మున్నది.

నిర్వాణము	—	నివ్వాణము.
మాధవ వర్మ	—	మాధవ వమ్మ్ర.
శౌర్య	—	శౌయ్య్ర.
ధైర్య	—	ధైయ్య్ర.
పర్ణాశ్రమ	—	పణ్ణాశ్రమ.
బలీవర్ద	—	బలీవద్ద్ర.
సంస్కారపూర్వ	—	సంస్కారపూవ్వ్ర.
శాస్త్రార్థ	—	శాస్త్రాత్థ్ర.

1. భారతి – జూలై, 1965.
2. E. I. Vol. IV. P. 193.
3. E. I. Vol. XII. P. 133.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లు నిర్వాణము, వర్మ, శౌర్య. ధైర్య ఇత్యాదులందు 'ఱ' వలపలగిలకకు పూర్వాక్షరము ద్విత్వముగ వ్రాయఁబడినది. శాసనమున మూడవరేకు మొదటిప్రక్క ఆరవ పంక్తిలో 'పేణ్కపఱ' అను గ్రామనామమున "ఱ" వ్రాయబడినది. సంపూర్ణముగా సంస్కృత భాషలో వ్రాయబడిన ఈ శాసనములో "ఱ" కు ప్రత్యేకత నీయఁబడినది. ఆనాఁడు తెలుఁగు వర్ణమాలలో శకటరేఫమునకుఁ బ్రత్యేక స్థానముండెను. కళింగ గాంగరాజగు అనంతవర్మ సేవిది గ్రామ తామ్రశాసనము[1] నాగరిలిపిలో చెక్కఁబడినది. ఆ శాసనమందు శకటరేఫము ప్రత్యేకముగ నున్నది. శకటరేఫము తెలుగుభాషలో నున్నను సంస్కృత శాసనములు దేవనాగరి లిపిలో వ్రాయఁబడినను, ఆయా శాసనములందు శకటరేఫము ప్రత్యేకముగా పేర్కొనఁబడుటనుబట్టి ఆయక్షర మునకుఁగల ప్రత్యేక ఉచ్చారణము తెలియుచున్నది.

శాసన విషయము ;

దాతయైన గోవిందవర్మ విష్ణుకుండిన మహారాజేంద్రవర్మ పౌత్రుఁడు. (శ్రీమహారాజేన్ద్రవర్మ్మణః సత్పౌత్రేణ) మాధవవర్మ పుత్రుడు. (మహారాజశ్రీ మాధవవర్మ్మణః సుపుత్రేణ) గోవిందవర్మ తన భుజ బలోత్సాహముల చేతను, ప్రభావానురాగముల చేతను, స్వరాజ్యమందంతటను వ్యాప్తకీర్తియై, శౌర్య ధైర్య ప్రతాపాను భావముల వలన శత్రువులచేత నితర రాజ్యాక్రమణ గలవాఁడై దానమానాదులచేత ననురక్తమగు వర్ణాశ్రమ పరిజనుఁడై గ్రామక్షేత్ర హిరణ్య ద్విరద తురగ గోబలీవర్ద శయనాసన యాన పాన భోజన భాజన భవన వసనా భరణ కన్యాదానములం జేయువాఁడును, వేలకొలఁది దాసుల దానము చేయువాఁడును, అనేక దేవాయతన విహార సభాప్రపా తటాకోదపానారామ ప్రతిసంస్కార పూర్వకములగు నుపకార కార్యములను జేయు వాఁడును విభూషిత దిగంతరుఁడును, భిక్షు ద్విజానాథ యాచకవ్యాధిత దీనకృపణ జనులచే ననుభవింపఁబడు న్యాయార్జిత ధనసమృద్ధి గలవాఁడును, నందఱకు నన్నిఁటిని దానము చేయువాఁడును, సకల శాస్త్రార్థ శ్రవణ పరిజ్ఞానము వలన నిహపరములందు సాటిలేని దూరదృష్టి కలవాఁడును, శూరులకు, కులీనులకును, నాశ్రయ భూతుఁడును, సకల ప్రాణికోటికిని రక్షణార్థ ముత్పాదింపఁబడిన..." అని ప్రశంసింపఁబడినాఁడు.

ఈ శాసనము గోవిందవర్మచేత నాతఁడు పాలింప మొదలిడినది మొదలభివృద్ధినొందు ముప్పది యేడవ సంవత్సరమందు వైశాఖ పూర్ణిమనాఁడు ఈయఁబడినది. (మహారాజశ్రీ గోవిందవర్మ్మణా ఆత్మనః ప్రవర్ద్ధమాన విజయరాజ్య సంవత్సరే సప్తత్రింశత్కే వైశాఖే పూర్ణ్ణమాస్యాం.")

గోవిందవర్మ ముప్పదియేడవ రాజ్యసంవత్సరమున వేయింపబడిన ఈ శాసనము బౌద్ధమతాను యాయియు, చతుర్వైశారద్యవిశారదుఁడును, అష్టాదశవేణికాత్మకమగు బుద్ధధర్మముచే సమలంకృతమూర్తి యును, ద్వాత్రింశన్మహా పురుషలక్షణోపలక్షితుఁడును, జరామరణ శోకాది బహువిధ సంసారదుఃఖమునందు పూర్తిగా మునిఁగిన ప్రాణికోటి నుద్ధరించుటకు అనేక కల్పములనుండి, అసంఖ్యేయముగా జేరిన పుణ్యజ్ఞాన సంభారమను భారము గలవాఁడును, రాగద్వేష మోహములనుండియు, జనన మరణాది దుఃఖములనుండియు, తప్పించుకొనిన వాఁడును, అప్రతిహతము, ననావరణము (నగు బుద్ధిచే) తెలియఁదగిన జ్ఞానమునంతయు తెలిసి కొనుటవలన నతివిజ్ఞానియునగు దశబలబలియను పూజ్యునికి-పదునాలుగవ ఆర్యసంఘమునుద్దేశించి, తల్లిదండ్రుల ఋణమును దీర్చునట్టియు, సర్వప్రాణులను రక్షించునదియు, సర్వవిధములగు దరిద్రములను, దుఃఖములను,

---

1. భారతి - ఆగష్టు, 1965.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపశమింపఁజేయు నిమిత్తము, తన పట్టమహిషియైన 'పరమమహాదేవిచే' విహారమునకు గంధ పుష్ప ధ్వజపాన భోజన శయనాసన గ్రాస-భైషజ్య ఆదిక్షేమములు కలుగుట కొరకు, ద్వావేమ్బ్రూదలపేణ్కాపలి' అను గ్రామము, నిధులు, దండకరవృష్టులు, ఉచ్ఛిష్టభాగము లన్నిఁటితోఁగూడ ధారాపూర్వకముగా దానము చేయఁబడినవి.

కాల నిర్ణయము :

గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము ననుసరించి విష్ణుకుండిన వంశము మహారాజేంద్ర వర్మతో నారంభ మగుచున్నది. మహారాజేంద్రవర్మకుఁ బూర్వమాతని పితృపితామహులు ఇక్ష్వాకు వంశీయుల సైన్యాధ్యక్షులుగనో, సామంతులుగనో నుండియుండవచ్చును. ఇప్పటి వఱకు లభించిన శాసనములను బట్టి విష్ణుకుండినులు బ్రాహ్మణ మతానుయాయులని చెప్పవచ్చును. వీరు ఏకాదశాశ్వమేధములు, క్రతుసహస్రములు చేసినవారు. ఇంద్రవర్మ రామతీర్థ శాసన మాతని 27వ రాజ్యకాల సంవత్సరమున జేష్ఠమాస శుక్లపక్ష సప్తమీ తిథినాఁడు తైత్తిరీయ శాఖా బ్రాహ్మణుఁడును, అంగిరస గోత్రుఁడును, అయిన సగ్నిశర్మకు పలికి రాష్ట్రము లోని 'పెరువాడక' గ్రామమును దానము చేసినట్లు తెలుపు చున్నది. పొలమూరు శాసనము ఈపూరు మొదటి శాసనము మాధవవర్మ కావించిన దానములను దెలుపును. పొలమూరు శాసనము మాధవవర్మ తన 47వ విజయ రాజ్యసంవత్సరము, ఫాల్గుణ పౌర్ణిమ సోమగ్రహణ నిమిత్తమున గౌతమ గోత్రజుఁడైన శివశర్మకు 'పులొంబూరు', గ్రామమును దానమిచ్చిన విషయమును, ఈపూరు మొదటి శాసనము మాధవవర్మ తన 37వ విజయరాజ్యసంవత్సరమున వత్సగోత్రజుడైన అగ్నిశర్మకు 'విలెంబలి' గ్రామమును దానమిచ్చిన విషయమును తెలుపుచున్నది.

రెండవ ఈపూరు శాసనము దేవవర్మ కుమారుడగు మాధవవర్మచే నీయబడినది. ఇతడు తన 47వ రాజ్యసంవత్సరమున వత్సగోత్రీకులగు అగ్నిశర్మ ఇంద్రశర్మలకు దానమిచ్చెను. ఈ శాసనము వలన విష్ణుకుండిన వంశములోని మూడు తరముల రాజులపేర్లు తెలియుచున్నవి.

చిక్కుళ్ళ, తుండి తామ్రశాసనములలో పేర్కొనబడిన దాత విక్రమేంద్ర భట్టారక వర్మ ఇతడు తన పదియవ రాజ్యసంవత్సరమున సోమగిరీశ్వర నాథునికి చిక్కుళ్ళ శాసనము నొసంగెను. ఈ శాసనము వలన విష్ణుకుండిన వంశములోని నాలుగు తరముల రాజుల పేర్లు తెలియు చున్నవి.

తుండి తామ్రశాసనము విక్రమేంద్ర భట్టారకవర్మ తన పదునాలుగవ విజయరాజ్య సంవత్సరమున కౌండిన్య గోత్రజుడును, ఆపస్తంబ సూత్రుడును, అగు, స్వామిశర్మకు తుండి గ్రామమును దానమొసంగిన విషయమును దెలుపుచున్నది.

విక్రమేంద్ర భట్టారక వర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమున అతని విజయరాజ్య సంవత్సరముతో పాటు శక సంవత్సరము సైతము పేర్కొనబడినది. విష్ణుకుండినుల శాసనములందు విజయరాజ్య సంవత్సరము తప్ప శకసంవత్సరమును బేర్కొను ఆచారము లేదు. విక్రమేంద్ర భట్టారకవర్మ వేయించిన ఈ శాసనము వలన అతనికి ఉత్తమాశ్రయుడను బిరుదమున్నట్లును, అతనితండ్రి ఇంద్రభట్టారక వర్మకు సత్యాశ్రయుడను బిరుద మున్నట్లును దెలియు చున్నది. విక్రమేంద్ర భట్టారకవర్మ శకసంవత్సరము 488 గడిచిన పిదప ఆ దానము గావించినాడు. (సాష్టాశీతిచతుశ్శతే శకవతే సంవత్సరాణాంగతే)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన వంశమునకు మూలపురుషుడు మాధవవర్మయని ఇంతవరకు లభించిన శాసనముల ననుసరించి చరిత్ర పరిశోధకులు విష్ణుకుండిన వంశ నిర్ణయము నీ క్రింది విధముగ గావించినారు.

మాధవవర్మ I
(క్రీ.శ. 420-455)

దేవవర్మ
(క్రీ.శ. 455-458)

మాధవ వర్మ
(క్రీ.శ. 458-488)

విక్రమేంద్రవర్మ I
(క్రీ.శ. 488-492-500)

ఇంద్రభట్టారక వర్మ.
(క్రీ.శ. 493-500-530)

విక్రమేంద్రవర్మ II
(క్రీ.శ. 530-540).

గోవిందవర్మ.
(క్రీ.శ. 540-546).

మాధవ వర్మ III
(క్రీ.శ. 546-610).

మంచనభట్టారకుడు.
(క్రీ.శ. 610-612).

पुस्तकालय
8679

ఇంతవరకు విష్ణుకుండిన వంశమునకు జెందిన తొమ్మిది మంది రాజుల చరిత్ర ప్రకటింపబడిన శాసనముల వలన (ఇంద్రపాల నగర తామ్రశాసనములు కాక) తెలియుచున్నది. చారిత్రకు లీ వంశీయుల కాలమును ఆయా రాజులు వేయించిన శాసనములందు పేర్కొనబడిన విజయరాజ్యసంవత్సరముల ననుసరించియు సమకాలీన రాజవంశీయుల శాసనముల ననుసరించియు నిర్ణయించినారు. కాని విష్ణుకుండినుల ఇంద్రపాలనగర తామ్రశాసనముల లోని రాజులపేర్లు, ప్రకటింపబడిన ఆరు తామ్రశాసనములలోని రాజులపేర్లు కలియు చున్నను గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము విష్ణుకుండిన వంశచరిత్రలో నూతన విషయములను జేర్చుటలో తోడ్పడుచున్నది.

గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్ర శాసనము

మహా రాజేంద్ర వర్మ

మాధవ వర్మ

గోవింద వర్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విక్రమేంద్ర భట్టారక వర్మ - ఇంద్రపాలనగర తామ్ర శాసనము

|

గోవింద వర్మ.

|

మాధవవర్మ.

|

విక్రమేందవర్మ.

|

ఇంద్రభట్టారకవర్మ

|

విక్రమేంద్ర భట్టారక వర్మ.

|

మాధవ వర్మ.

పైని పేర్కొన బడిన ఇంద్రపాలనగర తామ్రశాసనములోని రాజుల పేర్లనుబట్టి గోవింద వర్మ తన 37వ విజయరాజ్య సంవత్సరమున వేయించిన శాసనము, విక్రమేంద్ర భట్టారకవర్మ వేయించిన శాసనముకన్న ప్రాచీనమైనదని తెలియుచున్నది.

గోవిందవర్మ తన 37వ విజయరాజ్య సంవత్సరమున వేయించిన ఈ శాసనమును బట్టి మొదట విష్ణుకుండినులు బౌద్ధమతాభిమానము గల్గియుండిరని తెలియుచున్నది. గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్ర శాసనమున పేర్కొనబడిన 'పేణ్కపఱ' గ్రామము బౌద్ధవిహారమున కొసగ బడినది. మొదట విష్ణుకుండినుల యావాసము తెలంగాణములోని ఇంద్రపాలనగరము. ఈ నగరము వారి మొదటి రాజధాని. కాలక్రమమున సామ్రాజ్యము విస్తరించుట వలన, అమరావతి, వేంగీపురము, దెందులూరు, బెజవాడ నగరములు వీరికి రాజధానులైనవి.

ఇంద్రపాల నగరమున లభించిన రెండు తామ్రశాసనములననుసరించి పూర్వము ప్రకటింపబడిన శాసనములలోని రాజుల పేర్లను, విజయరాజ్య సంవత్సరమునుబట్టి విష్ణుకుండినుల కాలమును, వంశమును, నిర్ణయింపబడుచున్నవి.

ఇంతవఱకు లభించిన ఎనిమిది తామ్రశాసనముల ననుసరించి, విష్ణుకుండిన వంశీయులకు మూల పురుషుడు మహారాజేంద్రవర్మయని తెలియుచున్నది. ఇతడు క్రీ.శ. 388 ప్రాంతమున ఇంద్రపాలనగరమును రాజధానిగా రాజ్యమును స్థాపించెను. ఇతని కుమారుడు మొదటి మాధవవర్మ. మాధవవర్మ యనంతరము రాజ్యభారము వహించినవా డాతని తనయుడు మొదటి గోవిందవర్మ. ఇతడే తన 37వ విజయరాజ్య సంవత్సరమున ఇంద్రపాల నగర తామ్రశాసనమును వేయించెను.

విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమున పేర్కొనబడిన గోవిందవర్మ, మాధవవర్మ కుమారుడు. రెండవ మాధవవర్మకు తండ్రి. బౌద్ధవిహారమునకు 'పేణ్కపఱ' గ్రామము సగ్రహారముగా నొసంగుచు తన 37వ రాజ్యసంవత్సరమున ఇంద్రపాలనగర తామ్రశాసనము వేయించిన వాడు. ఈ ఇంద్రపాలనగర తామ్రశాసనముల ననుసరించి, చారిత్రకు లూహించిన మొదటి మాధవవర్మ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన వంశపు రాజులలో నాలుగవ రాజుగా, రెండవ మాధవవర్మగా గన్పట్టుచున్నాడు. ఈ రెండవ మాధవ వర్మకు ఇద్దరు భార్యలు. మొదటిభార్య పట్టపురాణి. ఆమె కుమారుడు దేవవర్మ రెండవభార్య వాకాటక రాజకుమారియైన మహాదేవి, ఆమెకు విక్రమేంద్రవర్మ జన్మించెను. రెండవ మాధవవర్మ యనంతరము దేవవర్మ రాజగుటకు గారణ మాతడు పట్టపురాణి తనయుడగుటయే, దేవవర్మ కుమారుడు మూడవమాధవవర్మ వేయించిన రెండవ ఈపూరు శాసనమున రెండవ మాధవవర్మ ప్రశంసింప బడినాడు. దేవవర్మకు మహారాజ శబ్దమున్నట్లీ శాసనమున కానరాదు. మూడవ మాధవవర్మ యనంతరము విక్రమేంద్రవర్మ తన వృద్ధాప్యమున సామ్రాజ్యాధికారము వహించెను.

విష్ణుకుండిన వంశము - రాజుల పరిపాలనా కాలము

మహా రాజేంద్ర వర్మ (క్రీ.శ. 388-390)
- మాధవ వర్మ I (క్రీ.శ. 390-398)
  - గోవింద వర్మ I (క్రీ.శ. 398-435)
    - మాధవ వర్మ II (క్రీ.శ. 435-470)
      - దేవ వర్మ (క్రీ.శ. 470-473)
        - మాధవ వర్మ III (క్రీ.శ. 473-522)
      - విక్రమేంద్ర వర్మ (క్రీ.శ. 522-528)
        - ఇంద్రభట్టారక వర్మ (క్రీ.శ. 523-554)
          - విక్రమేంద్ర భట్టారక వర్మ (క్రీ.శ. 554-570)
            - మాధవ వర్మ
            - గోవింద వర్మ II (క్రీ.శ. 570-573)
              - మాధవ వర్మ IV (క్రీ.శ. 573-623)
                - మంచన భట్టారక (క్రీ.శ. 623-624)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విక్రమేంద్ర భట్టారక వర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనకాలము, శక సంవత్సరము 488. అనగా క్రీ.శ. 566. విక్రమేంద్ర భట్టారకవర్మ చిక్కుళ్ళ శాసన మాతన పదియవ రాజ్యసంవత్సరములోను, ఇంద్రపాలనగర తామ్రశాసనము పదునొకండవ విజయరాజ్య సంవత్సరములోను, తుండి తామ్రశాసనము పదు నాలుగవ రాజ్యసంవత్సరములోను వేయింపబడినవి. ఐన విక్రమేంద్ర భట్టారక వర్మ రాజ్యమునకు వచ్చిన సంవత్సరము శ.సం. 476 అనగా క్రీ.శ. 554. తుండి తామ్రశాసనము విక్రమేంద్రవర్మ భట్టారకవర్మ పదునాలుగవ విజయరాజ్య సంవత్సరమున వేయించినది అనగా శకసంవత్సరము 489. (క్రీ.శ. 567). తరువాత క్రీ.శ. 570 వరకు అతడు జీవించి యుండ వచ్చును.

గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము ననుసరించి ఆంధ్రదేశమున విష్ణుకుండినుల పరి పాలనము క్రీ.శ. 388 నుండి ప్రారంభమైనట్లు తెలియుచున్నది. అనగా శాలంకాయన వంశీయు లాంధ్రదేశమును పాలించు చుండిన కాలమున విష్ణుకుండిన వంశీయుడగు మహారాజేంద్రవర్మ ఇంద్రపాల నగరమును రాజధానిగా తెలంగాణ ప్రాంతమును బాలించెను. మహారాజేంద్రవర్మకుమారుడు మొదటి మాధవవర్మ. మాధవవర్మ కుమారుడు గోవిందవర్మ. ఇంద్రపాలనగర తామ్రశాసనమును వేయించినవాడు.

విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమున గోవిందవర్మ ప్రశంస కలదు. ఈ గోవిందవర్మ, ఇంద్రపాలనగర తామ్రశాసనమును వేయించిన గోవిందవర్మయు నొక్కరే గోవిందవర్మ కుమారుడు రెండవ మాధవవర్మ. ఈతడే వాజపేయ, అశ్వమేధ, అగ్నిష్టోమాది యజ్ఞము లాచరించి, శక్తి సమన్వితుడై వాకాటక రాజకుమార్తెను వివాహ మాడినవాడు. ఈ రెండవ మాధవవర్మనే చారిత్రకు లింతవరకు లభించిన శాసనముల నాధారముగ మొదటి మాధవవర్మ యనియు, విష్ణుకుండిన వంశస్థాపకుడనియు నిర్ణయించి నారు. మాధ ర్మ తరువాత వంశక్రమమునకు, విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసన మందలి రాజుల పేర్లు సరిపోవుచున్నవి. కావున విష్ణుకుండిన వంశము మహారాజేంద్రవర్మతో ప్రారంభ మగుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్ర శాసనము

(శాసనము - శాసన ప్రతిబింబములు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్ర శాసనము

శాసనము - మూలము

మొదట రేకు — రెండవ ప్రక్క

1. స్వస్తి జితం భగవతాతేన సంబుద్ధేన కృపాత్మనా నిర్వ్వాణ
ప్రాప్తయేయేన సద్యోమార్గ్గః ప్రదర్శితః । సత్వసత్వ

2. త్యాగాభిజన నయవినయోత్సాహాది గుణగణసంపదా స్వయ
మధిగతరాజ్యాణాం సమ్యక్ప్రజాపాలనాత్ప్ర

3. థితావదాత పృథుయశసాం రాజ్ఞాం విష్ణుకుణ్డీనా మమల విపుల
సకల కులతిల

4. కేన శ్రీమహారాజేన్ద్రవర్మ్మ సత్పుత్రేణ మహారాజశ్రీ మాధవ
వర్మ్మణః సుపుత్రేణ స్వతయ

5. భుజబలోత్సాహ ప్రభావానురావాప్త స్వరాజ్యేన శౌర్య్య
ధైర్య్య ప్రతాపానుభావాద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన గోవిందవర్మ ఇంద్రపాల నగర తామ్రశాసనము



మొదటి రేకు - రెండవ ప్రక్క



రెండవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన గోవిందవర్మ ఇంద్రపాల నగర తామ్రశాసనము



రెండవ రేకు - రెండవ ప్రక్క



మూడవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ రేకు – మొదటి ప్రక్క

1. స్య సామన్తాక్రాన్తరాజ్యాంన్తరేణ దానమానాదిభి రనురక్త
వర్ణ్ణాశ్రమ స్వజన పరిజనేన గ్రామక్షేత్ర

2. హిరణ్య ద్విరద తురగ గోబలీవర్ద్ద శయనాసన యాన పాన
భోజన భాజన భవన వసనాభరణ కన్యా

3. దాసీ దాససహస్రాణాం దాత్రా అనేక దేవాయతన విహార
సభాప్రపా తటాకోదపానా

4. రామ ప్రతిసంస్కారపూర్వ్వకరణేనాలంకృత సకల దిగన్తరేణ
భిక్షుద్విజానాథ యాచక వ్యా

5. థిత దీనకృపణనోపభుజ్యమాన న్యాయాధిగత విభవ ధన
సముదయేనా సకల సకుత్సర్వ్వ

6. స్వత్యాగినా సకల శాస్త్రార్త్థ శ్రవణ పజ్ఞానాదిహ పరత్ర
చానన్య చక్షుషా విద్యచ్ఛూరమహా

రెండవ రేకు – రెండవప్రక్క

1. కులీజన సమాశ్రయేణ సకల సత్వధాతూత్రాణా యోత్పాదిత
మహాబోధివిత్తేన మహారాజశ్రీ

2. గోవిన్దవర్మ్మణా ఆత్మనః ప్రవర్ద్ధమాన విజయ రాజ్యసంవత్సరే
సప్తత్రింశత్కే వైశాఖే పూర్ణ్ణమాస్యాం భగ

3. వతో దశబలబలినః చతుర్వైశారద్య విశారదస్యాష్టాదశ
వేణీకబుద్ధధర్మ్మ సమలంకృ

4. తమర్త్తే ద్వాత్రింశన్మహాపురుషలక్షణ పరోపలక్షితస్య జాతిజరా
మరణ శోకాదిషు బహు

5. సంసార దుఃఖనిమగ్న సర్వ్వసత్వోత్తారణాయనేక కల్పాసంఖ్యే
యోపవీత పుణ్యజ్ఞాన సంభారభార

6. స్యాపగత రాగద్వేషమోహ జననమరణ దుఃణస్యా ప్రతిహతా
నావరణ సకలజ్ఞేయజ్ఞానా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ రేకు – మొదటి ప్రక్క

1. సమ్యక్సంబుద్ధస్యబుద్ధస్య మార్గ్గమభిప్రపన్నం నిర్విద్విరాగశీల శిక్షాధృ(ద్భు)తగుణాధ్యయన శ్రవణ చి
2. న్తన భావనాధ్యాన సమాధి సమాపత్త్యాదిభిగుణగణైరనుత్తరం పుణ్యక్షేత్రం త్రియానయాయినం చతుర్ద్ద
3. శమార్య్యసఙ్ఘముద్దిశ్య త్యాగపరిభోగాన్వయోమో పధిక (చో) పుణ్యక్రియావస్త్వభినిర్వ్వర్త్త
4. యిష్యతా మాతాపిత్రోః సర్వ్వసత్వానామ్ నిఖిల దారిద్ర్య దుఃఖోపశమహేతోః స్వస్యా అగ్ర
5. మహిష్యా పరమమహాదేవ్యా విహారస్య దీప ధూప గన్ధపుష్ప ధ్యజ పాన భోజన శయనాసన గ్రాస
6. భైషజ్య చేణ్డస్ఫుటిత శీణ్ణసంస్కారాది కుశల మూలానుపచ్ఛే దార్థ్థం ద్వావేమ్బ్రదల పేణ్కపటు

మూడవ రేకు – రెండవ ప్రక్క

1. నామధేయో గ్రామో ఉదకదానపూర్వ్వకం మతిసృష్టీసనిధిసోపనిధి సదణ్డకరవృష్టిసోచ్ఛిష్టభాగ
2. భోగప్రదేయ(ః) వారభటదూత వల్లభరాజపురుషై రప్రవేశ్యో విముక్త సకల పరిహారో విష్ణుకుణ్డి
3. కుల వంశ్యై రాజభిస్సంరక్షణీయో సంవర్ధ్ధనీయో చాస్థీతి రేషా స్థాపితస్థిత్యావిక్రమే పన్చ
4. మహాపాతకయోగః ప్రవృత్త పుణ్యక్రియావిచ్ఛే దేవానత్త దుఃఖభూయిష్ఠ నరకే తియ్య్ర
5. క్ప్రేతగతిష్య నిష్ఫకమ్మపిలోపభోగమసభవన్తి॥భవన్తిచాత్రమను గీతాశ్లోకా ॥
6. షష్టింవర్ష సహస్రాణి స్వర్గ్గేవసతి భూమిదః అక్షేప్తాచాను మన్తాచ తాన్యేవనరకే వసేత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన గోవిందవర్మ ఇంద్రపాల నగర తామ్రశాసనము



మూడవ రేకు - రెండవ ప్రక్క



నాలుగవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రాజముద్రతో గూడిన కడియము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ రేకు - మొదటి ప్రక్క

1. స్వదత్తాం పరదత్తాంవా యోహరేత వసున్ధరామ్ సవిష్టాయాం
క్రిమిర్భూత్వా పితృ భిస్సహపత్యతాం॥

2. బహుభిర్వసుధా తత్తా బహుభిశ్చానుపాలితా యస్య యస్యయదా
భూమి స్తస్య తస్యతదా

3. ఫలమ్॥ భుపిమేరూదధీయావద్దివీన్దురవిహారుతా తావచ్ఛ్రీ
విష్ణుకుణ్డీనాం పృథివీశాస్త్వ్య శాసనం॥

శాసనానువాదము:

స్వస్తి నిర్వాణప్రాప్తి కొరకు, ఎవడు సద్యోమార్గమును ప్రదర్శించినాడో (చూపినాడో) అట్టి కృపాత్ముడు సంబుద్ధుడు అయిన భగవానుడు జయము పొందుచున్నాడు. అనగా వానికి సర్వదా జయము లేక వానికి జయమగుగాక) సత్యము, సత్వము, త్యాగము ఉన్నతవంశసంజాతత్వము (అభిజాత్యము) నయవినయోల్సాహాది సద్గుణసంపత్తిచే స్వపరాక్రమంబున రాజ్యముంబొంది సత్క్రమ ప్రజాపాలనము వలన కీర్తిగాంచి అనేక దానములవలన విస్తారకీర్తిని బొందిన విష్ణుకుండిన రాజలోకములో నందటికిని తిలకాయమానుడగు శ్రీ మహారాజేంద్రవర్మ సత్పౌత్రుడై, మహారాజశ్రీ మాధవవర్మకు సుపుత్రుడై తన భుజబలోత్సాహముల చేతను, ప్రభావానురాగముంచేతను, స్వరాజ్యమందంతటను వ్యాప్తకీర్తియై శౌర్య ధైర్య ప్రతాపాను భావములవలన శత్రువులచేత నితరరాజ్యాక్రమణము గలవాడై దానమానాదులచే ననురక్తమగు వర్ణాశ్రమ స్వజన పరిజనుడై గ్రామక్షేత్ర హిరణ్యద్విరద తురగ గోబలీవర్ద శయనాసన యాన పాన భోజన భాజన భవన వసనాభరణ కన్యాదానములం చేయువాడును, వేలకొలది దాసుల దానము చేయువాడును ననేక దేవాయతన విహార సభాప్రపాతటాకోదపానారామప్రతిసంస్కార పూర్వకములగు నుపకార కార్యముల జేయువాడును, విభూషిత దిగంతరుడును, భిక్షు, ద్విజానాథ యాచకవ్యాధిత దీనకృపణ జనులచే ననుభవింపబడు న్యాయార్జిత ధనసమృద్ధి గలవాడును, సంఘమునకు సన్నిటిని దానము చేయువాడును, సకలశాస్త్రార్థ శ్రవణ పరిజ్ఞానము వలన నిహపరములందు సాటిలేని దూరదృష్టి కలవాడును, మాటలకు కులీనులకు నాశ్రయభూతుడును, సకల ప్రాణికోటికిని రక్షణార్థ ముత్పాదింపబడిన మహాబోధి విత్తము గలవాడును అగు మహారాజశ్రీ గోవిందవర్మచేత, అతడు పాలింప మొదలిడినది మొదలభివృద్ధినొందు ముప్పదియేడవ సంవత్సరమందు, వైశాఖ పూర్ణిమనాడు చతుర్వైశారద్య విశారదుండును, అష్టాదశ వేణికాత్మకమగు బుద్ధధర్మముచే సమలంకృతమూర్తియును, ద్వాత్రింశన్మహాపురుష లక్షణోపలక్షితుడును, జరా మరణశోకాది బహువిధ (దుఃఖములందును) సంసార దుఃఖములందును పూర్తిగా మునిగిన ప్రాణికోటి నుద్ధరించుటకు, అనేక కల్పములనుండి, అసంఖ్యేయముగా జేరిన పుణ్యజ్ఞాన సంభారమను భారము గలవాడును రాగద్వేష మోహములనుండి జనన మరణాది దుఃఖములనుండియు తప్పించుకొన్న వాడును, అప్రతిహతము ననావరణము (నగుబుద్ధిచే) తెలియదగిన జ్ఞానమునంతను తెలిసికొనుట వలన నతి విజ్ఞానియగు దశబలబలి యను పూజ్యునికి నభిప్రసన్నమగు బౌద్ధమార్గము నిర్విరాగ శీలశిక్షాచ్ఛ(దృ)తములు, మొదలగు గుణములనధ్యయనశ్రవణచిన్తన, కీర్తనభావనాధ్యాన సమాధిసమాపత్తి మొదలగు గుణగణములతో గూడినదై పుణ్యక్షేత్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రియానముల ననుసరించు పదునాల్గవ ఆర్యసంఘము నుద్దేశించి, పుణ్యకార్యములం దధికముగా వాడబడు వస్తు విశేషములు కలదియగుటచే దానమువలన ననుభవించుటకు దగిన దానినిగా తలిదండ్రుల యొక్క ఋణమును తీర్చునట్టియు, సర్వప్రాణులను రక్షించునదియు, సర్వవిధములగు దరిద్రములను, దుఃఖములను నుపశమింప జేయు నిమిత్తమై తన పట్టమహిషియైన పరమమహాదేవిచేత విహారమునకు దీప ధూప, గన్ధ పుష్ప, ధ్వజ, పాన, భోజన శయనాసన గ్రాస భైషజ్య-చేణ్డస్ఫుటిత శీర్ణసంస్కారములు మొదలగు క్షేమములు కలుగుట కొఱకు, 'ద్వావేమ్బఱదల పేణ్కపఱ' అను పేరుగల గ్రామము నిధులు, ఉపనిధులు, దండకరవృష్టులు, ఉచ్ఛిష్ట భాగము లన్నిటితోగూడ ధారాపూర్వకముగా దానము చేయబడినది. ఆ గ్రామము భటులు, దూతలు, ప్రభువులు, రాజపురుషులు మొదలగువారిచే చొరరానిదియు, నన్నిరకములు సుంకములచే వదిలివేయబడినదియు, విష్ణుకుండిన రాజ్యవంశ్యులగు రాజులచేత రక్షింపదగినదియు, నభివృద్ధిచేయదగినదియునై యున్నది. ఈ నియమము నుల్లంఘించిన యెడల మహాపాతక యోగము కలుగును. లేనిచో ప్రారంభించిన పుణ్యకార్యమును నాశన మొనరించుట చేత దుఃఖభూయిష్టమగు నరకవాసమందును, దుష్కార్యముచేసి ప్రేతమై కర్మలోపఫలము ననుభవించెదరు. ఇచ్చట మనుగీత శ్లోకములును ఉన్నవి.

భూదానము చేయువాడు అరువైవేల సంవత్సరములు స్వర్గమందు వసించును. దీనికి నాక్షేపము చెప్పువాడును, పరాక్షేపము నంగీకరించిన వాడును, నరకమందే నివసించును. స్వదత్తముగాని, పరదత్తము గాని యగు భూమిని, ఎవ్వడు హరించునో యాతడు మలమందలి క్రిమియై పితరులతోగూడ నధఃపతన మందు గాక, భూమి చాలమందిచే దానము చేయబడినది. భూమి చాలమందిచే పాలింపబడినది. ఏ యే కాలములందు భూమి యెవని యధీనమందున్నదో ఆయా కాలములలో నా ఫలము వారి వారికి జెందును. భువి, మేరుపర్వతము, ఉదధి, సూర్యచంద్రులు, వాయువు, ఎంతకాలము భూమిపై నుండునో అంతవఱకు శ్రీ విష్ణుకుండినుల యొక్క శాసనమును భూమి పాలించుగాక - శాసనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్ర శాసనము

శాసనము :

ఐదు రేకులుగల ఈ తామ్రశాసనము నాగవరము నివాసియగు శ్రీ తమ్మళి ఆంజనేయులుకు లభించినది. గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము లభించిన స్థలమందే ఈ శాసనము దొరికినది. రేకులన్నియు చిలుముపట్టి యక్షరములుకొన్ని చెదరి పోయినవి. ఈ శాసనపు గడియ మెచ్చుటను గనిపింపలేదు. శాసనములోని మొదటిరేకు ఎడమవైపు పైభాగము పగిలిపోయినది. ఈ శాసనపురేకులు శ్రీ తమ్మళి ఆంజనేయులు ద్వారా శ్రీ పి. రాజారావుగారికి, రాజారావుగారినుండి శ్రీ రమామనోహరరావుగారికి, వారినుండి నాకు లభించినవి.

ఈ శాసనము విష్ణుకుండిన వంశీయుడగు విక్రమేంద్ర భట్టారకవర్మ వేయించినది. ఇతడు ఇంద్రభట్టారకవర్మ కుమారుడు. విక్రమేంద్రవర్మ పౌత్రుడు. ఈ శాసనమున విష్ణుకుండిన వంశచరిత్ర గోవింద వర్మతో ప్రారంభ మగుచున్నది.

గోవింద వర్మ.
|
మాధవ వర్మ.
|
విక్రమేంద్ర వర్మ.
|
ఇంద్రభట్టారక వర్మ.
|
విక్రమేంద్ర భట్టారక వర్మ.
(శ. సం. 488)
|
మాధవ వర్మ.

ఆకారాదికములు :

ఈ శాసనమున ఐదు రాగిరేకు లున్నవి. ఒక్కొక్క రేకు పొడవు 18.8 సెం.మీ. వెడల్పు 6.5 సెం.మీ. ఈ రాగి రేకులకు గల కడియము, రాజముద్రిక ఎక్కడ పడిపోయినవో తెలియదు. నాగవరము వెళ్ళి శ్రీ తమ్మళి ఆంజనేయులుగారిని కడియము విషయమడిగి యుంటిని. వారు భూమిలో గణములోతు మట్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తీయించినాము. చుట్టుప్రక్కల వెతికించినాము ఎక్కడను కడియము జాడలేదని' చెప్పినారు. నేను ఇంద్రపాల నగర శిథిలములను జూచునప్పుడును, అచ్చటి శిలాశాసనముల ప్రతిబింబములు తీయునప్పుడును ఆ ప్రాంతీ మందంతటను కడియము గురించి వెతికి విఫలుడనైతిని.

మొత్తము శాసనపు రేకుల తూకము 1033 గ్రాములు.

మొదటిరేకు తూకము	182 గ్రాములు.
రెండవరేకు తూకము	212 గ్రాములు.
మూడవరేకు తూకము	230 గ్రాములు.
నాలుగవరేకు తూకము	209 గ్రాములు.
ఐదవరేకు తూకము	200 గ్రాములు.

∴ మొత్తమైదు రేకుల తూకము 1033 గ్రాములంటగా ఒక కిలో 33 గ్రాములు.

ఈ శాసన మైదు రేకులతో గూడియున్నను ఒక రేకు మాత్రము వదిలివేయబడినది. శాసనము నాలుగవ రేకు రెండవ వైపుతో బూర్తియైనది. మొదటి రేకు రెండవప్రక్క నుండి శాసనము ప్రారంభ మగుచున్నది.

ఈ శాసనమందలి పంక్తుల సంఖ్య 45.

మొదటి రేకు రెండవ ప్రక్క	7	పంక్తులు.
రెండవ రేకు మొదటి ప్రక్క	7	పంక్తులు
రెండవ రేకు రెండవ ప్రక్క	7	పంక్తులు.
మూడవ రేకు మొదటి ప్రక్క	6	పంక్తులు.
మూడవ రేకు రెండవ ప్రక్క	6	పంక్తులు.
నాలుగవ రేకు మొదటి ప్రక్క	6	పంక్తులు.
నాలుగవ రేకు రెండవ ప్రక్క	6	పంక్తులు.
మొత్తము	45	పంక్తులు.

ఐదు రేకులుగల ఈ తామ్రశాసనములోని మొదటిరేకు ఎడమ వైపునున్న రంధ్రమునుండి పై భాగమువరకు బగిలిపోయినది. మూడవరేకు రెండవ ప్రక్కలోని చివరి పంక్తిలో "తస్సర్వబాధపరిహారేణ ఇరుణ్డెతో నామ గ్రామోదత్తః" తరువాత అంగుళమున్నర చోటు వదిలివేయ బడినది. నాలుగవరేకు మొదటి ప్రక్క పైయంచు చిలుముపట్టి యక్షరములన్నియు జెదరిపోయినవి. అట్లే రెండవప్రక్క పైయంచు ప్రక్కగా నున్న అక్షరములలో గొన్ని చెడిపోయి చదువుటకు వీలుగాలేవు. ఈ నాలుగవరేకు ఎడమ వైపుగల రంధ్రము నుండి క్రిందివరకు బగిలిపోయినది. ఐదవరేకు ఎడమవైపు క్రిందిమూల విరిగిపోయినది. ఐదురేకులకు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.2 సెం.మీ. వ్యాసముగల రంధ్రములున్నవి. శాసనపుకడియము, రాజముద్రిక లభింపక పోవుటవలన శాసనమునకు సమగ్రమైన రూపమేర్పడలేదు. విష్ణుకుండిన గోవిందవర్మ యింద్రపాలనగర తామ్రశాసనపురేకుల వలె నీ శాసనపురేకుల కొస లక్షరములను, గాపాడుట కంచులుగ తీర్చబడిలేవు. శాలంకాయన, పల్లవ, బృహత్పలాయన, ఆనందగోత్రీకుల శాసనముల అంచులును దీర్చినట్లు లేవు.

భా ష :

ఈ శాసనము సంస్కృత భాషలో వ్రాయబడినది. శాసనారంభమున "దీప్త్యాదిఙ్మణ్డలంవ్యాప్తం యస్యబాలార్క తేజసః సత్యాశ్రయసుత శ్రీమాత్సజయత్యుత్తమాశ్రయః" అను శ్లోకమున్నది. నాలుగవరేకు మొదటి ప్రక్క మూడవపంక్తిలో "నిఘ్నతాం" అను శ్లోకమునుండి శాసనాంతమువరకు శ్లోకములున్నవి. తక్కిన శాసనమంతయు వచనములో నున్నది. శాసనము చివఅనున్న శ్లోకములు దానఫలమును దెలుపునవి. ఇందు శాసనము వేయబడిన కాలమును దెలుపు శ్లోకముకూడా కలదు. "సాష్టాశీతిచతుఃశతే శకపతే సంవత్సరాణాం గతే'' అను శ్లోక మీ శాసనమునకు మకుటము వంటిది.

చక్కని సంస్కృత వచనములో వ్రాయబడిన ఈ శాసనమున కాజ్ఞప్తి శ్రీ మూలరాజు. సత్రపులలో ముఖ్యుడు. ఈ శాసనము సంస్కృతభాషలో వ్రాయబడినదైనను, దానమీయబడిన ''ఇరుణ్డెఱో'' గ్రామ నామము తెలుగు దేశమునకు సంబంధించినది. విష్ణుకుండిన రాజన్యులలో రెండవ మాధవవర్మ బహుయాగముల నొనర్చినవాడు. అతని గూర్చిన వర్ణనము, విష్ణుకుండినులకు, సంబంధించిన ఇతర తామ్రశాసనములలో వలెనే యున్నది. ఈ విక్రమేంద్ర భట్టారకవర్మ శాసనభాషకు, గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనభాషకు నంతగా భేదము గనిపింపదు. శాసనాక్షరముల యొక్క యాకార పరిమాణములలో మాత్రము భేదమును గమనింప వచ్చును.

లి పి :

క్రీస్తుశకము ఆరేడు శతాబ్దులలో నాంధ్రదేశమందు వ్యాప్తిలో నుండిన తెలుగు కన్నడలిపి ఈ శాసనమున వ్రాయబడినది. వేంగిలిపి అనగా శాలంకాయనుల నాటి లిపి క్రమముగా బరిణామమునుజెంది తెలుగు కన్నడలిపిగా దిద్దుకొనినది. ఈ లిపి కొలది మార్పులతో జాళుక్యుల శాసనములందు గనిపించుచున్నది. పరిమాణమున నీ శాసనములోని యక్షరములు జిన్నవిగ నున్నవి. గోవిందవర్మ ఇంద్రపాలనగర శాసనమందలి యక్షరము లీ శాసనాక్షరములకన్న పెద్దవిగా నున్నవి. ఈ శాసనమందచ్చటచ్చట కొన్ని పెద్దవిగా నున్న అక్షరములును నున్నవి. ఇవియును గుండ్రఖత్తు అక్షరములే. కుబ్జవిష్ణువర్ధనుని చీపురుపల్లిశాసనము[1] తిమ్మాపురము శాసనము[2], పృథ్వీమూలుని గోదావరి శాసనము[3], చిక్కుళ్ళశాసనము[4]. ఇంద్రభట్టారకవర్మ రామతీర్థశాసనము[5]లలోని అక్షరములను బోలిన అక్షరము లీ శాసనమందున్నవి. ఈ శాసనమునగల కొన్ని యక్షరములటు శాలంకాయన లిపికిని, ఇటు చాళుక్య లిపికిని మధ్యస్థముగానుండి, లిపి క్రమపరిణామదశను సూచించుచున్నవి. మొదటి

---

1. I, A Vol XX P. 16.
2. E. I. Vol IX P. 318.
3. J. Bo. B. A. S. Vol XVI P. 114.
4. E. I. Vol IV P. 193.
5. E. I. Vol XII P. 133.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రేకు రెండవ ప్రక్క నెడమవైపు సంఖ్యాసంకేత మున్నది. అది 'ఒకటిని' సూచించును. రెండవరేకు రెండవ ప్రక్క ఎడమవైపు 'రెండు' గుర్తును, మూడవరేకు రెండవవైపు ఎడమప్రక్క 'మూడు' అంకె గుర్తును, నాలుగవరేకు రెండవప్రక్క ఎడమవైపు 'నాలుగు' గుర్తును ఉన్నవి. ఈ సంఖ్యా సంకేతములు, ఒకటవ, రెండవ, మూడవ, నాలుగవ రేకుల సంఖ్యను సూచించునట్లుగా నున్నవేగాని రేకుల ప్రక్కలను దెలుపునట్లు లేవు. గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమందును ఈ పద్ధతియే యనుసరింపబడినది. ఇందు సంఖ్యా సంకేతము లీక్రిందివిధముగా వ్రాయబడినవి.

ఒకటికి–గుర్తు

రెండుకు–గుర్తు

మూడుకు–గుర్తు

నాలుగుకు–గుర్తు

ఈ శాసనములోని నాలుగవరేకు రెండవ ప్రక్కతో శాసనము పూర్తియైనది. కావున ఐదవరేకు వదిలివేయబడినది.

శాసనమును జెక్కిన శిల్పి ఎంతో జాగరూకతతో నక్షరములను జెక్కినాడు. అక్షరములు వరుసలోనుండి చూచుట కందముగా నున్నవి.

వర్ణక్రమము:

ఈ శాసనములో వర్ణక్రమమునకు సంబంధించిన విశేషములున్నవి. మొదట సంస్కృతశ్లోకము తరువాత రెండవ పంక్తి ప్రారంభమున 'స్వస్తి' యున్నది. 'మండలం' అను పదము 'మణ్డలం' గా వ్రాయ బడినది. బాలార్క–బాలార్క్కగాను, దుష్కరకర్మ్యకర్మా–దుష్కరకర్మ్మ్య కర్మ్మాగాను, కర్మోద్భుత–కర్మ్మోద్భుత, శ్రీ పార్వతేయ పూర్వాపర–శ్రీపార్వ్వతేయ పూర్వ్వాపరలుగాను వ్రాయబడినవి.

ఇట్లు అనుస్వారమునకు బదులు అనునాసికాక్షరములు, రేఫమునకు పూర్వాక్షరము ద్విత్వముగను, రేఫమునకు బదులు "౯" వలపలగిలక వ్రాయబడినవి. అనుస్వారమును సూచించుటకు అక్షరము తలపైని చుక్కనుంచుట సంస్కృతములోవలె పాటింపబడిన ఆచారము. విసర్గ చిహ్నము రెండు చుక్కలతో సూచింప బడినది. ద్విత్వాక్షరములు, సంయుక్తాక్షరములు శాసనములో నెక్కువగా గనిపించుచున్నవి. మూడు అక్షర ములతో గూడిన అక్షరములును ఉన్నవి. ఇందలి అక్షరములలో స, య, న, గ అక్షరములు కొలది మార్పులతో నేడు మనము వ్రాయునట్టి అక్షరములను పోలియున్నవి. శాసనమందలి వర్ణక్రమములో దోషములు లేవు. ఈ శాసనమున మూడవరేకు రెండవప్రక్క చివరి పంక్తిలో ''ఇరుణ్డెటో'' నామ గ్రామములో 'ఱ' వ్రాయ బడినది. ఈ శకటరేఫము 'ది' వలె నుండి మధ్యన నడ్డుగీత కలిగియున్నది. ముడి గీతపైవరకు నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసన విషయము:

ఈ శాసనమునకు దాత విక్రమేంద్ర భట్టారకవర్మ శ్రీన్ద్రభట్టారకుని కుమారుడు. శ్రీన్ద్రభట్టారక వర్మణః ప్రియసూనుస్తదనురూపశౌర్యాతిశయ (రెండవరేకు మొదటిప్రక్క 6వ పంక్తి) విక్రమేంద్ర భట్టారకవర్మ "శౌర్యాతిశయముల చేతను, సమర్థమగు ప్రజాసమూహము గలదగుటచే... శైశవముననే రాజ్య భారము వహించిన వాడును, పరమధార్మికుడును, విజయవంతుండును, అఖిల సామంతరాజులు నమస్కరించు నపుడు కిరీటములందలి మణులకాంతులతో బ్రకాశించు పూజనీయ పాదద్వయము కల శ్రీమంతుడు" అని ఈ శాసనమున గీర్తింపబడినాడు.

ఈ విక్రమేంద్ర భట్టారకవర్మ కుత్తమాశ్రయుడను బిరుదమున్నట్లు తెలియుచున్నది. మొదటిరేకు రెండవప్రక్క మొదటిపంక్తి (నాలుగవరేకు రెండవప్రక్క మూడవపంక్తి) ఈతని తండ్రి ఇంద్రభట్టారకవర్మ సత్యాశ్రయబిరుదాంచితుడని శాసనారంభ శ్లోకమును బట్టి తెలియుచున్నది.

ఈ శాసనమున విష్ణుకుండిన వంశమున మూడవవాడును, మొదటి మాధవవర్మ పుత్రుడును నగు గోవిందవర్మ ప్రశంస కలదు. ఈ గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమును వేయించినాడు. వాకాటక మహాదేవిని వివాహమాడిన రెండవ మాధవవర్మ తండ్రి. విక్రమేంద్ర భట్టారకవర్మ శాసనమున విష్ణుకుండిన వంశమునకు జెందిన ఈ క్రింది రాజుల పేళ్ళు కనిపించుచున్నవి.

విక్రమేంద్ర భట్టారక వర్మ - ఇంద్రపాలనగర తామ్ర శాసనము

|

గోవింద వర్మ–I

|

మాధవవర్మ-II

|

విక్రమేంద్రవర్మ.

|

ఇంద్రభట్టారకవర్మ

|

విక్రమేంద్ర భట్టారక వర్మ.
(శ.సం. 488=క్రీ.శ. 566-567)

|

మాధవ వర్మ.

విష్ణుకుండినులలో రెండవ మాధవవర్మ వాకాటక రాజకుమార్తెను వివాహమాడినవాడు. ఇతడేకా దశాశ్వమేధ, బహుసువర్ణ, పౌణ్డరీక, వాజపేయాది క్రతుసహస్రముల నాచరించినవాడును, సర్వమేధ, రాజసూయ, పురుషమేధాది పుణ్యక్రతువులను యథావిధిగా నాచరించినవాడును, వేదోక్త సమస్త దుష్కర పుణ్య కర్మల ననుష్ఠించినవాడును, తూర్పు, దక్షిణము, పడమటి సముద్రములను, ఉత్తరమున రేవానది సలిలమును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరిహద్దుగాగల భూభాగమునకు ప్రభువైనవాడును" అని కీర్తింపబడినాడు. ఇతని పుత్రుడు విక్రమేంద్రవర్మ. విక్రమేంద్రవర్మకు మహారాజ బిరుదమున్న ట్లీశాసనమువలన దెలియుచున్నది. ఈ విక్రమేంద్రవర్మ, మాధవ వర్మ ప్రియపుత్రుడనియు, వాకాటకమహాదేవి కుమారుడనియు, మహాకవియనియు, బౌద్ధమతావలంబియనియు కీర్తింపబడినాడు. (మహారాజశ్రీ మాధవవర్మ్మణః ప్రియపుత్రస్య వాకాటకమహాదేవీసుతస్య మహాకవేః పరమ సౌగతస్య మహారాజశ్రీ విక్రమేంద్రస్య).

ఈ శాసనారంభమున విష్ణుకుండినులు "భగవత్స్వరూపుడగు శ్రీ పర్వతస్వామిపాదకమలములను ధ్యానించుటవలన సకల ప్రజాపరిపాలనాధికారమును బొందినవారును, బ్రహ్మక్షత్రతేజస్సును ధరించినవారును, విష్ణుమూర్తియొక్క పరాక్రమమును, నయసంపదను, గలిగినవారును" అని కీర్తింపబడుటయేగాక, "విష్ణుకుండిన వంశజులలో షడభిజ్ఞప్రతిహారియొక్క దర్శనానుగ్రహమువలన సుగతసిద్ధాంతములందు గౌరవము గలిగినవాడను, సర్వలోకమునకు దీటైన అందముతోగూడిన మహావిహారములను, నిర్మించుటవలన బ్రాహ్మణోపకారజనితంబగు, పుణ్యసంభారమును బొందినవాడగు మహారాజశ్రీ గోవిందవర్మ" అని రెండవమాధవవర్మ తండ్రియగు గోవిందవర్మ ప్రశంసింపబడినాడు.

విక్రమేంద్రభట్టారకవర్మ గతకాలమును గుఱించి చింతించువాడై స్వపరవంశముల కలంకారప్రాయులగు రాజర్షులనందరి నుచితరీతి గౌరవించి ధర్మబోధనము చేయుచుండగా దనకీర్తి కనురూపమగు పరాక్రమ ముండుటచే నితర రాజవంశములను దనవిగా జేసికొని (ఆత్మీయములుగా) పృథివీపతిపదమును గైకొనుట వలన నతిశయమగు, మహిమగల శ్రీ మాధవరాజను పేరుగలవానిని మనోహరాకారుని నయపరాక్రమాది గుణములతోగూడిన వానిని పుట్టుకవలన గౌరవార్హమగు విష్ణుకుండిన కులముయొక్క మహాత్మ్యమును దెలియజేసిన వానిని సర్వసామంతకుల తిలకాయమానుడగుటచే, వ్యక్తమొనరించు నాభిజాత్యము గలవానిని, అధికములైన గుణమణిదీప్తిసమూహముచే దిగంతరాళమును బ్రకాశింపజేయువానిని తన మూలరాజవంశమును దనజన్మచే ననుగ్రహించుటచేత సాగరము లక్ష్మిచేత నలంకరింపబడినట్లు చేయువానిని, ఎదురులేని వానిని కుమారునిగా బొంది పలురకముల నందములైన గొప్పకట్టడపు నేర్పుగలిగి అద్భుతములైన స్తూపములు, విహారములనెడు చూడామణులచే నలంకరింపబడిన దక్షిణాపథముయొక్క శ్రీపర్వతమునకు దూర్పుపడమర భాగములందున్న రాజసమూహములనెడు హారములమధ్య నిరుపమానమగునట్లు ప్రకాశించుటచేత కౌస్తుభమణివలె ప్రకాశించు కీర్తిశరీరము గలవాడును, గుణరూపసంపత్తులందు గోవిందు ననుసరించినవాడై మూర్తిమంతంబగు గోవిందరాజుయొక్క కీర్తిని పెంపొందింపజేయ గోరినట్లుగా ప్రతిష్ఠాపింపబడిన శ్రీమంతంబగు పరమభట్టారికా మహావిహారమునందు అస్మదభిషేకానంతరము వర్ధిల్లుచున్న పదునొకండవ విజయరాజ్యసంవత్సరమునందు గార్తికమాసమందలి కృష్ణపక్షమందు నష్టమినాడు నలుదిక్కులందున్న పూజ్యములగు భిక్షుసంఘములయొక్క అనుభవము కొఱకు సర్వదాన సహితముగా సమస్తవిఘ్నములను, దొలగించి 'ఇరుణ్డెఱో' అను గ్రామము దానముజేయబడినది.

ఈ శాసనమున దానము జేయబడినట్లు పేర్కొనబడిన గ్రామము 'ఇరుణ్డెఱో'. ఇంద్రపాలనగరమున బౌద్ధవిహార ముండెననుట కచ్చటి శిథిలములే తార్కాణము. ఈ విహారము పరమభట్టారికామహావిహారము. విహారప్రశంస గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమందును గలదు. గోవిందవర్మ 'పెణ్కపఱ' గ్రామము నగ్రహారముగా నీ విహారమునకు దానమిచ్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంద్రపాలనగరము దొలుత బౌద్ధుల కావాసమై యుండెను. బౌద్ధము క్షీణింపమొదలిడిన తరువాత వైదికమత విజృంభణము జరిగినది. శివాలయములు వెలసినవి. ఇంద్రపాలనగరమున శిథిలరూపమున నున్న హనుమదాలయములు, వేంకటేశ్వరాలయములు మున్నగునవి తరువాత నిర్మింపబడినట్టివి.

కాలనిర్ణయము :

ఈ శాసనమును వేయించిన విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రభట్టారకుని జ్యేష్ఠపుత్రుడు. ఇతడు శ.స. 488 ముగిసినపిదప తన విజయరాజ్యసంవత్సరమున వేయించిన శాసనమిది. అనగా క్రీ.శ. 566. ఈ శాసన మాతని యభిషేకానంతరము వర్ధిల్లుచుండిన పదునొకండవ విజయరాజ్య సంవత్సరమందు గార్తికమాస మందలి కృష్ణపక్షమం దష్టమినాడు సరియగు శకసంవత్సరము 488న వేయబడినది. ఈ శాసనకాలము నాధార ముగగాని గోవిందవర్మ శాసనకాలమును వివరించునపుడు విష్ణుకుండినుల కాలనిర్ణయము గావింపబడినది. ఇంద్రపాలనగర తామ్రశాసనముల వలన విష్ణుకుండిన రాజ్యస్థాపకుడు మహారాజేంద్రవర్మయనియు, విష్ణుకుండినులు దొలుత బౌద్ధ మతాభిమానులనియు ఇంద్రపాలనగరము మొదట బౌద్ధక్షేత్రముగానుండి, కాలక్రమమున శైవ మతకేంద్రముగా వర్ధిల్లినట్లు తెలియుచున్నది. ఈ నగరమిప్పుడు శిథిలావస్థలోనున్నది. విష్ణుకుండినుల నగరమగు ఈ ఇంద్రపాలనగరప్రాంతమును ద్రవ్వించినయెడల, భూగర్భమున దాగియున్న శాసనములు, ఆలయములు, వింతలు, విశేషములు, బౌద్ధారామస్తూపవిహారాదులు, నాణెములెన్ని బయల్పడునో పురావస్తుశాఖవారి కృషిఫలిత మున తెలియరాగలవని ఆశింపవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విక్రమేంద్రభట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్ర శాసనము

(శాసనము - శాసన ప్రతిబింబములు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విక్రమేంద్రభట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము

శాసనము - మూలము

మొదటి రేకు - రెండవ ప్రక్క

1. దీప్త్యాదిజ్మణ్డలంవ్యాప్తం యస్యబాలార్కతేజసః ।
సత్యాశ్రయ సుతశ్రీమాత్సజయత్యుత్తమాశ్రయః ॥

2. స్వస్తి భగవచ్ఛ్రీపర్వతస్వామి పాదానుధ్యానావాప్త ప్రజా
పరిపాలనాధికారాణాం బ్రహ్మక్షత్ర

3. తేజోభృతాం విష్ణువిక్రమ నయసమ్పదాం విష్ణుకుణ్డీనాం షడభిజ్ఞ
ప్రతిహార్యదర్శ

4. నానుగ్రహజనిత సుగతశాసనాభిప్రసాదస్య విబుధ భవన
ప్రతిస్పర్ధిశోభా

5. సముదయానేక మహావిహారప్రతిష్ఠాపనాధిగతానన్త బ్రాహ్మణ
పుణ్యసంభారస్య మహా

6. రాజశ్రీ గోవిన్దవర్మణః పుత్రస్యైకాదశాశ్వమేధ బహుసువర్ణ
పౌణ్డరీక వాజపేయ

7. క్రతూ సహస్ర సర్వమేధ రాజసూయ పురుషమేధాద్యాహరస్సమ్య
గనుష్ఠిత శ్రుతి వి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన విక్రమేన్ద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము



మొదటి రేకు - రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన విక్రమేన్ద్రి భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము



రెండవ రేకు - మొదటి ప్రక్క



రెండవ రేకు - రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ రేకు - మొదటి ప్రక్క

1. హితాశేష దుష్కరకర్మ్మకర్మ్మానుష్ఠానస్య ప్రాగ్దక్షిణాపరా
మ్భోనిధిరేవాసరిత్సలిలంపల

2. య విభూషణాయా భువోభర్తుర్మ్మహారాజశ్రీ
మాధవవర్మ్మణః ప్రియపుత్రస్య వాకాటక మహా

3. దేవీ సుతస్య మహాకవేః పరమసౌగతస్య మహారాజశ్రీ
విక్రమేంద్రస్య సూనో రనే

4. క చాతుర్దన్త విజయాధిగతాశేష చక్రవర్త్తి క్షేత్రాధిపత్యస్య
స్ఫురద్ఖడ్గ

5. కరసహస్రావలీ పరిగత స్వభుజదినకర ప్రభావ విధ్వస్తాశేష
దాయాద

6. మణ్డల ఘనతిమిరపటలస్య శ్రీన్ద్రభట్టారకవర్మ్మణః ప్రియ
సూనుస్తదనురూప

7. శౌర్య్యాతిశయ సమస్త రాజరిషి గుణసమ్పద్యోగ సామర్థ్య
ప్రకృతిమణ్డలేన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ రేకు - రెండవ ప్రక్క

1. శైశవ ఏవారోపిత రాజ్యభారః పరమధార్మ్మికో ధర్మ్మ విజయీ
ప్రణతానేక సామన్త మ

2. కుటమణిమయూఖోద్భాసిత వరచరణ యుగళః
శ్రీమాన్విక్రమేన్ద్రభట్టారకవర్మ్మణ

3. గతకాలభావినః స్వపరవంశాలంకార భూతాన్సర్వా
నేవ రాజరిషి సనురూపే

4. జనసత్కృత్యేత్థమవబోధయతి యథా ప్రథిత ప్రభావాన్వ రాజవంశే
సాత్మీ

5. భూత పృథివీపతి పదప్రసహ్యాహరణ వ్యక్త నిరతిశయమహి
మానం శ్రీమా

6. ధవ రాజాభిధానం సుతచ్ఛలేన మనోహరాకార బద్ధం నయ
పరాక్రమాదిగుణసన్దో

7. హమభిప్రజాతాయా విష్ణుకుణ్డీకుల బహుమతైక సంబన్ధితాభిఖ్యాత
మహాత్మ్యః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ రేకు - మొదటి ప్రక్క

1. మశేష సామన్తకుల తిలకాయమానాభిజన మనికల గుణమణి కిరణనిక

2. రవిచ్ఛురితం విపుల దిగన్తరాలం శ్రీపృథివీమూల రాజవంశ ముత్పత్తి పరిగ్రహేణ

3. శ్రియేవ సాగర మలంకృతవత్యా ప్రతివిషయమతి బహుప్రకార మణరమో

4. దార కర్మ్మార్ద్భుతస్తూప విహార చూడామణిభిరలంకృత సకల దక్షిణా

5. పథస్య శ్రీపార్వ్వతేయపూర్వ్వాపరక్షితిపతి పరంపరాహార మద్ధ్యనిరు

6. పమ విరాజితయా కౌస్తుభాయమాన యశోజన్మనః గుణరూప సంపద్భి

మూడవ రేకు - రెండవ ప్రక్క

1. రనుగత గోవిన్దస్య శ్రీగోస్ద[1] రాజస్యమూర్త్తి మతీం శ్రియం ప్రత్య విషయీకృత మ

2. నోరథయా పరమభట్టారికా మహాదేవ్యా శ్రీమదిన్ద్రపుర ముచ్చైరలంకర్త్తు కామ

3. యేవ ప్రతిష్ఠాపితే శ్రీమతి పరమభట్టారికా మహావిహారేస్మా ఖిప్రవర్ద్ధ మా

4. న విజయరాజ్య సంవత్సరై కాదశే కార్త్తికమాసకృష్ణపక్షాష్ట

5. మ్యాంచాతుర్ద్దిశార్యవర భిక్షుసంఘ పరిభోగాయ సర్వ్వ దాన సహి

6. తస్సర్వ్వబాధ పరిహారేణ "ఇరుణ్డెతో" నామ గ్రామోదత్తః

---

1. శ్రీ గోవిన్ద - అని చదువుకొన వలయును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ రేకు - మొదటి ప్రక్క

1. ...దేవరాజరిషిభిః శ్రుతి స్మృతి సదాచారానువృత్తిభిః—స....
క్షరి...

2. పాలనీయః యశ్చాత్రలోభ ప్రమాదాజ్ఞాన క్షుద్రపరివారదోష
వశాద్ధర్మ్మ

3. విలోపాయ ప్రవర్త్తేత తస్యేమాని స్మృతివిహితాని పాతకాని
భవన్తి ॥ నిఘ్న

4. తాం భర్తృ గోవిప్రబాల యోషిద్విపశ్చితః యోగతిస్సాభవేద్వృ

5. త్తిం హరతః ●సనాంకితమ్ ॥ బహుభిర్వ్వసుధాదత్తా బహు
భిశ్చాను పా

6. లితా యస్యయస్య యథాభూమి స్తస్యతస్య తదాఫలమ్ ॥ షష్టిం

నాలుగవ రేకు - రెండవ ప్రక్క

1. వర్ష సహస్రాణి స్వర్గ్గే తిష్ఠతి భూమిదః ఆక్షేప్తాచాను మన్తా
చనాస్యేవ

2. నరకేవసేత్ ॥ కృత్వాపల్లవభంగ పేంపబలం సింహాహ్వాయం
పల్లవం భూత్వా

3. పృత్యయదాగతః ప్రథమతశ్చక్రాభిధానం పురం ప్రాదాచ్చాసన
ముత్తమాశ్రయ

4. ఇతి ఖ్యాత స్తదేదంనృపః సాష్టాశీతి చతుః శతే శకపతే స్సంవ

5. త్సరాణాంగతే ॥ యే నోధృతాభర్తృ కులస్యలక్ష్మీ రథల్ప
త స్తీనయ వి

6. క్రమాభ్యాం ఆజ్ఞాపనాఖ్యాత కులప్రసూతః శ్రీమూలరాజః
సత్రపేషు ముఖ్యః

X — X

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన విక్రమేన్ద్రి భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము



మూడవ రేకు - మొదటి ప్రక్క



మూడవ రేకు - రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన విక్రమేన్ద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము.



నాలుగవ రేకు - మొదటి ప్రక్క



నాలుగవ రేకు - రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనానువాదము :

బాలసూర్యతేజోవిరాజమానుండగు నే రాజుయొక్క కీర్తిచే దిఙ్మండలము వ్యాపింపబడినదో అట్టి ఉత్తమశరణ్యుడును, పూజ్యుడునునగు సత్యాశ్రయుని కుమారుడు విజయము నందుచున్నాడు. స్వస్తి భగవత్స్వరూపులగు శ్రీ పర్వతస్వామి పాదకమలములను ధ్యానించుటవలన సకల ప్రజాపరిపాలనాధికారమును బొందినవారును, బ్రహ్మక్షత్రతేజస్సును ధరించినవారును, విష్ణుమూర్తియొక్క పరాక్రమమును, నయసంపదను కలిగినవారును, నగు విష్ణుకుండిన వంశ్యులలో షడభిజ్ఞప్రతిపాద్య ధర్మనానుగ్రహమువలన సుగతసిద్ధాంతములందు గౌరవము గలిగినవాడును, సర్వలోకములకు దీపమైన అందముతోగూడిన మహావిహారములను నిర్మించుటవలన బ్రాహ్మణోపకారజనితంబగు పుణ్యసంభారమును బొందినవాడును అగు మహారాజశ్రీ గోవిందవర్మ యొక్క పుత్రుడైనవాడును, ఏకాదశాశ్వమేధ బహుసువర్ణపౌణ్డరీక వాజపేయాది క్రతూసహస్రముల నాచరించినవాడును, వేదోక్త సమస్తపుష్కరపుణ్యకర్మల ననుష్ఠించినవాడును, పూర్వదక్షిణ పశ్చిమసముద్రములు, మూడు వైపులును రేవానదీజలములు త్తరమునను, రాజ్యమునకు విభూషణములుగా (ఎల్లలుగా) గలవాడును, అగు మాధవవర్మ యొక్క ప్రియపుత్రుడును, వాకాటకమహాదేవి కుమారుడును, మహాకవియై బౌద్ధమతావలంబియైన మహారాజశ్రీ విక్రమేంద్రునియొక్క కుమారుడును, బహుపర్యాయములు దిగ్విజయమొనర్చుటవలన సమస్తచక్రవర్తులయొక్క రాజ్యములపైని నాధిపత్యము గలిగియున్నవాడును, ప్రకాశమానమైన నిజభుజపరాక్రమ సహస్రదీప్తులచే దాయాది మండలరూపముననున్న సమస్తగాఢాంధకారపటలమును నశింపజేసినవాడగు, శ్రీన్దరిభట్టారకుని కుమారుడు తదనురూపశౌర్యాతిశయములచేతను, సమస్తరాజర్షిగుణ సదాచారసంపత్తిచేతను సమర్థమగు ప్రజాసమూహముగల దగుటచేత శైశవముననే రాజ్యభారము వహించినవాడును పరమధార్మికుడును, విజయవంతుడును, అఖిలసామంత రాజులు నమస్కరించునపుడు కిరీటములందలి మణులకాంతులతో బ్రకాశించు పూజనీయ పాదద్వయముకల శ్రీమంతుండగు విక్రమేంద్రభట్టారకవర్మ గతకాలమును గుఱించి చింతించువాడై స్వపరవంశముల కలంకారప్రాయులగు రాజర్షులందఱిని ఉచితరీతిని గౌరవించి ధర్మబోధకము జేయుచుండగా తనకీర్తికనురూపమగు పరాక్రమముండుటచేత నితరరాజవంశములను దనవిగా (ఆత్మీయములుగా) జేసికొని, పృథివీపతిపదమును బలత్కారముగా గైకొనుటచేత నతిశయమగు మహిమగల శ్రీ మాధవరాజను పేరుగలవానిని, మనోహరాకారుని, నయము, పరాక్రమము మొదలగు గుణములతో గూడినవానిని పుట్టుకవలన గౌరవార్హమగు విష్ణుకుండిన కులము యొక్క మహాత్మ్యమును దెలియజేసినవానిని సర్వసామంతకుల తిలకాయమానుడగుటచే వ్యక్తమొనరించు నాభిజాత్యముగల వానిని అవికలమురైన గుణమణిదీప్తిసమూహముచే దిగంతరాళమును బ్రకాశింపజేయువానిని తన మూలరాజవంశమును దనజన్మచే ననుగ్రహించుటచేత సాగరము లక్ష్మిచేత నలంకరింపబడినట్లు చేసినవానిని, ఎదురులేనివానిని కుమారునిగాపొంది, పలురకముల నందములైన స్తూపములు విహారములనెడు చూడామణులచేత నలంకరింపబడిన దక్షిణాపథముయొక్క శ్రీపర్వతమునకు దూర్పువైపుర భాగములందున్న రాజసమూహములనెడు హారముల మధ్య నిరుపమానముగునట్లు ప్రకాశించుటచేత కౌస్తుభమణివలె ప్రకాశించు కీర్తిశరీరము కలవాడును, గుణరూప సంపత్తులందు గోవిందు ననుసరించినవాడై మూర్తిమంతమగు గోవిందరాజుయొక్క కీర్తిని పెంపొందింపజేయు కోరికచేతను, పరమభట్టారికా మహాదేవిచేత ఇంద్రపురము నలంకరింపజేయు గోరునట్లుగా ప్రతిష్ఠాపింపబడిన శ్రీమంతంబగు పరమభట్టారికా మహావిహారమునందు అస్మదభిషేకానంతరము వర్ధిల్లుచున్న పదునొకండవ విజయ రాజ్యసంవత్సరమునందు కార్తికమాసమందలి కృష్ణపక్షమందు అష్టమినాడు నలుదిక్కులందున్న పూజ్యములగు భిక్షుసంఘములయొక్క అనుభవముకొఱకు సర్వదానసహితముగా సమస్తవిఘ్నములను దొలగించి 'ఇరుణ్డెఱో' అనుగ్రామము దానము చేయబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవతలచేతను, రాజులచేతను, ఋషులచేతను, శ్రుతిస్మృత్యుక్త సదాచారానుష్ఠానయుక్తులగు వారి
చేతను నిది సంరక్షింపదగినది. ఎవడిచ్చట లోభము, ప్రమాదము, అజ్ఞానము, క్షుద్రపరివారము మొదలగు
దోషములవలన, ధర్మవిలోపమునకు ప్రయత్నించునో వానికీవేదోక్తములైన పాతకములు సంభవించును.
ప్రభువులకు గోవులకు విప్రులకు, బాలురకు స్త్రీలకు, విద్వాంసులకు నపకారముజేయువాని కెట్టిగతియగునో యట్టిదే
వేసినశాసనము నుల్లంఘించినవానికి నగును. పూర్వము భూమి చాలమందిచే దానము చేయబడినది. ఏయే సమయ
ములలో భూమి ఎవరెవరికి సంబంధించియున్నదో వారివారికి, ఆ భూమియొక్క అనుభవము ఫలితము చెందును.
అరవైవేల సంవత్సరముల కాలము భూదానము చేసినవాడు స్వర్గములో నివసించును. దానికాక్షేపము పలుకు
వాడును, ఆక్షేపము ననుమతించువాడును నరకమందే నివసింతురు. పల్లవునివలె (విటునివలె) స్వల్పబలముగల
సింహాహ్వయుడను పల్లవుని భంగపఱచి తిరిగివచ్చి మొదటగా శక్రాభిదానమను పట్టణమును ఉత్తమాశ్రయుడను
పేరునకీర్తిగాంచిన రాజు దానముచేసెను. ఆ దానము శకసంవత్సరము సాష్టాశీతి చతుశ్శతమునందు (శా.శ.488)
గడిచినపిదప జరిగినది. ఎవరిచేత ప్రభువంశముయొక్క పతనమందుచున్న కీర్తి యుద్ధరింపబడినదో, నయ
విక్రమములచేత-కులమునందు పుట్టిన సత్రపులలో ప్రముఖుడైన శ్రీ మూలరాజు శాసనమున కాజ్ఞప్తి.

❊❊

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండినులు - కాలనిర్ణయము

ఈ గ్రంథమున ప్రచురింపబడుచున్న ఇంద్రపాలనగర తామ్రశాసనములలో గోవిందవర్మ తన 37వ రాజ్యసంవత్సరమున వేయించిన శాసనము[1]ను విక్రమేంద్ర భట్టారకవర్మ తన 11వ రాజ్యసంవత్సరమున వేయించిన శాసనము[2]ను నేను లోగడ ప్రకటించితిని. చారిత్రక దృష్టితో జూచిన నీ శాసనముల కెంతేని ప్రాముఖ్యము గలదు. విష్ణుకుండిన వంశమునుగూర్చి నూతన విషయములు తెలిసికొనుటకీ శాసనము లుపయోగ పడుచున్నవి. ఈ వంశీయుల కాలనిర్ణయమునకు విక్రమేంద్ర భట్టారక వర్మ వేయించిన శాసనము మిక్కిలి ఉపయోగముగ నున్నది.

సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు డా॥ మారేమండ రామారావుగారు ఇంద్రపాలనగర తామ్రశాసనముల గూర్చి **"New light on Vishnukundins"** అను వ్యాసమును **Journal of Indian History Vol. XLIII Part III** లో ప్రకటించి తమ అభిప్రాయమును దెలిపినారు. డా॥ మారేమండ రామారావుగారు నాకు గురుతుల్యులు. వారు ప్రకటించిన భావములతో నే నేకీభవింప లేనందులకు జింతిల్లుచు, విష్ణుకుండినుల వంశనిర్ణయమున, కాలనిర్ణయమున ఇంతకుమున్ను 'భారతి' పత్రికలో ప్రకటించిన విధమునే సమర్థించుచు ఈ గ్రంథమున చేర్చుచున్నాను.

ముఖ్యముగా డా॥ మారేమండ రామారావుగారు, విష్ణుకుండినుల రాజ్యారంభ కాలమును, రాజ్య పతన కాలమును, గోవిందవర్మ శాసనమున బేర్కొనబడిన రాజుల విషయమునను నా వాదము నంగీకరింప లేదు. విష్ణుకుండినులు క్రీ.శ. 450 నుండి రాజ్యపాలన మారంభించినట్లు డా॥ రామారావుగారు తెలిపినారు. నేను భారతిలో ప్రకటించిన గోవిందవర్మ శాసనమున విష్ణుకుండిన మహారాజేంద్రవర్మ క్రీ.శ. 388లో రాజ్యము స్థాపించినట్లు తెలిపితిని.

విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున పేర్కొనబడిన పల్లవ సింహవర్మను క్రీ.శ. 600-630 వఱకు కంచి రాజధానిగా ఆంధ్రదేశ తూర్పుతీరము వఱకు పాలించిన మొదటి మహేంద్రవర్మయొక్క తాతగా, డా॥ మారేమండ రామారావుగారు గుర్తించినారు. ఈ పల్లవ సింహవర్మ క్రీ.శ. 555–575 వఱకు బాలించినట్లు నిర్ణయించినారు.

---

1. భారతి-జూన్ 1965 P- 14–28.

2. భారతి-జూలై 1965 P- 2-14.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన వంశవృక్షమును, రాజులు పాలించిన కాలమును, విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున పేర్కొనబడిన శకసంవత్సరము ననుసరించి నిర్ణయించినారు[1]. డా॥ రామారావుగారు నిర్ణయించిన కాలము నంగీకరింపక, విష్ణుకుండిన వంశమునకు, కాలమునకు సంబంధించిన విషయములను క్లుప్తముగా తెలుపుట సమంజసమని భావించి ఇచట వ్రాయుచున్నాను.

ఇంద్రపాలనగర తామ్రశాసనముల వలన మనకు విష్ణుకుండిన వంశీయులకు సంబంధించిన నూతన విషయములు దెలియుచున్నవి. గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము వలన విష్ణుకుండిన వంశకర్త మహారాజేంద్రవర్మయనియు, అతని కుమారుడు మాధవవర్మ-మాధవవర్మ కుమారుడు గోవిందవర్మ యనియు తెలియుచున్నది. గోవిందవర్మ తన 37వ విజయరాజ్య సంవత్సరమున వేయించిన ఈ శాసనమున "సత్వసత్య త్యాగాభిజన నయవినయోత్సాది గుణగణసంపదా స్వయమధిగతరాజ్యానాం, సమ్యక్ప్రజాపాలనాత్ప్రథితావదాత పృథుయశసాం రాజ్ఞాం విష్ణుకుణ్డీనా మమల విపుల సకలకులతిలకేన శ్రీమహారాజేన్ద్రవర్మణ సత్పౌత్రేణ మహారాజశ్రీ మాధవవర్మణః సుపుత్రేణ స్వతయ భుజబలోత్సాహప్రభావానురాగావాప్త స్వరాజ్యేన...మహారాజశ్రీ గోవిన్దవర్మణా..." అని వర్ణింపబడుట వలన విష్ణుకుండినులు స్వపరాక్రమంబున రాజ్యమును బొందిరని తెలియుచున్నది. అనగా సత్వము, సత్యము, త్యాగము, ఉన్నతవంశసంజాతత్వము, నయవినయోత్సాహాది సద్గుణ సంపత్తిచే స్వపరాక్రమంబున రాజ్యమును బొంది, ప్రజాపాలనము వలన గీర్తిగాంచి అనేక దానముల వలన విస్తార కీర్తిం బొందిన విష్ణుకుండిన రాజలోకములో నందఱికిని తిలకాయమానుడగు శ్రీ మహారాజేంద్ర వర్మ సత్పౌత్రుడై, మహారాజశ్రీ మాధవవర్మకు సుపుత్రుడై తన భుజబలోత్సాహముల చేతను... మహోదధి విత్తము గలవాడును అగు మహారాజ గోవిందవర్మ... వర్ణింపబడినాడు.

ఇంద్రపాల నగర తామ్రశాసనముల వలన దెలియుచున్న ముఖ్య విషయములు:

I గోవిందవర్మ శాసనమున పేర్కొనబడిన 1. మహారాజేంద్రవర్మ 2. మాధవవర్మ 3. గోవిందవర్మ.

---

1. "... The commencement of Vishnukundin rule has to be assigned to about the middle of the Fifth Century. A.D. and its end to 615 A.D.

Taking saka 488 expired. Corresponding to 566-567 A D. and the regnal years mentioned in the C.P. grants as the basis the Chronology of the Vishnukundins may be restated as follows.

Vikramendra varman	450 - 458.
Govinda varman	458 - 468.
Madhava varman	468 - 518.
Vikramendra—I.	518 - 528.
Indra Bhattaraka varman	528 - 555.
Vikramendra varman—II.	555 - 566.
Indra varma	566 - 570.
Madhava varman	570 - 575.
Govinda varman	575 - 615.

—Journal of Indian History Vol. XLIII Part III.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

II విష్ణుకుండినులు బౌద్ధమతానుయాయులు. బౌద్ధమతాభిమానులు. వైదికమతానుయాయులు. శ్రీ పర్వతస్వామి పాదానుధ్యాతలు. —క్రతుసహస్ర యాజినులు.

III ఇంద్రపాలనగరము ---బౌద్ధవిహారము.

IV విష్ణుకుండినుల కాలనిర్ణయమునకు సంబధించిన విక్రమేన్ద్ర భట్టారకవర్మ శాసనమున పేర్కొనబడిన శక సంవత్సరము 488.

V విక్రమేంద్ర భట్టారకవర్మ శాసనమున బేర్కొనబడిన గోవిందవర్మ —వాకాటక రాజకుమారిని వివాహమాడిన మాధవవర్మ తండ్రి. విష్ణుకుండినులు బ్రహ్మక్షత్ర తేజము గలవారు.

VI విక్రమేంద్రభట్టారకవర్మ కుమారుడు మాధవవర్మ.

VII విక్రమేంద్రభట్టారకవర్మచే నోడిపోయిన పల్లవసింహవర్మ

VIII విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున కాజ్ఞప్తి సత్రపులలో ప్రముఖుడైన శ్రీమూలరాజు.

పైని పేర్కొనబడిన విషయముల నొక్కొక్కదానిని గ్రహించి విపులీకరించిన విష్ణుకుండినుల విషయమున గల సంశయములు కొంతవఱకు దీరుననుటలో సందేహము లేదు.

I గోవిందవర్మ శాసనమున పేర్కొనబడిన 1. మహారాజేంద్రవర్మ 2. మాధవర్మ 3. గోవిందవర్మ :

విష్ణుకుండినులకు సబంధించిన ఆరు తామ్రశాసనములు ఒక శిలాశాసనము ప్రకటింపబడినట్లు గ్రంధారంభమున దెలియజేసితిని.

1. ఈపూరు శాసనము
   - మాధవవర్మ
   - దేవవర్మ
   - మాధవ వర్మ
   - (47వ రాజ్య సంవత్సరము)

2. రామతీర్థ శాసనము
   - మాధవ వర్మ
   - విక్రమేంద్ర వర్మ
   - ఇంద్ర వర్మ
   - (27వ రాజ్య సంవత్సరము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. చిక్కుళ్ళ శాసనము

|

మాధవ వర్మ

|

విక్రమేంద్ర వర్మ

|

ఇంద్ర భట్టారక వర్మ

|

విక్రమేంద్ర వర్మ

(10 రాజ్య సంవత్సరము)

4. తుండి శాసనము

|

మాధవ వర్మ

|

విక్రమేంద్ర భట్టారక వర్మ

|

ఇంద్ర వర్మ

|

విక్రమేంద్ర భట్టారక వర్మ

(14వ రాజ్య సంవత్సరము)

5. ఈపూరు శాసనము

|

గోవింద వర్మ

|

మాధవ వర్మ

(37వ రాజ్య సంవత్సరము)

|

మంచన భట్టారకుడు

6. పొలమూరు శాసనము

|

విక్రమేంద్రవర్మ

|

గోవింద వర్మ

|

మాధవ వర్మ

(48వ రాజ్య సంవత్సరము)

ఇంద్రపాలనగర శాసనములు

గోవిందవర్మ శాసనము

|

మహారాజేంద్రవర్మ

|

మాధవ వర్మ

|

గోవింద వర్మ

(37వ రాజ్య సంవత్సరము)

విక్రమేంద్ర భట్టారకవర్మ శాసనము

|

గోవింద వర్మ

|

మాధవ వర్మ

|

విక్రమేంద్రవర్మ

|

విక్రమేంద్ర భట్టారక వర్మ

(11వ రాజ్య సంవత్సరము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. రామతీర్థ శాసనము 2. చిక్కుళ్ళ శాసనము 3. తుండి శాసనము 4. ఈపూరు శాసనము 5. పొలమూరు శాసనముల ననుసరించి, శాసనములలో పేర్కొనబడిన రాజులపేళ్ళు, విక్రమేంద్ర భట్టారకవర్మ వేయించిన ఇంద్రపాలనగర శాసనములలోని రాజుల పేళ్ళతో సరిపోవుచున్నవి. కాని విక్రమేంద్ర భట్టారకవర్మ శాసనమున పేర్కొనబడిన గోవిందవర్మ పేరు పైని తెలుపబడిన ఐదు శాసనములందు లేదు. పొలమూరు, ఈపూరు శాసనములందు పేర్కొనబడిన గోవిందవర్మ మాధవవర్మ తండ్రిగా చెప్పబడినాడు. విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున పేర్కొనబడిన గోవిందవర్మ సైతము మాధవవర్మ తండ్రిగా తెలుపబడినాడు. ఈ మాధవవర్మలు వేర్వేరని చెప్పుట కవకాశమున్నది. విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున బేర్కొనబడిన మాధవవర్మ, గోవిందవర్మ పుత్రుడు. వాకాటక రాజకుమారిని వివాహ మాడినవాడు. ఏకాదశాశ్వమేధములు, రాజసూయ, వాజపేయ, పురుషమేధ, క్రతూసహస్రము లాచరించినవాడు. అతని కుమారుడు విక్రమేంద్రవర్మ. ఇక పొలమూరు, ఈపూరు శాసనములందలి మాధవవర్మ గోవిందవర్మ కుమారుడు —విక్రమేంద్రభట్టారక వర్మ మనుమడు. మంచనభట్టారకుని తండ్రి. ఈ మాధవవర్మకు జనాశ్రయుడను బిరుదమున్నది. ఇతడు త్రిపరనగరభవనగత పరమయువతి జనవిహరణ రతిరనన్యనృపతి సాధారణుడు.

రామతీర్థ శాసనము, చిక్కుళ్ళ శాసనము, తుండిశాసనము, విక్రమేంద్రభట్టారకవర్మ ఇంద్రపాల నగర శాసనములందు బేర్కొనబడిన మాధవవర్మ, గోవిందవర్మ కుమారుడు. దేవవర్మ కుమారుడగు మాధవ వర్మ తన 47వ రాజ్యసంవత్సరమున వేయించిన ఈపూరు శాసనము దేవవర్మ తండ్రిగా బేర్కొనబడిన మాధవవర్మ పై శాసనములందలి గోవిందవర్మ కుమారుడగు మాధవవర్మయేగాని అన్యుడు కాడు.

విక్రమేంద్రభట్టారక వర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమున బేర్కొనబడిన గోవిందవర్మ మాధవవర్మ తండ్రి. గోవిందవర్మ షడభిజ్ఞప్రతి పాద్యదర్శనానుగ్రహము వలన సుగత సిద్ధాంతములందు గౌరవము కలిగినవాడును, సర్వలోకములకు దీటైన అందముతో గూడిన మహావిహారములను నిర్మించుట వలన బ్రాహ్మణోపకార జనితంబగు పుణ్యసంభారమును బొందినవాడును నైయుండెను.

పొలమూరు శాసనమున బేర్కొనబడిన గోవిందవర్మ "అనేక సమరసంఘట్టవిజయినః పర నరపతి మకుట మణిమయూఖావధూత చరణయుగళస్య విక్రమాశ్రయస్య శ్రీగోవిందవర్మః" అని ప్రశంసింప బడినాడు.

ఈపూరు శాసనమున బేర్కొనబడిన గోవిందవర్మ ''భగవచ్ఛ్రీపర్వతస్వామి పాదానుధ్యాతస్య విష్ణుకుండీనామపరిమిత బలపరాక్రమస్య పరమ ధార్మికస్య ప్రణత సకల సామంతస్యానేక గోహిరణ్య భూమి ప్రదానస్య మహారాజస్య శ్రీగోవిందవర్మణః'' అని వర్ణింపబడినాడు.

గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమున గోవిందవర్మ తండ్రి మాధవవర్మ, తాత మహారాజేంద్రవర్మ పేర్కొనబడినారు. ఈ శాసనమును గోవిందవర్మ తన 37వ విజయరాజ్య సంవత్సరమున వేయించినాడు.

మహారాజేంద్రవర్మ వంశపరంపరగా వచ్చిన రాజ్యమున కధికారికాడు. ఇతడు "సత్వసత్యత్యాగాభి జన నయవినయోత్సాహాది గుణగణ సంపదా స్వయమధిగత రాజ్యానాం సమ్యక్ప్రజాపాలనాత్ప్రథితావదాత పృథు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యశసాం రాజ్ఞాం విష్ణుకుణ్డీనా మమలవిపులసకల కులతిలకేన శ్రీమహారాజేన్ద్రవర్మణా'' అని ప్రశంసింపబడినాడు. ఇతని పుత్రుడు మాధవవర్మ మహారాజుగా పేర్కొనబడినాడు. శాసనము వేయించిన గోవిందవర్మ "సకల సత్వధాతూత్తారిణాయోత్పాదిత మహాబోధివిత్తేన మహారాజశ్రీ గోవిందవర్మణాః'' అని ప్రశంసింపబడినాడు. ఇతడు మహాదేవి విహారమునకు 'పేణ్కపఱ' గ్రామమును దానము చేసెను.

విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున బేర్కొనబడిన గోవిందవర్మ బౌద్ధమతాభిమాని. శాసనమున ''ప్రతివిషయమతిబహుప్రకారమణరమో దారక కర్మ్మోద్భుత స్తూప విహారచూడామణిభి రలంకృతసకల దక్షిణాపథస్య శ్రీపార్వ్వతేయ పూర్వ్వాపరక్షితిపతి పరంపరాహార మధ్య నిరుపమవిరాజితయాకౌస్తుభాయమాన యశోజన్మనః గుణరూపసంపద్భి రనుగతగోవిన్దస్య శ్రీగోవిన్దరాజస్య మూర్త్తిమతీం శ్రియం ప్రత్యవిషయీకృత మనోరథయా పరమ భట్టారికా మహాదేవ్యా శ్రీమదిన్ద్రపురముచ్చై రలంకర్తుకామయేవా ప్రతిష్ఠాపితే శ్రీమతి పరమ భట్టారికా మహావిహారే స్మాభివర్ద్ధమాన విజయరాజ్యసంవత్సరైకాదశే కార్త్తికమాస కృష్ణపక్షాష్టమ్యా చాతుర్ద్దిశార్యవరభిక్షుసంఘ పరిభోగాయ సర్వ్వదానసహిత స్సర్వ్వబాధపరిహారేణ 'ఇరుణ్డెఱో' నామ గ్రామోదత్తః" అని కలదు.

గోవిందవర్మపైగల అభిమానము వలనను సింహవర్మను జయించుటవలన కలిగిన సంతోషాతిశయము వలనను విక్రమేంద్రభట్టారకవర్మ "ఇరుణ్డెఱో" గ్రామమును భిక్షుసంఘమునకు దానమిచ్చినాడు. విక్రమేంద్రభట్టారకవర్మ చిక్కుళ్ళ, తుండి శాసనములందు ఆతని ప్రపితామహ, పితామహ, పితరులు మాత్రమే పేర్కొనబడినారు. కాని ఇంద్రపాలనగర తామ్రశాసనమున ప్రపితామహుడగు మాధవవర్మ తండ్రి గోవిందవర్మ పేర్కొనబడినాడు. ఈ గోవిందవర్మ తండ్రి మాధవవర్మ. గోవిందవర్మ తన తండ్రిపేరును కుమారునికి పెట్టినాడని దెలియుచున్నది. ఈ కారణముల వలన విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున పేర్కొనబడిన గోవిందవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమును వేయించిన మహారాజేంద్రవర్మ పౌత్రుడును మాధవవర్మ పుత్రుడును నగు గోవిందవర్మ ఒక్కరేయని తెలియుచున్నది. కావున విష్ణుకుండినవంశకర్త మహారాజేంద్రవర్మ యనియు, అతని కుమారుడు మాధవవర్మ, మనుమడు గోవిందవర్మ యనియు విశదమగుచున్నది. ఈ గోవిందవర్మ కుమారుడే, ఏకాదశాశ్వమేధ క్రతుసహస్ర పౌండరీక వాజపేయ పురుషమేధము లొనరించి, విష్ణుకుండిన సామ్రాజ్యమును విస్తరింపజేసి, వాకాటక రాజకుమార్తెను వివాహమాడిన మాధవవర్మయని తెలియుచున్నది.

II విష్ణుకుండినులు బౌద్ధమతానుయాయులు, బౌద్ధమతాభిమానులు, వైదికమతానుయాయులు. శ్రీపర్వతస్వామి పాదానుధ్యాతలు. క్రతుసహస్రయాజినులు.

విష్ణుకుండిన వంశస్థాపకుడు మహారాజేంద్రవర్మ. ఇక్ష్వాకు వంశ పతనానంతరము ఆంధ్రదేశమును వివిధ వంశములకు జెందిన రాజులు పాలించిరి. అందు బృహత్ఫలాయన, ఆనందగోత్రిక, శాలంకాయన, పల్లవవంశీయులు ముఖ్యులు. విష్ణుకుండినులు, ఇక్ష్వాకువంశీయుల పాలనాకాలమున మండలాధిపతులుగనో సామంతులుగనో సైన్యాధ్యక్షులుగనో వ్యవహరించియుందురు. కృష్ణానదికి ఉత్తరమున విజయపురికి దగ్గరలో నల్లగొండ మండలములోనున్న ఏలేశ్వరము ప్రస్తుతము మహబూబునగరమండలములోని అచ్చంపేటతాలూకాలోని అమరాబాదు ప్రాంతము విష్ణుకుండినుల కావాసస్థలముగ నుండియుండవచ్చును. మూసీనదీ తీరముననున్న ఇంద్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలనగరము ఇక్ష్వాకుల కాలమున బౌద్ధ క్షేత్రముగా వర్ధిల్లియుండును. మూసీనది నల్లగొండ మండలమున ప్రవహించుచున్నది. వాడపల్లివద్ద కృష్ణానదిలో సంగమమగుచున్నది. వాడపల్లి ప్రాచీన శాసనములందు ఓడపల్లిగా వర్ణింపబడినది.

నల్లగొండ మండలములోనున్న సూర్యాపేటనుండి జనగామ వెళ్ళు మార్గములో నున్న ఫణిగిరి, గాజులబండ, మెదకు మండలములోని కొండాపురము, ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి, ఆనాడు బౌద్ధుల కావాసమైన నగరములు. కొండాపుర మాంధ్రరాజుల కాలమునందత్యంత వైభవముతోనున్న నగరము. నేటి హైద్రాబాదు నగరమునకు నలుబది మైళ్ళ దూరమున మెదకు జిల్లాలో శిథిల చిహ్నములతో గనిపించు చిన్నపల్లెటూరు. నేటి ఖమ్మం జిల్లాలోనున్న నేలకొండపల్లిలో బౌద్ధులకు సంబంధించిన దిబ్బయున్నది. ఖమ్మం, నల్లగొండ, మెదకు, హైద్రాబాదు, మహబూబునగర్, కరీంనగర్ జిల్లాలానాడు విష్ణుకుండినులు మొట్టమొదట పాలించిన ప్రాంతములు. ఇప్పటి క్రిష్ణామండలము విష్ణుకుండినులు తొలుత పాలించిన ప్రాంతమే. జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి ప్రాంతములందు ఇక్ష్వాకులకు సంబంధించిన శాసనములు లభించినవి. ఇక్ష్వాకుల కాలమున బౌద్ధమత మవలంబించిన విష్ణుకుండినులు బౌద్ధమతానురక్తులై యుండిరని భావింపవచ్చును.

విష్ణుకుండిన వంశీయులలో మహారాజేంద్రవర్మ, అతని పుత్రుడు మాధవవర్మ, పౌత్రుడు గోవిందవర్మ బౌద్ధమతానుయాయులు. బౌద్ధమతాభిమానులు. రెండవ మాధవవర్మ, దేవవర్మ, మూడవ మాధవవర్మ, వైదిక మతానుయాయులు. విక్రమేంద్రవర్మ బౌద్ధుడు. ఇంద్రభట్టారకవర్మ, విక్రమేంద్రభట్టారకవర్మ బౌద్ధ మతాభిమానులు. రెండవ గోవిందవర్మ, నాలుగవ మాధవవర్మ, మంచనభట్టారకుడు వైదికమతానుయాయులు.

విష్ణుకుండినులు బౌద్ధమతానుయాయులు, బౌద్ధమతాభిమానులనుటకు వారి శాసనములందుగల వర్ణనలే తార్కాణము. ఇంద్రపాలనగర శాసనము వలన ఈ విషయము దెలియుచున్నది. గోవిందవర్మ, "........సకల దిగన్తరేణ భిక్షుద్విజానాథయాచక వ్యాధిత దీనకృపణ జనోపభుజ్యమాన న్యాయాధిగతవిభవ ధన సముదాయేనా.........మహాబోధివి త్తేన........." అని వర్ణింపబడినాడు. విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున గోవిందవర్మ ''షడభిజ్ఞ ప్రతిపాద్య దర్శనానుగ్రహ జనితసుగత శాసనాభిప్రసాదస్య విబుధ భవన ప్రతిస్పర్ధి శోభాసముదాయానేక మహావిహారప్రతిష్ఠాపనాధిగతానన్తబ్రాహ్మణపుణ్య సంభారస్య" అని వర్ణింపబడినాడు. అట్లే విక్రమేంద్రవర్మ "మహారాజశ్రీమాధవవర్మణః ప్రియపుత్రస్య మహాకవేః పరమసౌగతస్య" అని పేర్కొనబడినాడు.

విష్ణుకుండినులలో రెండవ మాధవవర్మ, మూడవ మాధవవర్మ వేయించిన ఈపూరు శాసనము[1]న "ఏకాదశాశ్వమేధావభృతావధౌతజగత్కల్మశస్యాగ్నిష్టోమ సహస్రయాజినోనేక సామన్తమకుట మణిఖచిత చరణయుగళకమలస్య మహారాజస్య శ్రీమాధవవర్మణః'' అనియు, విక్రమేంద్రభట్టారకవర్మ ఇంద్రపాలనగర శాసనమున "ఏకాదశాశ్వమేధ బహుసువర్ణ పౌణ్డరీకవాజపేయ క్రతూసహస్రసర్వమేధరాజసూయ పురుషమేధాద్యహరహస్సమ్యగనుష్ఠితశ్రుతివిహతాశేషదుష్కరకర్మానుష్ఠానస్య......" అనియు వర్ణింపబడినాడు.

1. E. I. Vol. XVII P. 337.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ మాధవవర్మ ఈపూరు శాసనమున తనను గూర్చి "భగవచ్ఛ్రీపర్వతస్వామి పాదాను ధ్యాతో..." అని చెప్పుకొనినాడు.

నాలుగవ మాధవవర్మ పొలమూరు శాసనమున[1] "క్రతుసహస్రయాజి హిరణ్యగర్భప్రసూతః ఏకాదశాశ్వమేధావ బృధస్నాన..." అని వర్ణింపబడినాడు. విష్ణుకుండినులలో మొదటి ముగ్గురు రాజులు బౌద్ధ మతానుయాయులు. కాలక్రమమున బౌద్ధము క్షీణించుటవలనను, బౌద్ధమత గురువులు, బౌద్ధమత సన్యాసినులు, మతాతీత ప్రవర్తన కలవారగుట వలనను, బౌద్ధసంఘారామ విహారములు సత్కర్మలకు దూరమగుట వలనను, వైదికమత ప్రాబల్యమును గ్రహించి రెండవ మాధవవర్మ వైదికమత మవలంబించియుండును. ఈ మాధవ వర్మ వాకాటక రాజకుమారిని వివాహమాడిన యనంతరము, బౌద్ధమువీడి, వైదికమతము స్వీకరించి, వాకాటక రాజులవలె యజ్ఞయాగాది క్రతువులు, అశ్వమేధ, పురుషమేధాదులాచరించి, వైదికమతోద్ధరణము గావించినాడు.

ఇంద్రపాల నగరము - బౌద్ధ విహారము :

ఇంద్రపాల నగరము మూసీనది యొడ్డున నున్నది. ఇంద్రపాల ముత్యాలమ్మగుట్ట, కోట, శిథిలరూపమున నున్న కట్టడములు. నాగవరము-తుమ్మలగూడెము, వలిగొండ ప్రాంతములందు గనిపించు శిథిలములు, ఇండ్లఅడుగులు, పునాదులు, మున్నగునవి పరిశీలించిచూడ, ఇంద్రపాలనగర ప్రాంతమున శాసనములందు వర్ణింపబడినట్లు మహాద్భుతమైన కట్టడములతో బౌద్ధారామ విహారములు వర్ధిల్లినట్లు తోచుచున్నది. అంతియేకాక విజయపురిలో ఇక్ష్వాకు వంశమంతరించిన పిమ్మట శాలంకాయన, పల్లవరాజన్యుల ఏలుబడిలో, కృష్ణకు దక్షిణముననున్న గుంటూరు మున్నగు ప్రాంతములందు బౌద్ధమతమునకు రాజాదరణము సన్నగిల్లుట వలన తెలంగాణ ప్రాంతమున బౌద్ధమతము వ్యాపించుట కవకాశము కల్గినది. విష్ణుకుండినులు కృష్ణకు ఉత్తర ముననున్న ప్రాంతమును బాలించుచు ఇంద్రపాలనగరము, జగ్గయ్యపేట, ఫణిగిరి, గాజులబండ, నేలకొండపల్లి ప్రాంతములందున్న బౌద్ధ స్తూపములను, ఆరామ విహారములను రక్షించుచు, బౌద్ధులను బోషించుచుండిరి.

ఇంద్రపాల నగరమునసున్న మహాదేవి విహార మతి ముఖ్యమైనది. ఈ విహారమున నున్న బౌద్ధ మతాచార్యుడు, ఫణిగిరి, గాజులబండ, జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి, నేలకొండపల్లి మున్నగు ప్రాంతము లందున్న బౌద్ధారామ విహారములపై నాధిపత్యము నెఱపియుండ వచ్చును. ఈ విహారములందున్న ఛాత్రులకు ఉచిత భోజనవసతులు విష్ణుకుండిన ప్రభువులు కల్పించుచుండిరి. విహారములకు శాశ్వతముగా అగ్రహారముల నొసంగి తమ బౌద్ధమతాభిమానమును ప్రకటించుకొనిరి. బౌద్ధవిద్యలకు నిలయమైన ఈ విహారము లానాడు ఆంధ్రదేశమున నున్న తక్కిన బౌద్ధారామ విహారముల కాదర్శప్రాయముగ నుండెను. విష్ణుకుండిన గోవింద వర్మ, విక్రమేంద్ర భట్టారక వర్మలు ఇంద్రపాల నగరములోని మహాదేవి విహారమునకు అగ్రహారముల నొసంగినట్లు వారి శాసనముల వలన తెలియుచున్నది. అర్కషాఖవారి కృషివలన మహాదేవి విహార విపరములు దెలియవచ్చునని ఆశింప వచ్చును.

---

1. J. A. H. R. S. Vol. No. VI P. 17.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

IV విష్ణుకుండినుల కాలనిర్ణయమునకు సంబంధించిన విక్రమేంద్ర భట్టారకవర్మ శాసనమున పేర్కొనబడిన శక సంవత్సరము 488.

విక్రమేంద్ర భట్టారకవర్మ శాసనమున "సాష్టాశీతిచతుఃశతే శకపతే సంవత్సరాణాంగతే" అని యుండుట వలన విష్ణుకుండినుల కాలనిర్ణయమున క్రీ. శక సంవత్సరము 488 తోడ్పడుచున్నది.

ఇంతవరకు లభించిన విష్ణుకుండిన శాసనములలో విజయరాజ్య సంవత్సరములేతప్ప శక సంవత్సరములు పేర్కొనబడలేదు. కావున విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాల నగర తామ్రశాసనమున కెంతేని ప్రాముఖ్య మివ్వవలసి వచ్చుచున్నది. విష్ణుకుండినుల వంశ నిర్ణయముతో బాటు రాజుల పరిపాలనా కాలమిచట పేర్కొనబడుచున్నది.

మహా రాజేంద్ర వర్మ (క్రీ.శ. 388–390)

మాధవ వర్మ **I** (క్రీ.శ. 390-398)

గోవింద వర్మ **I** (క్రీ.శ. 398-435)

మాధవ వర్మ **II** (క్రీ.శ. 435-470)

(sons of మాధవ వర్మ II:)

- దేవ వర్మ (క్రీ.శ. 470-473)
  - మాధవ వర్మ **III** (క్రీ.శ. 473-522)
- విక్రమేంద్ర వర్మ (క్రీ.శ. 522–528)
  - ఇంద్రభట్టారక వర్మ (క్రీ.శ. 528-556)
    - విక్రమేంద్ర భట్టారక వర్మ (క్రీ.శ. 556-570)
      - మాధవ రాజు
      - గోవింద వర్మ **II** (క్రీ.శ. 570-573)
        - మాధవ వర్మ **IV** (క్రీ.శ. 573-623)
          - మంచన భట్టారక (క్రీ.శ. 623-624)

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సముద్రగుప్తుడు దక్షిణాపథముపై దండెత్తి వచ్చినపుడు దక్షిణ భారతమును వివిధ వంశీయులు పాలించుచుండిరి. అలహాబాదు శాసనమున హరిసేనుడు సముద్రగుప్తుని దిగ్విజయ వృత్తాంతమును వర్ణించునపుడు దక్షిణాపథమున సముద్రగుప్తునిచే నోడిపోయిన రాజులను వారి రాజ్యములను బేర్కొనినాడు.

'కౌసలక-మహేంద్ర; మహాకాంతారక-వ్యాఘ్రరాజ; కౌరాలక-మంత్రరాజ; పిష్ఠపురక-మహేంద్రగిరి కొత్తూరక-స్వామిదత్త; అరందవల్లిక-దమన; కాంచేయక-విష్ణుగోప; అవముక్తక-నీలరాజ; వైంగేయక-హస్తివర్మ; పాలక్కాక-ఉగ్రసేన; దైవరాష్ట్రిక-కుబేర; కౌశస్థలపురక-ధనంజయ; ప్రభృతి సర్వదక్షిణాపథరాజగ్రహణ మోక్షానుగ్రహజనిత ప్రతాపోన్మిశ్రమహాభాగస్య...'[1] అని సముద్రగుప్తుడు జయించిన రాజుల పేళ్ళను, వారివారి రాజధానీ నగరములను శాసనమున పేర్కొనినాడు.

సముద్రగుప్తుని దక్షిణదేశ దిగ్విజయానంతరము శాలంకాయన, పల్లవ, ఆనందగోత్రీకుల బలము క్షీణించుచున్న సమయమున, విష్ణుకుండినులు కృష్ణానది కుత్తరమున రాజ్యమును స్థాపించు ప్రయత్నములు చేయసాగిరి. విష్ణుకుండిన మహారాజేంద్రవర్మ ఏలేశ్వరము, మిర్యాలగూడ, నల్లగొండ, ఇంద్రపాల నగరము, భువనగిరి, అమరాబాదు ప్రాంతములను దన యధికారము క్రిందికి తెచ్చుకొనెను. ఇంద్రపాల నగరమును రాజధానిగా క్రీ.శ. 388 ప్రాంతమున విష్ణుకుండిన రాజ్యమును స్థాపించెను. అప్పటికి శాలంకాయనులు, ఆనంద గోత్రీకులు బలహీనులై పల్లవరాజులతో యుద్ధములు జేయుచుండిరి. కళింగులు, శాలంకాయనులు, పల్లవులు, ఆనందగోత్రీకులు పరస్పరము కలహించుచుండుటవలన విష్ణుకుండినులు రాజ్యమును స్థాపించి స్థిరపడుట కవకాశము కలిగినది

శాలంకాయన హస్తివర్మ యనంతర మాతని తనయుడు నందివర్మ ఆంధ్రదేశాధీశుడయ్యెను. ఇతడు ధర్మప్రధానుడు. నందివర్మ యనంతరము చండవర్మ, చండవర్మ తరువాత విజయనందివర్మ రాజయ్యెను. ఈతని కాలమున శాలంకాయన రాజ్యము క్షీణింప మొదలిడెను. ఆ సమయమున విష్ణుకుండిన గోవిందవర్మ విజృంభించి, కృష్ణకు దక్షిణముననున్న గుంటూరు మండలమును, కృష్ణాగోదావరి నదుల మధ్య భూభాగమును జయించి విష్ణుకుండిన సామ్రాజ్యమును విస్తృతపరచెను. అటు కళింగమున సముద్రగుప్తుని దిగ్విజయానంతరము శాలంకాయన హస్తివర్మ సామంతులు స్వతంత్ర రాజ్యముల నేర్పరచుకొనుచుండిరి. కళింగమున శక్తివర్మ రాజ్యవిస్తృతికి ప్రయత్నించుచుండెను. పల్లవులు కదంబులతో బోరాడుచుండిరి. ఆ సమయమున విష్ణుకుండిన రాజ్యము వృద్ధిజెందుట కవకాశము కలిగెను. విష్ణుకుండినుల కాలనిర్ణయమునకు విక్రమేంద్రభట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమున బేర్కొనబడిన శకసంవత్సరము 488 ప్రాతిపదికగా తీసికొనినయెడల విక్రమేంద్ర భటారక వేయించిన ఇంద్రపాలనగర తామ్రశాసన మాతని పదునొకండవ విజయరాజ్యసంవత్సరమును, చిక్కుళ్ళ శాసనము[2] పదియవ విజయరాజ్యసంవత్సరమును, తుండిశాసనము[3] పదునాలుగవ విజయరాజ్య సంవత్సరమును దెలుపుచున్నవి. విక్రమేంద్రభట్టారకవర్మ రాజ్యమునకు వచ్చిన సంవత్సరము క్రీ.శ. 556. కావున ఇతడు పాలించిన కాలము క్రీ.శ. 556–570 అని నిర్ణయించబడినది. ఇతని కుమారుడు రెండవ గోవిందవర్మ రాజ్య

---

1. Gupta Inscriptions (C.I.I. Vol. III) No. 1 By Dr. Fleet.
2. E. I. Vol. IV. P. 193-198.
3. Hyderabad Archaeological Series No. 8.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలము క్రీ.శ. 570-573. గోవిందవర్మ కుమారుడు నాలుగవ మాధవవర్మ. నాలుగవ మాధవవర్మ తన 48వ రాజ్యసంవత్సరమున బొంలమూరు శాసనమును వేయించినాడు. కావున నాతని రాజ్యకాలము క్రీ.శ. 573-623 అనియు, నాతని పుత్రుడు మంచన భట్టారకు డొక సంవత్సరము పాలించినవాడు కావున నాతని రాజ్యకాలము క్రీ.శ. 623-624 అని నిర్ణయింపబడినది.

విక్రమేంద్ర భట్టారకవర్మ తండ్రి ఇంద్రభట్టారకుడు తన 27వ రాజ్యసంవత్సరమున రామతీర్థ శాసనమును వేయించెను. అతని రాజ్యకాలము క్రీ.శ. 528-556గా నిర్ణయింపబడినది. విక్రమేంద్రవర్మ వృద్ధాప్యమున రాజైనవాడు. కావున అతడు క్రీ.శ. 522-528 వరకు పాలించియుండవచ్చును. మూడవ మాధవ వర్మ ఈపూరు శాసన మాతని 47వ రాజ్యసంవత్సరమున వేయించినది. కావున మూడవ మాధవవర్మ కాలము క్రీ.శ. 473-522.

ఇక విష్ణుకుండిన వంశస్థాపకుడగు మహారాజేంద్రవర్మ క్రీ.శ. 388-390; అతని పుత్రుడు మొదటి మాధవవర్మ క్రీ.శ. 390-398 వఱకు పాలించియుండురు. మాధవవర్మ కుమారుడు మొదటి గోవింద వర్మ ఇంద్రపాల నగర తామ్రశాసనమును దన 37వ రాజ్య సంవత్సరమున వేయించినాడు. కావున గోవింద వర్మ పాలించినకాలము క్రీ.శ. 398-435 అనియు, అతని కుమారుడు రెండవ మాధవవర్మ క్రీ.శ. 435-470; మాధవవర్మ కుమారుడు దేవవర్మ పాలించిన కాలము క్రీ.శ. 470-473 అనియు నిర్ణయింపబడినది.

ఐన చాళుక్యుల రాజ్యస్థాపన మాంధ్రదేశమున క్రీ.శ. 610 నాటికే ఏర్పడినట్లు చారిత్రకు లంగీ కరించినారు. అప్పటికి విష్ణుకుండిన రాజ్యమంతరించినట్లు భావించుచున్నారు. రెండవ పులకేశి క్రీ.శ. 609 లో రాజై దిగ్విజయయాత్రకు బయలుదేరెను. రెండవ పులకేశి మారుటూరు శాసనము[1] క్రీ.శ. 616లో నీయబడినది. అతడు కొప్పారము శాసనము[2] వేయించుటకు ముందు అనగా క్రీ.శ. 631 నాటికి కుబ్జవిష్ణువర్ధను డాంధ్రదేశము నకు ప్రతినిధిగా లేక యువరాజుగా నియమింపబడినాడని భావింపవచ్చును.

కుబ్జవిష్ణువర్ధనుడు క్రీ.శ. 616 వరకాంధ్రదేశమునకు రాలేదు. సుమారు 620 ప్రాంతమున నాత డాంధ్రదేశమునకు వచ్చి యుద్ధములొనర్చి విష్ణుకుండిన మాధవవర్మ నోడించి, క్రీ.శ. 624-641 వఱకు రెండవ పులకేశి మహారాజు ప్రతినిధిగా పాలించెను. పులకేశి మరణానంతరము మహారాజై చీపురుపల్లి శాసనమును వేయించెను. కుబ్జవిష్ణువర్ధనుని కుమారుడు జయసింహవల్లభుడు.

---

1. C. P. Inscriptions of A. P. Govt. Museum of Hyderabad. Vol. 1. P. 11.

2. E. I. Vol. XVIII. P. 257.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన నాలుగవ మాధవవర్మ పొలమూరు శాసనము[1] జయసింహ వల్లభుడు వేయించిన శాసనము ఒకేచోట లభించినవి. ఆ శాసనములోకేవంశీయుల కొసంగబడినవి. శాసన ప్రతిగ్రహీతలు తండ్రి కొడుకులు. వారి వంశవృక్ష మీక్రింద నీయబడినది.

పొలమూరు శాసనము	జయసింహవల్లభుని శాసనము
గౌతమగోత్ర	గౌతమగోత్ర
రుద్రశర్మ	దామశర్మ
దామశర్మ	శివశర్మ
శివశర్మ (ప్రతి గ్రహీత)	రుద్రశర్మ (ప్రతిగ్రహీత)

ఈ రెండు శాసనములలో పేర్కొనబడిన ప్రతిగ్రహీతల పేర్లు, వారి తాత తండ్రుల పేర్లను గుర్తించిన యెడల పొలమూరు శాసన ప్రతిగ్రహీతయగు శివశర్మ కుమారుడే జయసింహవల్లభుని శాసనమును దానముగా బడసినవాడని తెలియుచున్నది. విష్ణుకుండిన నాలుగవ మాధవవర్మ శివశర్మకు గుద్దవాడి విషయము లోని పులుంబూరు గ్రామమును దానమిచ్చినట్లుండ, జయసింహవల్లభు డాగ్రామమునే శివశర్మ కుమారుడగు రుద్రశర్మకు స్థిరపఱచినాడని తెలియుచున్నది. అనగా మాధవవర్మ తన అవసానదశలో నీదాన మొసంగి యుండును. మాధవవర్మ ఈ శాసనమును ఫాల్గుణ పౌర్ణమి చంద్రగ్రహణ నిమిత్తము వేయించినట్లు తెలియు చున్నది.

చంద్రగ్రహణము ఫాల్గుణ మాసమున వచ్చు సంవత్సరములు క్రీ.శ. 575; 593; 594; 612; 621. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు మాధవవర్మ పొలమూరు శాసనమును అతని 48వ రాజ్యసంవత్సరమున అనగా క్రీ.శ. 594వ సంవత్సరము ఫిబ్రవరి 10వ తేదిన వేయించినట్లు నిర్ణయించినారు.[2] కాని విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనము ననుసరించి, మాధవవర్మ రాజ్యమునకు వచ్చిన సంవత్సరము క్రీ.శ. 573 అగుచున్నది. అప్పుడు 48వ రాజ్యసంవత్సరమున వేయించిన పొలమూరు శాసన కాలము క్రీ.శ. 621వ సంవత్సరమునకు సరిపోవును.

రెండవ పులకేశి కృష్ణానది దక్షిణ ప్రాంతమును జయించి తన రాజధానికి వెడలునపుడు ఆంధ్రదేశమున జయించిన ప్రాంతములను పాలించుటకొక ప్రతినిధిని నిలిపియుండును. నాల్గవ మాధవ వర్మ కాలము నాటికి, విష్ణుకుండినుల రాజధాని విజయవాడ, రెండవ పులకేశి ప్రతిస్పర్ధులు పల్లవులు గావున వారితో యుద్ధము చేయుచు, కృష్ణానదికి దక్షిణముననున్న గుంటూరు, నెల్లూరు మండలములను తదితర ప్రాంతములను జయించియుండును.

1. J. A. H. R S. Vol. VI. P. 17.
2. భారతి - ప్రమోదూత – భాద్రపదము. P. 474.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విష్ణుకుండిన నాలుగవ మాధవవర్మ పులుంబూరు గ్రామ దానమునకు ప్రతిగ్రహీత శివశర్మ. జయసింహవల్లభ మహారాజు శివశర్మ కుమారుడైన రుద్రశర్మకు పులుంబూరు అగ్రహారమునే స్థిరపఱచినాడు. ఇది జయసింహవల్లభుని ఐదవ విజయరాజ్య సంవత్సరమున జరిగినది. ఈ యగ్రహారము నతడు విజయ స్కంధావారమునుండి పునరుద్ధరించెను. జయసింహవల్లభుని కప్పటి వఱకు కృష్ణానది కుత్తరమున నున్న నేటి గోదావరి మండలములోని రామచంద్రాపురము తాలూకాలో నున్న పొలమూరు ప్రాంతము వశము కాలేదని స్పష్టమగుచున్నది. విష్ణుకుండిన మాధవవర్మ కుమారుడు మంచన భట్టారకుని యుద్ధమున జయించి విజయ స్కంధావారమునుండి జయసింహవల్లభుడు పులుంబూరు శాసనమును పునరుద్ధరించి నట్లూహింప వచ్చును. ఈ రెండు శాసనము లొకేచోట దొరుకుటవలనను, రెండు శాసనములలో ప్రతిగ్రహీతలు తండ్రి కొడుకు లగుట వలనను మాధవవర్మ క్రీ.శ. 623 వరకు జీవించియుండె ననుట కవకాశమున్నది.

నల్లగొండ మండలములోని దొండపాడు గ్రామమున 1335 ఫసలీలో నొక నాణెముల బిందె లభించినది.[1] నాణెముల తూకము 4920 తులములు. ఈ నాణెములపై నోరు తెరచుకొని లంఘించుటకు సిద్ధముగానున్న భయంకర సింహరూపము, సింహము ముందు అడ్డముగా విచ్చుకత్తియును, సత్యాశ్రయ విషమ సిద్ధియను పేరును చెక్కఁబడి యున్నవి. ఈ నాణెములు విష్ణుకుండినులవి. విష్ణుకుండినుల నాణెములపై లంఘించు సింహము, పూలకుండి, సౌధము చిహ్నములు గలవు. వెండి, బంగారు, రాగి, లోహపు నాణెములు, మిశ్రలోహ నాణెములు కలవు. కుబ్జవిష్ణువర్ధనుడు క్రీ.శ. 616 వర కాంధ్రదేశమునకు రాలేదు. క్రీ.శ. 620లో నాత డాంధ్రదేశము వచ్చి యుద్ధములందు పాల్గొనెను. క్రీ.శ. 620–623 వర కాతనికి యుద్ధములతోనే సరిపోయెను. క్రీ.శ. 623లో జరిగిన యుద్ధమున విష్ణుకుండిన నాల్గవ మాధవవర్మ నిహతుడు కాగా కుబ్జవిష్ణువర్ధనుడు తెలంగాణ ప్రాంతమును సైతము జయించి తన విజయచిహ్నముగ విష్ణుకుండిన నాణెములపై-సింహముముందు విచ్చుకత్తి, తన పేరును జెక్కించి యుండును. నాల్గవ మాధవవర్మ మరణానంతర మాతని కుమారుడు మంచన భట్టారకుడు సామంతుల సాయమున చాళుక్యులతో పోరుసల్పుచుండెను. జయసింహవల్లభుడు రాజ్యమునకు వచ్చిన ఐదు సంవత్సరముల వఱకును, చాళుక్యులకు, విష్ణుకుండిన మంచన భట్టారకునితో యుద్ధములు జరుగుచుండెను. చివరకు జయసింహవల్లభుడు క్రీ.శ. 646లో మంచన భట్టారకుని యుద్ధమున సంహరించి, విజయుడై పొలమూరు శాసనమును శివశర్మ కుమారుడగు రుద్రశర్మకు స్థిరపరచెను.

V. విక్రమేంద్ర భట్టారకవర్మ శాసనమున పేర్కొనబడిన గోవిందవర్మ వాకాటక రాజకుమారిని వివాహమాడిన మాధవవర్మ తండ్రి. విష్ణుకుండినులు బ్రహ్మ క్షత్ర తేజము కలవారు.

విక్రమేంద్ర భట్టారకవర్మ ఇంద్రపాలనగర తామ్రశాసనమున "......బ్రహ్మక్షత్రతేజోభృతాం.........షడభిజ్ఞప్రతిపాద్య దర్శనానుగ్రహజనిత......... మహారాజశ్రీ గోవిందవమ్మర్ణః ప్రియపుత్రస్యైకాదశాశ్వమేధ బహుసువర్ణపౌణ్డరీక వాజపేయ......మహారాజశ్రీ మాధవవమ్మర్ణః ప్రియపుత్రస్య

1. Rep. Arch. Dept. H. E. H. Nizams Dominions 1925-26. Appendix B. pp. 26 ff

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాకాటక మహాదేవీ సుతస్య మహాకవే పరమ సౌగతస్య......" అని విక్రమేంద్రవర్మ వర్ణింపబడుట వలన విక్రమేంద్రవర్మ వాకాటక మహాదేవి పుత్రుడనియు, రెండవ మాధవవర్మ తనయుడనియు తెలియుచున్నది. రెండవ మాధవవర్మ గోవిందవర్మ తనయుడనియు, గోవిందవర్మ బౌద్ధమతానుయాయి యనియు, ఇంద్రపాల నగర తామ్ర శాసనమును వేయించిన గోవిందవర్మ ఇతడే ననియు తెలియుచున్నది. విష్ణుకుండినులు బ్రహ్మ క్షత్ర తేజము కలవారని వర్ణింపబడుట వలన పల్లవులవలె వీరును బ్రాహ్మణులని తెలియుచున్నది. శాతవాహనుల యనంతర మాంధ్రదేశమున వివిధ ప్రాంతములను పాలించిన బృహత్ఫలాయన, శాలంకాయన, ఆనంద గోత్రీక వంశీయులు బ్రాహ్మణులు. వీరు దేశరక్షణార్థము క్షాత్రమవలంబించి రాజ్యముల నెలకొల్పి పాలించిరి.

VI. విక్రమేంద్ర భట్టారకవర్మ కుమారుడు మాధవరాజు.

విక్రమేంద్ర భట్టారకవర్మ వేయించిన ఇంద్రపాలనగర తామ్రశాసనము వలన, ఈ రాజుకు మాధవరాజను కుమారు డున్నట్లు తెలియుచున్నది. మాధవరాజు బలపరాక్రమ సంపన్నుడు. అందమైనవాడు. తనపుట్టుకచే విష్ణుకుండిన వంశముయొక్క కీర్తిని విస్తరింపజేసినవాడు. విక్రమేంద్రభట్టారకవర్మ జ్యేష్ఠపుత్రుడు. ఇతడు పిన్నవయసునందే మరణించియుండును. కావున విక్రమేంద్రభట్టారకవర్మ యనంతర మాతని రెండవ కుమారుడు రెండవ గోవిందవర్మ రాజ్యభారము వహించెను.

VII. విక్రమేంద్రభట్టారకవర్మచే నోడిపోయిన పల్లవ సింహవర్మ.

విక్రమేంద్రభట్టారకవర్మ వేయించిన ఇంద్రపాలనగర తామ్రశాసనాంతమున "కృత్వాపల్లవ భంగపేలవబలం సింహాహ్వయంపల్లవం, భూత్వావృత్యయదాగతః ప్రథమతశ్శక్రాభిధానం పురం ప్రాదాచ్చాసన ముత్తమాశ్రయ ఇతిఖ్యాత స్తదేవంనృపః సాష్టాశీతిచతుఃశతే శకపతే సంవత్సరాణాంగతే..........." అని కలదు. అనగా పల్లవునివలె స్వల్పబలముగల సింహాహ్వయుడగు పల్లవుని భంగపఱచి తిరిగివచ్చి మొదట శక్రాభిధానమను పట్టణమును ఉత్తమాశ్రయుడగు రాజు దానము చేసెను. ఆ దానము శకసంవత్సరము సాష్టాశీతి చతుశ్శతము (488) గడచిన పిదప ఇవ్వబడినది.

విక్రమేంద్రభట్టారకవర్మ జయించిన పల్లవరాజు ఐదవ సింహవర్మ. డా॥ మారేమండ రామారావుగారు సైతము క్రీ.శ. 600–630 వఱకు పల్లవరాజ్యమును పాలించిన మొదటి మహేంద్రవర్మ తాతయు, రెండవ కుమార విష్ణువు కుమారుడగు ఐదవ సింహవర్మనే విక్రమేంద్ర భట్టారకవర్మ ఓడించిన సింహవర్మగా గుర్తించినారు. ఈ సింహవర్మ క్రీ.శ. 550లో రాజ్యమునకు వచ్చినవాడు. విక్రమేంద్ర భట్టారకవర్మ రాజ్యపాలనాకాల మైదవ సింహవర్మ పాలించిన కాలమునకు సరిపోవుచున్నది. కావున శాసనమున పేర్కొనబడిన సింహవర్మ గురించి సంశయపడ నక్కఱలేదు. పాఠకుల సౌలభ్యమున కిచట పల్లవ వంశవృక్ష మీయబడు చున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పల్లవ వంశ వృక్షము

- సింహవర్మ (మంచికల్లు శాసనము - క్రీ.శ. 290)
  - కుమార విష్ణువు
    - స్కందవర్మ (క్రీ.శ. 310)
      - బుద్ధవర్మ-I
        - బుద్ధ్యాంకుర
      - వీరవర్మ
        - స్కందవర్మ-II
          - సింహవర్మ-II
          - యువమహారాజ విష్ణుగోపవర్మ (క్రీ.శ. 350)
            - ఉగ్రవర్మ
            - సింహవర్మ-III
              - విష్ణుగోప-II
                - స్కందవర్మ-III
                  - సింహవర్మ-IV
                    - నందివర్మ
                    - కుమారవిష్ణువు-II
                      - సింహవర్మ (క్రీ.శ. 550-580)
                        - సింహవిష్ణు
                          - మహేంద్రవర్మ-I (క్రీ.శ. 600-630)
                      - బుద్ధవర్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

VIII: విక్రమేంద్రభట్టారకవర్మ ఇంద్రపాల నగర తామ్రశాసనమున కాజ్ఞప్తి సత్రపులలో ప్రముఖుడైన శ్రీమూలరాజు.

విక్రమేంద్రభట్టారకవర్మ శాసనమున "యేనోద్ధృతాభర్తృ కులస్యలక్ష్మీరధప్రత్తినీ నయవిక్రమాభ్యాం అజ్ఞాపనాఖ్యాత కులప్రసూతః శ్రీమూలరాజః సత్రపేషుముఖ్యః" అని కలదు. శాసనమున కాజ్ఞప్తి విష్ణుకుండిన వంశముయొక్క పతనమొందుచుండిన కీర్తిని ఉద్ధరించిన వంశమున జన్మించినవాడును, సత్రపులలో ముఖ్యుడునైన శ్రీమూలరాజు—. ఈ మూలరాజు విక్రమేంద్రభట్టారకవర్మకు యుద్ధములందు సాయపడి విజయము చేకూర్చుచుండెడి వాడని తలంపవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళింగ శాసనములు - మాఠర వంశీయులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాఠర వంశీయులు:

సముద్రగుప్తుని దక్షిణాపథ దిగ్విజయానంతరము కళింగమున చిన్నచిన్న రాజ్యములు తల యెత్తినవి. మాఠర వంశీయులు పిష్ఠపురము రాజధానిగా కళింగదేశమును పాలింపదొడగిరి. కాలక్రమమున వీరికి పిష్ఠపురమునకు బదులుగా వర్ధమానపురము, సింహపురములు రాజధానులుగా వర్థిల్లినవి. ఈ వంశీయులలో మొదటిరాజు శక్తివర్మ.

మాఠరవంశము:

శక్తివర్మ
|
అనంతవర్మ
|
అనంతశక్తివర్మ
|
చండవర్మ
|
ఉమావర్మ
|
వసుషేణుడు — విశాఖవర్మ

శక్తివర్మ రాగోలు శాసనము[1] వలన మాఠర వంశీయుల గురించి తెలియుచున్నది. శక్తివర్మ నాలుగవ శతాబ్దమున కళింగదేశాధీశుడయ్యెను. ఈ శక్తివర్మ వాసిష్ఠీ పుత్రుడు. మాఠరకులైక భూషణుడు కళింగాధిపతియని రాగోలు శాసనమున వర్ణింపబడినాడు. బృహత్పలాయన, ఆనందగోత్రీక, శాలంకాయనుల వలె మాఠర కులజులు గోత్రనామమును వంశనామముగా ధరించినారు.

శక్తివర్మ రాజధాని పిష్ఠపురము. శక్తివర్మకు పూర్వము పిష్ఠపురమును రాజధానిగా కళింగ దేశమును పాలించిన రాజు మహేంద్రుడు. ఇతడు సముద్రగుప్తునిచే ఓడింపబడినట్లు అలహాబాదు శాసనము వలన[2] దెలియుచున్నది. శక్తివర్మ తన 13వ రాజ్యసంవత్సరమున వేయించిన శాసనము రాగోలు శాసనము. ఇతని రాజ్యపాలనా కాలము సుమారు 15 సంవత్సరములు. శ్రీ భావరాజ వేంకట కృష్ణారావుగారు శక్తివర్మ కాలమును క్రీ. శ. 350 - 365 గా నిర్ణయించినారు.[3] శక్తివర్మ కళింగ విషయములోని రాకలువ గ్రామమును అగ్రహారముగా జేసి బ్రాహ్మణ కుమారశర్మకు దానమిచ్చినాడు. ఈ కుమారశర్మ సావర్ణస గోత్రీయుడు. పంచార్షేయ ప్రవర కలవాడు. ఎనిమిది మంది కుమారులు కలవాడు. రాగోలు

1. E. I, Vol XII p. 1-3.
2. Gupta Inscriptions C. I. I. Vol. III No. 1. By Fleet.
3. Early dynasties of Andhra Desa, Page. 385.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనము శక్తివర్మ 13వ రాజ్యసంవత్సరము వైశాఖ పూర్ణిమనాడు వేయింపబడినది. శాసనమున కాజ్ఞప్తి శక్తివర్మ మహారాజే. ఈ శాసనమును వ్రాసి చెక్కిన వ్యక్తి అమాత్యుడగు అర్జునదత్తుడు.

శక్తివర్మ యనంతరము కళింగమును పాలించిన రాజులు బలహీనులగుట వలన, వీరి రాజధాని పిష్ఠపురమునుండి సింహపురమునకు మారినది. శాలంకాయనుల దండయాత్రల వలననో లేక వాసిష్ఠగోత్రీకులగు రాజుల వలననో వీరు పిష్ఠపురమును కోల్పోయి యుందురు.

అనంతశక్తివర్మ సకునక శాసనము[1] నాలుగవ శతాబ్ద్యంతముననో, ఐదవ శతాబ్ద్యారంభముననో వేయించినట్టిది. ఈ శాసన రచయిత అర్జునదత్తుడు. ఇతనికి దేశాక్షపటలాధికృత, తలవర బిరుదము లున్నవి. ఈ అర్జునదత్తుని ప్రశంస రాగోలు శాసన మందున్నది. సకునక శాసనమున తలవర బిరుదముగల అర్జునదత్తుడును, రాగోలు శాసనమున పేర్కొనబడిన అమాత్య అర్జునదత్తుడును ఒక్కరే. అర్జునదత్తుడు, అనంతశక్తివర్మ తన 28వ రాజ్యసంవత్సరమున వేయించిన సకునక శాసన కాలము వరకు జీవించి యుండవచ్చును. అనంతశక్తివర్మ తండ్రి అనంతవర్మ. తాతగారి పేరు మనుమడికి పెట్టు ఆచార మా కాలమునకూడ నుండెననుటకు శక్తివర్మ పేరు తార్కాణము. అనంతవర్మ కాలమున మాఠరవంశీయులు దక్షిణ కళింగముపై దమ ఆధిపత్యమును కోల్పోయిరి.

అనంతవర్మ కాలమున ఈ వంశీయులు పిష్ఠపురమును కోల్పోయి, సింహపురమును రాజధానిగా చేసికొని కళింగోత్తర భాగమును పాలించుచుండిరి. సింహపురము సింగుపురముగా ప్రసిద్ధికెక్కినది. నేడది సింగపురముగా వ్యవహరింపబడుచున్నది. సింగపురము శ్రీకాకుళము-నరసన్నపేటల మధ్యనున్నది.

మాఠరవంశ స్థాపకుడగు శక్తివర్మ యనంతరము, రాజ్యమునకు వచ్చిన రాజులు వేయించిన శాసనములింత వరకు ఏడు ప్రకటింపబడినవి. ఈ శాసనములందు రాజులు పితృపాద భక్తులుగా వర్ణింపబడినారు. ఈ శాసనములన్నియు సంస్కృతభాషలో వేయింపబడినవి. ఈ ఏడు శాసనములలో ఉమావర్మ బెక్కలి శాసనముతప్ప తక్కిన శాసనములు విజయసింహపురమునుండి ఈయబడినవి. బెక్కలి శాసనము విజయ వర్ధమానపురమునుండి వేయింపబడినది. ఈ ఏడు శాసనములకు సంబంధించిన విషయము క్లుప్తముగా నిచట వ్రాయబడుచున్నది.

1. Annual report of the Archaeological survey of India. New Delhi 1934-35 Page 65.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.	సకునక శాసనము[1]	అనంతశక్తివర్మ
2.	తిరిథాన శాసనము[2]	చండవర్మ
3.	కోమర్తి శాసనము[3]	
4.	పెక్కలి శాసనము[4]	
5.	బృహత్ప్రోష్ఠ శాసనము	ఉమావర్మ
6.	ధవళపేట శాసనము	
7.	కోరోషండ శాసనము[7]	విశాఖవర్మ

ఈ రాజన్యులు శాసనములందు "పరమదైవతః" అని చెప్పబడినారు. చండవర్మ మహారాజు "పరమ భాగవతః" అని చెప్పబడినాడు. అనంతశక్తివర్మ సకునక దానశాసనము విజయసింహపురము నుండి ఈయబడినది. సింహపురము సింఘపురముగా మారి కాలక్రమమున సింగుపురమైనది. సకునక గ్రామము వరాహవర్తని విషయములోనిది. తైత్తిరీయ శాఖాధ్యాయులును, సోదరులును అగు నాగశర్మ, గుగ్గశర్మల కీ గ్రామము దానమీయబడినది. ఈ శాసనమును అనంతశక్తివర్మ తన 28వ రాజ్యసంవత్సరపు ఫాల్గుణ శుద్ధ దశమీ తిథినాడు ఇచ్చెను. శాసనమున కాజ్ఞప్తులు కుమారామాత్యులగు (Junior Ministers) శివభోజక, వసు దత్తులు. వీరు ఉన్నతాధికారులు. ఇందు శివభోజకునికి మహాబలాధికృతుడను బిరుదమున్నది. (Commander in Chief) వసుదత్తుడు దండనేత్ర బిరుదాంచితుడు (General). శాసనమును వ్రాసినవాడు అర్జునదత్తుడు. దేశాక్షపటలాధికృత, తలవర (Chief Judge) బిరుదాంకితుడు. మహాతలవర బిరుదము, నాగార్జునకొండ, అల్లూరు, కొండముది శాసనములందు కనిపించుచున్నది. అనంతశక్తివర్మ కాలము క్రీ.శ. 365-394.

అనంతశక్తివర్మ యనంతర మాతని పుత్రుడు చండవర్మ సింహపురాధీశుడయ్యెను. ఇతని రెండు శాసనములు విజయసింహపురమునుండి ఈయబడినవి. మొదటిది తిరిథాన శాసనము, చండవర్మ నాలుగవ విజయరాజ్య సంవత్సరమున గ్రీష్మర్తు రెండవ పక్షమున పంచమీ తిథినా డీయబడినది. తిరిథాన లేక

---

1. Annual report of the Archaeological survey of India. New Delhi 1934-35 Page 65.
2. A. R. of the Archaeological survey of India New Delhi 1934-35 Page 64.
3. Epigraphia Indica Vol. IV P. 42.
4. J. A. H. R. S. Vol. VI P. 53-54.
5. Epigraphia Indica Vol. XII P. 4
6. J. A. H. R. S. Vol. X P. 143-144.
7. Epigraphia Indica Vol. XXI P. 23.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరిధాణవాటక గ్రామము పలుపురు విప్రులకీయబడినది. ఇంతకు పూర్వము కళింగదేశమున నున్న 36 అగ్రహారముల కీ తిరిధాణగ్రామము చేర్చబడినది. శాసనమును చెక్కినవాడు దేశాక్షపటలాధికృతుడగు రుద్రదత్తుడు. ఇతడు మాతృవరుని కుమారుడు.

చండవర్మ కోమర్తి శాసనమున పేర్కొనబడిన కోహేతూర గ్రామ మేవిషయములోనిదో పేర్కొనబడలేదు. ఈ శాసనమును చండవర్మ తన ఆరవ విజయరాజ్య సంవత్సరమున చైత్ర శుద్ధ పంచమీ తిథినాడు బ్రాహ్మణ దేవశర్మకు, కోహేతూర గ్రామము నగ్రహారముగా నిచ్చు సందర్భమున వేయించెను. చండవర్మ ''బప్ప భట్టారక పాద భక్తః' అని శాసనమున వర్ణింపబడినాడు.

చండవర్మ యనంతర మాతని పుత్రుడు ఉమావర్మ రాజయ్యెను. ఉమావర్మ వేయించిన మూడు శాసనము లింతవరకు ప్రకటింపబడినవి. అందు తొమ్మిదవ రాజ్య సంవత్సరమున వేయించిన టెక్కలి శాసనము విజయ వర్ధమానపురము నుండి ప్రకటింప బడినది. ఉమావర్మ రాజ్యారంభ కాలమున సింహపురిని కోల్పోయి యుండును. టెక్కలి శాసనము కాశ్యపగోత్రుడగు బ్రాహ్మణ యాశశర్మకు అస్తి హవేరా గ్రామము నగ్రహారముగా నిచ్చు సందర్భమున వేయింపబడినది. రాజు యొక్క మౌళిక ఆజ్ఞ ననుసరించి యాతని తొమ్మిదవ రాజ్య సంవత్సరము మాఘశుద్ధ సప్తమీ తిథినాడీ దానము గావింపబడినది. పిష్ఠపుర వాసియగు కేశవదేవుడీ శాసన లేఖకుడు. వర్ధమానపురము నేటి పాలకొండ తాలూకాలోని 'వడమ' గ్రామము కావచ్చును. హస్తి హవేరా నేటి శృంగవరపుకోట తాలూకాలోని "అతవ" కావచ్చునని చారిత్రకుల యభిప్రాయము. ఈ గ్రామములు నేటి విశాఖపట్టణము జిల్లాలోనివి.

ఉమావర్మ బ్రహత్ప్రోష్ఠ శాసనము బ్రాహ్మణ హరిదత్తుని కివ్వబడి కళింగములోని 36 అగ్రహారములకు జేర్చబడినది. ఈ శాసన రచయిత వాసుదేవుడు. లేఖకుడు మాతృవరుడు. శాసన ప్రతిగ్రహీతయు దేశాక్షపటలాధికృతుడును నగు హరిదత్తుని కుమారుడు. ఈ శాసనము ఉమావర్మ 30వ రాజ్య సంవత్సరము మార్గశిర మాసమందలి 20వ దివసమున అనగా మార్గశిర బహుళ పంచమీ తిథినాడీయంబడినది.

ఉమావర్మ బృహత్ప్రోష్ఠ శాసనమున పేర్కొనబడిన హరిదత్త సూనుడగు మాతృవరుడును, హోంబరేజ్జి గ్రామ తామ్రశాసనమున పేర్కొనబడిన మాతృవరుడును ఒక్కరే.

చండవర్మ తిరిధాణ శాసనము	ఉమావర్మ బృహత్ప్రోష్ఠ శాసనము
|	|
మాతృవర	హరిదత్త
|	|
రుద్రదత్త	మాతృవర–II

---

1. A.R.S.I.E. 1935 Part II Page. 51.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉమావర్మ హోంణరేజ్ఞ శాసనము

|

హరిదత్త

|

మాతృవర-II

వీరి వంశవృక్షము

రుద్రదత్త

హరిదత్త

|

మాతృవర-II

ఉమావర్మ ధవళపేట శాసన మాతని 40వ రాజ్య సంవత్సరమున వేయింపబడినది.

ఉమావర్మ కాలమునాటికి, మాసములో ముప్పదిరోజులు గణించునపుడు తిథుల వరుసలో శుద్ధ పౌర్ణిమ, బహుళ అమావాస్యలను గణింపక మాసములో బహుళ పంచమిని ఇరువదియవ దినముగాను, బహుళ దశిమిని ఇరువదియైదవ దినముగాను, అట్లే ఇతర దినములను లెక్కించుచుండిరని భావింపవచ్చును.

ఉమావర్మ యనంతర మాతని తనయుడు విశాఖవర్మ రాజయ్యెను. హోంణరేజ్ఞ గ్రామ తామ్ర శాసనమున పేర్కొనబడిన 'వసుషేణరాజు' ఉమావర్మ జ్యేష్ఠపుత్రుడై యుండవచ్చును. వసుషేణుని అకాల మరణము వలననో, లేక మరే కారణము వలననో ఉమావర్మ యనంతర మాతని ద్వితీయ పుత్రుడు విశాఖ వర్మ సింహాసనాసీనుడై, కొలది కాలము మాత్రమే రాజ్యము చేసెను. ఇతడు తన ఏడవ రాజ్యసంవత్సరమున కోరోషండ శాసనమును వేయించెను. విశాఖవర్మతో మాఠరవంశీయుల పరిపాలన మంతరించినది. కళింగ దేశమును, కళింగ గాంగరాజులు స్వాధీనపఱచుకొని పాలించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉమావర్మ హోణరేజ్జ తామ్రశాసనము

శాసనము:

మూడురేకులు గల ఈ తామ్రశాసనమును డా॥ గిడుగు వేంకటసీతాపతిగారు నాకు దయతో నొసంగినారు. ఈ శాసనము శ్రీకాకుళము జిల్లా పాతపట్టణము తాలూకాలోని తెంబూరు గ్రామమున లభించినది. శాసనము చిన్నదేయైనను శాసనమున కమర్చబడిన కడియము, రాజముద్రిక పెద్దవిగా నున్నవి. శాసనపురేకులు పలుచగా నున్నవి. ఇది కళింగ శాసనము. ఉమావర్మ వేయించినది. ఉమావర్మ వేయించిన మూడు శాసనము లింతవఱకు ప్రకటింపఁబడినవి. అవి టెక్కలి శాసనము[1] బృహత్ప్రోష్ఠ శాసనము[2] ధవళపేట శాసనము[3]. టెక్కలిశాసన ముమావర్మ తొమ్మిదవ రాజ్యసంవత్సరములోను, బృహత్ప్రోష్ఠ, ధవళపేట శాసనము లాతని ముప్పదియవ రాజ్యసంవత్సరములోను వేయింపబడినవి.

ఆకారాదికములు:

మూడురేకులుగల ఈ శాసన మాకారమున చిన్నదిగ నున్నది. శాసనపురేకుల అంచులు అక్షరములు చెదరిపోకుండ తీర్చబడి యుండలేదు. రేకులు పలుచగా నుండుట వలనను, చిలుముపట్టుట వలనను శాసనాక్షరములు చాలవరకు చెదరిపోయినవి. మొదటిరేకు రెండవప్రక్క ఎడమవైపు అక్షరములును, రెండవరేకు రెండువైపులును, మూడవరేకు మొదటిప్రక్క పైభాగమును చిలుముపట్టి రేకులఱిగిపోవుట వలన అక్షరములను చదువుటకు వీలులేదు.

ఈ శాసనపు రేకులు నాలుగుమూలలు సమానముగనుండి రేకులకు రెండువైపుల అంచులు వంపు తీర్చబడినవి. శాసనపు ఒక్కొక్క రేకు పొడవు 15.1 సెం.మీ.; వెడల్పు 7 సెం.మీ. శాసనపు రేకుల మందము 0.2 సెం.మీ. ఈ రేకులకు ఎడమవైపున 1.2 సెం.మీ. వ్యాసముకల రంధ్రము లున్నవి. శాసనపు రేకుల కమర్చబడిన కడియముయొక్క వ్యాసము 11 సెం.మీ. కడియము చుట్టుకొలత 39.1 సెం.మీ రాజముద్రిక పొడవు 9.5 సెం.మీ. శాసనము తూక మీక్రింది విధముగ నున్నది.

మొదటి రేకు తూకము	125 గ్రాములు.
రెండవ రేకు తూకము	125 గ్రాములు.
మూడవ రేకు తూకము	150 గ్రాములు.
కడియము సీలుతో	850 గ్రాములు.

మొత్తము శాసనము తూకము 1250 గ్రాములనగా ఒక కిలో 250 గ్రాములు.

---

1. J. A. H. R. S. Vol. VI P. 53-54
2. Epigraphia Indica Vol. XII P. 4–6
3. J. A. H. R. S. Vol. X P. 143-144

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనము మొదటిరేకు రెండవప్రక్క నుండి ప్రారంభమగు చున్నది. మూడవరేకు మొదటి ప్రక్కతో శాసనము ముగిసినది. మొదటిరేకు రెండవప్రక్క ఐదుపంక్తులు, రెండవరేకు రెండువైపుల ఐదేసి పంక్తులు, మూడవరేకు మొదటిప్రక్క ఐదుపంక్తులును చెక్కబడినవి. శాసనమంతయు 20 పంక్తులతో ముగిసినది.

ఈ శాసనపు రేకులకు అంచులు తీర్చబడి యుండలేదు. శాసనపు రేకుల ఆకారము మూడవ వజ్రహస్తుని చిక్కుళ్ళవలస (చిక్కాలవలస) శాసనపు రేకుల ఆకారమువలె నున్నవి. మొదటి పల్లవ, శాలంకాయన, విష్ణుకుండినాది వంశీయుల శాసనముల రేకుల కంచులు తీర్చబడి యుండలేదు. ఈ శాసనపు రేకులును అట్లే యున్నవి. శాసనపు కడియమునకు రాజముద్రిక బిగించి యున్నది. రాజముద్రికపై జెక్కబడిన అక్షరములు చిలుమువట్టి చెదరిపోయి చదువుటకు వీలుకాకుండ నున్నవి.

భాష :

ఉమావర్మ వేయించిన ఈ శాసన భాష సంస్కృతము. రెండవరేకు రెండవప్రక్క మూడవ పంక్తినుండి వ్యాసగీతా శ్లోకములు ప్రారంభమగుచున్నవి. మూడవరేకు మొదటిప్రక్క మూడవపంక్తి తరువాత శాసనము వేయించిన రాజ్యసంవత్సరము పేర్కొనబడినది.

శాసనమున వ్యాసగీతా శ్లోకముల తరువాత నున్నభాగము వచనములో నున్నది. శాసనారంభము నందొక శ్లోకముగాని, రెండుశ్లోకములుగాని యుండుట ఆచారము. కాని శాసనారంభమున వచనమే యున్నది. కళింగరాజుల ఇతర శాసనములందలి భాషవలె ఈ శాసనభాష యున్నది. శాసనాక్షరములు విడివిడిగా నుండి పెద్దవిగా నున్నవి. ఇంద్రవర్మ జిర్జింగి తామ్రశాసనము, దేవేంద్రవర్మ చీడివలస శాసనములలోని సంస్కృత వచనమువలె ఉమావర్మ వేయించిన బృహత్ప్రోష్ఠ, ధవళపేట శాసనములలోని భాషవలె ఈశాసనభాష యున్నది. శాసనమున "వాసిష్ఠసగోత్రాయ తైత్తిరీయసబ్రహ్మచారిణే బ్రాహ్మణ ఛర్త్రృశర్మణః" అను నతనికి దానమిచ్చినట్లున్నది. ఛర్త్రృ శర్మ అనుపేరు వింతగా నున్నది. కాని ఇట్టి పేళ్ళు కళింగరాజుల శాసనము లందు కనిపించుచున్నవి. ఉమావర్మ పితామహుడగు అనంతశక్తివర్మ వేయించిన సకునక శాసనమున నాగశర్మ, దుగ్గశర్మల పేళ్ళును, చండవర్మ శాసనమున దేవవర్మ పేరును, ఉమావర్మ టెక్కలి శాసనమున యాశశర్మ పేరును తెలుపబడినవి. గోలశర్మ, కొట్టశర్మ, అగ్గిజ్జ, భావజ్జ, నందజ్జ, మాతృవర వంటి పేళ్ళు శాసనములందు కనిపించుచున్నవి.

లిపి :

ఇంద్రవర్మ జిర్జింగి తామ్రశాసనపు[1] లిపిని పోలియున్న ఈ శాసనమందలి లిపి ప్రాచీనాంధ్రలిపి. క్రీస్తుశకము నాలుగైదు శతాబ్దుల కాలపు తెలుగు కన్నడలిపిని పోలి ఈశాసన లిపి యున్నది. విష్ణుకుండినుల శాసనములలోని లిపికిని ఈ శాసనలిపికిని దగ్గరి సంబంధమున్నది. అక్షరము లొకేవిధముగా నున్నవి. కాని విష్ణుకుండినుల శాసనములలోని అక్షరములకన్న ఈ శాసనాక్షరములు పెద్దవిగా చెక్కబడినవి. 'త' అక్షరము

1. J. A. H. R. S. Vol. III; Kalinga Samchika, Appendix P-37

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాత్రము భేదముగా నున్నది. శాసనమును జెక్కిన శిల్పి జాగ్రత్తవహించినాడు. శాసనములోని అక్షరములు గుండ్రిఖత్తు అక్షరములు. శాసనపు రేకులపై సంఖ్యాసంకేతములు లేవు. శాసనపు కడియమునకు బిగించియున్న రాజముద్రికపై నక్షరములున్నవి. కాని అవి చదువుటకు వీలులేకుండ చెదరిపోయినవి.

వర్ణక్రమము :

ఈ శాసనమున వర్ణక్రమమునకు సంబంధించిన విశేషములున్నవి. సంయుక్తాక్షరములతో గూడిన పదములు, ద్విత్వాక్షరయుత పదములు, అనుస్వారమునకు బదులు వర్గపంచమాక్షరములను వ్రాయుట "ᳵ" వలపలగిలక వాడుట, ప్రాచీన శాసనములందు మనకు గనిపించును. ఇది సంస్కృత భాషా సంప్రదాయము. ప్రాచీన శాసనము లన్నింట యందిట్లు వ్రాయబడియున్నది.

కళింగాధిపతిః- కలిఙ్గాధిపతిః, శ్రీమహారాజోమవర్మా - శ్రీమహారాజోమవమ్మాᳵ, హోణరేంగ గ్రామే- హోణరేఙ్గగ్రామే.

సర్వ	—	సవ్వᳵ.
భర్తృ శర్మ	—	భత్తృᳵ శమ్మᳵ.
అగ్రహారంకృత్వా	—	అగ్రహారఙ్కృత్వా.
మహిర్మహిమతాం	—	మహిమ్మᳵహిమతాం.
స్వర్గే	—	స్వగ్గేᳵ.

ఇట్లు కలింగ, వర్మ, రేంగ, సర్వ ఇత్యాదులందు అనుస్వారమునకు బదులుగా అనునాసికాక్షరములును, "ᳵ" నకు పూర్వాక్షరము ద్విత్వముగను వ్రాయబడినవి.

శాసన విషయము :

దాతయగు ఉమావర్మ సింహపురమందలి బప్పపాదభక్తుడును కళింగాధిపతియునైనవాడు. హోణరేంగ గ్రామమున అందఱిని సమావేశపరచి ఆజ్ఞాపించుచు, "ఈ గ్రామము మాచేత మాకుమారుడగు వసుషేణ రాజుయొక్క పుణ్యమును, కీర్తిని, విస్తరింపజేయుట కొఱకు, వసిష్ఠస గోత్రీకుడును, తైత్తిరీయ శాఖాధ్యాయియునునగు బ్రాహ్మణ భర్తృᳵశర్మకు సూర్యుని, శశి, తారకలను ప్రతిష్ఠాపించుటద్వారా అగ్రహారముగా జేసి కళింగరాజ్యములో నొక సామాన్యమగు అగ్రహారముగాజేసి సమస్త విధములైన సుంకములనుండి తప్పించి దానము చేయబడిన"దని శాసనమున వర్ణింపబడినది.

ఈ శాసనము చిన్నది. శాసనవిషయముకూడ స్వల్పముగ నున్నది. ఉమావర్మ బప్పపాదభక్తుడు. దాన మాతని కుమారుడగు వసుషేణరాజు యొక్క పుణ్యము, యశము విస్తరింపజేయు నిమిత్త మీయబడినది. "అస్మాభిఃపుత్రవసుషేణ రాజన్యపుణ్యయశోభివృద్ధయే" అని శాసనమున కలదు. ప్రతిగ్రహీత వాసిష్ఠస గోత్రుడు, తైత్తిరీయ సబ్రహ్మచారియునగు, బ్రాహ్మణ భర్తృᳵశర్మ. వాసిష్ఠసగోత్రాయ తైత్తిరీయ సబ్రహ్మచారిణ బ్రాహ్మణ భర్తృశమ్మᳵ".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ హోణరేంగ గ్రామము కళింగరాజ్యములో నొక సామాన్యమగు నగ్రహారముగా జేయబడి సమస్తవిధములైన సుంకములనుండి తప్పించబడి దానము చేయబడినది. (రెండవరేకు మొదటిప్రక్క 2, 3, పంక్తులు.)

ఈ శాసనమున కాజ్ఞప్తి వాసుదేవుడు. శాసనము ఉమావర్మ నలుబదియవ రాజ్య సంవత్సరమున వైశాఖమాసములోని ఇరువదియవ దివసమున అనగా వైశాఖ బహుళ పంచమీ తిథిరోజు ఈయబడినది. శాసనము దేశాక్షపటలాధికృతుడగు హరిదత్తసూనుడైన మాతృవరేణ్యునిచే వ్రాయబడినది.

కాలనిర్ణయము :

ఈ శాసనము ఐదవ శతాబ్ది పూర్వార్థభాగమున వేయింపబడినది. ఉమావర్మ నలుబదియవ రాజ్య సంవత్సరమున వైశాఖమాసములో కృష్ణపక్షమున పంచమీతిథినాడు శాసనమొసంగబడినది. మాఠరవంశీయులలో మొదటి రాజగు శక్తివర్మ కాలము క్రీ.శ. 350–365. శక్తివర్మ యనంతర మనంతవర్మ ఒక్కసంవత్సరము మాత్రమే పాలించెను. అతడు పాలించిన సంవత్సరము క్రీ.శ. 365. అనంతవర్మ కుమారుడు రెండవ శక్తివర్మ క్రీ.శ. 365-394 వరకును, చండవర్మ క్రీ.శ. 394-400 వరకును కళింగదేశమును పాలించినారు.

చండవర్మ కుమారు డుమావర్మ నలుబది సంవత్సరములు కళింగదేశమును పాలించెను. ఈతడు క్రీ.శ. 400లో రాజై తన 9వ రాజ్యసంవత్సరము క్రీ.శ. 409లో చెక్కలి శాసనమును వేయించెను. బృహత్ప్రోష్ఠ ధవళపేట శాసనముల నీ మహారాజు తన ముప్పదియవ రాజ్యసంవత్సరము క్రీ.శ. 429లో వేయించెను. హోణరేఙ్గ శాసనమును తన నలుబదియవ రాజ్యసంవత్సరము క్రీ.శ. 439లో వేయించెను. కావున ఈ శాసన కాలము క్రీ.శ. 439 యనవచ్చును. శాసనమున ప్రభవాది సంవత్సరము పేర్కొనబడలేదు. కాని మాసము-మాసమున ఇరువదియవ రోజు తెలుపబడినది. ఉమావర్మ పాలించినకాలము క్రీ.శ. 400–440 యని తెలియుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉమావర్మ హాంణరేజ్ఞ తామ్ర శాసనము

(శాసనము - శాసన ప్రతిబింబములు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనము - మూలము

మొదటి రేకు - రెండవ ప్రక్క

1. స్వస్తి విజయసింహపురాద్పృప్పపాదభక్తమ్కలిఙ్గాధిపతిః
2. శ్రీమహారాజోమవర్మా — హోణరేజ్జగ్రామే సర్వా
సమవేతాన్
3. కుటుమ్బిన స్సమాజ్ఞాపయత్యస్త్యేష గ్రామోస్మాభిఋప్రత్ర
4. వసుషేణ రాజస్యపుణ్యాయశోభివృద్ధయే వాసిష్ఠసగో
5. త్రాయ తైత్తిరీయ సబ్రహ్మచారిణే బ్రాహ్మణ భర్తృశర్మణే

రెండవ రేకు - రెండవ మొదటి ప్రక్క

1. ఆసహస్రాంశు శశితార ప్రతిష్ఠ మగ్రహారఙ్కృత్వాదత్త
2. య వాగూమదమ్బాద్వినిష్కృష్య కలిఙ్గాగ్రహార సామాన్యం
కృత్వా
3. సర్వకరపరిహారైశ్చ పరిహృత్య ప్రత్తః తదివంవిదిత్వా
4. ఋపుణ్యగీతమర్యాద యోపస్థానఙ్కర్తవ్యం మేయ హిర
5. ణ్య......యమ్భవిష్యతుశ్చ రాజ్ఞో విజ్ఞాపయతి ధర్మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళింగ శాసనము

ఉమావర్మ పలో ఇరేజ్ఞగ్రామము శాపురి శాసనము



మొదటి రేకు – రెండవ ప్రక్క



రెండవ రేకు – మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రెండవ రేకు - రెండవ ప్రక్క



మూడవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ రేకు - రెండవ ప్రక్క

1. క్రమ విక్రసూణా మన్యతమ యోగాదవాష్యం మహిమను శాసతాం

2. ప్రవృత్తకమిదన్దానం సద్ధమ్మ్ర మనుపశ్యద్భిరేషోగ్ర హారోను

3. పాల్యః భవన్తి చాత్ర వ్యాసగీతాః శ్లోకాః ॥బహుభిర్బ్ర

4. హు ధాదత్తా వసుధావసుధాధిపైః యస్యయస్యయధా భూమిః

5. తస్యతస్య తదాఫలమ్ - స్వదత్తాం పరదత్తాంవా యత్నా ద్రక్షయుధి

మూడవ రేకు - మొదటి ప్రక్క

1. ష్ఠిరా మహిమ్మహిమతాం శ్రేష్ఠ దానచ్ఛేశ్రియోను పాలనమ్.

2. షష్ఠింవర్ష సహస్రాణి స్వగ్గే వసతి భూమిదః ఆక్షేప్తాచా

3. నుమన్తాచ తాన్యేవ నరకేవసేత్ – ఆజ్ఞో వాసుదేవః

4. సంపత్ 30 + 10 వైశాఖాది 20 దేశాక్షపటలాధికృత

5. హరిదత్త సూను నా మాతృవరేణ లిఖితమితి ॥ః॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదము :

స్వస్తి విజయపురమందలి బప్ప పాదభక్తుడును కళింగాధిపతియును మహారాజును అగు ఉమావర్మ హోణరేంగ గ్రామమందు అందఱిని సమావేశపఱచి ఆజ్ఞాపించుచున్నాడు. ఈ గ్రామము మాచేత మా కుమారుడగు వసుషేణరాజు యొక్క పుణ్యయశోభివృద్ధికి వసిష్ఠసగోత్రీకుడును తైత్తిరీయ శాఖాధ్యాయియును అగు బ్రాహ్మణ భర్తృ శర్మకు సూర్యుని శశి తారకలను ప్రతిష్ఠించుట ద్వారా అగ్రహారముగా జేసి వాగూమదంబము నుండి వేరుచేసి కళింగ రాజ్యములో నొక సామాన్యమగు నగ్రహారముగాజేసి సమస్త విధములైన సుంకముల నుండి తప్పించి దానము చేయబడినది. అట్టిదానిని—కర్తవ్యమును—రాజులకు విజ్ఞాపించుచుండగా ధర్మ............ ఈ దానము సద్ధర్మమును పాలించు వారి చేత అగ్రహారము—— అగుదురు. ఇందుకు వ్యాసప్రోక్తములగు శ్లోకములు ప్రమాణములు. చాలమందిచేత భూమి దానము చేయ బడినది. భూమి భూపాలునికి జెందినది. భూమి ఎప్పుడెప్పుడెవరిదో, వారి వారి కప్పుడప్పుడది ఫలము నిచ్చును. స్వదత్తముగాని పరదత్తముగాని ప్రయత్న పూర్వకముగా రక్షింపుము. ఓ రాజశ్రేష్ఠుడా! దానముకంటె పరదత్తమగు దానిని సంరక్షించుటే శ్రేయోదాయక మైనది. అరవైవేల సంవత్సరములు భూదానకర్త స్వర్గమునందుండును. దీని నాక్షేపించువాడును, ఆక్షేపము ననుమతించువాడును, ఇతరులును నరకమందు వసింతురు. శాసనమున కాజ్ఞప్తి వాసుదేవుడు. సంవత్సరము 30 + 10 వైశాఖమాసములోని 20వ దివసమున అనగా వైశాఖ బహుళ పంచమినాడు శాసన మొసంగబడినది. దేశములోని అక్షపటలికులలో శ్రేష్ఠుడైన హరిదత్తుని యొక్క కుమారుడు మాతృవరేణ్యునిచే ఈ శాసనము వ్రాయబడినది.

✤✤

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళింగము - గాంగ వంశీయులు

ఇప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళము, విశాఖపట్టణము, ఒరిస్సా రాష్ట్రములోని బరంపురం ప్రాంతములు పూర్వము కళింగదేశముగా వ్యవహరింపబడినవి. అతి ప్రాచీనకాలము నుండియు కళింగదేశము ప్రసిద్ధిజెందినది. పురాణములం దీదేశ ప్రశంస కలదు. రామాయణ, మహాభారత, భాగవతాదులందు సందర్భానుసారము కళింగదేశము పేర్కొనబడినది. మౌర్య చక్రవర్తియగు అశోకుడు కళింగదేశముపై దండెత్తి జయించెను. ఆ యుద్ధమున కలిగిన రక్తపాతమును చూచి, మరణించినవారి బంధువుల రోదనము విని, వికలాంగులైన సైనికులగాంచి, మనోవేదనము ననుభవించి, యుద్ధము చేయనని ప్రతిజ్ఞబూని "అహింసా పరమోధర్మ" యని బోధించు బౌద్ధమత మవలంబించి, బౌద్ధమత ప్రచారమునకు అశోకచక్రవర్తి తన శేష జీవితమును ధారపోసినాడు. అప్పటినుండి కళింగదేశము వాసికెక్కినది. భారతదేశ చరిత్రలో కళింగదేశమున కొక స్థానమేర్పడినది.

కళింగదేశము చాలకాలము వరకు గంగ లేక గాంగ వంశీయులచే పాలింపబడినది. వీరిని తూర్పు గాంగ వంశీయులందురు. ఈ వంశీయులను ప్రాచీన తూర్పుగాంగులనియు. మధ్యయుగపు గాంగులనియు, తరువాతి గాంగులనియు చారిత్రకులు విభజించినారు. ఈ వంశీయులు ఐదవ శతాబ్దినుండి ఎడతెగకుండ 15వ శతాబ్దివరకు కళింగమును పాలించినారని చారిత్రకుల యభిప్రాయము. ప్రాచీన తూర్పు గాంగులు తమ శాసనములందు గాంగశకమును పేర్కొనినారు. మధ్యయుగపు గాంగులు తరువాతి గాంగులు, సుప్రసిద్ధమైన శకసంవత్సరమును వాడుక చేయించిన శాసనములందు పేర్కొనినారు.

భారతావనిలో కళింగమతి ప్రాచీనమైన దేశము. ఇయ్యది పురాణములందు, సూత్రములందు పేర్కొనబడినది. టాలెమీ, ప్లీనీ మున్నగు విదేశీయుల వ్రాతలందును కళింగదేశము పేర్కొనబడినది. కురుక్షేత్రమున జరిగిన కౌరవ పాండవ యుద్ధమున పాండవులకు వ్యతిరేకముగా కౌరవుల పక్షమున జేరి కళింగులు పోరాడినారు. తూర్పు సముద్రతీరమున కళింగులను వారున్నట్లు 'న్యాచురల్ హిస్టరీ' అను గ్రంథము వలన తెలియుచున్నది. ఈ గ్రంథమును ప్లీనీ అను చరిత్రకారుడు రచించినాడు. ఈ గ్రంథమున భారత దేశమున నున్న జాతుల చరిత్ర కలదు.

గంగానదీ తీరస్థ ప్రాంతములందు తూర్పు మాగధులు లేక ప్రాచ్యమాగధులు, కళింగ గాంగులు అలెగ్జాండరు కాలమున నున్నట్లు **Meerindle and Plutarch** ల వ్రాతల వలన తెలియుచున్నది. జైనగ్రంథములగు పరిశిష్టపర్వము, మహాబోధివంశమను గ్రంథముల వలన కూడ ఈ విషయము తెలియుచున్నది.

గంగ వంశాను చరితమను సంస్కృత కావ్యము వలన గాంగవంశజుల వంశక్రమము, రాజ్యపాలనా కాలము తెలియుచున్నది. జగన్నాథాలయమున భద్రపరుపబడిన "మదలపాంజి" వలన గాంగ వంశీయుల చరిత్ర తెలియుచున్నది. ఇది ఒరియా భాషలో పదునారవ శతాబ్ద్యంతమున వ్రాయబడిన గ్రంథము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుళోత్తుంగ చోళుని దండనాయకుడగు కరుణాకరుని ఉత్తర కళింగ లేక సప్తకళింగ విజయము పంద్రెండవ శతాబ్దిలో నున్న 'జయన్గొండార్' రచించిన 'కళింగట్టుప్పరణి' గ్రంథము వలన తెలియు చున్నది. ఈ గ్రంథము కరుణాకరుని సమగ్ర దండయాత్రా విజయములను తెలుపుటయేగాక కళింగ దేశ ప్రజల ఆచార వ్యవహారములను, సంస్కృతీసభ్యతలను తెలుపుచున్నది. పదమూడవ శతాబ్దిలోని గాంగ రాజుల కాలపు సాంస్కృతిక మత రాజకీయ స్థితులను సంస్కృత గ్రంథములగు విద్యాధర ఏకావళి, నరహరియతిస్తోత్రముల వలన తెలిసికొనుటకు వీలగుచున్నది.

భారతావనిలోగల కళింగదేశమున తూర్పు గాంగరాజుల పరిపాలనము సుమారు వేయిసంవత్సర ములు సాగినది. గాంగశకారంభమునుండి సుమారు క్రీ.శ. 1450 వరకీ వంశీయులవిచ్ఛిన్నముగా కళింగదేశ మును పాలించినారు. వీరి పరిపాలనా కాలమున ఒక్కొక్కమారు కళింగరాజ్యము వృద్ధియైనది. మరియొకమారు క్షీణించినది. మొత్తముపై ఈ వంశీయుల పాలనము మాత్రము సుమారు వేయి సంవత్సరములు సాగినది.

కళింగ నగరము :

గాంగరాజుల రాజధాని కళింగ నగరము. కళింగరాజులీ నగరమునుండి ఎన్నియో శాసనముల నిచ్చినారు. రాజులు తాము వేయించిన శాసనములందు త్రికళింగాధిపతులమని చెప్పుకొనినారు. కళింగనగరస్థల నిర్దేశము గురించి, పండితులలో నేకాభిప్రాయములేదు. మహాభారతమున భీష్మపర్వము, ఉద్యోగపర్వములందు రెండు కళింగములు పేర్కొనబడినవి. వీటిలో నొకదానికి రాజపురము, రెండవదానికి దంతపురము, రాజధాను లుగా నుండెడివి. రాజపురము నేటి ఒరిస్సారాష్ట్రములో నున్న జయపురము. దంతపురము నేట శ్రీకాకుళము జిల్లాలోనున్న దంతపురము.

వాల్మీకిరామాయణమున అయోధ్యాకాండలో దశరథమహారాజు అయోధ్యను పాలించుచుండగా కళింగనగర మున్నట్లును, అది కోసల దేశమునకు పడమరగా సోనానది (శోణనది) యొడ్డున నున్నట్లును, పేర్కొనబడినది. దంతపురమున బుద్ధుని దంతము ప్రతిష్ఠింపబడినది. దంతముపై మహాచైత్యము నిర్మింపబడి పూజింపబడు చుండెనని తెలియుచున్నది.

డా॥ ఫ్లీటు కళింగ నగరమును నేటి కళింగపట్టణముగా గుర్తించినారు. ఇది వంశధారా నదీ ముఖ ద్వారమున నున్న రేవుపట్టణము. **Alexander Cunningham** గోదావరి ముఖద్వారముననున్న రాజమహేంద్ర వరమును కళింగ నగరముగా గుర్తించినారు. పుణ్యక్షేత్రమగు ముఖలింగమును మొదట కళింగ నగరముగా గుర్తించినవారు రావుసాహెబు గిడుగు రామమూర్తి పంతులుగారు[1]. కళింగపట్టణమున ప్రాచీన శిథిలములజాడలు లేవనియు, ముఖలింగమున కలవనియు, ముఖలింగమునకు రెండుమైళ్ళ దూరమునగల నగరికటకములో ప్రాచీన చారిత్రకావశేషములు, శిథిలములు కలవనియు రామమూర్తి పంతులుగారు వెల్లడించినారు.

ముఖలింగమున పెక్కు శివలింగములు దేవాలయములు ఉన్నవి. పందలకొలది శాసనములున్నవి. శాసనములందు శివుడు మధుకేశ్వరుడుగా, సోమేశ్వరుడుగా వర్ణింపబడినాడు. శాసనములందు కళింగావని నగరే

1. Madras Journal of Lit. Society 1889-1894. P. 68.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శ్రీమన్మధుకేశ్వరాయ' అని వర్ణింపబడినది. ఇందువలన ముఖలింగమే కళింగ నగరమని యూహించుట కవకాశమున్నది. కామార్ణవుడను తూర్పుగంగరాజు, నగరమును పట్టణమును నిర్మించి శివునికి దేవాలయము నిర్మించి మధుకేశ్వరుడను పేరిడినాడు. మధూకలింగము, మోహలింగముగా, ముఖలింగముగా మారి, ఆ ప్రాంతము ముఖలింగ క్షేత్ర మనబడినది. మధూకలింగము, ఒరియా భాషలో మోహలింగమని వ్యవహరింతురు. మోహలింగము ముఖలింగమైనది. ముఖలింగక్షేత్ర ప్రాంతము పూర్వము కళింగ నగరముగా ప్రసిద్ధి జెందియుండెనని డా॥ వల్లు[1] ఆర్. డి. బెనర్జి[2] వి. ఎ. స్మిత్తు[3] వంటి చారిత్రకు లంగీకరించినారు.

కళింగ గాంగశకము :

తూర్పు గాంగరాజులలో మొదటి వారు తమ శాసనములందు గాంగేయ ప్రవర్థమాన రాజ్యసంవత్సరములను వాడినారు. ఈ శకము గాంగశక మనబడుచున్నది. శాసనములందు గాంగేయ వంశ సంవత్సరము ప్రవర్థమాన రాజ్యసంవత్సరము, విజయరాజ్య సంవత్సరము, రాజ్యసంవత్సరములుగా, సంవత్సరములు పేర్కొనబడినవి. ఈ వంశీయులకు సంబంధించిన, తామ్రశాసనము లెన్నియో ప్రకటింపబడినవి. వందల కొలది శిలాశాసనములు కనిపించుచున్నవి. శిలాశాసనములలోగొన్ని ప్రకటింపబడినవి. ఐనను గాంగశకారంభ సంవత్సర విషయమున చారిత్రకులలో నభిప్రాయభేదము లున్నవి. పలువురు పండితులు, చారిత్రకులు, విమర్శకులు, తమ తమ అభిప్రాయములను ప్రకటించినారు. గాంగ శకారంభ సంవత్సరమును చారిత్రకు లీక్రింది విధముగా నంగీకరించినారు.

1. గొవవర్తి రామదాసు పంతులుగారు[4] — క్రీ.శ. 394.
2. డా. డి. సి. సర్కారుగారు[5] — క్రీ.శ. 496–497.
3. భావరాజు వేంకటకృష్ణారావుగారు[6] — క్రీ.శ. 498.
4. ప్రొఫెసర్ వి. వి. మిరాశిగారు[7] — క్రీ.శ. 498.
5. జె. సి. ఘోష్‌గారు[8] — క్రీ.శ. 496.

---

1. Epigraphia Indica. Vol. IX. P. 94.
2. Early history of India P. 498.
3. History of Orissa. P. 42.
4. I. A. Vol. XIII. P. 128.
5. Select Inscriptions.
6. Early Dynasties of Andhra Desa. P. 578—592.
7. E. I. Vol. XXVI. P. 333.
8. I. A. Vol; LXI. P. 237.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6.	మల్లంపల్లి సోమశేఖరశర్మగారు[1]	క్రీ.శ. 504-505.
7.	ఆర్. సి. మజుందార్‌గారు[2]	క్రీ.శ. 550-557.
8.	జి. ఎస్. ఓఝగారు	క్రీ.శ. 570.
9.	డా॥ ఫ్లీటుగారు[3]	క్రీ.శ. 590.
10.	ఎస్. ఎస్. రాజగురు[4]	క్రీ.శ. 626-627.
11.	ఎన్. రమేశన్‌గారు[5]	క్రీ.శ. 434.

కాని సర్వసాధారణముగా నందరిచే క్రీ.శ. 496-497, 497-498. అంగీకరింపబడినది.

గాంగ శకారంభ సంవత్సరమును కనుగొనుటకు కళింగరాజులు వేయించిన శాసనములందు పేర్కొనబడిన చంద్రసూర్య గ్రహణములే యాధారము. కాని యవి అంతగా నుపయోగపడుట లేదు.

కళింగ గాంగరాజుల శాసనములలో పేర్కొనబడిన దానములు సూర్యగ్రహణ నిమిత్తముననో, చంద్రగ్రహణ నిమిత్తముననో చేయబడినవి. ఈ సూర్యచంద్రగ్రహణములు వచ్చిన నక్షత్ర, తిథి, వార, మాస సంవత్సరములు ఒకదానితో నొకటి సరిపడుటలేదు. సంవత్సరములు కలిపిన మాసము, వారము కలిపిన తిథి కలియుటలేదు. తూర్పుగాంగ వంశీయులకు సమకాలికులైన పశ్చిమ గాంగులు, కదంబులు, విష్ణుకుండినులు, చాళుక్యులు, తమ తమ శాసనములందు శకసంవత్సరములు పేర్కొనినారు. ప్రాచీన తూర్పుగాంగరాజులు, గాంగేయ సంవత్సరమును, లేక ప్రవర్ధమాన గాంగ సంవత్సరమును పేర్కొనినారు. మధ్యయుగపు గాంగరాజుల శాసనములందు శక సంవత్సరము పేర్కొనబడినది.

గుప్తసామ్రాజ్య పతనాంతరము కళింగమున తూర్పు గాంగ వంశీయులు, మాళవదేశమున పల్లభులు, బీహారు రాష్ట్రములోని మౌఖరులు, దక్షిణాపథమున చాళుక్యులు, స్వాతంత్ర్యము ప్రకటించి రాజ్యము లను స్థాపించిరి. గుప్తరాజులవలె తూర్పు గాంగవంశీయులు, గాంగేయ శకమును స్థాపించిరి. ఐనను ప్రాచీన గాంగరాజులు తాము వేయించిన శాసనములందు గాంగ శకమును పేర్కొనలేదు. కాని ప్రవర్ధమాన రాజ్య సంవత్సరమును తెలిపినారు. వీరి శాసనములలో తిథి, వార, నక్షత్ర, చంద్ర, సూర్యగ్రహణములు, సంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలము మున్నగునవి పేర్కొనబడినవే కాని శక సంవత్సరముతో పోల్చుకొనుటకు వీలైన సంవత్సరముల పేర్కైనను తెలుపబడలేదు.

---

1. I. C. Vol. IX P. 148.
2. I C. Vol. IV P. 179.
3. I. A. Vol. XVI P. 131.
4. J. A. H. R. S. Vol I. P 29-50.
5. C. P. Inscriptions of A.P. Govt Museum P. 129.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంగ వంశీయులు:

కళింగదేశమును పాలించిన రాజవంశీయులలో గాంగవంశీయులు కడు ప్రసిద్ధులు. ఈవంశీయులకు సంబంధించిన మొదటి శాసనములన్నియు తామ్రశాసనములు. శాసనములలో నీ రాజులందరును గాంగేయవంశ ప్రవర్థమాన విజయరాజ్య సంవత్సరములను, ప్రవర్థమాన విజయరాజ్య సంవత్సరములను, గాంగేయవంశ సంవత్సరములను పేర్కొనినారు. గాంగశకము గంగవంశ రాజ్య ప్రారంభకాలమును తెలుపును, గాంగ శకమును పేర్కొనిన రాజులలో దేవేంద్రవర్మ, సత్యవర్మ, హస్తివర్మ, ఇంద్రవర్మ మొదలగు రాజులు ముఖ్యులు. పూర్వగాంగులు, తరువాతి గాంగులు ఒక్కవంశీయులే. గాంగశకము పూర్వగాంగుల శాసనము లందు పేర్కొనబడినది. తూర్పుగాంగ వంశమునకు జెందినవాడని చెప్పబడుచున్న మధుకామార్ణవుని శాసనమున[1] 526 గాంగేయశకసంవత్సరము పేర్కొనబడినది. కావున గాంగులు వేర్వేరు వంశములకు జెందిన వారు కారనియు, ఒకేవంశమునకు జెందిన వారనియు తెలియుచున్నది, మొట్టమొదటి గాంగరాజుల చరిత్ర నిర్మాణమునకు, కాలనిర్ణయమునకు దగిన సాధనసామగ్రి సమకూరలేదు. అనంతవర్మ చోడగంగు కొర్ని శాసనము[2]లందు గాంగవంశక్రమము వర్ణింపబడినది. ఈ సంపుటిలో ప్రకటింపబడుచున్న అనంతవర్మ చోడ గంగు తెంబూరు శాసనమున గాంగరాజుల వంశక్రమమున్నది. మొదటి గాంగరాజుల శాసనములందు శక సంవత్సరములు పేర్కొనబడలేదు. తరువాతి గాంగరాజుల శాసనములందు శకసంవత్సరములు పేర్కొనబడుటయేగాక, ఏయేరాజు ఎన్ని సంవత్సరములు రాజ్యభారము వహించెనో తెలుపబడినది.

గాంగవంశపు రాజులలో కొందరు కళింగనగరము నుండియు, మరికొందరు సింహపురము నుండియు, దంతపురము నుండియు శాసనములు వేయించినారు.

శాతవాహన సామ్రాజ్యభానుడస్తమించిన పిదప కళింగదేశమున చిన్నచిన్న రాజ్యములు స్థాపింపబడినవి. అందు గాంగవంశీయులు సుస్థిరమైన రాజ్యములు స్థాపించి, పాలించినారు. మొదటి గాంగ రాజుల చరిత్ర నిర్మాణమునకు, ఆయారాజుల కాలమున వెలసిన శాసనములే ఆధారము. ఈ రాజుల శాసనములన్నియు గాంగేయ ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరములలో వేయింపబడినవి. కొందరు రాజులు వేయించిన శాసనము లందు సంవత్సరములు మాత్రమే పేర్కొనబడినవి. గంగ వంశీయుల రాజ్యము వృద్ధిచెందుచున్న రోజులవి. కళింగ గాంగరాజులు సుమారు వేయి సంవత్సరములు పాలించినారు. ఈ వంశీయులకు సంబంధించిన విషయమిచ్చుట క్లుప్తముగా నీయబడుచున్నది.

1. మితవర్మ:

ఇతడు పృథ్వీమూలుని గోదావరి తామ్రశాసనమున పేర్కొనబడిన మితవర్మ, ఇంద్రవర్మతండ్రి. గంగవంశమునకు మూలపురుషుడు, తిర్లింగ శాసనము నిచ్చినవాడు. మితవర్మ తిర్లింగ శాసనమున[3] "ప్రవర్థమాన రాజ్యసంవత్సరస్య అష్టావింశంతిం'' అని వ్రాయించుటవలన 28వ గాంగశక సంవత్సరమున ఫాల్గుణ బహుళ అష్టమినాడు శాసనము వేయింపబడినదని తెలియుచున్నది.

---

1. E. R. For 1918, 1919. C.P. No 5.
2. కళింగదేశ చరిత్ర Appindix P. 59-78.
3. J. A. H. R. S. Vol. III. Part. I P. 55.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. ఇంద్రవర్మ I :

ఇతడు మిత్రవర్మ కుమారుడు. తండ్రి యనంతరము రాజై ప్రవర్థమాన 39వ సంవత్సరమున జిర్జింగి శాసనము[1]ను వేయించెను. ఈ శాసనము నీతడు దంతపురమునుండి వేయించెను. శాసనమునం దీతడు "పరమేశ్వర పాదభక్తుడును, గంగామలకుల గగన తలమునకు సూర్యుడును అనేక చతుర్దంత యుద్ధములందు విజయముగాంచుటచేత పాదాక్రాంతులగు, సామంత రాజులు గలవాడును, సాధుబాంధవార్థిజనులను పోషించు వాడును, మాతాపితృ పాదానుధ్యాతయు త్రికళింగాధిపతియునగు శ్రీమహారాజేంద్రవర్మ[2]" యని కీర్తింపబడినాడు. ఓంకార భోగములోని జిజ్జిక గ్రామము నగ్రహారముగా జేసి అన్ని విధములైన పన్నులనుండి తప్పించి రుద్ర స్వామి కుమారుడగు, అగ్నిస్వామికిని, మనుమడు రుద్రస్వామికిని రెండు సమభాగములుగా విభజించి ఇంద్ర వర్మ దానమిచ్చెను.

3. అనంతవర్మ I :

ఇతడు ఇంద్రవర్మ కుమారుడు. ఈ సంపుటిలో ప్రకటింపబడుచున్న 'సేవిధి' గ్రామ దానశాస నమును వేయించినవాడు. శాసనమున ఈ రాజు "సర్వర్తువులందు సుఖకరమైనదై యాహ్లాదదాయకమును దుర్జేయమునగు కలిఙ్గనగరమున నివసించువాడును, సకల భువనములకు నిర్మలమైన యాధిపత్యమును, భగ వంతుడగు మహేశ్వరునికి భక్తులగుటచేత కలికలఙ్కములనుండి వెలువడినవాడును, నయవినయసంపద కల వాడును, శత్రువులను కలిచి వేయుటవలన కళింగరాజ్యాధిపత్యమును పొంది చతురుగధి తురంగములను మేఖల కలిగిన భూమియందు స్వచ్ఛమగు విస్తారమైన కీర్తిచేత సమర సంక్షోభములందు జయశబ్దముల పొంది మహేం ద్రునకి విషాదమును కలిగించునట్లు వైతరణీనదిని యజ్ఞములందు వదలబడిన నీటితో సృష్టించినవాడును, గఙ్గకుల కులమందు ప్రతిష్ఠగాంచిన వాడును, ప్రతాపాతిశయమువలన లోబఱచుకొనిన సమస్త సామంతుల యొక్క చూడామణుల కాంతిపుంజముచే ప్రకాశమానములగు చరణములు గలిగినవాడును, మాతాపితృ పాదసేవ చేయు వాడును, మహేశ్వరుడును, పరమ శివభక్తుడును అగు మహారాజశ్రీ అనంతవర్మ..." అని వర్ణింపబడినాడు. అనంతవర్మ గొప్పవిజేత. యజ్ఞయాగాదు లాచరించినవాడు.

4. దేవేంద్ర వర్మ I :

అనంతవర్మ కుమారుడు తండ్రి యనంతరము రాజై కళింగనగరమును రాజధానిగా కళింగావనిని పాలించెను. ఇతని శ్రీకాకుళ శాసనము[3] గాంగేయ ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరము 51లో వేయింప బడినది. శాసనమునందీరాజు "నయవినయ దయ దాన దాక్షిణ్య శౌర్యౌదార్యాదిగుణ సంపన్నుడుగను, పరమ మాహేశ్వరుడుగను, మాతాపితృ పాదానుధ్యాతుండును, గంగామలకుల తిలకుండును, మహారాజ శ్రీమదనంత

---

1. J. A. H. S. Vol. III. Part I, P. 49-53.
2. కళింగదేశ చరిత్ర—Page: 498.
3. Indian Ahtiquary Vol. XIII. P. 273.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్మ దేవసుతుండగు శ్రీ దేవేంద్రవర్మయని వర్ణింపబడినాడు. మూడువందల మంది బ్రాహ్మణులకు గోకర్ణేశ్వరునికి తామర చెఱువు గ్రామము సగ్రహారముగా సూర్యగ్రహణ నిమిత్తమొసంగెను. తామర చెఱువు గ్రామము వరాహవర్తని విషయములోనిది.

5. సత్యవర్మ :

సత్యవర్మ దేవేంద్రవర్మ కుమారుడు. ఇతడు గొప్పవిజేత, దేవేంద్రవర్మ గాంగశకము, 51లో మరణింప సత్యవర్మ పట్టాభిషిక్తుడై శ్రీకాకుళము శాసనమును వేయించెను. శాసనమున "నిజనిస్త్రింశధారోపార్జిత సకల కళింగాధి రాజ్యః" అనియుండుటవలన నీతనికి సకల కళింగాధిరాజను బిరుదమున్నట్లు తెలియుచున్నది. ఈ శాసనము 'సూర్యగ్రహణ సమయమున తారు గ్రామమును దేవాగ్రహారముగా నొనర్చి ఖంద్యమ గురువు కుమారుడగు కమలాసనుని కొసంగబడినది. ఇతనికి హస్తివర్మ ఇంద్రవర్మలను కుమారు లుండిరి.

6. హస్తివర్మ :

సత్యవర్మ జ్యేష్టపుత్రుడు హస్తివర్మ. శాసనమందీతుడు "గంగామలకుల ప్రతిష్ఠః" అనిచెప్పబడినాడు. ఇతనికి 'రాజసింహ' 'రణభీత' యను బిరుదము లున్నవి, హస్తివర్మ ఉర్లాం శాసనము[1] ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరము 80లో వేయించుచు ఊరుమల్ల గ్రామవాసియగు జయశర్మకు క్రోష్టుకవర్తని విషయములోని హోండెవక గ్రామమున కొంత భూమిని విలిచి అగ్రహారముగ నొనర్చి అన్నివిధములైన పన్నుల నుండి తప్పించి తన తల్లిదండ్రుల పుణ్యాభివృద్ధి కొఱకు దానము చేసెను.

7. ఇందర్రివర్మ II· :

ఇతడు సత్యవర్మ మహారాజు రెండవ కుమారుడు. హస్తివర్మ అనుజుడు. ఇతడు గా.శ. 87లో అచ్యుతాపుర తామ్రశాసనమును[2] శాంతబొమ్మాళి శాసనమును[3] గా. శ. 87లోను పర్లాకిమిడి శాసనమును[4] గా.శ, 91లోను వేయించెను. ఈ మూడు శాసనములకు లేఖకు డొక్కడే. శాసనములతో''ఇదం వినయచంద్రేణ భానుచంద్రస్యసూనునా శాసనం రాజసింహస్యలిఖితంస్వముఖాజ్ఞయా" అనువిషయ మున్నది. ఇంద్రవర్మ అచ్యుతాపుర శాసనమును గా.శ. 87లో వరహవర్తనివిషయ మందలి సిద్ధార్థక గ్రామ కుటుంబములకు తెలియజేయుచు, గ్రామములోని రాజతటాక సమీపమున ఒక నాగలిభూమిని, ఉత్తరాయణ పుణ్యకాలమందు గౌతమస గోత్రుడైన దుగ్గశర్మకు, దానమిచ్చెను. మాతృభట్టారిక పాదానాన్తటాక ప్రతిష్ఠాపనం'' అనుటవలన ఒక

---

1. Epigraphia Indica, Vol. XVII P. 330–334.
2. Epigraphia Indica, Vol. III P. 127–130.
3. J. A. H. R. S. Vol. IV. Parts 1, 2.
4. Indian Antiqury Vol XVI. P. 131–134.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రొత్తచెఱువు త్రవ్వించినట్లును దాని నీటిని, వ్యవసాయమున కుపయోగించుట కనుమతించినట్లును, తెలియు చున్నది. సిద్ధార్థకము-నేటి సిద్ధాంతము. వంశధారా నదీతీరమున ముఖలింగ నగరికటకములకు సమీపమున నున్నది. ఈ గ్రామ ప్రతిగ్రహీత, దుగ్గశర్మపుత్రులు కుబ్జవిష్ణువర్ధనుని చీపురుపల్లి శాసన[1] ప్రతిగ్రహీతలు.

శాంతబొమ్మాళి శాసనమును ఇంద్రవర్మ గా.శ. 87లో వేయించెను. ఇది క్రోష్ఠుక నివర్తనమండలి హరిభట గ్రామ కుటుంబినుల నాజ్ఞాపించుచు "గ్రామములోని రెండు నాగళ్ళభూమిని దత్తయవాయ భగవంతుడగు రామేశ్వరభట్టారకుని పూజాది సంస్కారములకు గాను సర్వవిధములైన పన్నులనుండి తప్పించి దేవాగ్రహారముగాచేసి తలవర దేవభోగికునకు దానమిచ్చిన సందర్భమున వేయింపబడినది.

శ్రీకాకుళం శాసనమునకు ఇంద్రవర్మ, దేవన్న పాంచాలి యందలి కెత్తట గ్రామకుటుంబినుల కిట్లు ఆజ్ఞాపించుచు "కొండవల్లికునిచే బోధింపబడి నా తల్లిదండ్రుల యొక్క, నాయొక్క పుణ్యాభివృద్ధికి కళింగనగర సామాన్యాయములోనివాడును గార్గేయస గోత్రికుడును, ఛందోగ సబ్రహ్మచారియును అగు ధ్రువశర్మకు, ఈ కెత్తట గ్రామమును సర్వవిధములైన పన్నులనుండి తప్పించి అగ్రహారముగా చేసి యిచ్చెను. ఈతని కాలమున వైదికమతము వృద్ధియైనది. సంస్కృతము ఆదరింప బడినది.

8. దానార్ణవుడు :

ఇత డింద్రవర్మ కుమారుడు కావచ్చును. ఇతనికి సంబంధించిన శాసనములు లభింపలేదు. బహుశః ఇతడు కొలది కాలము మాత్రమే పాలించియుండవచ్చును. లేదా ఇంద్రవర్మ యనంతరము మూడవ ఇంద్రవర్మ రాజై కళింగము నేలియుండ వచ్చును.

9. ఇంద్రవర్మ III :

ఇతనివి నాలుగు శాసనములు ప్రకటింపబడినవి. గా.శ. 128నాటి శ్రీకాకుళశాసనము[2] ఇంద్రవర్మ వరాహవర్తని విషయములోని తామర చెఱువు గ్రామమును ధాడక సహితముగ మార్గశిర పౌర్ణమి చంద్రగ్రహణ నిమిత్తము బ్రాహ్మణులకు దానమిచ్చెను. గా. శ. 138 నాటి శ్రీకాకుళశాసనమును[3] క్రోష్ఠుక పాంచాలి యందలి తాంమూల గ్రామకుటుంబినులకు తెలుపుచు తల్లిదండ్రుల యొక్కయు, తన యొక్కయు పుణ్యవృద్ధికై అపరెంగ కళింగ వాసులగు స్కందశర్మ, లలితశర్మల కగ్రహారముగా నీయబడినది. గా.శ. 137నాటి పుర్లి శాసనము[4] దంతపురమునుండి ఈయబడినది. దానార్ణవుని కుమారుడగు శ్రీమన్మహా రాజేంద్రవర్మ కారక

---

1. Indian Antiqury Vol. XX. P. 15.
2. I. A. Vol. XIII.
3. I. A. Vol. XIII.
4. Indian Inscriptions Vol. XIV. P. 362. శారద Vol. I. Pages 528-532.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాష్ట్రములోని ఘుసుకురు గ్రామపు వ్యవసాయదారుల కిచ్చిన ఆజ్ఞ. "నా తల్లిదండ్రుల యొక్కయు, నా యొక్కయు పుణ్యాభివృద్ధికి కార్తిక పున్నమినాడు త్రిలింగి వాస్తవ్యుడు వేదవేదాంగవేత్త భవదత్తశర్మ అను విప్రుని కీ గ్రామమున భూమి దానము చేయబడు సంపర్భమున వేయింపబడినది. గా.శ. 154 నాటి చెక్కలి శాసనమును, రూప్యవతీ విషయములోని తుంగన్న గ్రామ వ్యవసాయదారుల నాజ్ఞాపించుచు, బ్రహ్మదేయపు కొలమానములో ఒక నాగలి భూమిని ఈ గ్రామమందు మా తల్లియగు అచ్చిపోతి పుణ్యాభివృద్ధికి, సూర్య గ్రహణ కాలమందు వేదవేదాంగ విదుడు, గరభోన్న గ్రామవాసి స్కందవర్మకు ధారపోయనైనది. భూమికి తూర్పున, ఉత్తరమున విద్యుద్గంగయు, దక్షిణమున పాషాణములును, పశ్చిమమున శర్కరవాటకయు కలవు. తుంగనగ్రామ తటాకమందలి నీరు కారాఖన్డీ బ్రాహ్మణపాలని యను కాలువలద్వారా ప్రవహించి భూమిని సాగు బడి చేయునుగాక—ఆజ్ఞప్తి-మహామహత్తర హరిశర్మ, రూప్యావతి, రూపవర్తని విషయము". చెక్కలి తాలూకా లోనిది.

10. గుణార్ణవ :

ఇతడు ఇంద్రవర్మ మూడవ కుమారుడు. తండ్రి యనంతరము రాజై కళింగ రాజ్యమును పాలించెను. ఇతనికి సంబంధించిన శాసనములు లభింపలేదు.

11. దేవేంద్రవర్మ II

ఇతనికి సంబంధించిన మూడు శాసనములు లభించినవి. గా.శ. 183నాటి శ్రీకాకుళము శాసనము[1] గుణార్ణవుని కుమారుడగు దేవేన్ద్రవర్మ క్రోష్టుకవర్తని విషయములోని పొప్పంగిక గ్రామ కుటుంబినుల నాజ్ఞాపించుచు, తనయొక్క, తన తల్లిదండ్రులయొక్క పుణ్యాభివృద్ధికి ఉత్తరాయణ పుణ్యకాలమున అన్ని పన్నులనుండి తప్పించి గ్రామమును మాఘశుద్ధ 8 రథసప్తమి నిమిత్తము కళింగనగర నివాసులు, ఛందోగ శాఖీయులు, కృష్ణ ఆత్రేయ గోత్రీయులును, వేదవేదాంగవిదులును అగు ఆరుగురు అన్నదమ్ములకు దానమిచ్చెను. దానగ్రామ సమీపమున కురుడుంది గ్రామము, నేటి 'గురుండి' యున్నది. అపూర్వనట వంశీయుడగు మాతృ చంద్రుని కుమారుడగు పల్లవచంద్రునిచే రాజు స్వముఖాజ్ఞపై నీ శాసనము వ్రాయబడినది. మహత్తర స్వర సందిశర్మ యెదుట వ్రాయబడిన శాసనమిది.

గా.శ. 183లో శ్రావణ బహుళ పంచమిన ఖండిచంద్ర భోగికుని కుమారుడగు స్వరచంద్రునిచే చెక్కబడిన శాసనమిది.

---

1. E. I. Vol. III. P. 130-134.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గా.శ. 184లో వేయింపబడిన ధర్మలింగేశ్వర శాసనము[1] పుష్పగిరీ పంఛాలి విషయములోని హడువ గ్రామ కుటుంబినుల కాజ్ఞ— "తల్లిదండ్రుల యొక్కయు, తనయొక్కయు పుణ్యాభివృద్ధికి, వేద వేదాంగేతిహాస పురాణ న్యాయవిద్యా సిద్ధాంతములు నేర్చిన భగవత్ పతంగ శివాచార్య గురువునకు మంత్రదీక్షా కాలమున గురుపూజార్థ మొసంగబడిన దానమిది.

గా.శ. 195నాటి సిద్ధాంత శాసనము[2] శ్రావణ బహుళ పంచమి దక్షిణాయన పుణ్యకాలమున వరాహవర్తని విషయమందలి సిద్ధార్థక గ్రామమున నొక నాగలి భూమిని ఎరండపల్లి (ఆముదాల వలస) వాస్తవ్యుడగు తంపరశర్మ దీక్షితునకు దానమీయబడినది. ఎరండపల్లిలో నివసించు అపూర్వ నటవంశమునకు జెందిన సూత్రచంద్రుని పుత్రుడగు దీక్షిత శ్రీమదనాంకుర పల్లవునిచే ధరంపనందిశర్మయను పురోహితుని సలహాతో ఈ దానశాసనము వ్రాయబడినది. దీనిని శంకరుని కుమారుడగు నాగబోయి అక్షశాలి చెక్కెను. ఎరండపల్లి దమనుని క్రీ.శ. 340 ప్రాంతమున సముద్రగుప్తు డోడించెను.

12. జయవర్మ :

ఇతడు రెండవ దేవేంద్రవర్మ జ్యేష్ఠ పుత్రుడు. ఇతనికి సంబంధించిన శాసనములు లభింపలేదు. ఇతని పరిపాలనా కాలము సుమారు తొమ్మిది సంవత్సరములు.

13. అనంతవర్మ II

ఇతడు రెండవ దేవేంద్రవర్మ రెండవ కుమారుడు. జయవర్మ సోదరుడు. ఇతని పర్లాకిమిడి శాసనము[3] గా.శ. 204లో వేయింపబడినది. ఈ శాసనమున జయవర్మ, అనంతవర్మ అన్నదమ్ములని తెలుపబడినది. గా. సం. 221 నాటి నందవర్మ, గా.శ. 254 నాటి దేవేంద్రవర్మ అనంతవర్మ కుమారులు. ఇతని మరియొక శాసనము[4] చంద్రగ్రహణ సమయమున నొక భూమిని దానమిచ్చినట్లు తెలుపుచున్నది. గా. శ. 204 నాటి శాసనము క్రోష్ఠుకవర్తని విషయమందలి తాంతెరె గ్రామీణుల గూర్చి, "తల్లిదండ్రుల యొక్కయు, సోదరుడగు జయవర్మయొక్కయు, తనయొక్కయు పుణ్యాభివృద్ధికై వేదవేదాంగవేత్త కామరూప విషయములోని శృంగటికాగ్రహార వాసియు, పరాశరస గోత్రీకుడును అగు విష్ణుసోమాచార్య పావమునకు వివాహకాలమందీ గ్రామము దానమీయబడినది.

---

1. J. A. H. R. S. Vol. II. P. 275-276.
2. E. I. Vol XIII
3. J. A. H. R. S. Vol. II. P. 271-274.
4. E. R. 1918-1919.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14. నందవర్మ :

ఇత డనంతవర్మ కుమారుడు. గా.శ. 221 నాటి శాంతబొమ్మాళి శాసనము[1] చిఖల్లిక గ్రామ వాసులగు భోగిక, వారిక ప్రముఖుల సమావేశమున కుటుంబినుల నాజ్ఞాపించుచు "చిఖల్లిక గ్రామమును సూర్య గ్రహణ నిమిత్తము నా పుణ్యాభివృద్ధికై రాజపుత్రుడగు శాలి సమక్షమున నివేదన పూర్వకముగా కౌండిన్యస గోత్రులు, బ్రాహ్మణులు ఆదిత్య, మాతృ, దుగ్గశర్మలకు దానమిచ్చినానని" శాసనమందున్నది. చిఖల్లిక చిక్కాల వలస; భోగిక = ఆదాయపు పన్ను వసూలు చేయువాడు; వారిక = నీటిపన్ను వసూలుచేయువాడు. ఇత డనంతవర్మ జ్యేష్ఠ పుత్రుడు,

15. దేవేంద్రవర్మ III

ఇత డనంతవర్మ రెండవ కుమారుడు. ఇతడు గాంగ సంవత్సరపు 254నాటి విశాఖపట్టణ శాసనమున[2]-దేవపమున దేవ విషయమందలి గ్రామ కుటుంబినుల సమావేశపఱచి నాజ్ఞాపించుచు 'నా మేనమామ ధర్మఖేడి చేత ప్రేరేపింపబడి' 'ధర్మేశ్వర భట్టారకాయ ఆయనపూర్వ మాచంద్రార్క ప్రతిష్ఠాంకృత్వా' యని దేవదమున దేవప విషయమందలి గ్రామములను దానమిచ్చు సందర్భమున వేయించెను.

16. రాజేంద్రవర్మ :

దేవేంద్రవర్మ యనంతర మాతని కుమారుడు రాజేంద్రవర్మ కళింగ రాజ్యాధిపతి యయ్యెను. ఇతని సంబంధించిన శాసనములు లభింపలేదు. ఇతని పరిపాలనా విశేషములు తెలియుటలేదు.

17. అనంతవర్మ III

ఇతడు రాజేంద్రవర్మ కుమారుడు. గా.సం. 284, 304లలో ఇతడు శాసనములను వేయించెను. గాంగ సంవత్సరము 304నాటి ఆలమండ శాసనమున[3] ఇతడు తిరికట విషయములోని మెదలక గ్రామ కుటుంబినుల నాజ్ఞాపించుచు, సూర్యగ్రహణ కాలమున తటాక ప్రతిష్ఠ సమయమున వేదవేదాంగ విదుడును హొంవర వలస గ్రామవాసియు కౌశిక గోత్రీకుడును, వాజసనేయ శాఖీయుడును, విష్ణుదేవుని కుమారుడగు శ్రీధరభట్టునకు ఉదకపూర్వకముగా నీ గ్రామమును దానమిచ్చెను. రాజు రహస్యాధికారి దుర్గప్ప వ్రాయగా అక్షశాలి చెక్కిన శాసనమిది.

18. దేవేంద్రవర్మ IV

అనంతవర్మ యనంతరము దేవేంద్రవర్మ కళింగ రాజ్యాధికారము వహించెను. ఇతడనంతవర్మ సోదరుడు. ఇతడొక శాసనమున[4] వరాహవర్తని విషయమందలి సిద్ధాంత గ్రామ కుటుంబినుల నిట్లాజ్ఞాపించెను.

---

1. J. A H. R. S. Vol. II. P, 185-189,
2. I. A. Vol. XVIII.
3. E. I. Vol. III. P. 17-24.
4. Epigraphia Carnatica - Vol. Bangalore No. 140.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గ్రామమును పరమేశ్వర పరమ భట్టారక దేవుని పూజ,ధూప,దీప, నైవేద్యాది సంస్కారములకై పాలుకోసు వాస్తవ్యుడును, కటయసూత్ర పంచవ్రతుండును అగు రౌతుకయను విప్రునికి ఆయన సంక్రాంతి నిమిత్తము తల్లిదండ్రుల యొక్కయు, తనయొక్కయు పుణ్యాభివృద్ధికి శ్రీపర్వతవాసి నవనీతరాసియు అగు గురువుయొక్క ప్రోత్సాహముచే దానమిచ్చితిని" శ్రీ ఖండిమల్ల ఈ శాసనమును చెక్కెను.

ఇతని రెండవ శాసనము[1] పెక్కలిలో లభించినది. దేవనాగరిలిపిలో వ్రాయబడినది. రూపవర్తని (పెక్కలి) విషయమందలి నియన గ్రామవాసుల కిచ్చిన యాజ్ఞ. 'మహా ప్రతిహార పుత్రః-సుకవియు బ్రాహ్మణు (శర్మణః) నకీ గ్రామమన్నివిధములైన పన్నులనుండి తప్పించి, దానమీయబడినది. పుణ్యాభివృద్ధికై నీయబడిన ఈ శాసనము గా.సం. 310లో వేయింపబడినది. ఈ శాసనము శ్రీ సామంత సర్వచంద్రునిచే లిఖింపబడి అక్షశాలి శ్రీసామంత ఖండిమల్లచే జెక్కబడినది.

19. రాజేంద్రవర్మ II

ఇతడు దేవేంద్రవర్మ అన్వయగు అనంతవర్మ కుమారుడు. ఇతని గా. సం. 342 శాసనమున[2] ఈతడు కళింగ నగరమునుండి తాంవాడి గ్రామమును బ్రాహ్మణులకు దానము చేసినట్లున్నది. ఈ శాసనము సామి రాజుపుత్రుడు సంధి విగ్రహికుడగు రణామేయనిచే వ్రాయబడినది. ఇతని మరి యొక శాసనము **E.R.** 1918లో నమోదు చేయబడినది.

20. వజ్రి లేక వజ్రహస్త :

ఇతడు రాజేంద్రవర్మ కుమారుడు. ఈతని కాలమున వెలసిన శాసనములు లభింపలేదు. ఇతని పరిపాలనా విశేషములును తెలియవు.

21. మారసింహ :

ఇతడు వజ్రహస్తుని కుమారుడు. ఇతని పరిపాలనా విశేషములను తెలుపు శాసనమేదియు లభింపలేదు.

22. భూపేంద్ర వర్మ :

ఇతడు మారసింహుని కుమారుడు. ఇతని శాసనములు, పరిపాలనా విశేషములు తెలియరాలేదు.

23. దేవేంద్ర వర్మ V :

ఇతడు భూపేంద్రవర్మ కుమారుడు. ఇతని చీడివలస శాసనము[3] సివిడి గ్రామదాన సందర్భమున వేయింపబడినది. కోలువర్తని విషయమందలి కందలివాడ గ్రామవాసుల నాజ్ఞాపించుచు 'నా యొక్కయు, నా

---

1. Epigraphia Indica Vol. XVIII. No. 32.
2. J. B. O. R. S. Vol XII P. 101.
3. ఆం. సా. ప. పత్రిక. Vol. XV సంచిక 5, 6, P. 18 — 31 J. A. H. R. S. Vol. II part II. P. 146—164.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తల్లిదండ్రుల యొక్కయు పుణ్యాభివృద్ధికి దానము చేయబడినదనియు, యజ్ఞములు చేయుట, వేదపఠనము మున్నగు సత్కార్యములు నాచేత చేయించుటయందాసక్తి గలవారును 'సివిడి' గ్రామవాసులును ధర్మానురక్తులును సివిడి గ్రామార్జిత గోజాదీక్షిత వంశమునం బుట్టినవారును, భారద్వాజ గోత్రీకులును అగు ఆదిత్యభట్టు, యజభట్టు, శడిదేవర భట్టు మొదలగు వారికి సూర్యగ్రహణ కాలమున కందలివాడ గ్రామమండలి 'సివిడి' ప్రదేశము పన్నులు లేకుండ దాన మీయబడినది. ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరము, 397న ముధపచే లిఖింపబడి, భట్ట శ్రీధర, భట్టయాజులచే పరీక్షింపబడి సప్పదపచే చెక్కబడినది.

24. గుణమహార్ణవ :

(894-) ఇతడు ఐదవ దేవేంద్రవర్మ కుమారుడు. తండ్రి యనంతరము రాజై ఒక్క సంవత్సరము మాత్రమే పాలించినట్లు తెలియుచున్నది.

25. వజ్రహస్త :

(894-938) ఇతడు గుణమహార్ణవుని కుమారుడు. పూర్వపు రాజులచేత భూమి, ఐదు భాగములు విభజింపబడి పాలింపబడుచుండ, వజ్రహస్తుడు ఆ భాగములన్నియు నేకముగా చేసి, శత్రువులను జయించి నలుబదినాలుగు సంవత్సరములు కళింగదేశము నేలెను, ఇతడు కళింగదేశము నేలిన రాజులలో సుప్రసిద్ధుడైన వాడు, త్రికళింగాధిపతి.

26. గుండమరాజు :

ఈ మహారాజు వజ్రహస్తుని జ్యేష్ఠపుత్రుడు. ఇతడు కళింగరాజ్యమును మూడు సంవత్సరములు మాత్రమే పాలించెను. ఇతని పరిపాలనా కాలము క్రీ.శ. 938–941.

27. కామార్ణవుడు :

(941–976) ఇతడు గుండమరాజు సోదరుడు. 35 సంవత్సరములు కళింగదేశమును పాలించెను. ఇతని పరిపాలనా విశేషములు తెలియుటలేదు.

28. వినయాదిత్య :

(976-979) కామార్ణవుని తరువాత వినయాదిత్యుడు రాజై మూడు సంవత్సరములు కళింగ రాజ్యాధికారము వహించెను. ఇతని పరిపాలనా విశేషములు తెలియుటలేదు.

29. అనంతవర్మ అనియంకభీమ వజ్రహస్త :

(979–1014) ఇతడు కామార్ణవుని కుమారుడు. ఇతనికి రెండవ వజ్రహస్తుడను పేరు కలదు. ఇతడు 35 సంవత్సరములు కళింగము నేలెను. ఇతని శాసన మొకటి గంజాం జిల్లాలోనున్న పాలూరు గ్రామము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోని వపేశ్వరాలయము ముందున్నది. వపేశ్వర, వీరేశ్వర దేవరలకు కొంత భూమిని, దీపమునకు 24 గేదెలను దానమిచ్చు సందర్భమున ఈ శాసన మివ్వబడినది[1].

30. దేవేంద్ర వర్మ కామార్ణవ :

(1014) ఇతనినే చరిత్రకారులు రెండవ కామార్ణవు డందురు. తండ్రియగు అనియంక భీమవజ్రహస్తుని యనంతరము కళింగాధిపతియై ఆరు నెలలు మాత్రమే రాజ్యము చేసెను. తరువాత ఇతని తమ్ముడు గుండమరాజు రాజ్యమునకు వచ్చెను.

31. గుండమ రాజు.

(1015-1018) గుండమరాజు అనియంక భీమవజ్రహస్తుని రెండవ కుమారుడు. ఇతని పరిపాలనా కాలము మూడు సంవత్సరములు.

32. మధుకామార్ణవుడు ;

(1019-1037) మధుకామార్ణవుడు గుండమరాజు సవతి తల్లి కుమారుడు. ఇతడనంతవర్మ కుమారుడు. ఇతడు ఎరపనాయకునకు పటు, హొండివడొ, మోరఖిని గ్రామములను వైశ్యాగ్రహారములుగా చేసి దానమిచ్చెను. ఇతడు వేయించిన తామ్రశాసనము గా.సం. 526 నాటిది[2].

33. అనంతవర్మ వజ్రహస్త :

(1037-1070) ఇతనికాలమున దంతపురము, కళింగనగరము గూడ రాజధానులుగ నుండెను. ముఖలింగాలయ కుడ్యములపై ఈ రాజు వేయించిన శాసనములున్నవి. ఇతని భార్య బెజియము లేక విజయ మహాదేవి హైహయ వంశమున జన్మించిన నారీమణి. అనంతవర్మ వజ్రహస్త మహారాజు శాసనము లైదు ప్రకటింపబడినవి[3].

34. దేవేంద్రవర్మ రాజ రాజ ;

(1070-1077) ఇత డష్టాదమునకు రాజు. ఇతడు ముందు లక్ష్మిని జయించెను. యుద్ధోత్సాహము కలవాడై చోడరాజుకుమార్తెను వివాహమాడెను. వేంగిని వదలి చోడరాజ్యమందు విజయాదిత్యుని ప్రతిష్ఠించెను. ఈతని కాలమున నారాయణపురమందలి నీలేశ్వరాలయమున నాదిత్య విగ్రహము స్థాపింపబడినది.

---

1. E. R. 1918. Insc. No. 828.
2. Ep. R. 1918—1919. C. P. No. 5.
3. S. I. I. Vol. V. No. 1120. 1121. 1122. 1123 & 1133.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

35. అనంతవర్మ చోడగంగదేవ ;

(1077–1150) ఇతడు రాజరాజు జ్యేష్ఠపుత్రుడు. ఇతనిని పేర్కొను పందల కొలది శిలాశాసనము లున్నవి. ముఖలింగమున వెలసిన శాసనములలో నధికము నీతని కాలమున వేయింపబడినవి. ఇతని తెంబూరు తామ్రశాసన మీ సంపుటిలో ప్రకటింపబడుచున్నది. ఇతడు 1077లో పట్టాభిషిక్తుడైన పిదప తూర్పు దిక్కున ముందుగా ఉత్కళపతిని రాజపీఠమున నుంచి, వేంగీశుని పశ్చిమమునను ప్రతిష్ఠుని చేసెను. సుమారు 70 సంవత్సరముల దీర్ఘ కాలము పాలించిన రాజితడే యని భావింపవచ్చును. వేములవాడ భీమకవిచే శప్తుడైన రాజితడేయని చారిత్రకులు నిర్ణయించినారు. ఇతడు కడు సమర్థుడైన రాజు. ఇతని రాణులలో కస్తూరికామోదిని ఇందిరాదేవి, చంద్రలేఖ ముఖ్యులు. ఇతని యనంతరము వరుసగా ఈరాణుల కుమారులు రాజ్యాధికారము వహించిరి. అనంతవర్మ చోడగంగు మహారాజు దీర్ఘ కాలము పృథ్వీభారము వహించి క్రీ.శ. 1150లో మరణించెను. తరువాత కస్తూరికామోదిని పుత్రుడు కామార్ణవ **VII**, 1147-1156; ఇందిరాదేవి కుమారుడగు రాఘవుడు 1156–1170; చంద్రలేఖ కుమారుడగు రాజరాజు **II** 1170-1194; చంద్రలేఖ రెండవ కుమారుడు అనియంక భీముడు 1194–1198; తరువాత వరుసగా రాజరాజు **III** 1198–1211; అనంగభీమ 1211-1245; నరసింహదేవ **I** 1245-1264; భానుదేవ **I** 1264-1279; నరసింహదేవ **II** 1279-1306; భానుదేవ **II** 1306-1327; నరసింహదేవ **III** 1327-1353; భానుదేవ **III** 1353-1378; నరసింహదేవ **IV** 1378-1424; భానుదేవ **IV** 1424-1434 వరకు పాలించిరి. నాల్గవ భానుదేవునితో గాంగవంశీయుల పరిపాలన మంతరించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంతవర్మ సేవిది తామ్ర శాసనము

శాసనము:

మూడు రేకులుగల ఈ శాసనమును డా॥ గిడుగు వేంకటసీతాపతిగారు నాకు దయతో నొసంగిరి. ఈ శాసనము శ్రీకాకుళము జిల్లా-పాతపట్నం తాలూకాలోని తెంబూరు గ్రామమున లభించినది. శాసన మెప్పు డెవరికి లభించినదో తెలియదు. ఈ శాసనమును చదివి ప్రకటింపదలచిన నాకు అడిగిన వెంటనే ఇచ్చిన డా॥ గిడుగు సీతాపతి గారికి నా కృతజ్ఞతలు.

ఆకారాదికములు;

ఈ శాసనమున మూడు రాగిరేకులున్నవి. ఒక్కొక్క రేకు పొడుపు 16.5 సెం.మీ. వెడల్పు 7.5 సెం.మీ. ఈ మూడు రాగి రేకులును ఒక రాగికడియమునకు దగిల్చియున్నవి. కడియముయొక్క చుట్టు కొలత 31.5 సెం.మీ. కడియముయొక్క వ్యాసము 8.5 సెం.మీ. శాసనపు కడియమున కమర్చబడిన రాజ ముద్రికపైనగల చిహ్నము గుర్తింపరాని విధముగ చిలుముపట్టి అఱిగిపోయినది. బహుశః వృషభ లాంఛనమై యుండవచ్చును. శాసనపు రేకుల అంచులు తీర్చబడి యున్నవి. రేకుల మందము 0.4 సెం.మీ. శాసనపు రేకులకు ఎడమప్రక్క 1.5 సెం.మీ. వ్యాసముగల రంధ్రములున్నవి. శాసనపు రేకుల బరువు ఈ క్రింది విధముగ నున్నది.

మొదటి రేకు తూకము	310	గ్రాములు.
రెండవ రేకు తూకము	375	గ్రాములు.
మూడవ రేకు తూకము	330	గ్రాములు.
కడియము సీలులో సహా	360	గ్రాములు.

మొత్తము శాసనము తూకము. 1375 గ్రాములు. అనగా ఒక కిలో 375 గ్రాములు.

ఈ శాసనమందలి మూడు రేకులలో మొదటిరేకు రెండవ ప్రక్కనుండి శాసన మారంభ మగుచున్నది. మూడవరేకు మొదటిప్రక్కతో శాసనము పూర్తియగుచున్నది. శాసనమున గల పంక్తుల మొత్తము సంఖ్య 28.

మొదటి రేకు రెండవ ప్రక్క	7	పంక్తులు
రెండవ రేకు మొదటి ప్రక్క	7	పంక్తులు
రెండవ రేకు రెండవ ప్రక్క	7	పంక్తులు
మూడవ రేకు మొదటి ప్రక్క	7	పంక్తులు

మొత్తము - 28 పంక్తులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శాసనపు రేకుల అంచులు తీర్చియున్నవి. శాసనాక్షరములు చెదిరిపోకుండుట కీ అంచులు తీర్చబడినవి. రేకులు చిలుము పట్టుటవలన కొన్ని అక్షరములు చెదిరిపోయినవి. శాసన భాష సంస్కృతము. దేవనాగరలిపి. శాసనపు రేకులు కడియమునకు తగిలింపబడినవి. రాజముద్రిక కడియమునకు బిగింపబడినది. మొదటిరేకు రెండవప్రక్క నాలుగు, ఐదు, ఆరు పంక్తులలోని కొన్ని అక్షరములు చెదిరిపోయినవి. రెండవ రేకు రెండవప్రక్క మూడు, ఐదు పంక్తులలోని కొన్ని అక్షరములును, చదువుటకు వీలుగాలేవు. ఈ శాసనము కళింగనగరము నుండి కళింగాధిపతియగు శ్రీ అనంతవర్మచే వేయింపబడినది.

భాష ;

ఈ శాసన భాష అంతయు సంస్కృతము. మొదటిరేకు రెండవప్రక్కనుండి ప్రారంభమగుచున్న ఈ శాసనము మూడవ రేకు మొదటి ప్రక్క మొదటి పంక్తిలో నున్న "పరదానేతి పార్థివ" అను శ్లోకమువరకు సంస్కృత వచనములో నున్నది. చివరనున్న శ్లోకములు దాన ఫలమును తెలుపునవి. శాసనాంతమున "మాణికహస్త శ్రీ సామన్తేణ లిఖితం" అను వాక్యము వచనములో నున్నది. మొదటి రేకు రెండవప్రక్క మూడవపంక్తిలో "కలికలఙ్క వినయనయ సమ్పదామరిస్పన్దాధిగతస్స" అను వాక్యభాగములో (ఆ రాజ వంశములో) అను భావము వచ్చు పదములేనిదే అన్వయము కుదురుటలేదు. అట్లే రెండవ రేకు మొదటిప్రక్క ఐదవ పంక్తిలో "సేవిది గ్రామదాన సర్వ్వకర పరిహార చాదభద అప్రవేశ" అనుచోట క్రియలేదు. "దానము చేసెను" అను అర్థము వచ్చు క్రియాపద ముండవలయును. రెండవరేకు రెండవప్రక్క దానమిచ్చిన గ్రామముయొక్క సరిహద్దులు చెపకునప్పుడు, సరిహద్దుల వర్ణనము మూడవరేకు మొదటిప్రక్క మొదటి పంక్తివరకును ఉన్నది. అందును ఈ సరిహద్దులు (కలది) అను అర్థమువచ్చు క్రియాపదము లేదు. (పూర్వోత్త రామాభూద పరిశఙ్కవః పరదానేతి పార్థివ...")

లిపి ;

ఈ శాసనము సంస్కృత భాషలో వ్రాయబడినది. శాసన లిపి ప్రాచీన దేవనాగరిలిపి. శాసనపు రేకులకు సంఖ్యలు వేయబడిలేవు. ఈ శాసనము అనంతవర్మ వేయించినది. రెండవ అనంతవర్మ కుమారుడు నందవర్మ వేయించిన శాంతబొమ్మాళి తామ్రశాసనమందలి అక్షరములను బోలి ఈ శాసనాక్షరము లున్నవి. కాని, ఈ రెండు శాసనములలోని అక్షరముల కించుక భేదము కనిపించును.

వర్ణక్రమము ;

శాసనము మొదట "ఓం" గుర్తు తెలుగులోని '౨' తావత్తు లేక 'రెండు' అంకె గుర్తువలె నున్నది. శాసనమున 'ర్' వలపలగిలకకు పూర్వాక్షరము ద్విత్వముగా వ్రాయబడినది. అనుస్వారమునకు బదులుగా అనునాసికాక్షరములు వ్రాయబడినవి.

సర్వర్తు - సర్వ్వర్తుర్

కలింగ - కలిఙ్గ

కలంక - కలఙ్క

నిర్మలాధిపత్యం - నిర్మ్మలాధిపత్యం

సామంత - సామన్త

అనంతవర్మ - అనన్తవర్మ్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనములో వర్ణక్రమ మీ విధముగా సంస్కృతభాషా సంప్రదాయము ననుసరించి వ్రాయబడినది. ప్రాచిన శాసనము లన్నింటిలోను ఇట్టి పద్ధతి మనకు కనిపించును.

శాసన విషయము;

ఈ శాసనమున దాతయైన అనంతవర్మ కళింగ రాజ్యాధిపత్యమును పొంది చతురుదధి తరంగము లను మేఖల కలిగిన భూమియందు స్వచ్ఛమగు విస్తారమైన కీర్తిచేత సమరసంక్షోభములందు జయశబ్దముల బొంది మహేంద్రునికి విషాదమును కలిగించునట్లు వైతరణీ నదిని యజ్ఞములందు వదలబడిన నీటితో సృష్టించిన వాడును, ప్రతాపాతిశయమువలన లోబరచుకున్న సమస్త సామంతుల యొక్క చూడామణుల కాంతిపుంజముచే ప్రకాశమానములగు చరణములు కలిగినవాడును, మాతాపితృపాదసేవ చేయు పరమ మాహేశ్వరుడును అని ప్రశంసింపబడినాడు. ఈ శాసనము నీతడు కళింగనగరమునందు మార్గశీర్ష మాసమందలి యమావాస్యయందు సూర్యగ్రహణ కాలమున భారద్వాజ గోత్రుడగు గోత్చాదీక్షితునికి 'సేవిది' యను గ్రామమును, అన్ని పన్నుల నుండి తప్పించి అజ్ఞానుల కప్రవేశ్యముగా నొనర్చి దానము చేసెను.

ఈ శాసనమున కళింగనగర ప్రశంస కలదు. ఆ నగరము సర్వర్తువులందు సుఖకరమైనదనియు ఆహ్లాదదాయకమును, దుర్జేయమును అగు నగరమనియు వర్ణింపబడినది. అనంతవర్మ మహారాజు భగవంతు డగు మహేశ్వరుని భక్తుడు. ఇతనికి పరమ మహేశ్వరుడను బిరుదమున్నది.

దానము చేయబడినది 'సేవిది' యను గ్రామము. ఈ గ్రామము విష్ణు, శివమతముల కాచార్యులు భానుదేవుడు మహేశ్వర భక్తులు-వస్థభులు-దేవరులు భసీఋలు మొదలగువారి కావాసమైనదై యున్నది. మూడవ రేకు మొదటిప్రక్క మొదటిపంక్తినుండి దానఫలము, తరదానానుపాలనము వలన కలుగు ఫలము చెప్పబడినవి 'స్వయముగా దానము చేసినదానికన్న, ఇతరులు చేసిన దానమును రక్షించుట వలన ఎక్కువ ఫలము కలుగును. అప్పుడది పరదానాను పాలన మగును. స్వదత్తముగాని పరదత్తముగాని ఓ యుధిష్ఠిరుడా! ప్రయత్న పూర్వ కముగా రక్షింపుము. భూమిని ఇష్టులును, ఉత్తములును అగువారికి దానము చేయుటకంటె శ్రేయస్కరమైనది పరదానములను రక్షించుట యగును.' అని దాన ఫలము, పరదానాను పాలనము వలన కలుగు ఫలమును చెప్పిన తరువాత దానచ్ఛేదఫలము తెలుపబడినది. ఈ శాసనము హణికహస్తశ్రీ సామన్తునిచే వ్రాయబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంతవర్మ సేవిది తామ్రశాసనము

(శాసనము - శాసన ప్రతిబింబములు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంతవర్మ సేవిది తామ్ర శాసనము

శాసనము - మూలము

మొదటి రేకు - రెండవ ప్రక్క

1. ఓం. స్వస్తి సర్వ్వర్తు సుఖరమణీయాద్విజయ కలిఙ్గరాధివా

2. సో సకల భువన నిర్మ్మలాధి పత్యం భగవతో మహేశ్వర ప్రణామా

3. ధపగత కలికలఙ్కో వినయ నయసమ్పదా మరిస్పన్దాధిగతస్స

4. కలకలిఙ్గాధిరాజ్యంశ్చతురుదధి తరఙ్గ మేఖలా

5. వనితల ప్రథిత తాముల యశానేక సమర సంక్షోభ

6. జనిజయశబ్దో మహేంద్ర పరితాపయోపయోగ వై తఅనో

7. గఙ్గమలకుల ప్రతిష్ఠః ప్రతాపాతిశయా నామిత సమస్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కళింగ శాసనము

అనంతవర్మ సేవిడగ్రామ తామ్ర శాసనము



మొదటి రేకు - రెండవ ప్రక్క



రెండవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రెండవ రేకు - రెండవ ప్రక్క



మూడవ రేకు - మొదటి ప్రక్క:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ రేకు - మొదటి ప్రక్క

1. సామన్త చూడామణి ప్రభామఞ్జరీ ప్రరఞ్జిత చరణో
2. మాతాపితృ పాదానుధ్యాత పరమమహేశ్వరో మహారాజ
3. శ్రీ అనన్తవర్మ్మ కలిఙ్గనగరే మార్గ్గ శీర్ష్యామావాస్యా
4. యాం సూర్య్యగ్రహణే భారద్వాజగోత్ర గోత్చాదీక్షితాయ
5. సేవిది గ్రామదాన సర్వ్వకర పరిహారచాదభద అప్రవేశ
6. విష్ణుశివ ఆచార్య్య భాణుదేవ మహేశ్వరజేచుభట్టమా
7. చన్ద్రిభాను కోర్మ్మైచ గాముదజేచ దేవరహసీఅ త్రైష్పురిక్రా

రెండవ రేకు – రెండవ ప్రక్క

1. న్తం పూర్వ్వేణ తిన్తలీవృక్ష ఉరూఘూణై వాసేత్
 త్రికూటే పార్వ
2. ణా చంద్రదరశ్ర పాషాణాం గెరివట అజనన్దివ్యాఘ్రతటాక త్రి
3. కూట దక్షిణేన సన్దివాపీతిన్తలీ రాధనవృక్ష త్రికూట...... రి
4. ణె కపాలాని పశ్చిమేన కరఞ్జహలద్ర శిఖరాకృ
5. తి శిలాతిన్తలీ త్రికూట। ఉత్తరేణ మౌదర వృక్షతిన్త
6. లీ రజకవాపీ దేవతాయతన ధరణీ పర్వ్వతి కాయోత్త
7. రేణ మహాపర్వ్వతికాయ మస్తకేన త్రికూటాత్పూర్వ్వోత్తరా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ రేకు - మొదటి ప్రక్క

1. మాభూదపరిశఙ్కావః । పరదానేతి పార్థివ। స్వదానాత్ప
2. ల మానంత్యం పరదానానుపాలనం । స్వదత్తాంపరదత్తాం వా
3. యనాద్రక్షయుధిష్ఠిర । మహీమహిమత శ్రేష్ఠ దానాచ్ఛ్రేయో
4. ను పాలనం అష్టమేధ సహస్రాణివ్వాజపేయ శతానిచ గవా
5. జ్కోటి ప్రదానేన భూమిహర్తా నదృశ్యతి । అన్యాయేన హృతా భూమిరన్యా
6. యేనతుహారితా। హరతాహర యన్తశ్వహరత్యాస త్త
7. మంకులం । మాణికహస్త శ్రీ సామన్తేణ లిఖితం ॥౦॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదము :

స్వస్తి–సర్వర్తువులందు సుఖకరమైనదై ఆహ్లాదదాయకమును, దుర్జేయమునగు కలిఙ్గనగరమున నివసించువాడును, సకలభువనములకు నిర్మలమైన యాధిపత్యమును భగవంతుడగు మహేశ్వరునికి భక్తుడగుట చేత (నమస్కరించుటచేత) కలికలఙ్కముల నుండి వెలువడినవాడును, నయవినయ సంపదలు కల (యా రాజ వంశములో) శత్రువులను కలచివేయుటవలన కళింగ రాజ్యాధిపత్యమును పొంది చతురుదధి తురంగములను మేఖల కలిగిన భూమియందు స్వచ్ఛమగు విస్తారమైన కీర్తిచేత సమర సంక్షోభములందు జయశబ్దముల బొంది మహేంద్రునికి విషాదమును కలిగించునట్లు వైతరణీనదిని యజ్ఞములందు వదలబడిన నీటితో స్పృష్టించినవాడును గజ్జముల కులమందు బ్రతిష్టగాంచిన వాడును, ప్రతాపాతిశయమువలన లోబరచుకొనిన సమస్త సామంతుల యొక్క చూడామణుల కాంతి పుంజముచే ప్రకాశమానములగు చరణములు గలిగినవాడును, మహేశ్వరుడును పరమ శివభక్తుడును అగు మహారాజశ్రీ అనంతవర్మ కలిఙ్గనగరమునందు మార్గశీర్ష మాసమందలి యమావాస్య యందు, సూర్యగ్రహణకాలమున భారద్వాజ గోత్రోద్భవుడైనగోత్ఛాదీక్షితునికి సేవిదియను గ్రామమును అన్ని పన్నుల నుండి తప్పించి అజ్ఞానుల కప్రవేశ్యముగా నొనర్చి (దానము చేసెను) విష్ణుశివమతముల కాచార్యులు భాణుదేవుడు, మహేశ్వర భక్తులు-పన్దభులు, దేవరులు, భసీలుఖులు, మొదలగువారిచేత నా గ్రామము ఆక్రమింప బడినదై (నివసింపబడుచున్నదై) తూర్పుదిక్కున ఒక తిన్తలీ వృక్షమును (చింతచెట్టు) —పార్వణగిరి— ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన—దక్షిణమున నన్దివాపి దగ్గరనున్న చింతచెట్టును—పశ్చిమమున—శిఖరముగల— కొండదగ్గరనున్న చింతచెట్టును, చాకలివాండ్రబావియు' దిగువభాగమున దేవాలయములు గల గుట్టను ఉత్తర మునసున్న పర్వతశిఖరమును కలిగి, తూర్పునుండి పడమరవరకు పైన చెప్పిన సరిహద్దులు (కలది) స్వయముగా దానముచేసిన దానిని రక్షించుటవలన కలుగు ఫలముకంటె ఇతరులచేత నీయబడిన భూమిని రక్షించుటవలన ఎక్కువఫలము కలుగును. అది పరదానాను పాలనమగును. స్వదత్తమునుగాని పరదత్తమునుగాని యుధిష్ఠిరుడా ప్రయత్న పూర్వకముగా (తప్పక) రక్షింపుము. భూమిని నిష్ఠులును, నుత్తములును నగువారికి దానముచేయుట కంటె శ్రేయస్కరమైనది పరదానములను రక్షించుట యగును. ఎనిమిదివేల వాజపేయ యజ్ఞములు...ఓ రాజా ! దానము చేయుటవలన జూడడు. అన్యాయములో నిండినది అన్యాయముగా నపహరింపబడినది అగు భూమి అపహ రించినవాని యొక్క ఏడు జన్మలను (తరములను హరించును. మాణికహస్తశ్రీ సామంతునిచేత ఈ శాసనము వ్రాయబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీమదనంతవర్మ చోడ గంగదేవుని తెంబూరు తామ్ర శాసనము

శాసనము :

ఏడు రేకులుగల ఈ తామ్రశాసనమును శ్రీ మదనంతవర్మ చోడగంగదేవుడు తన ఆప్తభృత్యులకు ప్రీతితో కళింగదేశమందలి 'ఎఱద' విషయమందుగల షోడశ గ్రామములను, తన తండ్రియగు రాజరాజు యశోభివృద్ధికై దానమిచ్చు సందర్భమున వేయించెను. ఈ శాసనమును డా॥ గిడుగు వేంకట సీతాపతిగారు నాకు దయతో నొసంగిరి. శాసనము శ్రీకాకుళంజిల్లా పాతపట్నం తాలూకాలోని తెంబూరు గ్రామసమీపమున లభించినది.

ఈ శాసనపు రేకులు కడియమున కమర్చబడినవి. కడియమునకు నంది విగ్రహమున్న రాజముద్రిక అమర్చబడినది. శాసనపు రేకులలో మొదటిరేకులో ఒకప్రక్క వదిలివేయబడినది. అట్లే ఏడవ రేకు రెండవ ప్రక్క వదిలివేయబడినది. శాసనము ఏడవరేకు మొదటిప్రక్క 2/3 వంతు మాత్రమే చెక్కబడినది. అక్కడికి శాసనము ముగిసినది.

ఈ శాసనము ఆకారమున పెద్దదిగా నున్నది శాసనలేఖకు డంచులవరకు అక్షరములను చెక్కినాడు. అచ్చటచ్చట అక్షరము లొకవరుసలోనివి, రెండవ వరుసలోని అక్షరములతో కలిసిపోయినవి. శాసనమున కళింగరాజుల వంశక్రమము వర్ణింపబడినది. అనంతవర్మ చోడగంగుని కోర్ని శాసనమున నున్న గాంగ వంశక్రమము ఈ శాసనమున వర్ణింపబడిన వంశక్రమము ఒకే విధముగా నున్నవి.

ఆకారాదికములు :

ఈ శాసనము లోని ఒక్కొక్క రేకు పొడవు 25 సెం.మీ. వెడల్పు 12.5 సెం.మీ. ఈ ఏడు రేకులును నంది విగ్రహముతో గూడియున్న రాజముద్రిక గల కడియమునకు గుది గ్రుచ్చబడినవి. కడియము చుట్టుకొలత 40 సెం.మీ. కడియము యొక్క వ్యాసము 10సెం.మీ. శాసనపు కడియమునకు గల రాజముద్రికపై నున్న నంది విగ్రహము చుట్టు అక్షరములు చెక్కబడినవి. అవి నగిషీ చెక్కినట్లు కనిపించుచున్నవి. చిలుముపట్టి చెదిరిపోపుటవలన అక్షరములు చదువుటకు వీలులేకుండ నున్నవి. నందివిగ్రహమున కభిముఖముగ నున్న రాజముద్రికభాగము విఱిగి పోయినది. రాజముద్రిక గుండ్రముగను పలుచగను ఉన్నది. మధ్యలో నంది విగ్రహము కలిగియుండుటవలన చూచుట కందముగనున్నది. శాసనపు రేకుల అంచులు అక్షరములు చెదిరిపోకుండ తీర్చబడినవి. అచ్చటచ్చట తీర్చిన అంచులపైనను, శాసనాక్షరములు చెక్కబడినవి. శాసనపు రేకుల మందము 0.6 సెం. మీ. కొన్నిరేకులు 0.6 సెం. మీ. కన్న తక్కువ మందముగా నున్నవి. ముఖ్యముగ ఏడవరేకు పలుచగనుండి, ఎడమవైపున నున్నరంధ్రము వద్దను, రేకు మధ్యలోను రంధ్రము లేర్పడి పగిలిపోయినది. అక్కడ శాసనాక్షరములు చెక్కబడలేవు. శాసనపు రేకులకు ఎడమప్రక్క 1.5 సెం. మీ. వ్యాసముగల రంధ్రములున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనపు రేకుల తూక మీ క్రింది విధముగ నున్నది.

మొదటి రేకు తూకము	680	గ్రాములు.
రెండవ రేకు తూకము	685	గ్రాములు.
మూడవ రేకు తూకము	685	గ్రాములు.
నాలుగవ రేకు తూకము	700	గ్రాములు.
ఐదవ రేకు తూకము	625	గ్రాములు.
ఆరవ రేకు తూకము	615	గ్రాములు.
ఏడవ రేకు తూకము	410	గ్రాములు.
కడియము సీలుతో సహా	680	గ్రాములు.

మొత్తము శాసనము తూకము. 5080 గ్రాములు. అనగా 5 కిలోల 80 గ్రాములు.

శాసనపు రేకులు పెద్దవిగా నున్నను, శాసనాక్షరములు చెదిరి పోకుండ అంచులు తీర్చియున్నను, శాసనము చెక్కిన శిల్పి అక్షరములను దగ్గరదగ్గరగా చెక్కినాడు. శాసన విషయ మెక్కువగా నుండుటవలన శిల్పి ఒకదానికొకటి తాకునట్లుగా అక్షరములను చెక్కుట తటస్థించినది,

శాసనాక్షరము లొక్కొక్కచోట పెద్దవిగను, ఒక్కొక్కచోట చిన్నవిగను ఉన్నవి. మొదటిరేకు రెండవ ప్రక్క క్రిందిభాగమున నున్న అక్షరములు చిలుముపట్టి చెదిరిపోయినవి. రెండవరేకు రెండవప్రక్క క్రింది భాగమున ఎడమవైపునను, కుడివైపునను, మూడవరేకు రెండు ప్రక్కల క్రింది భాగములందును, నాలుగవరేకు మొదటిప్రక్క చివరి పంక్తిలోని కొన్ని అక్షరములును, నాలుగవరేకు రెండవప్రక్క క్రిందివైపు మధ్యభాగములును, ఐదవరేకు మొదటిప్రక్క అచ్చటచ్చటను, అయిదవరేకు రెండవప్రక్క అచ్చటచ్చట కొన్ని అక్షరములును, ఆరవరేకు మొదటిప్రక్క చివరి పంక్తిలోని అక్షరములును, ఆరవరేకు రెండవప్రక్క క్రింది భాగమునకు కుడివైపునగల అక్షరములును, ఏడవరేకులో ఎనిమిదవ పంక్తిలో రంధ్రములున్న చోటును అక్షరములు చదువుటకు వీలులేకుండ నున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శాసనమందలి పంక్తుల సంఖ్య 157.

మొదటి రేకు – రెండవ ప్రక్క	13	పంక్తులు.
రెండవ రేకు – మొదటి ప్రక్క	12	"
రెండవ రేకు – రెండవ ప్రక్క	14	"
మూడవ రేకు - మొదటి ప్రక్క	13	"
మూడవ రేకు – రెండవ ప్రక్క	18	"
నాలుగవ రేకు – మొదటి ప్రక్క	14	"
నాలుగవ రేకు – రెండవ ప్రక్క	14	"
ఐదవ రేకు - మొదటి ప్రక్క	14	"
ఐదవ రేకు - రెండవ ప్రక్క	13	"
ఆరవ రేకు – మొదటి ప్రక్క	13	"
ఆరవ రేకు – రెండవ ప్రక్క	14	"
ఏడవ రేకు - మొదటి ప్రక్క	9	"

మొత్తము 157 పంక్తులు.

శాసన లిపి :

ఈ శాసనమందలి లిపి ప్రాచీన కన్నడ–తెలుగు లిపి. శాసనాక్షరములు దగ్గరదగ్గరగా నుండి ఒక వరుసలోని అక్షరములు రెండవ వరుసలోని అక్షరములతో కలిసిపోయినవి. శాసన లిపి అనంతవర్మ చోడగంగు వేయించిన శక సంవత్సరము 1040 నాటి శాసనలిపిని[1] శకసంవత్సరము 1034లో వేయించిన కొన్ని శాసన లిపిని[2] పోలియున్నది. శాసన కవి, శాసనాధికారి భాస్కరభట్టు. శాసన లేఖకుడు చాళుక్య గంగాచార్యుని జామాతయగు మాంకనాచార్యుడు. ఈ శాసనమున కొన్ని అక్షరములు చిన్నవిగను, కొన్ని పెద్దవిగను ఉన్నవి. శాసన విషయము పెద్దదిగా నుండుటవలన శాసనాక్షరములు కొన్నిచోట్ల ఒక వరుసలోనివి రెండవ వరుసలోని యక్షరములను తాకుచున్నట్లు చెక్కబడినవి. లేఖకుని అజాగ్రత్తవలన అచ్చటచ్చట అక్షరములు వదలివేయ బడినవి. మూడవరేకు రెండవప్రక్క తొమ్మిదవ పంక్తిలో "...తత్తనయో + ణార్ణవః" 'తత్తనయో' (ర) తరువాత 'ర' అక్షరము మరచి, తరువాత + గుర్తు 'యో' ప్రక్కన చెక్కి 'యో' 'ణా' ల మధ్య క్రిందుగా 'ర' చెక్కినాడు. అచ్చటచ్చట కొన్ని అక్షరములను మరచిపోయినాడు. శాసనమూలమున కుండలీకరణమున వాటిని చేర్చనైనది.

1. Indian Antiquiry Vol. XVIII
2. భారతి–క్రోధన సంవత్సరము – కళింగదేశ చరిత్రానుబంధము. పేజి. 65–78.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాష :

శాసనము 7 రేకులు గలిగి 157 పంక్తులతో గూడియుండి గాంగవంశ చరిత్ర వర్ణింపబడి యున్నది. అనంతవర్మ చోడగంగు వేయించిన కొర్ని శాసనములలోనున్న గంగవంశపు రాజుల చరిత్ర వంశోత్పత్తి, వంశానుక్రమము, ప్రశస్తి మొదలగు విషయము లీ శాసనమున నున్న విషయములతో సరిపోవుచున్నవి. ఈ శాసన భాషయంతయు సంస్కృతము. శాసనము 157 పంక్తుల గ్రంథము. శాసనకవి భాస్కరభట్టు. సంస్కృత పండితుడు. కవి. చక్కని కవిత్వము వ్రాయగలవాడు. ప్రబంధ శైలిలో గ్రంథరచన చేయ సమర్థుడు. ఈ శాసనమున రెండువంతులు శ్లోకములు ఒకవంతు వచనము ఉన్నది. కళింగ దేశమున ప్రజలు నిత్యవ్యవహారమున తెలుగుభాష మాట్లాడినను, శాసనములు వందలకొలదిగ తెలుగు భాషలో వేయింపబడినను, ఈ శాసనమున గ్రామసరిహద్దులు చెప్పునప్పుడైనను, తెలుగు మాటలు వాడక, సంస్కృత శబ్దములనే శాసనకవి ఉపయోగించినాడు. శాసనమునగల వర్ణనములు, కవి రచనాశక్తి, పాండితీప్రభావమును తెలుపును. దానివలన అనంతవర్మ చోడగంగు మహారాజు సంస్కృత భాషాభిమాని యని తెలియుచున్నది.

శాసనమున ద్విత్వాక్షరములు, సంయుక్తాక్షరములు, పూర్ణానుస్వారములు, సంస్కృత సంప్రదాయానుసారము వ్రాయబడినవి. 'ఙ' పంక్తి ఆరంభమున పూర్ణానుస్వారము వ్రాయుట కూడ ఈ శాసనమున కనిపించును. సంస్కృతభాషా సంప్రదాయానుసారము, వర్ణనము లీ శాసన గ్రంథమున నున్నవి. శాసనము చాల పెద్దది. అనంతవర్మ చోడగంగు వేయించిన కొర్ని శాసనములలోని గాంగవంశ వర్ణనము ఈ శాసనమందు కనిపించును.

శాసన విషయము :

ఈ శాసనమున గాంగ వంశానుక్రమము వర్ణింపబడినది. వంశమునకు ప్రాముఖ్యము కలుగుటకు చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిప్రభువులు, విజయనగరాధీశులు తమతమ వంశములకు మూలపురుషులుగా, విష్ణువును, తారాపతిని, సూర్యుని చెప్పుకొనినారు. అట్లే గాంగవంశజులు తమ వంశమునకు మూలపురుషునిగా శ్రీమహావిష్ణువును పేర్కొనినారు. ఈ శాసనమున వరుసగా విష్ణువు, బ్రహ్మ, అత్రి, చంద్రుడు, బుధుడు, పురూరవుడు, ఆయువు, నహుషుడు, యయాతి, వసువు, గాంగేయుడు, విరోచనుడు, సంవేద్యుడు, భాస్వంతుడు, దత్తసేనుడు, సౌమ్యుడు, అంశుమంతుడు, సౌరాగుడు, చిత్రాంబరుడు, సారధ్వజుడు, ధర్ముడు, పరీక్షితుడు, జయసేనుడు, విజయసేనుడు, జితవీర్యుడు, వృషధ్వజుడు, ప్రగల్భుడు, కోలాహలుడు, విరోచనుడు, విరోచనుని యనంతరము 81మంది రాజులు పాలించిన పిదప వీరసింహుడను రాజు కళింగాధిపతి యయ్యెను. వీరసింహుని యనంతరము కామార్ణవుడు 36, దానార్ణవుడు 44, రెండవ కామార్ణవుడు 55, రణార్ణవుడు 5, రెండవ వజ్రహస్తుడు 15, మూడవ కామార్ణవుడు 21, గుణార్ణవుడు 27, పోతాంకుశుడు 15, కళింగలాంకుశుడు 12, గుండ మహారాజు 7, నాల్గవ కామార్ణవుడు 25, వినయాదిత్యుడు 3, నాల్గవ వజ్రహస్తుడు 35, అయిదవ కామార్ణవుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్ధసంపత్సరము, రెండవ గుండమరాజు 3, ఆరవ మధుకామార్ణవుడు 21, వజ్రహస్తుడు 30, రాజరాజు 8, సంవత్సరములు పాలించినట్లు వర్ణింపబడిన పిదప, అనంతవర్మ చోడగంగు, శకనవరంధ్ర గ్రహగణగణితమగు దానియందు (౯౯౯) కుంభస్థమగు దినమందు రేవతీ నక్షత్రయుక్త మీనలగ్నమంధు విశ్వవిశ్వంభరా చక్రమును, రక్షించుటకు పట్టాభిషిక్తుడయ్యెను. అతని గుణగణములు పరాక్రమాతిశయములు వర్ణించిన పిదప, చోడగంగు తన ఆప్తభృత్యులకు, ప్రీతితో కళింగదేశమంచలి 'ఎఱద' విషయమందుగల షోడశ గ్రామములను, తన తండ్రి యశోభివృద్ధికి దానమొసంగినట్లు వర్ణింపబడినది. ఆ దానమును మిథున కృష్ణద్వాదశీ ఆదిత్యవారమున పూర్వాహ్ణమున చోడగంగుని విజయరాజ్య సంవత్సరమున ధారా పూర్వకముగా, ఆ చంద్రతారార్కము సర్వభోగార్థ మీయబడినది. గోర్దఃభి అది చతుర్దశ గ్రామములకుతోడు, కనుమద్ది, ముక్రోమ, వెల్సివాడ అను మూడు గ్రామములు దేవభోగముగా నీయబడినవి. ఈ గ్రామములకు సరిహద్దులు చెప్పబడినవి. అటుపిమ్మట సంప్రదాయానుసారముగా వ్రాయు శ్లోకములు, శాసనాంతమున కవి, శాసనాధికారియగు భాస్కరభట్టు పేరును, లేఖకుడు శాసనాధికారి చాళుక్య గంగాచార్య జామాత మాంకనాచార్యుని పేరును ఉల్లేఖింపబడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదము :

ఓం. లక్ష్మీనిషేవ్యమైనదియు, తారాపతి కలంక కాంతివంటి కాంతి కలిగి శక్తివంతములగు, చతుర్భుజములతో గూడినట్టియునగు శరీరమును ధరించుచున్నవాడై ముల్లోకములను సృష్టించు కోరికతో విశ్వ ప్రసూతి జఠరుడై భగవంతుడగు ననంతు డుద్భవించెను. అతని నాభికమలమునుండి భువన ప్రారంభ దీక్షారతు డగు బ్రహ్మ వేద పరంపరను ధరించు చతుర్ముఖములతో బుట్టెను. ఆతనినుండి ప్రజాపతి పదవి నలంకరించిన మునీశ్వరుడగు అత్రి జనించెను. ఆతడు త్రిలోకవాసుల దివ్యతపశ్శక్తి పుంజమే రూపుగొనినట్లుండెను. త్రిపుర హర జటాజూట నేపథ్యరత్నమును, దర్శనీయుడును, స్మరచరిత మహానాటికా సూత్రధారుడగు దాక్షిణాత్యుల ముఖముకురములకు (అద్దములకు) దృష్టాంతమైనవాడును శర్వరీ జీవితేశుడును, త్రైలోక్యానందకందుడును, గగనతల మహాంభోధిశంఖుడునగు చంద్రుడు పుట్టెను. ఆ చంద్రునకు సూర్యాధిక తేజుడును శుభగ్రహమును విబుధాగ్రణియునగు బుధుడు జనించెను. అతనినుండి పురూరవు డుద్భవించెను. అతని పరాక్రమోపేతములగు భుజములచేత వసుంధర యనుభవింపబడెను. అతనికి ఆయువు అనునతడు త్రిజగద్విఖ్యాత కీర్తి జనించెను. అతనికి పరాక్రమవంతుడగు నహుషనరపతి రాజాగ్రగణ్యుడైనవాడు పుత్రుడయ్యెను. ప్రజాబాహుళ్యముగల భూమిని యతడనుభవించి యామెకు విముఖుడై దేవవేశ్యను ఇంద్రునిపై ఖండిత నాయికనుగా జేసి ప్రణయ పరవశుడై స్వపౌరుషముతో ననుభవించెను. అతనికి శత్రుంజయుడగు యయాతి పుట్టెను. అతనికి ఊర్వశి యందు వసువు జనించెను. అతడు పూర్వగీర్వాణ గురువగు శుక్రునియొక్క మహిమచేత మాతామహుని వక్షస్థల మందు బెరిగెను. చిరకాల మాతడనపత్యుడై దుఃఖితుడై యా రాజశ్రేష్ఠుడు నిష్ఠాగరిష్ఠుడై పూజించినచో వరము నిచ్చు గంగాదేవి నారాధించి యజేయుడుగు గాంగేయుడను కుమారుని పొందెను. అది మొదలు క్రమముగా తద్వంశ్యులకు భూమియందు గంగాన్వయులు (గంగాన్వయము) అను పేరు వచ్చెను. అతని కుమారుడు విరోచన ప్రభువు. అతడు వైరిగ్రహముల కస్త్రాద్రి యగువాడు. అతని పాదరేణు సమూహము (పాదధూళి) ఇతర రాజ చక్రకిరీట పత్రమకరములయందు లగ్నమైనది. లక్ష్మీవాగ్వనితా మహాకుల నదులకు దెలియు కార్యారంభముగల సంవేద్యుని గంగాన్వయోత్తంసుని యా రాజు (విరోచనుడు) కనెను. సంవేద్యునినుండి కాంతివంతమగు మణివలె రాజకిరీట స్థగిత రత్నములచేతను, రాజుల చేతను లాలింపబడినవాడును, ప్రమాదిదోషరహితుడును, సంపన్నిధి యునగు దత్తసేనుడు జనియించెను. ఆ పృథ్వీశ్వరమౌళి మండనమునకై నసాధారణమగు నృపశ్రీని వహించు నొక ప్రియసుతుడు అతిరమ్యాతికృతియగు సౌమ్యుడను నాతడు పుట్టెను. అతనికి సౌరాగుడు అన్యరాడ్గజ ఘటానాశకుడు పుట్టెను. అతనికి చిత్రాంబరుడను కుమారుడు పుట్టెను. అతడు భూమండలమునకు ఏకైకమగు సర్వత కలవాడు. అతని కుమారుడు సారధ్వజుడు. అతడు సమస్త భువనాధిపత్యమునకు ప్రసూతివంటివాడు (జనకుడు). అతని కుమారుడు ధర్ముడు. అతడు రాజనీతిజ్ఞుడు. జయశీలియు నేకధన్వుడు. (పరాక్రమశాలియు) నగు పరీక్షితు డతని కుమారుడయ్యెను. ఆరాజు అన్యనృపదర్ప శాతనుడు అభిమానవంతుడునునగు జయసేనుని పుత్రునిగా బడసెను. అతనికి విజయసేనుడను కుమారుడు తనకీర్తిచే దిశల నతి ధవళముగా జేయుచు బుట్టెను. అతడు జితవీర్యుని కనెను. అతడు రాజవృషభుడగు వృషధ్వజుని కనెను. అతడు శక్తివంతుడును, అనుల్లంఘ నీయ శాసనుడును, విజయేచ్ఛువును, విరోధిభీషణుడునునై యుండెను. అతనికి ప్రగల్భుడు తనయుడయ్యెను. అతడు క్షితీశ మార్గాచరణమునందు ప్రగల్భుడు. అతడు తన ఖడ్గధారాజలముచేత వైరినారీకపోలస్థల రచిత పత్రభంగములను గడిగివైచెను. అతనికి ఏకసితాత పత్రతిలకుడును వీరుడును, శ్రీవనితా స్వయంవృతపతియును నగు కోలాహలుడను కుమారుడు కలిగెను. అతడు గొప్పదగు గంగవాడి దేశమున కోలాహలమనుపురమును (వైష్ణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాలయమును) విష్ణువునకుగల స్వర్గలోక దర్శన కుతూహలమున కవరోధముగా నుండునట్లు నిర్మించెను. అతని కుమారుడు విరోచనుడనువాడు. శరాసనయష్టిని పట్టుకొని చోరబాధా వివర్జితముగా భూమిని రక్షించెను. స్వశాసన ధిక్కృతి నెఱుగని వాడతడొక్కడే. కోలాహల పురీభుజులగు ఆవంశపు రాజులు (81) ఎనుబదియొక్కమంది పాలించిన పిదప వీరసింహుడనువాడు రాజయ్యెను. అతనికి కామార్ణవుడు, దానార్ణవుడు, గుణార్ణవుడు, మారసింహుడు, వజ్రహస్తుడు అను ఐదుగురు కుమారులుదయించిరి. అంత కామార్ణవుడు తనరాజ్యమును పితృవ్యునకప్పగించి (తండ్రి సోదరుడు) దిగ్విజయమునకై నలుగురు సోదరులతో మహేంద్రగిరికి బయనమయ్యెను. అచ్చట సురాసుర సిద్ధసాధ్యకిరీటకోటి విఘృష్టమసృణచరణ పీఠుడగు గోకర్ణస్వామి నారాధించి నమస్కరించి, తత్ప్రసాదమున వృషభలాంఛన మందికొని, సకల సామ్రాజ్య చిహ్నములను బొంది ప్రకాశించువాడై యారాజు (కామార్ణవుడు) మహేంద్రాచల శిఖరమునదిగి యుధిష్ఠిరునివలె నలుగురు సోదరులతో ననుసరింపబడువాడై యుద్ధభూమిలో శబలాదిత్యునిజంపి కాళింగదేశమును గ్రహించెను. ఆ దేశమునకు ఇంద్రుని పరిహసింపజాలు పురదంతామరమను పట్టణము రాజధానిగా నుండెను. కామార్ణవుడు దానార్ణవునకు, పురదంతామరమును, గుణార్ణవునకు అంబవాడి విషయము, మారసింహునకు సోదామండలమును, వజ్రహస్తునకు కంటకావర్తమును ఇచ్చెను. ఈ విధముగా (36) ముప్పదియారు సంవత్సరములు కామార్ణవుడు కళింగదేశమును పాలించెను. శ్రీమంతులును, అశేషభువన భూపాలమౌళి మాలాలంకార యశస్కులును అనవరత రాజ్యవినోదాపహసిత మహేంద్రులును, మహేంద్రాచలామల శిఖర ప్రతిష్ఠితుడును, సకల భువన నిర్మాణైక సూత్రధారుడునునగు, గోకర్ణస్వామియొక్క సమారాధనవలన పొందిన నిఖిల మనోరథులును, అగు గాంగరాజులయొక్క కులము నలంకరించువాడై విష్ణువవలె విక్రమముతో నాక్రాంత సకల మహీమండలుండగు కామార్ణవునియొక్క అనుజుడు దానార్ణవుడు నలుబదినాలుగు (44) సంవత్సరములు రాజ్యము చేసెను. అతని కుమారుడు రెండవ కామార్ణవుడు ఏబదియైదు (55) సంవత్సరములు రాజ్యము గావించెను. అతనికి త్రివిష్టప తిరస్కారియగు నగరమను పేరి పురము రాజధానిగా నుండెను. మధూకవృక్షమునుండి పుట్టుటచేత లింగాకృతినున్న ఈశ్వరునకు మధుకేశుడను పేరిడి ఆనగరమందు అభ్రంకషమగు నొక ప్రాసాదమును నిర్మించెను. ఆ ప్రాసాదపు ద్వారోర్ధ్వ ప్రదేశమందలి విచిత్రపత్రతిలకా చిత్రములను చూచు దివౌకసులకు తమ తమ భవనముల మీద (స్వర్గభవనముల మీద) తిరస్కార భావము కలుగును. అతని కుమారుడు రణార్ణవుడు (5) ఐదు సంవత్సరములు భూమిని పాలించెను. అతని కుమారుడు రెండవ వజ్రహస్తుడు (15) పదునైదు సంవత్సరములు భూమిని పాలించెను. అతని సోదరుడు మూడవ కామార్ణవుడు భూమిని (21) ఇరువదియొక్క సంవత్సరములు పాలించెను. అతని కుమారుడు గుణార్ణవుడు (27) ఇరువదియేడు సంవత్సములు భూమి నభివృద్ధికరముగా పాలించెను. అతని కుమారుడు పోతాంకుశుడు (15) పదిహేను సంవత్సరములు భూమిని నిస్సపత్నముగా జేసెను. పిదప నాతని సోదరుని కుమారుడు కలింగలాంకుశుడు (12) సంవత్సరములు కలింగదేశము నలంకరించెను. పిదప నాతని పితృభ్రాతయగు గుండమహారాజు (7) సంవత్సరములు భూమండల మండనుండయ్యెను. అతని సోదరుడు నాల్గవ కామార్ణవుడు (25) ఇరువదియైదు సంవత్సరములు భూమి ననుభవించెను. వారిద్దరికన్న చిన్నవాడగు వినయాదిత్యుడు మూడు (3) సంవత్సరములు భూమిని పాలించెను. పిదప వారిలో జ్యేష్ఠుడగు కామార్ణవుని కుమారుడు నాల్గవ వజ్రహస్తుడు ముప్పదియైదు (35) సంవత్సరములు పాలించెను. అతనిచే దానము చేయబడిన వేలకొలది ఏనుగుల దానవారిచేత భూమి పంకిలమయ్యెను. తరువాత నాతని సుతుడు పంచమ కామార్ణవుడు అర్ధసంవత్సరమును, పిదప నాతని సోదరుడు రెండవ గుండమరాజు (3) మూడు సంవత్సరములు అతని వైమాతురిని సోదరుడగు (మారుతల్లి లేక రెండవ తల్లి) ఆరవ మధుకామార్ణవుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(21) ఇరువదియొక్క సంవత్సరములు పాలించెను. పిదప నాతని నందనుడగు వజ్రహస్తుడు (30) ముప్పది సంవత్సరములు పాలించెను. ఆతని వర్ణనయందు:- గాంగకులమునందుత్తముడును భువనానందకరుడునునగు నా వజ్రహస్తుని చంద్రకాంతివంటి కీర్తి దిక్చక్రవాళమున వ్యాపింపగా తమ ఏనుగులను గుర్తుపట్టలేక దిగ్గజముల మావటీంద్రుడువాని (దిగ్గజముల) కుంభస్థలములయందును, పట్టకములను, దట్టమైన సింధూరముతో పూయుచున్నారు. గుణవంతుడగు నాతని యందలి అనురాగముచేత హృదయ ముఖాబ్జములయందు శ్రీ సరస్వతులు ఉపవిష్టలై యతని కనుకూలులుగా నుండిరి. త్రిలింగనాథునికి వజ్రహస్త నామము కేవలము నామముగాక సార్థకమైనది. వజ్రహస్తుడు తప్ప మరొకడెవడు భూమియందు పడుచున్న వజ్రము నాపనోపును. అతని పుత్రుడు రాజరాజు. అష్టాదమునకు రాజు. అతని వర్ణనమునందు:- ఆ రాజు ముందు లక్ష్మిని జయించెను. యుద్ధోత్సాహము కలవాడై చోడరాజ కుమార్తెను వివాహమాడెను. వేంగిని వెంటనే వదలెను. అది ఉదయకాలపు టాకాశమువలె నుండెను. చోడరాజ్యమునందు విజయాదిత్యునికి పట్టముగట్టెను. ఆ పన్నులకు పరమశరణ్యుడును, లక్ష్మీ సంసేవ్యుడుననగు విజయాదిత్యుని పశ్చిమదిక్కునందు రాజును చేసెను. అతనికి పెద్దకుమారుడు చోడగంగుడు. అతడు నిజభుజా విక్రమార్జిత సారసత్త్వుడు. సత్యత్యాగైకసీమ. విమలతర యశశ్చంద్రికాధౌతలోకుడు. వాగుల్లంఘ్య ప్రతాపుడు. శుభచరిత నిధి. భాగ్యసౌభాగ్యరాశి. క్షోణీ ప్రాణాధినాథుడు. సకలరిపు మనోభంగకారియు నగువాడు. శకాబ్దములు (999) నందరంధ్రగ్రహ గణితమగు దానియందు కుంభ సంస్థమగు దినమందు రేవతీ నక్షత్రయుక్త మీనలగ్నమందు గంగాన్వయమను తామరసవనమునకు దినకరుడును, విశ్వవిశ్వంభరా చక్రమును రక్షించుటకుగాను, సద్గుణనిధియు, నధిపుడును నగు చోడగాంగుడు పట్టాభిషిక్తుడయ్యెను. శత్రు గర్వమును నాశనము చేయు అతని భుజదండ యుగ్మకలితమై వరలక్ష్మీ భుజస్తంభద్వయ నియంత్రితమగు కరణీ సాదృశ్యము నందుచున్నది. అతని పాదద్వంద్వము క్షోణీభృతుల మౌళుల సంపర్కము కలదై మధుప శ్రేణీ సమాశ్రితమగు పద్మశోభను వహించుచున్నది. తూర్పుదిక్కున ముందుగా ఉత్కళపతిని రాజపీఠమున నుంచి యద్భుతముగా, తరువాత పశ్చిమ దిక్కున వేంగీశుని సుప్రతిష్ఠితునిజేసి వీరిద్దరి రాజ్యలక్ష్ములకు వందన మాలికను జయశ్రీ తోరణ స్తంభములను వలె కట్టి దానివలన మహాకీర్తిని శ్రీ గంగచూడామణి యందికొనెను.

మహారాజ, రాజాధిరాజ, రాజపరమేశ్వర, పరమ భట్టారక, పరమవైష్ణవ, పరమ బ్రాహ్మణ్య, మాతాపితృ పాదానుధ్యాతుడైన శ్రీచోడగంగుదేవుడు రాష్ట్రకూట ప్రముఖ పరివారముల నాహ్వానించి ఆజ్ఞాపించుచున్నాడు. విదితమగుగాక. మంత్రిపురోహిత సేనాపతి యువరాజ దౌవారిక సమక్షమునం దీరీతిగా తెలుపబడినది.

చోడగంగు మహారాజాధిరాజు, క్షత్రియోత్తములపాలిటి మహేంద్రుడు. ఆయన భార్య గుణభూషణ, సుచరిత శ్రీ చోడగంగు ప్రభువునకు ఛాయానుగ అయినట్టిది. వారిరువురికి కలిగిన సుపుత్రుడు. శస్త్రాస్త్ర విద్యాప్రవీణుడు సరస్వతీ పుత్రుడైన శ్రీమత్కామార్ణవుడు. ఆ చోడగంగుడు తన ఆప్తభృత్యులకు ప్రీతితో కళింగ దేశమందలి ఎఖద విషయమందు తన తండ్రి యశోభివృద్ధికి షోడశ గ్రామములను దానమిచ్చెను.

శకవర్షములు పంచాశదుత్తర సహస్రమున సరియగు చోడగంగ దేవుని విజయరాజ్య సంవత్సరమున పంచ పంచాశదుత్కళదేశమున నివ్వెర అను రాజధానియందు మిథున కృష్ణ ద్వాదశీ ఆదిత్యవారమున పూర్వాహ్ణమున ధారా పూర్వకముగా ఆంద్రతారార్కము సర్వభోగార్థ మీయబడినది. ఇచట మరివేరు భావము లేదు. అందుచేత ఇచట గ్రామనామములు వ్రాయబడుచున్నవి. గోర్ధకాఖి, వేలుము, గోసేలు, పరింకాము, తాడివద, తొత్తవణ, డిప్యాము, గ్రుంపియము, నడుపల్లి, క్రొవ్వాడ, వృద్ధి, మ్రాను, కంచరణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుచతుర్దశ గ్రామములు, కనుమద్ది, ముక్రాము, వల్పిహాడ, అనుమూడు గ్రామములు దేవభోగములుగా నివ్వగా మొత్తము పదునేడు గ్రామములగుచున్నవి. ఈ గ్రామములకు సరిహద్దులు వ్రాయబడుచున్నవి.

గోర్దఖి :– పూర్వదిశన గర్త ఆగ్నేయముగా చింతచెట్టు, పశ్చిమముగా కోణముగా గ్రుండియము, ముఱజబోడు, చెఱువు, త్రికోణములోగల చింతచెట్టు, పడమరగల చింతచెట్టు, దక్షిణముగా తొత్తడ, గోద్దివాడల మధ్యగల చింత, వెలగ చెట్లున్న కలవు. తరువాత గ్రుంపియము, నడుపల్లి, వల్సివాడల త్రికూటమునగల చింతచెట్లు గారచెట్లుగల భూమియున్న ప్రదత్తము. తదుపరి గందివడ అంపడల మధ్యగల సేతువు వాని దగ్గరనున్న గారచెట్టు తరువాత నైఋతిలోగల నడుపల్లి, క్రొప్పల్లి, మధ్యభూమిలోగల ఇలింది వృక్షములు ఎఱ్ఱగన్నేరు చెట్టు, తరువాత నండివడ, నడుపల్లి, క్రొప్పల్లి, త్రికూటములోగల వాపీస్థలి, పుట్టయున్న చింత చెట్టున్న తరువాత క్రొవ్వాడ, గండివడ, క్రొప్పల్లి త్రికూటము నందుగల చింతచెట్టు పుట్టలున్న పడమర తాడివడ, తాలండి, క్రొప్పల్లి, త్రికూటమునగల రాతిగర్త, పులిగోరు చెట్టున్న, ప్రక్కన చింతచెట్టు దానికి పడమర క్రొవ్వాడ, ప్రూము గ్రామముల త్రికూటములోగల ఇలింది వృక్షములు, రేంగోము, మోరియు, గ్రామముల మధ్యగల చింతచెట్టు, తరువాత వృద్ధిగ్రామముల త్రికూటములో గల తింత్రిణీ వృక్షములు తరువాత ధవళమాడిద వృక్షములు, అటుపిమ్మట మఱుంగోలి గ్రామముల త్రికూటములోగల తటాకము – తరువాత పొల్సాటి, రోంగాలి గ్రామముల మధ్యగల తింత్రిణీవృక్షములు, తర్వాతగల పాలచెట్టు తరువాత చెఱువు మధ్య గల మహాటక, పితృవృక్షములు తదుపరి మక్రోము అంగోలి, పరింకాము గ్రామముల మధ్యగల తెల్ల ఎలుక చెట్టు, తరువాత పాలచెట్టు, వాయవ్యముగ గాట్ట (గర్త) చితాలండ–దేమ్య త్రికూటమునగల పర్వతము తరువాత కొండనేల-ఉత్తరమున కనుమద్ది, కలుమడుగు గ్రామముల మధ్యగల పర్వతము, వల్సివాడ, కలిమఱు, మదేలివాడ గ్రామముల త్రికూటమునగల పర్వతము, కొండగల పుట్టలు తరువాత వల్సివాడ లివాటల మధ్యగల చింతచెట్టు, తరువాత నారింజచెట్టు ఈశాన్యమున దొరపూండి మవ్వాడ, వెలివాడల త్రికూటస్థలి వార్నమ దొరపూడి గ్రామముల మధ్య త్రికూటమున తింత్రిణీ వృక్షములు, వాటిప్రక్కనగల చెఱువులోగల పెద్దపుట్ట, తరువాత చకస్థలి మఱుపల్లి, మఱుము, దొరపూడి, గోర్దఖి గ్రామాల త్రికూటస్థలిలో తింత్రిణీవ్వయము, – మెఱుము గ్రామముల మధ్యనగల పాలచెట్టు, తరువాత పుట్టగల చింతచెట్టు, తరువాత గోర్దభి గ్రామము మెఱుము గ్రామముల త్రికూటము దగ్గర గల తింత్రిణీ వృక్షములు, తరువాత గోర్ధభిలో గ్రామముల మధ్య ఎత్తు నేలపై గల గుల్మవృక్షములు తరువాత ఆ ప్రదేశము ప్రక్కగల ఉగ్రణ, గోర్ధభి, సంప్యము గ్రామ త్రికూటమునందు గల తింత్రిణీవృక్ష సమూహములు.

తరువాత శాసనాంతమున సంప్రదాయానుసారముగ వ్రాయు శ్లోకములు, శాసనము చివర శాసనాధికారియగు భాస్కర భట్టు పేరు, శాసన లేఖకుడు శాసనాధికారి చాళుక్య గంగాచార్యజామాత మూంకనాచార్యుని పేరును పేర్కొనబడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీమదనంతవర్మ చోడగంగదేవుని
తెంబూరు తామ్రశాసనము

(శాసనము - శాసన ప్రతిబింబములు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీమదనంతవర్మ చోడగంగదేవుని తెంబూరు తామ్రశాసనము

శాసనము - మూలము

మొదటి రేకు - రెండవప్రక్క

1. ఓం. లక్ష్మీనిషేవ్య ముడురాజకలంకకాంతి బాహాచతుష్టయచణం వపురా
2. దధానః । ప్రాదుర్బభూవ భువనత్రితయం విధిత్సు ర్విశ్వప్రసూతిజఠరో
3. భగవా ననంతః । తన్నాభీసలినాద్బభూవ భువన ప్రారంభదీక్షారతో
4. బ్రహ్మవేదపరంపరాం (ప) రిదధద్వక్త్రైశ్చతుర్భి స్తతః ప్రాజాపత్యధురాధిరూ
5. ఢమహసామత్రిర్మునీనాం ప్రభుర్జ్ఞాతస్సర్వజనీనదివ్యతపసాం ప్రా
6. తోపపుష్మానివ । అత్రేః పుత్రో బభూవ త్రిపురహరజటాజూటనేపథ్య
7. రత్నం నేత్రవ్యాపారదేశః స్మరచరితమహానాటికాసూత్రధారః దృ
8. ష్టాంతో దాక్షిణాత్యముఖముకురరుచాం శర్వరీ (రీ) జీవితేశ (ః) త్ర (త్రై) లోక్యానందకం
9. దో గగనతలమహాంబోధిశంఖశ్శశాంక । తతోజగత్త్రాపభిషజ్జితత్విషస్సుభ
10. గ్రహోఽభూద్విబుధాగ్రణిర్బుధః పురూరవా స్తత్తనయోయదుల్లసద్భుజే
11. భుజిష్యాంబుభుజేవసుంధరాం । తస్మాదాయుశ్శుభంయుస్త్రిభువనవిదితో
12. జన్మలేభే తదీయః పుత్రోఽభూజ్జైత్రబాహుర్నహుషనరపతి ర్భూభృతామగ్రగణ్యః.
13. యః పృథ్వ్యామేకపత్న్యా మన(ను)భవవిముఖో భూరిజాతవ్రజాయాం స్వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ రేకు - మొదటి ప్రక్క

1. వ్వేర్శ్యాం ఖణ్డితేంద్రాం ప్రణయపరవశః పౌరుషేణాన్వభుఙ్క్తః । తతోయయా
2. తి వ్విర్జితాభియాతిజ్జర్జ్ఞైతతస్యుర్వ్వ సురుర్వ్వరస్వః సపూర్వ్వగీర్వ్వాణగురో
3. మ్మర్హిమ్నా మాతామహస్యో రసిసంప్రవృద్ధః । అపుత్రత్వం ప్రాప్త స్సుచిరమ
4. తిఖిన్నోనృపవృషస్సగంగామారాధ్యం నియతగతిరారాధ్యవరదాం । అజేయ
5. ం గాంగేయం సుతమలభతారభ్యచ తదాక్రమ స్త ద్వంశ్యానాం భువిజయతి గ
6. ంగాన్వయఇతి॥ అస్యాసీ త్తనయో విరోచనవిభు ర్వైరిగ్రహస్తాచలః
7. క్షోణీనాథ కిరీటపత్రమకరీ లగ్నాంఘ్రిరేణూత్కరః లక్ష్మీవాగ్వనితా
8. మహాకులనదీ సంవేద్యముద్యోగినం సంవేద్యం సమజీజనత్స నృపతిర్గ్గంగా
9. న్వయో త్తంసకం ॥ సంవేద్యతో మణిరివాజనినామభాస్వాన్ భూపాలమౌళిమ
10. కుటై రుపలాలనీయః । త్రాసాదిదోషరహితస్సబభూవపుత్రీ యత్సంపదాని
11. ధిరజాయత దత్తసేనః ॥ తస్యోర్వ్వీశ్వరమౌళి మణ్డనమణే రాసీచ సాధారణాం బి
12. భ్రాణోనృపతిశ్రియం ప్రియసుతస్సోమ్యోతిరమ్యా కృతిః । తస్మాదప్యుదపాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీమదనంతవర్మ చోడగంగదేవుని తెంబూరు గ్రామశాసనము



మొదటి రేకు - రెండవ ప్రక్క



రెండవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రెండవ రేకు - రెండవ ప్రక్క



మూడవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ రేకు – రెండవ ప్రక్క

1. మోదితజగచ్చక్రోంశుద త్తస్త తస్సౌరాగో భవదన్యరాద్గజఘటా పాతక్రియా

2. పాకిలః॥ తస్మా చ్చిత్రాంబరోభూత్క్షితితలవలయే రాజశబ్దైకవాచ్యః సూనుస్సారధ్వజోస్యా ।

3. భవదఖిలభువామాధిపత్య ప్రసూతి (ః) । ధర్మ్మార్థిత త్తనూజో నృపనయపదవీపాం

4. థముఖ్యో విరేజే బభ్రాజాపత్యమస్య క్షితిజయపరవా నేకధన్వాపరీక్షిత్ । సమ

5. హీపతిస్సుతమవాపమానినం జయసేనమన్య నృపదర్ప్పశాతనం । అథ పత్సుతో

6. స్య (జ) యసేనసంజ్ఞితః ప్రథయన్దిశాంసి దుకూలితయశః । జితవీర్య్యమసౌ

7. పజీజనత్సచభూపాలవృషంపృషధ్వజం సహశక్తి మలంఘ్య శాసనం వి

8. జిగీషుం సవిరోధిభీషణం । తస్యప్రగల్భస్తనయోబభూవ క్షితీశమార్గ్గ

9. చరణప్రగల్భః యః ఖడ్గధారాజలధౌతవైరి నారీ కపోలస్థల పత్రభంగః । ఆసీ

10. దేకసితాతపత్రతిలక క్షోణీభృదస్యాత్మజో వీరశ్రీవనితాస్వయం వృతపతిర్ద్దే

11. వస్సకోలహలః నిష్కార్మ్మయోర్జ్జిత గంగవాడి విషయే కోలాహలాఖ్యాం పురం య

12. శ్చక్రే సురపద్మవీక్షణరస ప్రత్యూహమక్ష్ణాం హరేః ॥ తత్సుతో ధృతశరాసనయష్టి

13. గ్గాఢమరక్ష దవవర్జ్జిత చౌర్య్యః । శాసనప్రథితపాశవిధేయా యేకవసవిరోచ

14. నసంజ్ఞః । గతేత్రనరేంద్రాణాం కోలాహలపురీభుజాం । ఏకాశీత్యంచ తద్వంశ్యే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ రేకు – మొదటి ప్రక్క

1. వీరసింహోऽభవన్నృపః ॥ తస్యకామార్ణవస్సూను ర్ధానార్ణవగుణార్ణవౌ । మారసి

2. ంహ ఇతిఖ్యాతో వజ్రహస్తాఖ్య పంచమః ॥ అథ కామార్ణవోదత్వా పితృవ్యాయ

3. నిజోమ్మహీం । ప్రాయాత్పృథ్వీం భువంజేతు మ్మహేంద్రంభ్రాతృభిర్గ్గిరిం॥ తత్రచ సకల

4. సురాసురసిద్ధసాధ్యకిరీటకోటినిఘృష్టమసృణచరణపీఠమారాధ్య గోకర్ణ్ణస్వామి

5. నమస్య ప్రసాదాత్సమాసాదిత పరస్పృషభలాంఛన స్సముపలబ్ధ సకలసాంబ్రాజ్యచి

6. హ్న ప్రశోభమానస్సనరేంద్రో మహేంద్రాచలశిఖరాదవతీర్య్య యుధిష్ఠిరఇ

7. వ చతుర్బ్భిరనుజైరనుగమ్యమాన స్సమరశిరసిశబలాదిత్యంనిహత్య

8. కామార్ణవః కలింగానగ్రహీత్ । తస్యచాపహసిత సురేంద్రాపురం దంతా మరన్నామ

9. నగరీరాజధాన్యాసీత్ । అసౌదానార్ణవ మనుజకంఠికాబంధురకంధరం విధాయగుణా(ర్ణ)

10. వాయాంబవాడివిషయం మారసింహాయ సోదామండలం వజ్రహస్తాయ కంటకపర్త్త

11. నీ మదాత్ । ఏవంచ క్రమేణషట్త్రింశద్వర్షాన్ కలింగానపాలయత్ । తస్యచ శ్రీమతా

12. మశేష భువనభూపాలమౌళి మాలాలంకారయశసాన్నిజరాజ్యసంపదపహసి

13. త మహేంద్రాణా మ్మహేంద్రాచలామల శిఖర ప్రతిష్ఠితస్య సకల భువన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ రేకు - రెండవప్రక్క

1. నిష్మాణైక సూత్రధారస్య చరాచరగురో ర్భగవతో గోకర్ణస్వామినస్ప్రసా

2. రాధనలబ్ద నిఖిలమనోరథానా మాత్రేయగోత్రాణాం గంగానాంకులమలంక

3. రిష్ణో ర్విష్ణోరివ విక్రమాక్రాంత సకలమహీమణ్డలస్య కా(మా)ర్ణ వస్యానుజో దానార్ణ

4. పశ్చత్వారింశతమబ్దకా రాజ్యమకార్షీత్ ॥ తత్సూనుర్ద్వితీయఃకామార్ణవః ప

5. ంచాశద్వర్షా స్మహీమణ్డలమమణ్డయత్ । తస్యతిరస్కృతత్రివిష్టపంనగర

6. న్నామ పురమాసీత్॥ తస్మిన్సో పిమధూకవృక్షజననాధీశస్యలింగాకృతే

7. ః కృత్యాఖ్యాం మధుకేశఇత్యరచయ త్ప్రాసాదమభ్రంకషం యద్వారోర్ధ్వ విచిత్రప

8. త్రలతికా చిత్రాణివాపశ్యతాం సౌధాస్యంబరవర్త్తి(ఇ)నాం హృదిభవేన్నూనం వి

9. స్మానారుచిః తత్తనయో రణార్ణవః పంచవర్షాన్ మహీ (మ) పా (ల)యత్ । తత్సూను ద్వితీ యోవజ్ర

10. హస్తః పంచదశసమాః క్షమామరక్షత్ । తస్యానుజస్త్రీతీయః కామార్ణవోర్ణవమేఖ

11. లామేకోనవింశతివత్సరా న్సమవర్ధయత్ । తత్సుతోగుణార్ణవ స్సప్తవింశ

12. తిమబ్దామబ్ధిరశనాం వశమనైషీత్ । తదాత్మజఃపోతాంకుశః పంచదశవత్సరాణామ

13. హిన్నిస్సపత్నా మకామర్షీత్ । తత స్తద్భ్రాతుస్సుతః కలి(ం)గలాంకుశో ద్వాదశవత్సరా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ రేకు – మొదటి ప్రక్క

1. ర్ కలింగా నలంచకార । తత స్తస్య పితృభ్రాతా సప్తవర్షాన్గుండమరాజో మహీమణ్డల
2. మణ్డనోబభూవ । తస్యానుజ శ్చతుర్థకామార్ణవః పంచవింశతివర్షాన్ వసు
3. ంధరామనుబభూవ । తయోః కనీయాన్వినయాదిత్యో వర్షత్రయం ధరిత్రీమ
4. త్రాయత । తత స్తజ్జ్యేష్ఠస్య కామార్ణవస్యసుతశ్చతుర్థో వజ్రహస్తః పంచ
5. త్రింశదమబ్దకాన్ । యద్దత్తదంతి సహస్రదానవారిణాజ్జనవారిణాచ కువలయం
6. పంకేలమాసీత్ । తత స్తత్సుతః పంచమకామార్ణవో ర్ద్ధసమాం । తత స్తదను
7. జో ద్వితీయోగుణ్డమరాజస్త్రీణి । తస్యద్వైమాతురోభ్రాతాషష్ఠోమధు
8. కామార్ణవ ఏకోనవింశతివర్షాణి । తత స్తదీయనందనో వజ్రహస్త స్త్రిం
9. శతమబ్దకాన్ । తద్వర్ణనే ॥ వ్యాప్తే గంగకులోత్తమస్యయశసా దిక్చక్రవాలే శశి
10. ప్రద్యోతామలినేన యస్యభువన ప్రహ్లాదసంపాదిన సింధూరైరతి సాంద్రపం
11. కపటలైః కుంభస్థలీపట్టకే ష్వాలింపంతి పునఃపునశ్చహరితా మాధోరణావారణాః
12. అనురాగేణ గుణినో యస్యవక్షోముఖాబ్జయోః ఆసీనే శ్రీసరస్వత్యా వ
13. సుకూలే విరాజితః॥ ననామతః కేవల పర్థితోపి సవజ్రహస్త స్త్రికలింగనా
14. థః । కోపవజ్రహస్తా దపరః పృథివ్యాం వజ్రం పతద్వారయతుం సమర్థః । తత్సుతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మూడవ రేకు - రెండవ ప్రక్క



నాల్గవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నాల్గవ రేకు - రెండవ ప్రక్క



ఐదవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ రేకు - రెండవ ప్రక్క

1. రాజరాజోష్ఠపస్స(త్స)ర్రా । తద్వర్ణ్ణనే । సరాజః ప్రథమం జయశ్రియః పతిర్బ్బ
2. భూవ ద్రమిలాహవోత్సవిరాజమానా మథరాజసుందరీ ముదూఢవాంచ్ఛోడ
3. మహీభుజాత్మజాం । త్యక్త్వావేంగిం సపదిపరిణామోదయే ద్వామివాన్యాం చోడవ్యా
4. జే మహతివిజయాదిత్యమద్బౌమిమ(ం)క్షు । ఆపన్నానాం పరమశరణం రాజ
5. రాజోవిచిత్రం లక్ష్మీభాజం సుచిరమకరో త్పశ్చిమాయాందిశాయాం ॥ తస్యాసీ
6. ద్రగసూనుః పృథులనిజభుజా విక్రమార్జ్జితసార స్సత్యత్యాగైకసీమా విమ
7. లతరయశశ్చంద్రికా ధౌతలోకః వాగుల్లంఘిప్రతాపః శుభచరితనిధి
8. ర్భాగ్యసౌభాగ్యరాశిః క్షోణీప్రాణాధినాథ స్సకలరిపు మనోభంగ
9. దశ్చోడగంగ్గః । శాకాబ్దే నందరంధ్రగ్రహణగణగణితే । కుంభసంస్థేదినేశే శుక్లేపక్షే తృ
10. తీయా యుజిరవిజదినే రేవతీభేన్వయుగ్మే । లగ్నే గంగాన్వవాయాంబుజవనదిన
11. కృద్విశ్వవిశ్వంభరాయా శ్చక్రంసంరక్షితుం సద్గుణనిధిరధిప శ్చోడగంగోభిషిక్తః ॥
12. వీరశ్రీర్భుజదణ్డయుగ్మకలితా యస్యారిదర్పచ్ఛిద స్తంభద్వంద్వ నియంత్రితైక కర
13. ణీసాదృశ్యమాశ్లిష్యతి । యత్పాద ద్వితయాంతరాలమిలితాః క్షోణీభృతామ్మౌ
14. లయ స్థాయత్పద్మయుగానుసారి మధుపశ్రేణీశ్రియం బిభ్రతి॥ పూర్వ్వస్యాం ది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఐదవ రేకు - మొదటి ప్రక్క

1. శి పూర్వ్వ ముత్కలపతిం రాజ్యేనిధాయాద్భుతం పశ్చాత్పశ్చిమదిక్తటే విఘటితం వేంగీ

2. శమప్యేతయోః । లక్ష్మీం వందనమాలికా మివజయశ్రీతోరణస్తంభయో ర్బ్బద్ధ్వాతిస్మ

3. సమిద్ధకీర్త్తి విభవ శ్రీగంగచూడామణిః ॥ యస్సంఖ్యేజయగొణ్డచోడ మపదీవ్య

4. స్తీర్ణ బాహాసినా పాత్కృత్త ప్రబల త్రిలోచన గలద్రక్తప్రవాహైర్ధ్రుపం । సంగ్రామార్థి

5. 'మ పూరయత్ స్ఫుటతరం యః కర్ణ శాయం రణే సర్వ్వస్వంచ విజిత్య చోత్కలభు

6. వస్సాంద్రాజ్యలక్ష్మీ మదాత్॥ స శ్రీమదనంతవర్మ్మ మహారాజో రాజాధిరాజో రాజపరమే

7. శ్వరః పరమభట్టారకః పరమవైష్ణవః పరమబ్రాహ్మణ్యఃమాతాపితృ పా

8. దానుధ్యాత శ్రీచోడగంగదేవః కుశాలి కాలింగదేశే ఎటూవవిషయే రాష్ట్రికూటప్రము

9. ఖాన్కుటుంబిన స్సర్వ్వానాహూయ యే త్సమాజ్ఞాపయతి విదితమస్తు వో మంత్రిపురోహిత సే

10. నాపతి యువరాజ దౌవారిక సమక్షం యథా । అసీత్సంబర నాయకొ గుణనిధి ర్వ్వి

11. ప్రాగ్రణీ స్సత్యభూ స్తత్పుత్ర స్సుజనైకబంధు రతులశ్రీబ్బోర్న్నయాఖ్యః కృతి।
తద్భార్య్యా గుణభూ

12. షణం సుచరితా శ్రీచోడగంగప్రభో... నామదేయ మహితా సత్యాన్నతాత్యాగ

13. భూః । తాభ్యాం జాతస్సుపుత్ర స్సకలగుణనిధి శ్శస్త్రశాస్త్రప్రవీణ స్సత్రిశ్రీచోడగం

14. గః విమలభుజబల స్సత్యవాణీప్రసూతిః । శ్రీమత్కామార్ణ్ణవస్య స్థిరతరయశసః స్సో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఐదవ రేకు - రెండవ ప్రక్క

1. దరః శౌర్య్య భూమిస్నేహస్థానం ప్రభూతం సకలన్రుపపతేశ్చోడగంగ్గాథిపస్య॥తస్మై

2. చోడగంగ్గయాస్మాక మాప్తభృత్యాయ ప్రీతైరస్మాభిః కలింగ్గదేశే ఎఱదవిషయే గోర్ద్ధభినా

3. మ సంభోగః షోడశ గ్రామైస్సమేత స్సజల స్థల స్సర్వపీడావివర్జితః పిత్రోరాత్మనశ్చపుణ్య

4. యశోభివృద్ధియే శకాబ్దే ష్వేకపంచాశదుత్తరసహస్రేషు శ్రీచోడగంగ్గదేవ విజయ

5. రాజ్యసంపత్సరేషు పంచపంచాశదుత్కలదేశే నివాలినామరాజధాన్యాం స్థితైర్మ్మిధు

6. నకృష్ణ దశమ్యా మాదిత్యవారే పువ్వాహ్నే ధారాపూర్వ్వక మాచంద్రార్కక్క సర్వ్వకరపరి(హా)

7. య్య (ం) ముపభోగార్థం ప్రదత్తః ఇతి॥ అత్రనకేనచిద్బాధః కర్త్తవ్య తత్రగ్రా

8. మనామాని లిఖ్యంతే॥ గోర్ద్ధభి వేఱుము గొసేఱుపరీంకాము తాడివడ

9. లొత్తదాణ చర్యంష్యము గుంప్రియాము గందివడ నడుపల్లి క్రొవ్వత, వృద్ధి

10. ప్రూము కంచరణ ఇతిచద్రుశ (చతుర్దశ) గ్రామాఃకనుమద్ది ముక్రోమ వేల్పివాడ

11. ఇతి త్రయోగ్రామా దేవభోగాః ఇతి మిలిత్వా సప్తదశగ్రామాః గోర్ద్ధభిస

12. ంభోగస్య సివా(మా)లింగాని లిఖ్యంతే। పూర్వ్వతఃగత్త్రా। ఆగ్నేయతః దేవాడసి

13. మ్మి. తింత్రిణీవృక్షః పవ్వతకోణంచ చోంపియాణైము ముఱజబోడు వాపీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరవ రేకు - మొదటి ప్రక్క

1. నాం త్రికూటే తటాకపాలిస్థిత తింత్రిణీ (వృ) క్షసమూహః పరతతింత్రిణీ వ్రి

2. క్షః దక్షిణతః తొత్తదా గొడ్డివాడ యోర్మధ్యే తింత్రిణీవృక్షః కపిత్థశ్చ । తత

3. ః గ్రుంపాము ఋూంగోలి మార్సివాడానాం త్రికూటే తింత్రిణీవృక్షాఃచికురేంగు వృ

4. క్షాస్థలీచ । తతోగండ్డివాడ (ల) అంపాడయో ర్మధ్యేదిగ్వసేతుః చికురేంగు

5. వృక్షాః । తతొనడుపల్లీ క్రొప్పల్యోర్మధ్యే ఇలిందివృక్షఃనిచులవృక్ష తింత్రి

6. ణీ వృక్షాశ్చ । నైరృత్యాం నడుపల్లి క్రొప్పల్యా ర్మధ్యగర్తాత్తింత్రిణీవృక్షా

7. శ్చ తతొగడ్డివాడ నడుపల్లిక్రొప్పల్లినాం త్రికూటే వాపీస్థలివల్మీకాస్తత

8. ః తింత్రిణీ వృక్షాశ్చ । తతః క్రొవ్వాడ గడ్డివాడ క్రొప్పలినాం త్రికూటే తింత్రిణీ వృక్షా

9. ః వల్మీకాశ్చ పరతస్తాలడ్డి క్రొప్పల్లి మ్రోమునాం త్రికూటేపాషాణగర్తాః తతః కరంజి

10. వృక్షాఃపరతో తింత్రిణీ వృక్షాశ్చః పశ్చిమతః క్రొవ్వాడమ్రోము వృద్ధినాం త్రికూటే తిం

11. త్రిణీ వృక్షాః కపిత్థశ్చ వల్మీకాశ్చ । పరతః రెంగాముతాలడ్డ మ్రోము గ్రామాణాంత్రి

12. కూటే ఇలిందివృక్షాః రేంగాము మ్రోము గ్రామయోర్మధ్యేతింత్రిణీవృక్షాః ।

13. తతః ద్వ (కి) మ్రోము...గ్రామాణాం త్రికూటే తింత్రిణీ వృక్షాః తతః.....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఐదవ రేకు - రెండవ ప్రక్క



ఆరవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఆరవ రేకు - రెండవ ప్రక్క



ఏడవ రేకు - మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరవ రేకు - రెండవ ప్రక్క

1. గ్రామయోర్మ్మధ్యే తింత్రిణీవృక్షః తతోధవలమాడికి వృక్షః । తతో వ్యష్టిపాలా

2. ముఖుంగొలి గ్రామాణాం త్రికూటే తటాకః తతః పొల్నాడజాగొలి గ్రామయోర్మ్మ

3. ధ్యే తింత్రిణీవృక్షః । తతః క్షీరవృక్షః । తతస్తటాక మధ్యేమహాటక పితృవృక్షః ।

4. తతో ముక్రోమ జోంగొలి పరీకాము గ్రామాణాం త్రికూటేతింత్రిణీవృక్ష సమూహా

5. ః। తతో ముక్రోమ పరీకాము గ్రామయోర్మ్మధ్యే ధవలమూషికవృక్షః। స్తతః క్షీ

6. ర వృక్షః । తతః పాషాణ సహిత డిగ్గుపాలి । తతొదాకమహతింత్రిణీ వృక్షః । వాయ

7. వ్యతః గోర్ద్ధభి తాలణ్డి దిమ్మ్యగ్రామాణాం త్రికూటేపర్వ్వత స్తతః పర్వ్వతక్షోణీ

8. భృద ఉత్తరతః కనుమద్ది కలుమడుము గ్రామయోర్మ్మధ్యే పర్వ్వతః

9. మల్సివాడ కలిమడుమ వేలివాడ గ్రామాణా(ం) త్రికూటేపర్వ్వతవాక

10. కౌణ్డధిగ్వ్ర పల్మీకాః తతో మల్సివాడ వాల్సివాదయోర్మ్మధ్యే తింత్రిణీవృక్షఃతతో నార

11. ంజి వృక్షః । ఈశానతః । దొరపుణ్డి మల్యాడ వెలివాడానాంత్రికూటే గర్త్రా । వెఖణ

12. ము దారపూణ్డి గ్రామయోర్మ్మధ్యే గర్త్రా పరకూటేతింత్రిణీవృక్షా తతః తింత్రిణీవృ

13. క్షసమూహ సమీప (భగ్నై) తడాక మధ్యమహద్వల్మీకాః తతోచకస్థలి । ముఖపల్యి

14. ముఖము దొరపుణ్డి గోర్ద్ధభి గ్రామాణాంత్రికూటేస్థలసహిత పాలిసమప తి

15. ంత్రిణీద్వయం । వేతెమగ్రామయోర్మ్మధ్యే క్షీరవృక్షః । తతో వల్మీక

"Forwarded free of cost, and with the compliments of the department of Education, Government of India, New Delhi."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏడవ రేకు - మొదటి ప్రక్క

1. తింత్రిణీవృక్షః । తతా గొర్ద్ధభి ద్గ్రామ వేఱముగ్రామాణాంత్రికూటే భగ్నతడాపా
2. లిస్థిత తింత్రిణీ వృక్షః । తతొగొర్ద్ధభి యొగ్రామగ్రామయొర్మ్మధ్యే మంఱుగుల్మస
3. హితస్వపగర్త్త తతొనంద్రికవృక్షః । తతా గర్త్తా పరతః ఉగ్రాణగొర్ద్ధభి సేం
4. వ్యాము త్రికూటే తింత్రిణీవృక్షసమూహ ఇతి॥ బహుభిర్వ్వసుధాదత్తా బహుభి
5. శ్చానుపాలితా యస్యయస్యయదాభూమి స్తస్యతస్యతదాఫలం స్వదత్తాం పరద
6. త్తాంవా యోహరేత వసున్ధరాం । షష్టింవర్ష సహస్రాణివిష్టా యాం జాయతే కృ
7. మిః॥ షష్టివర్షసహస్రాణి స్వర్గ్గేతితిభూమిదః ఆక్షేప్తాచానుమం
8. తాచ తాన్యేవ నరకే వసేత్ । కవిశ్శాసనాధికారీ భాస్కరభట్టః లే
9. ఖకః సాశనాధికారి (శాసనాధికారి) 'చాలుక్య గంగ్గాచార్య్యజామాతా మాంకనాచార్య్యః ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసన సంపుటి - రెండవ భాగము

శిలా శాసనములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందూరి చోడులు

నేటి ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ ప్రాంతమున మహబూబునగరము, నల్లగొండ మండలములందు, తెలుగు చోడ వంశీయులలో నొకశాఖవారు కందూరి చోడులుగా ప్రసిద్ధిజెంది, కల్యాణీచాళుక్యులకును, కాకతీయులకును, సామంతులుగా వ్యవహరించి పాలించినారు. ఈ వంశీయుల రాజధానులుగా వర్ధిల్లిన నగరములలో కొలనుపాక, కందూరు, వర్ధమానపురము, పానగల్లు ముఖ్యమైనవి.

కందూరి చోడ వంశీయులకు సంబంధించిన శాసనముల నాధారముగా గొని, రాజుల కాలమును చరిత్రను కొంతవఱకు తెలిసికొనవచ్చును.

కందూరి చోడుల శాసనములు

1. కొలనుపాక — తొండరసచోళ మహారాజు. చా. వి సం. 13 -
   — A.P. Govt. Arch. Series No. 3. Ng. 48.
2. కొప్పోలు — తొండయచోళ మహారాజు.
3. కొలనుపాక — కుమార కొండయచోళ మహారాజు. చా. వి. సం. 24.
   — A.P. Govt. Arch. Seri:s No. 3 Ng. 46
4. గట్టుతుమ్మెన -- నల్లభీమదేవచోద మహారాజు. చా. వి. సం. 30.
   — Hyd. Arch. Seri.s No. 19 Mn. 10
5. ఉప్పునూతల — సోమనాథదేవచోడ మహారాజు చా. వి. సం. 32.
   — Hyd. Arch. Series No. 19. Mn. 45.
6. ఏలేశ్వరం — గోకర్ణదేవచోడ మహారాజు. చా. వి. సం. 33.
   — A.P. Govt. Arch Series No. 22. No. 333.
7. ఏలేశ్వరం — గోకర్ణదేవచోడ మహారాజు. చా. వి. సం. 33.
   — A.P. Govt. Arch. Series No. 22. No 339.
8. ఏలేశ్వరం — గోకర్ణదేవచోడ మహారాజు చా. వి. సం. 33.
   — A.P. Govt. Arch. Series No. 22. No. 344.
9. మామిళ్ళపల్లి— గోకర్ణదేవచోడ మహారాజు. చా. వి. సం. 41. సౌమ్యసంవత్సరము.
   — Hyd. Arch. Series No. 19. Mn. 27.
10. గట్టుతుమ్మెన — గోకర్ణదేవచోడ మహారాజు. చా. వి. సం. 40.
    — Hyd. Arch. Series No. 19. Mn. 11.
11. పానగల్లు — గోకర్ణదేవచోడ మహారాజు శ సం. 1043.
    — Hyd. Arch. Series No. 13-2P. 96.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. పానగల్లు —మైలాంబ—శ. సం. 1046.
—Hyd. Arch Series No. 13-2 P: 105-109.

13. సిరికొండ —ఉదయనచోడ మహారాజు శ. సం. 1070-భారతి-ఫిబ్రవరి 1970.

14. రాచూరు —ఉదయనచోడ మహారాజు. శ. సం. 1079. ఆంధ్రపత్రిక-సౌమ్య-ఉగాది సంచిక 1969.

15. జడ్చర్ల —ఉదయనచోడ మహారాజు శ. సం. 1084
—Hyd. Arc Series No. 19. Mn. 12 & 13.

16. నేలకొండపల్లి-ఉదయనచోడ మహారాజు శ. సం. 1097.
—Hyd. Arc. Series No. 19. Km. 15.

17. ఏలేశ్వరం—ఉదయనచోడ మహారాజు.
—A P. Govt. Arc. Series No 22 - No. 357.

18. ఏలేశ్వరం -ఉదయనచోడ మహారాజు.
—A P. Govt. Arc. Series No. 22 - No. 358.

19. మామిళ్ళపల్లి-భీమ, గోకర్ణదేవచోడ మహారాజులు-శ. సం. 1100.
—Hyd. Arc. Series No. 19 - Mn. 26.

20. లింగాల —తొండ. శ. సం. 1106.
—Hyd. Arc. Series No. 19. Mn. 17.

21. పాలెము —గోకర్ణదేవచోడ మహారాజు
—Hyd. Arc. Series No. 19. Mn. 31.

22. మల్లేపల్లి —భీమదేవచోడ మహారాజు. శ. సం. 1157.
—Hyd. Arc. Series No. 22 - No. 307.

23. పద్మటిపల్లి —భీమదేవచోడ మహారాజు. శ. సం. 1157.

24. ఇదంపల్లి —ఉదయాదిత్యదేవచోడ మహారాజు శ. సం. 1157.

25. అగామోతుకూరు-రామనాథదేవచోడ మహారాజు. శ. సం. 1204.

26. పెరూరు-భీమదేవచోడ మహారాజు.

పైన పేర్కొనబడిన శాసనములలో రాచూరు, సిరికొండ, పద్మటిపల్లి, ఇదంపల్లి, మల్లేపల్లి అగామోతుకూరు శాసనములు 'భారతి' పత్రికలో ప్రకటింపబడినవి. 6, 7, 8, 17, 18 క్రమ సంఖ్యగల శాసనములు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురాతత్వశాఖ సీరీసు నెం. 22లో నమోదు చేయబడినవి. కాపోలు పెరూరు శాసనము లప్రకటితములు.

పశ్చిమ చాళుక్యరాజగు త్రైలోక్యమల్లుని కాలమున ఇరుగణచోళ మహారాజును పేర్కొను మూడు శాసనములు[1], శ, సం 978లో అలంపురమున వేయింపబడినవి. ఇతనికి 'చరణ సరోరూహ విహత విలోచన

1. తెలంగాణ శాసనములు Vol. II కల్యాణి చాళుక్య శాసనములు—Nos, 4 5, and 6

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రముఖాఖిలాది' చోడవంశ ప్రశస్తి చేర్చబడినది. చిద్దణచోళ మహారాజు 'ఐజె' మన్నాటిని పాలించు మహా మండలేశ్వరుడుగా త్రైలోక్యమల్లుని సామంతుడుగానున్నట్లు శ. సం. 986 నాటి అలంపుర శాసనము[1] వలన తెలియుచున్నది.

ఈ చిద్దణచోళ మహారాజే భువనైకమల్లుని కాలమున కన్నె-300; పెదకల్లెంటు-100; నరవాడి-500; పాలించుచుండెనని శ. సం. 955 నాటి శాసనము[2] తెలుపుచున్నది.

త్రిభువన మల్లవిక్రమాదిత్యుని రెండవ విజయ రాజ్యసంవత్సరము నాటికి, అయిజె మండలమును వైదుంబ వంశీయుడగు మల్లమహారాజు పాలించుచున్నట్లు తెలియుచున్నది.[3]

త్రిభువనమల్ల విక్రమాదిత్యుడు కడుసమర్థుడైన రాజు. సంహాసన మధిష్ఠించిన పిదప మాండలికులను సామంత రాజులను తొలగించి, క్రొత్త వారిని నియమించినట్లు తెలియుచున్నది. బహుశః చిద్దణ చోళ మహారాజు వారసుడో లేక దగ్గరి బంధువో ఐన తొండరసచోళ మహారాజు కొలనుపాక ఏడువేలు పాలించుటకు త్రిభువనమల్ల విక్రమాదిత్యునిచే నియమింపబడియుండును. కృష్ణానది ఉత్తర ప్రాంతమును. కొలనుపాక రాజధానిగా, తొండరస చోళ మహారాజు పాలించుచుండెనని కొలనుపాక శాసనము[4] వలన తెలియుచున్నది. నల్లగొండ, ఖమ్మం మండలములోని నేల కొండపల్లి ప్రాంతము, మహబూబునగర మండలము కొలనుపాక ఏడు వేల పరిధిలోనికి వచ్చును. కృష్ణా, తుంగభద్రానదుల మధ్య ప్రాంతమును, అనగా నేటి గద్వాల, అలంపూరు తాలూకాలు "అయిజె" మండలమని ఆనాడు పిలువబడినది. ఈ ప్రాంతము వైదుంబ రాజుల అధీనముననుండెను. తుంగభద్రానది దక్షిణమున కర్నూలు, కడప, అనంతపూరు ప్రాంతములను, తెలుగుచోడ వంశీయులు పాలించుచుండిరి. ఈ త్రిభువనమల్ల ఆరవ విక్రమాదిత్యుని సామంతులుగా వ్యవహరించుచుండిరి. ఈ త్రిభువనమల్లుడు తన కుమారుల నాయా ప్రాంతములందు రాజ ప్రతినిధులుగా నియమించెను. కందూరు మండలమును పాలించుటకు, చందలదేవి కుమారుడగు కుమారతైలపుడును, కొలనుపాక మండల పాలకునిగా పట్టమహిషి పుత్రుడైన సోమేశ్వరుడును, నియమింపబడిరి, రాజపుత్రులు రాజప్రతినిధులుగా నున్నను, ఆయా మండలములను మాండలికరాజులు పాలించుచుండిరి. రాజ ప్రతినిధిగా కుమార సోమేశ్వరుడు కొలనుపాకలో నియమింపబడుటకు పూర్వము, తొండరస చోళ మహారాజు, అతని సంతతివారు కొలనుపాక ఏడువేలు పాలించిరి. అటు పిమ్మట కందూరు, పానగల్లు పట్టణములను రాజధానులుగా జేసికొనిరి. ఉదయనచోడ మహారాజు కాలము నాటికి వర్ధమానపురము రాజధానిగానున్నట్లు రుద్రదేవుని వేయి స్తంభాల గుడి శాసనము[5] వలన తెలియుచున్నది. వేయి స్తంభాలగుడి శాసనమే హనుమకొండ శాసనముగా ప్రకటింపబడినది.

---

1) తెలంగాణ శాసనములు Vol. II కళ్యాణీ చాళుక్య శాసనములు No. 11.
2) ,, ,, ,, Vol. II ,, ,, ,, No. 12.
3) ,, ,, ,, Vol. II ,, ,, ,, No. 14 & 15.
4) A.P. Govt. Arc. Series No. 3 Ng. 48.
5) తెలంగాణ శాసనములు, Vol. I కాకతీయ శాసనములు No. 5.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. తొండరసచోళ మహారాజు :

కందూరి చోడ వంశీయుడగు ఈ రాజు ప్రశంస కొలనుపాక శాసనమందున్నది.[1] ఇతడు నల్లగొండ మండలములోని కొప్పోలులో ఒక శాసనమును వేయించెను. ఇతడు త్రిభువనమల్ల అరవ విక్రమాదిత్యుని సామంతుడు. శాసనమందితడు. "సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర, వీరమాహేశ్వర, కొడూర్పురవరేశ్వర సూర్యవంశోద్భవ కులతిలక, కాశ్యపగోత్ర, కరికాలాన్వయ, నామాది సమస్త ప్రశస్తి సహిత శ్రీ మన్మహా మండలేశ్వర కన్దూర తొణ్డరసచోళ మహారాజని" పర్ణింపబడినాడు. ఈ శాసనము చా.వి.వ. 13 విభవ సంవత్సరమున ఉత్తరాయణ సంక్రాంతి పర్వదినమునం దీయబడినది. ఇతడు కొలనుపాక ఏడువేల పాలకుడు. చా వి.సం. 13 విభవ సంక్రాంతి క్రీ.శ. 1088 డిశంబరు 24కు సమానమగును. కొలనుపాక శాసనము కందూరి చోడ వంశీయులకు సంబంధించిన మొదటి శాసనము. కొప్పోలు శాసనమును తొండయ చోళ మహారాజు చా. వి. సం. 17 ఆంగీరస సంవత్సర ఉత్తరాయణ సంక్రాన్తినాడు వేయించెను. చా. వి. సం. 17 క్రీ.శ. 1093కు సమానము, కందూరి చోడరాజ్య స్థాపకుడీ తొండవరస చోళమహారాజని భావింపవచ్చును. ఇతని పరిపాలనాకాలము క్రీ.శ. 1078-1093 కావచ్చును.

2. కొండయ చోళమహారాజు :

ఇతడు కొలనుపాక శాసనమును[2] వేయించెను. ఇతడు తొండరసచోళ మహారాజు పుత్రుడు కావచ్చును. ఇతనికి చోడవంశ ప్రశస్తికలదు. ఈ శాసనమున చా.వి. సంవత్సరమున్న భాగము సంవత్సరము పేరు చెదిరిపోయినవి. స్పష్ట స్పష్టముగనున్న అక్షరములను బట్టి ఇది ప్రమాది సంవత్సరములో వేయించినట్లు తెలియుచున్నది. ప్రమాది సంవత్సరము చా.వి. సంవత్సరము 24కు సమానము. కావున కొండయ చోళ మహారాజు తండ్రియనంతరము కొలనుపాక ఏడువేలు పాలించియుండును. ఇతని పరిపాలనాకాలము క్రీ.శ. 1093-1105.

3. నల్లభీమదేవచోడ మహారాజు :

ఈ రాజు ప్రశంస గట్టుతుమ్మెన శాసనమున[3] కనిపించుచున్నది. ఇతనికి మహామండలేశ్వర పదమున్నది, ఇతని పట్టమహిషి ధెన్నమదేవి తుంమెడి రామేశ్వర దేవరకు, కోరికోలుతో నిచ్చిన దత్తిని తెలుపు శాసనమిది. నల్లభీమదేవచోడ మహారాజు తల్లిదండ్రుల పేర్లు తెలియుట లేదు. ఈ శాసనము చాళుక్య విక్రమ సంవత్సరము 30లో వేయింపబడినది. కావున శాసన కాలము క్రీ.శ. 1106 అగును.

---

1) A.P. Govt. Arch. Series No. 3 Ng. 48.
2) A.P. Govt. Arch. Series No. 3 Ng 46.
3) Hyderabad Archaeolcgical Series No. 19 Mn. 10.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. సోమనాథదేవ చోడమహారాజు :

ఇతడు చా. వి. సం. 32 శార్వరి సంవత్సర చైత్ర బహుళ దశమి శనివారమునాడు ఉప్పనూతల శాసనమును[1] కేదారేశ్వరదేవరకు వెలివొలము ఖ 12 ప్రోలెనాయకుని చెఱువు వెనుక నీరు పొలము 3 మత్తులు అందే శ్రీ కేశవదేవరకు, అడ్డత్తిపొలము, దానిచెఱువు వెనుక మత్తులు 2. నందాదీపమునకు ప్రత్తిమంగకోలపొద్వును కఱ్ఱ కూలిని పెంట సుంకము అడ్డ గట్టును-ఇచ్చు సందర్భమున వేయించెను. చా. వి. సం. 32 క్రీ.శ. 1108కి సమానము.

5. గోకర్ణ దేవచోడమహారాజు :

గోకర్ణదేవచోడ మహారాజు కందూరి చోడులలో ప్రసిద్ధుడు. చా. వి. సం. 33లో వేయించిన ఏలేశ్వర శాసనమును[2] సౌమ్య సంవత్సరములో అనగా చాళుక్యవిక్రమ సంవత్సరము 41లో వేయింపబడిన మామిళ్ళపల్లి శాసనమును[3] శ. సం. 1043లో వేయింపబడిన పానగల్లు శాసనమును[4] ఏలేశ్వరములో లభించిన రెండు అప్రకటిత శాసనములును[5] గోకర్ణదేవచోడ మహారాజును పేర్కొనుచున్నవి. ఇతడు చా.వి.సం: 33లో ఏల్వేశరదేవరకు కోడూరు గ్రామమును దానమిచ్చెను. చా.వి.సం. 33 క్రీ.శ. 1110కి సమానము. గట్టుతుమ్మెన శాసనమును[6] పిలబచెనాయకుడు మహామండలేశ్వర గోకర్ణదేవ మహారాజు రాజ్యాభివృద్ధిని గోరుచు చా.వి.సం. 40లో వేయించెను. చా.వి.సం. 40 = AD 1116. మామిళ్ళపల్లి శాసనమును గోకర్ణదేవచోడ మహారాజు దండనాయకుడగు హరిహరదాసుండు. భేమిసేవుడు సౌమ్య సంవత్సరము పుష్య బహుళ సప్తమి సోమవారమునాడు సంక్రాన్తి పర్వదినమున నృసింహదేవర నైవేద్యమునకు భూమి దానమిచ్చు సందర్భమున వేయించెను. ఇందు గోకర్ణదేవచోడ మహారాజుకు చోడవంశ ప్రశస్తి చేర్చబడినది. సౌమ్య సంవత్సరము చా.వి సం. 41కి సమానము. కావున శాసనకాలము క్రీ.శ. 1117. శా. శ. 1043లో వేయించిన పానగల్లు శాసనమును గోకర్ణుడు కుక్కలశము 30లోని మాదుపుల గ్రామమును, కాపలియ భీమన ప్రెగ్గడకును. అమపేకల్లు 70లోని అడ్డలూరు గ్రామమును అష్టభోగ సహితముగా దొడ్డపల్లకును కాళ్ళు కడిగి దానమిచ్చెను. ఈ శాసనమున పేర్కొనబడిన మాదుపుల మాదుగులపల్లి; కుక్కలము-కుక్కడము. నల్లగొండ మండలమున పానగల్లు సమీపమున నున్నవి. శా.శ. 1043 = క్రీ.శ. 1121; ఏలేశ్వరమున లభించిన నెం. 339 శాసనము వలన గోకర్ణుడు చిటకోడూరు గ్రామమును, ఏలేశ్వరదేవరకును నెం. 344 శాసనము వలన కందూరి చోడరాజు ఏలేశ్వరదేవరకు కీచకపల్లి గ్రామమును దానమిచ్చినట్లు తెలియుచున్నది.

మైలాంబ శా.శ. 1046 వేయించిన శాసనము వలన ఆమెకు ఉదయన, చోడభీమ నారాయణ గోకర్ణులను పుత్రులున్నట్లు తెలియుచున్నది.

---

1) Hyderabad Archaeological Series No. 19. Mn. 45.
2) A.P. Govt. Arch. Series No. 22 No. 330.
3) Hyd. Arch. Series No. 19 Mn. 27.
4) Hyd. Arch. Series No. 13-2P. 96.
5) A.P. Govt. Arch. Series No. 22 Nos. 357 & 35 .
6) Hyd. Arch. Series No. 19. Mn. 11.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. ఉదయన చోడమహారాజు :

కందూరి చోడరాజులలో ఉదయనచోడ మహారాజు కడు ప్రసిద్ధుడు. ఇతడు గోకర్ణుని పుత్రుడు. ఇతనికి సంబంధించిన శాసనములలో సిరికొండి శాసనము మొదటిది. శక సంవత్సరము 1070లో వేయింప బడినది. చాళుక్య ప్రతాపచక్రవర్తి జగదేకమల్లుని కాలపు శాసనమిది. ఉదయన చోడ మహారాజుకు సంబంధించిన శాసనములలో సిరికొండ శక సంవత్సరము 1070; రామారు శ.సం. 1079; జడ్చర్ల శ.సం. 1084; నేల కొండపల్లి శ. సం. 1097; ఏలేశ్వరము నెం. 357, 358లు ముఖ్యమైనవి. కందూరి ఉదయనచోడుని ప్రశంస కాకతీయుల శాసనములందు కనిపించుచున్నది. గోకర్ణదేవుని యనంతరము ఉదయనుడు రాజై సుమారు క్రీ.శ. 1140-1176 వరకు పాలించెను.

కాకతి రుద్రదేవుని హనుమకొండ శాసనము[1] వలన రెండవ ప్రోలరాజు గోవిందరాజు నోడించి అతని రాజ్యమును ఉదయున కొసంగినట్లు తెలియుచున్నది. చారిత్రకులీ ఉదయుని కందూరి ఉదయనచోడ మహారాజని నిర్ణయించినారు.

ఉదయనచోడ మహారాజుకు మహామండలేశ్వర బిరుదమున్నది. చోడవంశపు రాజుల ప్రశస్తి ఇతనికి జేర్చబడినది. కందూరి ఉదయనదేవచోడ, ఉదయనచోడ, ఉదయాదిత్య, ఉదయచోడ, చోడోదయ అని ఇతడు శాసనములందు పేర్కొనబడినాడు. ఇతడు కోడూర్పుర వరేశ్వర సూర్యవంశోద్భవకులతిలక, కాశ్యపగోత్ర, కరికాలాన్వయనామాది సమస్త ప్రశస్తి సహితుడు. కాకతి ప్రోలరాజు వలన, తానింతకు పూర్వము కోల్పోయిన రాజ్యమును పొంది ప్రోలరాజు శత్రువులతో, వైరము కలిగియుండెనని భావింపవచ్చును చాళుక్య మూడవ తైలపునితో కాలచుర్యుల పక్షమున ప్రోలరాజు చేసిన యుద్ధమున ఉదయనచోడ మహారాజు సహకరించియుండును. ప్రోలరాజు తైలపు నోడించిన సంవత్సరము క్రీ.శ. 1157 కావచ్చునని చారిత్రకుల అభిప్రాయము[2].

ప్రోలరాజు మరణానంతరము రుద్రదేవుని కాలమున ఉదయనచోడ మహారాజు స్వతంత్రు డయ్యెను. కాని కాకతి రుద్రదేవుడు చోడోదయుని స్వాతంత్ర్యము నరికట్టెను. ఉదయనచోడ మహారాజు వృద్ధాప్యమున తన కుమారులగు భీమ గోకర్ణుల ప్రోత్సాహమున స్వతంత్రుడయ్యెను. ఉదయనచోడుని కాలమందే భీముడు రాజ్యమేలుచు తండ్రికి సహాయపడెను. చాళుక్య తైలపుడు మరణింప బలపరాక్రమ సంపన్నుడైన భీముడు తైలపుని రాజ్యభాగముల నాక్రమించెను.

---

1) యఃకుంభోరి పతేరకుంఠ పరశుశ్లక్ష్ణ గ్రధారోల్ల స
ద్ధారా పాతనిపాతనైక చతురం గోవిందరాజాహ్వయం
బద్ధ్వోన్ముచ్యతదోదయక్షితి భృతేరాజ్యందదౌ లీలయా
లుంఠాకోవిషయస్యతస్య సమరే సద్వీరదీక్షాగురుః

—తెలంగాణ శాసనములు Vol. 1 కా.శా. No. 5

2) ఆంధ్రుల చరిత్ర -చి. వీరభద్రరావుగారు, P. 206

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీమచోడుడు బల గర్వితుడై యుండ. కాకతిరుద్రుడు వర్థమానపురముపై దండెత్తెను. భీముడు తల్లి, భార్య, సోదర, ఆప్తబంధు వర్గముతో, వర్థమానపురము వీడి అడవులలో దాగెను. రుద్రదేవుడు భీముని వెదకి బంధించి క్షమించి తిరిగి భీమునకు రాజ్యము నిచ్చెను భీముడు రుద్రదేవుని సామంతుడుగా నుండుట కంగీకరించెను అంతియేకాక తన సోదరి పద్మావతీదేవిని రుద్రదేవ మహారాజు కిచ్చి వివాహ మొనర్చెను.[1]

కాకతిరుద్రుడు వర్థమానపురము నాక్రమించిన పిదప భీముడు సకుటుంబముగా బయలుదేరి నేటి మన్ననూరు కొండలలోను, అడవులలోను దాగియుండ, కాకతిరుద్రుడాతని వెంబడించి, అడవి కాల్పించి చివరకు భీముని బంధించి అతని సోదరి పద్మావతీదేవిని వివాహమాడి భీముని క్షమించెను. ఆ ప్రాంతమున నగరము నిర్మించి తటాకము త్రవ్వించెను. రుద్రదేవునికోట బ్రహ్మగుండము, ఆలయములు, శిథిలనగర చిహ్నములు, మన్ననూరుహాటురోడ్డు ప్రక్క కనిపించును. సుమారు మైలు దూరమువరకు, ఈ కోట, శిథిలనగరము వ్యాపించియున్నవి, కోటలో నొక కొండకొన శిలా శాసనమున్నది. శాసనము శా. శ. సం. 1347లో వేయించినట్టిది. ఈ ప్రాంతము మహేశ్వర నీలకంఠ పుణ్యక్షేత్రమైనట్లును, ఇచట గుప్త మల్లికార్జున దేవర ఆలయమున్నట్లును, ఈ శాసనమును పాలకుర్తి మల్లినాయని కొడుకు సోమన వేయించినట్లును తెలియుచున్నది.[2] ఈ కొండలలోనే దిగువ శ్రీశైలక్షేత్రమునకు ఉత్తరద్వారమని ప్రసిద్ధిచెందిన పవిత్రమైన ఉమామహేశ్వరమున్నది.

ఉదయనచోడుడు అతని మంత్రి పింగళి గోవిందయ్య శివతత్వ సారము[3] పండితారాధ్య చరిత్రలను గ్రంథములందు ప్రశంసింపబడినారు. ఉదయన చోడమహారాజు నల్లగొండ సమీపమునున్న పానగల్లులోని ఉదయసముద్రమను గొప్ప తటాకము త్రవ్వించెను. దానిని ఉదయాదిత్య సముద్రమందురు. ఉదయ సముద్ర ప్రశంస కాకతీయుల శాసనములందు కనిపించుచున్నది.[5] ఈ శాసనములలో నొకటి శ. సం. 1187లోను రెండవది శ. సం. 1218లోను వేయింపబడినవి. శా.శ. 1432లో ఉదయాదిత్య సముద్రమునకు నీరు వచ్చుటకు త్రవ్వింపబడిన కాలువ కతువ శిథిలమైయుండ గోలకొండ నవాబు ఇబ్రాహీంకుతుబ్షా పంపున రహమతుల్లా కతువ కాలువ, తూములు, బాగుచేయించినట్లు తెలియుచున్నది.

---

1. "కందూరోదయ చోడవంశవిలసత్ క్షీరాబ్ధి గర్భోద్భవ
తృద్రైత్రకాశ్రయరుద్ర దేవనృపతేః కిం వర్ణ్యతే విక్రమః"
—అనుమకొండ శాసనము. తెలంగాణ శాసనములు Vol. I
కా. శా. No. 5
2. Hyderabad Archaeological Series No. 19 Mn. 30
3. శివతత్వసారము—పీఠిక పుట 8
4. పండితారాధ్య చరిత్ర—మహిమాప్రకరణము
5. తెలంగాణ శాసనములు Vol I కా.శా, Nos 33, 34 & 35

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"....పానుగంటి ఉదయసముద్రం కాలువ ఇందుపుకేలసీమలో నమిలెవద్ద మూసియేటికతువ ఖిలమై వుండంగాను పునరోద్ధారకముగాను-కత్తువగట్టి కాలువ చేయించి, ఆనీళ్ళు ఉదయ సముద్రంనించి అగి నీళ్లు క్రిష్ణగామిని చేయించి. నమిలెకతువ మొదలుకొని క్రిష్ణ ఈ మధ్య చెరువులు కుంటలు కాలువలు నించి—"[1]

ఉదయనచోడమహారాజు పరిపాలన కాలము క్రీ. శ. 1140-1176; సుమారు మూడు వందల సంవత్సరముల తరువాత శ. సం. 1472 లేక క్రీ. శ. 1550 ప్రాంతమున ఉదయనచోడుడు నిర్మించిన కతువఖిలమై పోయినదని భావింపవచ్చును. ఏడవ నిజాము కాలమున నమిలె కతువ పునరుద్ధరింపబడినది.

7 & 8 భీముడు - గోకర్ణుడు

భీమ గోకర్ణులిద్దరు ఉదయనచోడ మహారాజు కుమారులు. వీరు కలిసియే రాజ్యమేలినట్లు తెలియుచున్నది. క్రీ. శ. 1178 విళంబి సంవత్సరములో వీరు చూతఘోష అగ్రహారమును, మామిళ్ళపల్లి, మంచి కుంట గ్రామములను, నృసింహదేవర కగ్రహారముగ నిచ్చినట్లు మామిళ్ళపల్లి శాసనమువలన తెలియుచున్నది[2]. భీమదేవచోడ మహారాజు కడు ప్రసిద్ధుడు. బలపరాక్రమ సంపన్నుడు. ఉదయనచోడుని జ్యేష్ఠపుత్రుడు. కాకతి రుద్రుని కలవరపరచినవాడు. పశ్చిమ చాళుక్య రాజగు మూడవ తైలపుడు మరణింప అతని రాజ్య వైభవమును కొన్నినాళ్ళనుభవించిన వాడు.[3]

శక సంవత్సరము 1106 లేక క్రీ. శ. 1184లో మల్లమసాని, కన్నరదేవుల కుమారుడగు తాండ, విష్ణ్వాలయమును, భీమరాజు పేరను శివాలయమును తన తండ్రియగు కన్నరదేవుని పేరను, సూర్యదేవుని ఆలయమును గోకర్ణదేవుని పేరను నిర్మించినట్లు లింగాల శాసనము[4] వలన తెలియుచున్నది. తాండ కారికాల చోళ వంశీయుడు. ఇతడు లింగాల గ్రామమునగ్రహారముగా జేసి సోమశిల శివాలయమున కిచ్చెను. కారుపాముల గ్రామమున పైన పేర్కొనబడిన మూడు ఆలయములు నిర్మించెను. ఇతడు మాండలిక ప్రభువు.

9. సోమనాథదేవచోడ మహారాజు

ఇతడు, ఇతని కుమారుడు ఉదయాదిత్య దేవచోడమహారాజు వేయించిన ఇదంపల్లి శాసనమున పేర్కొనబడినాడు. ఇతడు గోకర్ణదేవచోడుని కుమారుడు. ఉదయనచోడమహారాజు మనుమడు. ఇతడు తండ్రియనంతరము రాజై క్రీ శ. 1200-1230 వరకు పాలించియుండును.

---

1. Epigraphia Indo. moslemica 1925-26. P. 23-25.
2. Hyderabad Archaeological Series No. 19. Mn 29.
3. తెలంగాణ శాసనములు Vol 1 కా.శా. సం. 5.
4. Hyderabad Archaeological Series No. 19. Mn 17.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10, & 11. భీమ ఉదయాదిత్య దేవచోడ మహారాజులు

సోమనాధదేవ చోడమహారాజు జ్యేష్ఠ పుత్రుడు భీమదేవ చోడ మహారాజు. ఇతడు మల్లేపల్లి శాసనమును శ. సం. 1157 జయ సంవత్సర కార్తీక బహుళ దశమి గురువారమునాడును పడ్మటిపల్లి శాసనమును, శ. సం. 1157 మన్మథ సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి గురువారము నాడును వేయించెను, ఇతని సోదరుడు కందూరి ఉదయాదిత్యదేవచోడమహారాజు ఇసంపల్లి శాసనమును శ.సం. 1157 మన్మథ సంవత్సర భాద్రపద బహుళ ఏకాదశి ఆదివారమునాడు వేయించెను. భీమ గోకర్ణులవలె, భీమ, ఉదయాదిత్యదేవులు కలిసియే రాజ్యమేలినట్లు భావింపవచ్చును.

12. వీరమల్నాద దేవచోడ మహారాజు

ఇతడు ఆగామోతుకూరు శాసనమును వేయించిన రామ నాధదేవచోడ మహారాజు తండ్రి ఇతని పరిపాలనా విశేషములు తెలియుట లేదు.

13 రామనాధ దేవచోడ మహారాజు

ఇతడు శా. శ. 1204లో ఆగామోతుకూరు శాసనమును వేయించెను. ఇప్పటివరకు లభించిన కందూరి చోడుల శాసనములలో ఆగామోతుకూరు శాసనమే చివరిది. రామనాధదేవ చోడమహారాజు చివరివాడు. ఇడడీ శాసనమును క్రీ.శ. 1282లో వేయించెను.

కందూరి చోడరాజులు మొత్తము పదమూడు మంది సుమారు రెండువందల యేబది సంవత్సరములు తెలంగాణములోని మహబూబునగరం, నల్లగొండ, ఖమ్మం మండలములను పాలించిరి. కొంతకాల మీ రాజన్యులు పశ్చిమచాళుక్య రాజులకు సామంతులుగాను, కొంతకాలము స్వతంత్రముగాను, మరికొంత కాలము కాకతీయుల సామంతులుగాను పాలించిరి. తెలంగాణమున కృష్ణానది ఉత్తర ప్రాంతమును వీరు తమ అధికారము క్రిందికి దెచ్చుకొని, పాలించుటయేగాక, బలవంతులై, అనేక సామంతులను కలిగి, దేవాలయములు నిర్మించి, దేవాలయముల కగ్రహారములను, భూములను దానమిచ్చిరి. ఈ వంశీయులు కందూరి చోడరాజుల మనియే శాసనములందు చెప్పుకొనినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందూరిచోడ వంశవృక్షము

- కరికాల చోళుడు
  - తొండరస చోడమహారాజు (క్రీ. శ. 1078-1093)
    - కొండయచోడ మహారాజు (క్రీ. శ. 1093-1105)
      - ఉదయన
        - సోమనాథదేవచోడ మహారాజు (క్రీ. శ. 1105-1108)
      - నల్లభీమ దేవడ మహారాజు లేక చోడ భీమనారాయణ (క్రీ.శ. 1105-?
      - గోకర్ణదేవచోడమహారాజు (క్రీ.శ. 1105-1140
        - ఉదయనచోడ మహారాజు (క్రీ. శ. 1140-1176)
          - గోకర్ణుడు (క్రీ. శ. 1176-?)
            - సోమనాథదేవచోడ మహారాజు
              - ఉదయాదిత్యదేశచోడ మహారాజు (క్రీ. శ. 1235-?)
              - భీమదేవచోడ మహారాజు (క్రీ. శ. 1235)
                - వీరమల్నాథదేవచోడ మహారాజు
                  - రామనాథదేవచోడ మహారాజు (క్రీ. శ. 1282)
          - భీముడు (క్రీ, శ. 1176-1200)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిరికొండ శాసనము

శాసనము

నల్లగొండ మండలములోని సూర్యాపేట తాలూకాలోని "సిరికొండ" గ్రామము వెలుపల నాగులబండవద్ద కళ్యాణీచాళుక్యులనాటి శాసనమున్నది. సూర్యాపేట ఖమ్మం రోడ్డుపైన సూర్యాపేట నుండి పది మైళ్ళ దూరముతోనున్న "మోతె" స్టేజినుండి సుమారు మూడుమైళ్ళ దూరములో సిరికొండ గ్రామమున్నది. మోతెస్టేజి నుండి సిరికొండ గ్రామము వరకు సమితి రోడ్డు ఉన్నధి.

"సిరికొండ" కొండపై కోట కట్టబడినది. అతిప్రాచీనమై శిథిలావస్థలోనున్న ఈకోట కళ్యాణీ చాళుక్యుల కాలమున నిర్మింపబడినది. కొండ అంచులో "సిరికొండ" గ్రామమున్నది. నేడది పెద్దగ్రామము. గ్రామ పంచాయతీ కలది. పూర్వము వైభవముతో నొప్పారినది.

"సిరికొండ" గ్రామమునకు మూడు వైపుల చెఱువులున్నవి. కొండ అంచుల నుండి కట్టలు పోయబడి, కొండనీరు, చుట్టుప్రక్కల వరదనీరు వచ్చి నిలుచున్నట్లు తటాకములు నిర్మింపబడినవి.

"సిరికొండ" గ్రామము వెలుపల కొండకు తూర్పున నాగులబండవద్ద, పశ్చిమచాళుక్య వంశీయుడగు ప్రతాప చక్రవర్తి రెండవ జగదేకమల్లుని కాలపు శిలాశాసనమున్నది. ఈ శాసనమును, రెండవ జగదేకమల్లుని సామంతుడును, మహామండలేశ్వరుడునునగు కందూరి ఉదయనచోడ మహారాజు నుండి, కొండపల్లినాడును శాసనబద్ధముగా బడసిన కేతయ, శివాలయముల నెత్తించి ఆలయములలోని దేవరలకు అంగరంగభోగములకు, హవిబలి అర్చనాదులకు, భూమి దానమిచ్చు సందర్భమున వేయించెను. ఈ శాసనము తెలుగు భాషలో వేయింపబడినది. శాసనాంతమున వ్యాసగీతా శ్లోకములున్నవి.

సిరికొండ

సిరికొండ ప్రాచీనమైన గ్రామము, పూర్వమీ గ్రామము కేతయ మహామాండలికుని రాజధాని నగరము, నేడు గ్రామమున శిథిలరూపముననున్న ఆలయములు, గుళ్ళు, కోనేరులు, ఇండ్ల పునాదులు కనిపించుచున్నవి. పూర్వమీ గ్రామము జైనులకు, బౌద్ధులకు ఆవాసముగ నుండెను జైనమత మాంధ్ర దేశమున సన్నగిల్లుకాలమున బౌద్ధమతము విజృంభించినది. బౌద్ధము రాజాదరము కోల్పోవు కాలమున వైదికము విజృంభించినది. వైదిక మతమున మొదట శైవము, తరువాత వైష్ణవము వ్యాపించినవి. సిరికొండ ప్రాంతము తొలుత జైనులకు, తరువాత బౌద్ధులకు నివాస స్థానముగా నుండెను. బౌద్ధజైన మతములకు సంబంధించిన శిల్పములు, విగ్రహములు ఈ ప్రాంతమున విశేషముగ కనిపించుచున్నవి. శైవము వ్యాప్తిలోనున్న కాలమున జైన బౌద్ధ విగ్రహములు శైవుల ఆగ్రహమునకు గురియై, దేవాలయములను, మఠములను, చైత్యాలయములను వీడి, దిగుడుబావులలో స్థానమేర్పరచుకొనినవి. బావుల పూడికతీయుచుండ బయలుపడిన బౌద్ధ జైన మతములకు సంబంధించిన విగ్రహములను, గ్రామీణులు, ముత్యాలమ్మగుడిలోను, దిగుడుబావివద్ద గల తుమ్మచెట్ల దగ్గరను నిలిపినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేలకొండపల్లి, ఫణిగిరి, గాజులబండ, సిరికొండ, జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి, ఇంద్రపాల నగరము బౌద్ధుల కావాసనగరములు. బౌద్ధ సన్యాసులకు, ఛాత్రులకు నిలయములైన ఈ నగరములు, బౌద్ధ విద్యాలయములుగా ప్రసిద్ధిచెందినవి. కళ్యాణీచాళుక్యుల కాలమున ఈ సిరికొండ ప్రాంతమున జైనమతము పోషింపబడినది. కాలక్రమమున జైన, బౌద్ధమతములు వైదికమత ప్రాబల్యమువలనను. ప్రజల నిరాదరణమువలనను క్షీణించినవి.

సిరికొండ గ్రామముననున్న ఆలయములలో శివాలయము, వేణుగోపాలస్వామి ఆలయములు ముఖ్యమైనవి. శివాలయము కూలిపోయి శిథిల రూపమున కనిపించుచున్నది. శివలింగము, తల నఱికివేయపడిన నంది విగ్రహము చూచుట కందముగనున్నవి. గ్రామమునగల మరికొన్ని ఆలయములు, నామరూపములు లేకుండ శిథిలమైనవి. నాగులబండ వద్దగల శివాలయము శిథిలమైనది. ఆలయ శిథిలములకు చిహ్నములుగా నాగులు చెక్కబడిన రాళ్ళు, లింగము, పానపట్టము, శిలాశాసనము కనిపించుచున్నవి. సిరికొండ గ్రామమున రెండు తెల్లరాతి శాసనములున్నవి. ఈ శాసనశిలలు విఱిగిపోయినవి. ఇవి అర్వాచీనమైనవి. ఈ రెండు శాసనశిలలు, ఇండ్ల మూల మలుపులలో పాతబడినవి. అక్షరములు చెదరిపోయి, చదువుట కనుకూలముగ లేవు.

"సిరికొండ" గుట్ట ఒకే రాతితో ఏర్పడినట్లున్నది. మొదట విశాలమైన పరుపుబండ మధ్య ఎత్తైన కొండ తూర్పువైపు కొంతవరకు పరుపుబండ కలిగి సుమారు నాలుగు మైళ్ళ చుట్టుకొలత కలిగియున్నది. కొండ నెక్కుటకు మెట్లున్నవి. ఇవి చెక్కుచెదరకుండ నున్నవి. కొండచుట్టు కోటగోడ నిర్మింపబడినది. సున్నము, రాయితో నిర్మించిన ప్రాకారకుడ్య మచ్చటచ్చట కూలిపోయినది. కొండపైన శివాలయములు, ఇండ్ల పునాదులు, బంకులు, ధాన్యాగారముల అడుగులు, రాణివాస గృహములు కనిపించుచున్నవి. భువనగిరి దుర్గమువలె సిరికొండ దుర్గము ఏకశిలాదుర్గము. కాని భువనగిరి దుర్గము చాల ఎత్తైనది. సిరికొండ చాల చిన్నకొండ, కొండ ఫాలులో మూడు చెఱువులు నిర్మింపబడినవి.

"సిరికొండ" నేలకొండపల్లికి ముప్పైమైళ్ళ దూరమున నున్నది, నేలకొండపల్లి కందూరి చోడుల రాజ్యమున నున్నట్టిది. కొండపల్లినాడులోనిదే సిరికొండ రాజ్యము. కొండపల్లి నాడును శాసనబద్ధముగా బడసి కేతయ నాయకుడు సిరికొండ రాజ్యమును పాలించు చుండెనని శాసనము వలన తెలియుచున్నది. ఈ ప్రాంతమున కందూరి చోడులకు సంబంధించిన అనేక శాసనములున్నవి. అందు ముఖ్యముగా నేలకొండపల్లి[1]. అగామోతుకూరు [2], పానగల్లు[3], మల్లేపల్లి[4]. ఇటంపల్లి[5], పడమటిపల్లి[6], కొప్పోలు [7], ఏలేశ్వరము[8] ప్రాంతాలలోను, మహబూబునగర మండలము అచ్చంపేట తాలూకాలోని శాసనములును కందూరి చోడుల చరిత్ర తెలిసికొనుటలో తోడ్పడుచున్నవి.

1. Hyd. Arch. Series No. 19 Km. 15.
2. భారతి-ఆగస్టు 1970.
3. Hyd. Arch. Series No. 13-2 page 96, 105-109.
4. A. P. Govt. Arch: Series No. 22 No. 307.
5. భారతి-ఆగస్టు 1970.
6. భారతి-ఆగస్టు 1970.
7. అప్రకటితము.
8. A. P. Govt. Arch. Series No. 22 Nos. 333; 339, 344, 357, 358.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిరికొండ గ్రామమునగల ఆలయములలో, శివాలయము వేణుగోపాలస్వామి ఆలయము పేర్కొనదగినవి.

శివాలయము

ఈ ఆలయము గ్రామము మధ్యలో నున్నది. చుట్టు ప్రాకారము కలిగి. మంటప ద్వారము, విశాలమైన 16 స్తంభముల మంటపము గర్భగుడి కలిగి చూడ ముచ్చటగానున్నది. కాని ఈ దేవాలయము శిథిల మైనది. స్తంభములొరిగి. కప్పుకూలి, మండపము లాకారమును కోల్పోయినవి. ఆలయమునగల శివలింగము ఎత్తైనది. గర్భగుడి ముందుగల మంటపమున నంది విగ్రహమున్నది నల్లరాతితో చక్కగా మలచబడిన ఈ నంది విగ్రహము తల విఱిగిపోయినది. ఈ ఆలయ ద్వారమిప్పుడు మూసివేయబడినది. ఆలయ ప్రాకారకుడ్య మక్కడక్కడ పడిపోయినది. పడిపోయిన గోడరాళ్ళతో. దొడ్లు ఆలయము చుట్టుగల కుడ్యములపై ఇండ్లు, గుడిసెలు, గ్రామీణులు నిర్మించినారు. చాళుక్య శిల్ప సంపదతో నొప్పారు ఈ ఆలయము శిథిలమైయుండుట విచారింపదగినది.

వేణుగోపాలస్వామి ఆలయము

ఈ ఆలయము చుట్టు ప్రాకారకుడ్యముకలిగి చెక్కుచెదరక నిలిచియున్నది. ఇది శివాలయమునకు కొలది దూరములో నున్నది. ఆలయ మతి విశాలమైనది. బహుశః శాసనమున పేర్కొనబడిన నారాయణ దేవర ఆలయ మిదియే యైయుండవచ్చును. ఈ ఆలయము గర్భగుడిలో గల మూర్తి నారాయణదేవర-లేక వేణుగోపాలస్వామి విగ్రహము లేకుండ శూన్యముగా నున్నది.

అలయము ముందుద్వారము నాలుగు స్తంభములపై నిర్మింపబడి చక్కని చెక్కడములతో నొప్పారు చున్నది. ఆలయము ముందు మండపమున్నది. ఈ మంటపము, ముందు నాలుగు స్తంభములతో చిన్న మంటపమును కలిగియున్నది. గర్భగుడి నానుకొనియున్న మంటపము చేరుటకు, మెట్లు అక్కడే ఉన్నవి. గర్భగుడి నానుకొనియున్న మండపము విశాలమై నాలుగు వరుసలలో నాలుగు స్తంభముల చొప్పున 16 స్తంభములు కలిగియున్నది. దాని తరువాత గర్భగుడి నానుకొని ముఖమండపము నిర్మింపబడినది. గుడిగోపురము ఎత్తైనది. ఆలయ ఆవరణములో ఆంజనేయస్వామి విగ్రహము, ద్వారపాలకుల విగ్రహములున్నవి. ఆలయ స్తంభములపై ఏనుగుల ప్రతిమలు చెక్కబడినవి. ఆలయము పై భాగమున, ద్వారతోరణముల పై భాగమున కప్పుకు క్రిందుగా కొన్ని గోపుర ప్రతిమలు చెక్కబడినవి, ఇవి ఆలయ శిఖరాకారమును సూచించునట్లు చెక్కబడినవి. ఈ ఆలయము గ్రామీణులలో గొందరికి విశ్రాంతి స్థలముగాను, మరికొందరికి. పేకాటస్థలముగాను వినియోగపడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనము - ఆకారాదికలు

ఈ శాసనము నాగులబండ శివాలయమున కనతి దూరములో పొలము ప్రక్కపడియుండ, సిరికొండ గ్రామవాస్తవ్యులగు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డిగారు శాసనశిలను నాగులబండమీదికి చేర్పించి, చెక్కడము కలిగిన రాతి దిమ్మెపై నిలిపినారు. శాసనము నల్లరాతిపై చెక్కబడినది. ఈ శాసనశిల మూడువైపుల కేతయ నాయకుడు వేయించిన శాసనమును, నాలుగవ ప్రక్క వేరొక శాసనమును చెక్కబడినవి. నాలుగవ ప్రక్క చెక్కబడిన శాసన మర్వాచీనమైనది. ఇందలి అక్షరములు అరిగిపోయినవి. లోతుగా చెక్కబడియుండక పోవుటవలన అక్షరములు చెదిరిపోయి చదువుట కనువుగా లేవు. ఫోటో ప్రతులలోగాని, పేపరుపై గాని ఈ శాసన ప్రతిబింబము చక్కగా రాలేదు.

మొదటి శాసనము మూడు వైపుల తెలుగు భాషలో వేయించబడినది. కందూరి ఉదయన చోడ మహారాజు నుండి కొండపల్లి నాడును శాసనబద్ధముగా బడిసి సిరికొండ రాజ్యమును మహా మాండలిక కేతయ పాలించుచు, దేవాలయముల నిర్మించి, పూజాదికములకు భూమిని దానమిచ్చు సందర్భమున ఈ శాసనమును వేయించెను.

ఈ శాసన శిల పొడవు 1.30 మీటర్లు. వెడల్పు 1,3 ప్రక్కలు 0.37 మీటర్లు; 2.4 ప్రక్కలు 0.32 మీటర్లు; శాసన శిఖరము 0.20 మీటర్లు; శాసనము చెక్కబడిన భాగము 1.10 మీటర్లు. మొదటి ప్రక్క శాసనారంభమున సూర్యచంద్రుల చిహ్నములు, నంది. సానపట్టముతో కూడిన శివలింగము, వృషభము చెక్కబడినవి. ఇవి అన్నియు శైవమత చిహ్నములు. ఈ శాసనమున మొదటి ప్రక్క 27 పంక్తులు రెండవ ప్రక్క 35 పంక్తులు మూడవప్రక్క 19 పంక్తులు. మొత్తము 81 పంక్తు లున్నవి.

లిపి

ఈ శాసనమున పండ్రెండవ శతాబ్ది పూర్వార్థమున ఆంధ్రదేశమున ముఖ్యముగా తెలంగాణ ప్రాంతమున వాడుకలో నున్న లిపి వాడబడినది. ఇది తెలుగు కన్నడ లిపి. శిల్పి కడు జాగరూకతతో అక్షరములను చెక్కినాడు. ఐనను అచ్చటచ్చట కొన్ని అక్షరములను చెక్కుట మరచిపోయి అక్షరములపైనగాని, క్రిందగాని మరచిపోయిన అక్షరములను చెక్కినాడు. శాసనము మొదటి ప్రక్క 24-27 వరుసలలో చివరిభాగము విరిగి పోయినది. అచ్చటకొన్ని అక్షరములు లేవు. శాసనాక్షరములు మొదటి ప్రక్క పెద్దవిగను రెండవ ప్రక్క చిన్నవిగను చెక్కబడినవి. మూడవ ప్రక్క చెక్కబడిన అక్షరములు అచ్చటచ్చట చెదిరినట్లు కనిపించినను మొత్తముపై శాసన మందముగ చెక్కబడినది. మొదటి ప్రక్క 16వ పంక్తిలో ''మణ్డలేశ్వర కందూరి'' లో ''ర'' అక్షరము మొదట చెక్కుట మరచిపోయి తరువాత X గుర్తుచే క్రింద అనగా ''శ్వ'' ''కం'' మధ్యన ''ర'' వ్రాయబడినది. అట్లే 13వ పంక్తిలో ''కులనంకకాలు'' అనుచోట ''ల'' మొదట చెక్కుట మరచిపోయి తరువాత వ్రాయబడినది. శాసనాక్షరములు కొన్ని చోట్ల చెదిరిపోయినవి. శాసనము నల్లరాతిపై చెక్కనదైనను శిల్పి అజాగ్రత్తవలన అక్కడక్కడ అక్షరములు చెదిరినట్లు చెక్కబడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శాసనాక్షరములు మేడయభట్టుబొల్లేపల్లి శాసనము[1] కందూరి ఉదయన చోడమహారాజును పేర్కొను జడ్చర్ల శాసనము[2] రాచూరు శాసనము[3] మల్లియణ భట్టు చందుపట్ల కోనేరు శిలా శాసనాసరము[4] లను పోలియున్నవి.

భాష :-

ఈ శాసనమంతయు తెలుగుభాషలో వ్రాయబడినది. ఆ శాసనాంతమున మూడవప్రక్క పంద్రెండవ పంక్తి చివరి నుండి "బహుభిర్వ్వసుధాదత్తా" అను శ్లోకమారంభమగుచున్నది. శాసనము చివర మూడు శ్లోకములున్నవి. శాసనమున ద్విత్వాక్షరములు "ఁ" వాడబడినవి. ఆ కాలమున వెలసిన శాసనము లన్నింటి యందును, ఇట్లే కనిపించును. రెండు మూడుచోట్ల అనుస్వారమునకు బదులు అనునాసి కాక్షరములు వ్రాయబడినవి.

ప్రవర్ధమాన బదులు	--	ప్రవర్ధ్ఁమాన
ఆ చంద్రార్క	--	ఆ చంద్రాక్కఁ
ప్రవర్తిల్ల	--	ప్రవత్తిఁల్ల
సూర్యవంశోద్భవ	--	సూయ్యఁవంశోద్భవ
గోడూర్పుర	--	గోడూప్పుఁర
పర్వతము	--	పవ్వఁతము
తూర్పు	--	తూప్పుఁ
పంచమహాశబ్ద	--	పఞ్చమహాశబ్ద
మండలేశ్వర	--	మణ్డలేశ్వర

గుడులు, గుళ్ళు; ఆళ్ళపట్టు, ఆడ్లపట్టు; మఱ్ఱురు, మఱ్ఱుల్లు, మఱ్ఱర; చెఱువు, చెఱువుల, నెల్లిల; అనురూపవైవిధ్య పదములు శాసనమున కనిపించుచున్నవి.

---

1. భారతి-మార్చి 1969.
2. **Hyderabad Archaeological Serise No. 19 Mn 12 & 13.**
3. ఆంధ్రపత్రిక సౌమ్య ఉగాది సంచిక మార్చి 1969.
4. అప్రకటితము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనము వేయించిన కేతయ నాయకునికి చాళుక్య నంకకాఱ. పడువాయె పరఘోషణ ఖట్వాంగధ్వజ, మహావృషభలాంఛన, ఆది బిరుదములున్నవి. కేతయ మహామాండలికుడు అసహాయ శూరుడు. స్వామిభక్తి కలవాడు. శాసనమున చాళుక్య రెండవ జగదేకమల్లుడు. కందూరి ఉదయచోడుడు పేర్కొనబడినారు.

శాసన విషయము

ఈ శాసనమును మహామాండలిక కేతయ నాయకుడు వేయించెను. శాసనము మొదట చాళుక్య వంశీయుడగు ప్రతాపచక్రవర్తి రెండవ జగదేకమల్లుడు పేర్కొనబడినాడు. జగదేకమల్లుడీ శాసనమున "సమస్త భువనాశ్రయ శ్రీ పృథ్వీవల్లభ మహారాజాధిరాజపరమేశ్వర పరమ భట్టారక సత్యాశ్రయ కులతిలక చాళుక్యాభరణ శ్రీ మత్ప్రతాప చక్రవర్తి జగదేకమల్లదేవర" అనియు, అతని సామంతుడును మహామండలేశ్వరుడును ఐన కందూరి ఉదయన చోడమహారాజు "సమధిగత పంచమహా శబ్దమహామణ్డలేశ్వర పరమ మాహేశ్వర కోడూర్పురవరేశ్వర సూర్య్యవంశోద్భవకులతిలక కాశ్యపగోత్ర కరికాలాన్వయ నామాది సమస్తప్రశస్తి సహితం శ్రీ మన్మహామణ్డలేశ్వర కందూరి ఉదయనచోడమహారాజు" అని వర్ణింపబడినాడు.

మహామాండలిక కేతయ నాయకునికి, అనేక బిరుదములున్నట్లు శాసనము వలన తెలియు చున్నది. "వేంగీదేశ చాళుక్యనంకకాఱ, పరమండల చూఱకాఱ, కాంచీపుర రక్షక, కడువాయె పరఘోషణ, ఖట్వాంగ ధ్వజమహావృషభలాంచన, భారద్వాజగోత్ర పల్లవకులతిలక పాదాంబుజ సేవిత, గోడూర్పురవరాధీశ్వర, యన్వకామకుల కుముదినీ ముఖచంద్ర. మన్యదేవేంద్ర, బంధుజనాశ్రయ, శరణాగత వజ్రపంజర, మన్నియ బ్రహ్మరాక్షస, దుష్టాశ్వమల్ల-కూనూడ్ల శాసన పతి. దేవగురుద్విజభక్తులు నాఱువరజముండు నయిన శ్రీ మన్మహామాండలిక కేతయ గొండపల్లి నాడు శాసన బద్ధంబుగా బడిసి సిరికొండ రాజ్యంబు సేయుచుండఁగా" అని శాసనమందున్నది.

మహామాండలికుడైన కేతయ నాయకుడు సుఖసంకథా వినోదంబుల సిరికొండ రాజ్యము చేయుచు జవ్వనాయకుని సమక్షమున దేవాలయముల నెత్తించి, ఆ దేవాలయములందు దేవరలకు హవిబలి వివిధార్చనలకుగాను, ధారాపూర్వకముగా భూమి దానమిచ్చెను.

సిరికొండపై నిగల జవ్వేశ్వర దేవరతో కలిసి, పంచలింగములకు, సిరికొండ తూర్పుదిశలో 15 మఱ్ఱు ఆఢ్లపట్టునేల, ఆ దేవరలకే మరికొన్ని చోట్ల పుట్టి పుట్ట పండు నేలలును, నారాయణ దేవరకు, భీమేశ్వర దేవరకు, కేదార దేవరకు, వివిధములైన అర్చనలకు, పలు తావులందు భూమిని దానమిచ్చెను.

పర్వతము వాయవ్యమున కేత సముద్రము వెనుక పర్వతము మీంధి పంచాలింగాలకు, మూడు మరుతుర్లు భూమిని, భీమేశ్వర దేవరకు మూడుమర్తుర్లు, నారాయణ దేవరకు రెండు మరుతుర్లు, కేదార దేవరకు రెండు మరుతుర్లు జినదేవరకు మరుతుర్లు రెండు, బ్రాహ్మణులకు మరుతుర్లు పది. సోమ సముద్రము, సూరసముద్రము, భీమ సముద్రము ఈ మూడు సముద్రముల క్రింద, నీరు నేల దానముగా నిచ్చెను. ధూపదీప నైవేద్యములకు, హవిబలి అర్చనలకు, బ్రాహ్మణులకు, వివిధములైన భూములను దానమిచ్చి, శాసనము వేయించెను. కేత సముద్రమను చెఱువు కేతయ పేర వెలిసినట్టిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిరికొండ కొండమీద నరసింహస్వామి ఆలయమున్నది. బహుళః ఈ ఆలయము కేతయ నాయకుని కాలమున వెలసి యుండలేదేమో! శాసనాంతమున దాన ఫలమును తెలుపు శ్లోకము లున్నవి.

కాలనిర్ణయము

ఈ శాసనము శా.శ. 1070 విభవ సంవత్సరము ఫాల్గుణశుద్ధ పాడ్యమి గురువారమునాడు వేయింపబడినది. శా.శ. 1070 సం. క్రీ.శ. 1148; చాళుక్య రెండవ జగదేకమల్లుని పరిపాలనా కాలము క్రీ.శ. 1136-1155; ఈ శాసనము రెండవ జగదేకమల్లుని పంద్రెండవ విజయ రాజ్య సంవత్సరమున వేయింపబడినది. బొల్లేపల్లి శాసనము[1] జగదేకమల్లుని పదియవ రాజ్యసంవత్సరమున అనగా శా.శ. 1068 లేక క్రీ.శ. 1146లో వేయించినట్టిది.

కందూరి ఉదయనచోడ మహారాజు కాలము క్రీ.శ. 1140-1177; కాకతిప్రోలరాజు కుంఠోరిదేశపు రాజును జయించిన గోవిందరాజును యుద్ధమునందోడించి, అతని రాజ్యమును ఉదయ రాజునకిచ్చినట్లు హనుమకొండ వేయి స్తంభాల గుడి శాసనము[2] వలన తెలియుచున్నది. కుంఠోరి దేశము నేలకొండపల్లి ప్రాంతముకాదని భావించవచ్చును ఈ కొండపల్లి నాడును శ.సం. 1070 నాటికే ఉదయనచోడ మహారాజు కేతయ మహా మాండలికునకు శాసనబద్ధము గావించి యొసంగెను.

ఉదయనచోడ మహారాజు రాజ్యము కృష్ణానది దక్షిణ సరిహద్దుగా గలది. మహబూబు నగర మండలమున గద్వాల, అలంపూరు తాలూకాలు మినహా తక్కిన ప్రాంతమంతయును, నల్లగొండ మండలము పూర్తిగాను ఖమ్మంజిల్లాలోని నేలకొండపల్లి ప్రాంతము, ఉదయనచోడుని రాజ్యమున చేరియుండెను. కందూరిచోడుల రాజధానులుగా వర్ధిల్లిన నగరములు నల్లగొండ మహబూబునగర మండలములలో నున్నవి. నల్లగొండ మండలమున ఉదయన చోడుని సామంతు లనేకులుండి యుందురు. అందు నేలకొండపల్లి ప్రాంతపాలకుడు సిరికొండ రాజ్యము నేలువాడు కేతయమాండలికుడు. అట్లే పానుగల్లు, భువనగిరి, రాచకొండ, రాచూరు, వంగూరు, ప్రాంతము లందు సామంతులుండి యుందురు. కందూరు, వర్ధమానపురము, పానుగల్లు, మున్నగునవి కందూరి చోడుల రాజధాని నగరములు.

కాకతి ప్రోలరాజు రెండవ జగదేకమల్లుని సామంతుడు. మహామండలేశ్వరుడు, అట్లే ఉదయన చోడుడు రెండవ జగదేకమల్లుని సామంతుడు. మహామండలేశ్వరుడు. కాకతిప్రోలరాజు రెండవ జగదేకమల్లుని మరణానంతరము, జైత్రయాత్రచేసి, అనేక సామంతులను మాండలిక రాజులను జయించియుండును. ఉదయన చోడుడు కాకతిప్రోలరాజుతో సమానమైనవాడు. కాకతి

1. భారతి - మార్చి 1969.
2. వేయి స్తంభాల గుడి శాసనము తె. శా. కా. శా. నం. 5
పంక్తులు - 30 - 33;

8679

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రోలరాజు చాళుక్య చక్రవర్తియగు తైలపు నోడించిన పిదప, ఉదయనుడు, కాకతి ప్రభువుతో చెలిమిగోరి యుండును. కాకతి ప్రోలరాజు ఉదయనునకు కొంత రాజ్యమిచ్చి తన ఆధిక్యము చూపియుండును.

కాకతి రుద్రదేవుని కాలమున కల్యాణి ప్రభువులు, రాజ్యము కోల్పోన, ఉదయనుడు అతని కుమారులు, భీమ, గోకర్ణులు, రాజ్యకాంక్షచే రుద్రదేవు నెదిరించి, ఓడిపోయి, అతని సామంతులగ నుండ నంగీకరించి, పద్మావతీ దేవిని రుద్రదేవునికిచ్చి వివాహమొనర్చియుందురు.

సిరికొండ రాజ్యము కాలక్రమముగ కేతయ వంశీయుల చేయిజారి, కందూరి చోడుల వశమై యుండెనని భావింపవచ్చును. గుణపతిదేవ చక్రవర్తి, రుద్రాంబ పాలించుకాలమున మహాబూబు నగర మండలమునకే వీరిరాజ్యము పరిమితమై యుండెను. కందూరి చోడుల శాసనములలో మల్లేపల్లి శాసనము శ. సం. 1157 నాటిది. అనగా క్రీ. శ. 1235లో వేయింపబడినది. ఆగామోతుకూరు శాసనము శ. స. 1204లో అనగా క్రీ. శ. 1282లో వేయింపబడినది. కాకతి రుద్రమ పాలించునాటికి కందూరి చోడులు నల్లగొండ మండలమును పాలించుచుండిరని తెలియుచున్నది. అప్పటి మహాబూబునగర మండలమున కందూరిచోడుల పాలన మంతరించెను. గణపతిదేవ చక్రవర్తి పాలించు నాటికే కందూరిచోడులు కందూరినాడుపై ఆధిపత్యమును కోల్పోయి యుందురు.

ఉదయన చోడుని యనంతరము. భీమగోకర్ణుల కాలమున కందూరి చోడులు నల్లగొండ మండలములోని పానుగల్లు పట్టణమును తమ రాజధానిగా నేర్పరచుకొనిరి. క్రీ. శ. 1235లో వేయింపబడిన మల్లేపల్లి శాసనమున భీమదేవచోడమహారాజు పేర్కొనబడినాడు. ఇతని మనుమడు రామనాథదేవచోడ మహారాజు, ఆగామోతుకూరు శాసనమును వేయించెను. ఈ శాసన కాలము క్రీ. శ. 1282. రామనాథదేవచోడ మహారాజు, నల్లగొండ మండలమును కాకతిరుద్రాంబ సామంతునిగా పాలించెను.

సిరికొండ పాలకులు తొలుత కందూరిచోడుల సామంతులుగను, అటుపిమ్మట కాకతీయుల సామంతులుగను నుండియుందురని భావింపవచ్చును.---

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిరికొండ శాసనము

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1. స్వస్తి సమస్తభువనాశ్రయ శ్రీపృథ్వీవల్లభ
2. మహారాజాధిరాజ పరమేశ్వర పరమ
3. భట్టారక సత్యాశ్రయకులతిలక చాళు
4. క్యాభరణ శ్రీమత్ప్రితాపచక్రవర్తి జగదే
5. కమల్లదేవర విజయరాజ్య ముత్తరోత్తరాభి
6. వృద్ధిప్రవర్ధమాన మాచంద్రార్కతార మా
7. సముద్ర పర్యంత మఖిలలోక సుఖప్ర
8. దంబై ప్రవర్తిల్ల స్వస్తి శకవర్షములు
9. 1070 యగు విభవ సంవత్సర ఫాల్గు
10. ణ శుద్ధ 1.॥యు గురువారమువ
11. స్వస్తి సమధిగత పఞ్చమహాశబ్ద మ
12. హామణ్డలేశ్వర పరమ మహేశ్వర కోడూ
13. ప్పురర వరేశ్వర సూర్యవంశోద్భవ కు
14. లతిలక కాశ్యపగోత్ర కరికాలాన్వయ
15. నామాది సమస్త ప్రశస్తిసహితం శ్రీమన్మ
16. హామణ్డలేశ్వర కందూరి ఉదయనచో
17. డ మహారాజుల చేత స్వస్తి శ్రీవేంగి దే
18. శ చాళుక్య నంకకాఱ పరమండల చూఱకా
19. ఱ కాంచీపుర రక్షక కడువాయె పఱఘో
20. షణ ఖట్వాంగధ్వజ మహావృషభలాంచన
21. భారద్వాజగోత్ర పల్లవకులతిలక పాదాం
22. భుజసేవిత గోడూప్పురవరాధీశ్వర య
23. న్యకామకులకుముదినీ ముఖచం(ద్ర)
24. మన్యదేవేంద్ర బంధుజనాశ్రయ శర(ణా)
25. గతవజ్రపంజర చెన్నమన్నెయగణ్డ
26. వ్వస్వచూరకాఱ బిరుదమన్నియ (బ్రహ్మ)
27. రాక్షస దుష్టాశ్వమల్ల తురగరేవ(ంతుండ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. యనియానమల్లడ కూనూడ్ల సాసన
2. పతి దేవగురుద్విజభక్తులు నూలు
3. మరజముండు నయిన
4. శ్రీమన్మహామండలిక కేత
5. య గొండపల్లినాడు సా
6. సంబద్ధంబుగా బడసి సిరికొణ్డ
7. రాజ్యంబు సేయుచుండగా నందు వి
8. నోదంబులను న్డక........(దిజువ్వనా)
9. యకునకు సెజ్వయెత్తించిన గు
10. డ్ల దేవరలకు హావి బలి వివిధార్చనలకు ధా
11. రాపూర్వకముసేసి పెట్టినదత్తి
12. పవ్వతముమీది జువ్వేశ్వరదేవర
13. సహితమైన లింగములకు సిరికొం
14. డ తూర్పుదిశాభాగము నఱుబయెను
15. మిట్లొంబండు యాడ్లపట్టు భూమి మఱి
16. యు నాదేవరలకు నడిమిభూమి మీద
17. వాడె నిరుపుట్టి యాండ్లపట్టు---డును
18. కముముంది--కలకడ మంచాలు
19. ముప్పందుము॥ దేవరలకు రావిపాటిం
20. బుట్టెండు॥ ఆదేవరల కలకాపాలుం బుట్టెం
21. డు॥ ఆదేవరల కయెల మాఎం పన్నెండు॥ ఆ
22. దేవరకు (మోండు- భీమేశ్వరదే
23. వరకు ఏనుమట్లుం బండు యాడ్లపట్టు నారాయ
24. ణదేవరకు నీరుపుట్టి యాడ్లపట్టు భీమేశ్వర దే
25. వరకు సుంకముబండిం దూమెండు ధాన్యము పో
26. కలబండి నెంథయిపోకలు తలమాడునుం చెడి
27. పోంకలు ఆకు మోపున నెంచయ యాకులు ఉ
28. ట్టుపఱక మానెండు మోపును పట్టెండు నకరము
29. నందు నివేద్యమున నఖండదీపము॥ కేదారదేవ
30. రకు మూండుమాట్లాడ్లపట్టు॥ పవ్వతము। ప
31. శ్చిమము జఱకేదారదేవరకు పుట్టెండాడ్లపట్టు
32. పవ్వతము ఉత్తరము ఉచుతేశ్వరదే
33. వరకు—నిరుడు—బయా—త—దేఉత్త
34. రము సూరసముద్రము-పల-పార
35. మచురు--

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1. జిన దేవరకు నీరుమట్టి యాడ్లపట్టు। బ్రాహ్మలకు నిరు
2. వయెను మద్దిడ్లపట్టు। సంకునికంబుట్టి। పవ్వ౯తము వా
3. యవ్యపున కేతసముద్రము వెనుకం పవ్వ౯తము మీం
4. ది పఙ్చలింగములకు మఱుఱ్ల మూఁడు॥ భీమేశ్వర
5. దేవరకు మఱుఱ్ల మూఁడు॥ నారాయణదేవ
6. రకు మఱుఱ్ల రెండు॥ కేదారదేవరకు మఱుఱ్ల
7. రెండు॥ జినదేవరకు మర్తుల్లు రెండు॥ బ్రాహ్మ
8. లకు మర్తుర్లు పది ॥ సకనికెద్ధ ॥ సూర సముద్ర
9. ము సోమ సముద్రము భీమ సముద్రము మూం
10. డు సెర్లుల యందునుం గోరియకు మాన్యము
11. మత్తురనొక మత్తురనుం బందుమునం అమ్ముగా
12. ని యాగాదయిన చెఱువు పొలమించునబ ॥ బహు
13. భిర్వ౯సుధాదత్త బహుభిశ్చానుపాలితా య
14. స్యయస్యయదాభూమి స్తస్యతస్యతదాఫ
15. లం ॥ స్వదత్తాం పరదత్తాంవా యోహరేతి వసుం
16. ధరా షష్టివ౯షసహస్రాణి విష్టాయాం జాయ
17. తేక్రిమి ॥ ద్వేష న్తియే మత్సరలోభభాజన తా
18. ఇమం ధమ్మ౯మధమ్మ౯విలాథ గోఘ్నమాతృఘ్న పితృ
19. ఘ్న లోకా సేవేవ్రజన్తి విప్రఘ్నగతిం బభూవ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాచూరు శాసనములు

మహబూబునగర మండలము, కల్వకుర్తి తాలూకాలోని రాచూరు గ్రామము వెలుపలనున్న దేవాలయమున గల నల్ల రాతిపై 3 వైపుల శాసనములును, నాలుగవవైపు మహా నాగమును చెక్కబడినవి. ఈ శాసనములు రావితొట్టి ప్రెగ్గడ మల్లిసెట్టి వేయించినట్టివి.

రాష్ట్రకూట వంశమంతరించిన పిమ్మట, నల్లగొండ, మహబూబునగర మండలములను కల్యాణి చాళుక్య రాజులు తమ సామ్రాజ్యమున జేర్చుకొని పాలించిరి. ఈ మండలములలో కల్యాణి చాళుక్యులకును వారి సామంతులకును, దండనాథులకును సంబంధించిన వందలకొలది శాసనములు కనిపించుచున్నవి.

రాచూరు గ్రామ మతి పురాతనమైనది. ఇచ్చట నున్న ప్రాచీన దేవాలయములలో గొన్ని శిథిలమై నామమాత్రముగా నిలిచియున్నవి. కేశవ దేవర ఆలయము, శిథిలము కాకుండ పశ్చిమ చాళుక్య శిల్ప సంపదతో నొప్పారుచున్నది. ఈ ఆలయ గర్భగుడి విశాలమైన మంటపము కలిగియున్నది. కేశవదేవర ఆలయము, మల్లికార్జునదేవర ఆలయము, కలిసియేయున్నవి. ఆలయము ముందు ఆవరణలో చిన్న చిన్న గుళ్లు ఉన్నవి. అందు వినాయక, పార్వతి, అంజనేయస్వామి విగ్రహములున్నవి.

వినాయక విగ్రహము ముందుగల నంది చక్కని శిల్పముతో నొప్పారుచున్నది. దేవాలయ ప్రాకార కుడ్యములు పడిపోయి పునాదులు మాత్రము కనిపించుచున్నవి, ఈ గ్రామమున ప్రాచీన దేవాలయ శిథిల చిహ్నములు విశేషముగ నున్నవి. చరిత్ర ప్రసిద్ధిగన్న గంగాపురమిచ్చటికి ఇరువదియైదు మైళ్ళ దూరమున నున్నది.

కేశవదేవర ఆలయమునకు పదిగజముల దూరమున ఒక శిలా శాసనమున్నది. ఈ శాసనము కల్యాణీ చాళుక్య రాజగు మూడవ తైలపుని కాలమున నల్లపయ్య దండనాయకరు వేయించినది. ఇది కన్నడ శాసనము.

రావితోట్టి ప్రెగ్గడ మల్లి సెట్టి వేయించిన మూడు శాసనములలో నొకదానియందు కందూరి ఉదయన చోడ మహారాజు ప్రశంసకలదు. ఉదయనచోడునికి సంబధించిన మొదటి శాసనము శక సంవత్సరము 1084 లో వేయింపబడిన జడ్చర్ల శాసనమని[1] ఇంతవరకు భావింపబడినది. కాని శక సంవత్సరము 1070లో వేయింపబడిన 'సిరికొండ' శాసనము[2] ఉదయనచోడ మహారాజును పేర్కొను మొట్టమొదటి శాసనమని తెలియుచున్నది. మల్లిసెట్టి వేయించిన రాచూరు శాసనము ఉదయనచోడుని పేర్కొను రెండవ శాసనము.

---

1. **Hyderabad Archaeologieal Serics No 19 Mn. 22 & 23.**
2. భారతి-ఫిబ్రవరి, 1970.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందూరిచోడులకు సంబంధించిన శాసనములందు పేర్కొనబడిన రాజుల పేర్లు, కొణిదెన, పొత్తపి, రేనాడు, నెల్లూరు, కర్నూడు, ప్రాంతములను పాలించిన తెలుగుచోడ రాజుల పేళ్ళతో సమన్వయ పరచుటకు వీలు లేకుండ నున్నవి. నల్లగొండ, మహబూబునగర మండలములందు కందూరి చోడులకు సంబంధించిన శాసనములెన్నియో నున్నవి, అందుకొన్ని ప్రకటింపబడినవి. కొన్ని ప్రకటింపబడవలసి యున్నది.

కందూరి చోడుల చరిత్ర అసమగ్రముగనున్నది. ఈ రాజన్యులు, తెలంగాణ ప్రాంతమున, నల్లగొండ, మహబూబునగర మండలములందేకాక, ఓరుగల్లు, ఖమ్మం మండలములలోని కొన్ని భాగములను కూడ పాలించిరి. కందూరి చోడ రాజులలో ఉదయనచోడ మహారాజు ప్రముఖుడు ఈ రాజును పేర్కొను శాసనములే ఎక్కువగా కనిపించుచున్నవి.

శాసనముల స్వరూపము

రావితొత్తి ప్రెగ్గడ మల్లిసెట్టి వేయించిన మూడు శాసనములును, ఒక మహానాగమును, రాచూరు కేశవదేవర ఆలయమున నున్న నల్లరాతిపై చెక్కబడినవి. శాసనశిల ఎత్తు 5.1/2' అ. లు వెడల్పు 1.1/2' అ.లు. నాలుగువైపుల సమానమైన వెడల్పుగలిగి. చూచుట కందముగ నున్న శిలపై మల్లిసెట్టి శ. సం; 1081; 1082లలో మూడు శాసనములను చెక్కించెను. శక సంవత్సరము 1079లో వేయించిన శాసనమున శ్రీ శ్రీల పరుసతో కలిపి, 31 పంక్తులును, శ. సం. 1081 నాటి శాసనమున 25 పంక్తులును, శ. సం. 1082వ సంవత్సరపు శాసనమున 12 పంక్తులును ఉన్నవి. నాలుగవవైపు చెక్కబడిన నాగము చూచుట కందముగ నుండి, సజీవముగ నున్నట్లు కనిపించును.

లిపి

మల్లిసెట్టి వేయించిన మూడు శాసనములలో ఆంధ్రదేశమున పండ్రెండవ శతాబ్ది ఉత్తరార్ధమున వాడుకలోనున్న తెలుగు లిపి వాడబడినది. అక్షరములు గుండ్రముగా నుండి చక్కని వరుసలలో ఎంతో అందముగ కనిపించుచున్నవి. శాసనాక్షరములను చెక్కిన శిల్పి కడు జాగరూకతతో వ్యవహరించినాడు. ఐనను శాసనములందు కొన్ని సాఖలిత్యములున్నవి. పడగ ఎత్తినట్లున్న నాగము, గంభీరముగను, సుందరముగను, ఆకర్షణీయముగను ఉన్నది. మొదటి శాసనారంభమున నాలుగు శ్రీ లు వ్రాయబడినవి. "సంవత్సర" బదులు "సంవత్స" వ్రాయబననది. రెండవ శాసనమున ప్రమాది సంవత్సరము వ్రాయునపుడు రెండు "ప"లు వ్రాయబడినవి. 24వ పంక్తిలో విష్టాయాం బదులు "విష్టా" వ్రాయబడినది. మూడవ శాసనమున పదియవ పంక్తిలో "స్థాయి" బదులు "సాయి" వ్రాయబడినది. మూడవ శాసనము మొదట హిరణ్యకశిపుని సంహరించుచున్న నరసింహమూర్తి, ప్రక్కన ప్రార్థించుచు నిలబడిన ప్రహ్లాదుడు చెక్కబడినారు. ప్రహ్లాదుని విగ్రహము చెదిరిపోయి గణపతి విగ్రహమువలె కనిపించుచున్నది.

భాష :-

మల్లిసెట్టి వేయించిన మూడు శాసనములలోను తెలుగు వచనము వాడబడినది. ఉదయన చోడ మహారాజుకుగల చోడరాజుల ప్రశస్తి తెలుపబడినది. గోడూరి మున్నూటి సవదర విన్నప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాలకించి దానము గావించుట కాజ్ఞయొసంగబడినది. సవదర పదము కన్నడ శాసనములందును బొల్లేపల్లి[1] శనీగరం[2] శాసనములందును పేర్కొనబడినది గోదూరి మున్నూటిని పాలించు అధికారి పోతే నాయకుడు. ఉదయనచోడ మహారాజుచే నియమింపబడినవాడు. శాసనమున26వ పంక్తి నుండి బహుభిర్వసుధాదత్తా-స్వదత్తం పరదత్తంవ శ్లోకము లున్నవి. అనుస్వారమునకు బదులు అనునాసికాక్షరములు కూడ అచ్చటచ్చట కనిపించుచున్నవి. 'శ' బదులు ''స'' వ్రాయబడినది, రెండవ శాసనారంభమున శ్రీమత్త్రైలోక్యమల్ల గంగాపురము-త్రిభువమల్ల బ్రహ్మదేవర సెట్టి అనియున్నది. గంగాపురమునకు త్రైలోక్యమల్ల కేశవపురమును నామాంతరము కలదు[3].

ప్రశస్తి	--	ప్రసస్తి
నాయకుని	--	నాయకిని
శకవర్షములు	--	సకవర్షములు
సంవత్సర	--	సంవత్స
సంక్రాంతి	--	సకాన్తి
నందాదివెకు	--	నన్దాదివెకు
కార్తీక	--	కార్త్తిక
సోమనాధ	--	సోమనాత
ఆచంద్రార్క	--	ఆచంద్రార్క్క

''శ'' బదులు ''స'', ''ఁ'' అనుస్వారమునకు బదులు అనునాసికాక్షరములను వాడుట ప్రాచీనాంధ్ర శాసనములందువలె ఈ శాసనములందును కలదు. కేశవదేవరకు, పెండ్లిడ్లు జరుగునపుడు పెండ్లి కొడుకువారు, పెండ్లి కూతురు వైపువారు చెల్లించవలసిన రూక, కట్టడి విషయమును మొదటి శాసనము తెలుపుచున్నది. మల్లిసెట్టి రావితొత్తి ప్రెగ్గడ. మూడు శాసనములను మల్లిశెట్టి కేశవదేవరకు నన్దాదివియలను పెట్టించు సందర్భమున వేయించెను. మొదటి శాసనము వలన కేశవదేవర గుడి స్థానాపతి దామోదరభట్టు పేరు తెలియుచున్నది. రెండవ శాసనమును ముట్టిబోయిని నాయకయ్య కొడుకు కొండె లోనుగాగల వారును 3వ శాసనమున ముట్టెబోయిని కొడుకు మెఱగె పేర్కొనబడినాడు.

1. భారతి-మార్చి 1969.
2. భారతి-జూన్ 1870.
3. తెలంగాణ శాసనములు Vol I చా. శా. సం. 24.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాచూరు శాసనము

మొదటి శాసనము

శాసనము - మూలము

శ్రీ శ్రీ శ్రీ శ్రీ

1. శ్రీ స్వస్తి సమధిగత పంచమహాశబ్ద
2. మహామండలేశ్వర వీరమహేశ్వర
3. కోడూపురవర వరేశ్వర సూర్య్యవం
4. శోద్భవ కులతిలక కాస్యపగోత్రక
5. లి(రి)కాలాన్వయ నామాది సమస్తప్ర
6. స(స)స్తిసహితులైన శ్రీమన్మహామం
7. డలేశ్వర కందూరి ఉదయనచోడ మ
8. హారాజులు గోడూరి మున్నూటి సవద
9. ర రావితొట్టి పోతెనాయకి(కు)ని విన్న
10. పము దివ్యచిత్తమున నవధరించి
11. స(శ)కవర్షములు 1079 యగు ఈశ్వర సం
12. వత్స(ర) పుష్య బ. 8. బుధవారమునాటి
13. మకరస(ం)క్రాన్తి నిమిత్తంబున మ
14. ల్లిసెట్టి చేయించిన రావితొట్టి శ్రీ
15. కేశవదేవరకు యిప్పలవాయను
16. స(శ)నివారసిద్ధి మడ్లును యిరుపుట్టి
17. పెట్టు పడ్లసెట్టిచెఱువెనుక అడ్డతూ
18. పు మడ్లును యూరికడపడి డిల
19. ము ముందట పూవుతోట ననాదివెకు
20. నకరము నిచ్చినది కోమటి యిండ్ల
21. నుత్తమము రూక మధ్యమను అడ్డు
22. కోమటియిండ్ల పెండ్లికొడ్కువారు రూ
23. క కూంతువారు రూక యీ కేస(శ)వదేవ
24. ర గుడిస్తా(స్థా)నాపతి దామోదర భట్టులు
25. శ్రీ బహుభిర్వ్వ సుదా దత్తా రాజభిస్స
26. గరాదిభిః యెస్య యెస్య యదాభూమి
27. తస్య తస్య తథాఫలం స్వదత్తాం పర
28. దత్తాం వా యోహరేత వసుంధరా ష
29. ష్టిర్వ్వరుష సహస్రాణి విష్టాయాం
30. జాయతే క్రిమి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ శాసనము

శాసనము - మూలము

1. స్వస్తిశ్రీ మత్త్రైలోక్యమ
2. ల్ల గంగాపురము త్రిభువ
3. నమల్ల బ్రహ్మదేవసెట్టి స (శ)
4. కవర్షములు 1081 ప్ర
5. ప్రమాది సంవత్సర కార్త్తి (క) క
6. సు (శు) 11 వడ్డవ (వా)రము నాండు శ్రీ
7. మద్రాజధాని పానుగంటి పూ
8. బగుడి శ్రీసోమనాత (థ) దే
9. వర శ్రీ కేశవదేవర సన్ని
10. ధానము (ము) న రావితొ ల్త్తి పెగ్గ
11. డ మల్లిసెట్టి చేయించిన శ్రీ కె
12. శవదేవరకు రెండు నందాది
13. వియలకు దనసాదము
14. సవం డము నుం బడికి నడు
15. చుచున్న ముట్టెబోయిన నా
16. యకయ్య కొడుకు కొండె
17. లోనుగా నా చంద్రార్కతా
18. రకము ధారవోసి యిచ్చె
19. శ్రీ బహుభిర్వ్వసుధా దత్తరా
20. జభిః స్సగరాదిభిః యెస్యయె
21. స్య యదాభూమి తస్య తస్యత
22. దాఫలం స్వదత్తం పరదత్తం వా
23. యోహరేతి వసుంధరా షష్టి
24. వ్వర్షరుష సహస్రాణి విష్టా (యాం) జాయ
25. తే క్రిమి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ శాసనము

శాసనము - మూలము

1. స్వస్తి శ్రీమతు సాద
2. ముదండమ రాజ్య సకవ
3. షఁాములు 1082 విక్రమ సం
4. వత్సరము కార్త్తిఁక సు (శు) ॥
5. ఆదివారము నాండు రావి
6. తొఱితి పెగ్గడ మల్లిసెట్టి
7. చేయించిన శ్రీ కేశవ
8. దేవర నన్దా దివియకు
9. నిత్యమానెడు నేఈ ఆచంద్రా
10. కఁాస్థాయు ముట్టబోయిని
11. కొడుకు యెఱగెకు ముప్ప
12. యి మేకలు ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లేపల్లి శాసనము

కందూరి చోడవంశీయులు పశ్చిమ చాళుక్య ప్రభువగు ఆరవ విక్రమాదిత్యుని కాలమున కొలనుపాక ఏడువేలు పాలించు అధికారమును పొంది ఉదయనచోడుని కాలమున కందూరి మండలమున స్థిరపడి, కందూరు చోడులుగా ప్రసిద్ధి కెందుట యేగాక, సువిశాలమైన కందూరి చోడ రాజ్యమును, మహామండలేశ్వరులుగా పాలించినారు, కాకతి రుద్రదేవుని కాలమునుండి కందూరినాడు రాజ్యము క్షీణింపమొదలిడి, రెండవ ప్రతాపరుద్రుని కాలము నాటికి పూర్తిగా పతనమైనది.

శా స న ము

ఈ శాసనము నల్లగొండ మండలములోని దేవరకొండ తాలూకా మల్లేపల్లి చౌరస్తా ప్రక్కనగల కుంట క్రింది చేనిలో పాతబడి యున్నది. శాసనశిలకు చేరువలో శిథిల దేవాలయ చిహ్నములు కనిపించుచున్నవి. పార్వతీదేవి విగ్రహము, నాగములు చెక్కబడిన శిలా ఫలకములు, భిన్నమైన పానవట్టము, నంది శిథిలి ప్రాంతమున కనిపించుచున్నవి. దేవాలయము శిథిలముకాగా, శాసనశిల చెక్కుచెదరక నిలిచియున్నది.

ఆకారాదికములు

శాసనము నల్లసరపు రాతిపైని చెక్కబడినది. అక్షరములు నాలుగు వైపుల చక్కని వరుసలలో చూచుట కందముగ నున్నవి. శాసన శిల పొడవు 5-4"లు. వెడల్పు 1-7"లు. శాసనము నాలుగవ ప్రక్క చెక్కిన అక్షరములు దగ్గర దగ్గరగాను, చిన్నవిగను ఉన్నవి. శాసనాక్షరములు లోతుగా చెక్కబడినవి. పంక్తులలోని అక్షరములు గుండ్రముగా నుండి, అందముగ కనిపించుచున్నవి. శాసనమును చెక్కిన శిల్పి జాగరూకత వహించినట్లు కనిపింపదు. శాసనమున తప్పులు కనిపించుచున్నవి.

శాసనము మొదటి ప్రక్క సూర్యచంద్రుల చిహ్నములు, పానవట్టముతో గూడిన శివలింగము, స్వస్తిక చిహ్నములు, గోవు, లేగ, శంఖము చిత్రించబడినవి. ఇవి యన్నియు శైవ మత సంప్రదాయ. చిహ్నములు. ఈ శాసనము మొదటి ప్రక్క 16 పంక్తులు, రెండవ ప్రక్క 15 పంక్తులు, మూడవ ప్రక్క 15 పంక్తులు, నాలుగవ ప్రక్క 21 పంక్తులు మొత్తము 67 పంక్తులు కలది. ఈ శాసనము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురావస్తుశాఖవారి సిరీస్ నెంబరు 22లో 307వ శాసనముగా నమోదు చేయబడినది,

లిపి

ఈ శాసనమును కందూరి భీమదేవచోడ మహారాజు శక సంవత్సరము 1157లో వేయించెను. శాసనము తెలుగు భాషలో వేయింపబడినది. శాసనాక్షరములు క్రీ.శ. పదమూడవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శతాబ్ది పూర్వార్ధమున తెలుగు దేశమున వెలసిన శాసనాక్షరములను పోలియున్నవి. శాసన లిపి కాకతీయ శాశన లిపికిని కందూరి చోడుల ఇతర శాసనముల లిపికిని సన్నిహితముగా నున్నది. శాసనాక్షరములు ముఖ్యముగా ఉదయనచోడుని పేర్కొను జడ్చర్ల[1] రాచూరు[2] సిరికొండ[3] శాసనాక్షరమువలెను, పానుగల్లు,[4] మామిళ్ళపల్లి[5] గట్టుతుమ్మెన[6] శాసనములలోని అక్షరములను పోలియున్నవి. శిల్పి అజ్ఞతవలన శాసనము చెక్కునపుడు కొన్ని తప్పులు దొరలినవి.

భాష

ఈ శాసనము తెలుగు బాషలో వేయింపబడినది. శాసనారంభమున ఒక్క శ్లోకమును శాసనము రెండవ ప్రక్క పండెండ్రవ పంక్తి నుండి, మూడవ ప్రక్క పదమూడవ పంక్తి వరకు మూడు సంస్కృత శ్లోకములున్నవి. తరువాత స్థానాపతి బిరుదములు, వర్ణన వచనములో నున్నవి. శాసనమున తప్పులు కనిపించుచున్నవి. సాధారణముగ శాసనములందు "సమస్తుంగ శిరశ్చుంబి చంద్రచామర చారవే" అని యుండును. కాని ఈ శాసనమున సమస్తుంగ శిరచంద్ర చంద్రచామర తారవే' అని చెక్కబడినది. అట్లే నగరారంభ బదులుగా నకరారంభ, మూల బదులు ముల.

జయాభ్యుదయాశ్చళ్ళక	—	జయాభ్యుదశ్చళ్యక
సమధిగత	—	శమధిగత
ప్రశస్తి	—	ప్రసస్తి
సహిత	—	శహిత
శ్రీమన్మహా	—	శ్రీమన్మాహా
పుణ్యార్థంబుగా	—	పుణ్యత్తఠంబుగా
శ్రేష్ఠ	—	శ్యేష్ఠ
ఆచంద్రార్క	—	ఆచంద్రాక
పరదత్తాను	—	పరదత్తాంను
స్వదత్త	—	శ్వదత్త
నిష్ఫలం	—	నిఅ్ఫలం

1. Hyd. Arc. Series No. 19. Mn. 12&13
2. "సౌమ్య" ఆంధ్రపత్రిక ఉగాది సంచిక మార్చి 1969.
3. భారతి-ఫిబ్రవరి 1970.
4. Hyd. Arc. Series No. 13-2; P, 96&105-109
5, Hyd, Arc, Series No, 19- Mn, 27
6, Hyd, Arc, Series No, 19 Mn, 11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు నాలుగవ స్థానాపతి గుణశీలాదులు వర్ణించునపుడు "స్వస్తియమనియమ...
శీలగుణ సంపన్న రుం - విబుధజన చింతామణి గళు..............
బుధజన సేవ్య రుం - అంనదాన వినోది గళు...............
అను కన్నడ భాషా సంప్రదాయ వర్ణన మున్నది,

శాసన విషయము

శాసనారంభమున శివుని స్తుతించు శ్లోకమున్నది. ఈ శాసనమును కందూరి భీమదేవ నాడ మహారాజు శక సంవత్సరము 1157 జయ సంవత్సర కార్తిక బహుళ దశమి గురువారము చోడు వేయించెను. కందూరిచోడ రాజుల ప్రశస్తి ఈ భీమదేవచోడ మహారాజునకు చేర్చబడినది. భీమదేవచోడ మహారాజు తనకు పుణ్యము సంప్రాప్తించుటకు శ్రీ పర్వతోత్తర ద్వార శ్రేష్ఠ శ్రీ మహేశ్వర దేవరకు "ఆకం మల్లేపల్లి" గ్రామమును. అంగరంగ భోగధూప దీపనైవేద్యాదుల కాచంద్రార్క స్థాయిగా దానమిచ్చెను. తరువాత వ్యాసగీతా శ్లోకములున్నవి. శ్లోకముల పిదప, యమ నియమ స్వాధ్యానుష్ఠాన జపతప శీలగుణ సంపన్నుండును, విబుధజనసేవ్యుండును అన్నదాన వినోదుండును, కుసుమాస్త్రవివర్జితుండును, పంచాదీక్ష కతిష్టకరుండును, శరణాగత వజ్రపంజరుండును మణిరత్న ఖచిత యుత్తుంగ శ్రీశైల శిఖర సింహాసనారూఢ శ్రీ మహేశ్వర దేవరస్థానాపతి ఓంకారాసి దేవుని" వర్ణనము కలదు.

కాల నిర్ణయము

ఈ శాసనసము కందూరి భీమదేవచోడ మహారాజుచేత శ్రీశైలోత్తర ద్వార శ్రేష్ట మహేశ్వర దేవరకు అకంమల్లేపల్లి గ్రామము దానమిచ్చు సందర్భమున వేయింపబడినది. శాసనము శక సంవత్సరము 1157 కు సమానము క్రి. శ. 1235 నాటికి గణపతి దేవమహారాజు తెలుగుదేశ మంతటిని ఏకచ్ఛత్రాధిపత్యముగ పాలించుచుండెను. అతని సామంతులలో గోనవంశీయులగు రెడ్లు, కందూరు, వర్ధమానపుర ప్రాంతముల నేలుచుండిరి. కందూరి చోడులు నల్లగొండ మండలము లోని పానుగల్లు పట్టణమును రాజధానిగా నల్లగొండ, దేవరకొండ, సూర్యాపేట ప్రాంతములను, కాకతీయుల సామంతులుగా పాలించుచుండిరని శాసనములవలన తెలియుచున్నది. కందూరినాడు ఈ రాజుల ఏలుబడిలో లేకున్నను - ప్రశస్తి మాత్రము కందూరి చోడులనియే యున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆకం మల్లేపల్లి శాసనము

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1. ఓం నమస్తుంగ శిరచుం
2. బి చంద్రచామర చారు
3. వేత్రైలోక్య నగరారంభా
4. మూల[2] స్తంభాయ సంభ
5. వే॥ స్వస్తి శ్రీ జయాభ్యుద
6. శ్చ శ్యకవర్షంబుల॥[3] 1157
7. జయ సంవత్సర కార్తిక బ
8. హుళ దశమియు గురువా
9. రము నాండు॥ స్వస్తి శమధి[4]
10. గత పంచమహాశబ్ద మ
11. హామండలేశ్వర వీరమ
12. హేశ్వర కోడూపూర్వర వరా
13. ధీశ్వర సూర్య్యవంశోద్భవ
14. కులతిలక కాస్యప గో
15. త్ర కరికాలాంన్వయ నామా
16. ది సమస్త ప్రసస్తి శహిత

---

1. నగరారంభ
2. మూల
3. జయాభ్యుదయాశ్చ శ్శకవర్షంబులు
4. సమధిగత
5. ప్రశస్తి సహిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. శ్రీమన్మాహా[1] మండ
2, లేశ్వర కందూరి భీమ
3. దేవచోడ మహారా
4. జులు తమకు పుణ్యా
5. ర్తరంబుగా[2] స్వస్తి శ్రీష్ట
6. వ్వరలో త్తరద్వార శ్రేష శ్రీ
7. మహేశ్వర దేవరకు
8. ఆకంమల్లేపల్లి అంగరా
9. గభోగ ధూపదీపనివే
10. ద్యాలకు ఇచ్చినదత్తి
11. ఆచంద్రార్కస్తాయి
12. గా[3]॥ స్వదత్తం పర
13. దత్తంవా యోహరే
14. తి వసుంధరా శష్టి
15. వర్ష శహస్రాణి[4]

---

1. శ్రీమన్మహా
2. పుణ్యార్థరంబుగా
3. ఆచంద్రార్క స్థాయిగా
4. షష్టింవర్ష సహస్రాణి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1. విష్టాయం జాయతే క్రి
2. మి॥ స్వదత్తం ద్విగుణం
3. పుణ్యం పరదత్తా
4. ం ను[1] పాలనం పర
5. దత్తం హరతే పా
6. పంశ్వ దత్త[2] నిఖ్ఫల
7. ంభలేత్॥[3] ఆదిత్య
8. చంద్రావనిలో నలశ్చ
9. ద్బుమిరాపోహ్రిద
10. యం యయాశ్చ హాశ్చ
11. రాత్రశ్చ యుభమే
12. తి సంధ్య ధమ్మార్గాశ్చ
13. జానాతి నరశ్చ వి త్తం
14. స్వస్తి యమనియ్య
15. మ మనస్వాధ్య ప

---

1. దత్తాను
2. స్వదత్త
3. నిష్ఫలం భవేత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ ప్రక్క

1. దానధారణ యానా
2. యనుష్టాన జపశ
3. మాది శీలగుణస
4. ంపంన్నరుం విబుధజ
5. నచింతామణి గ
6, ళుం బుధజనసేవ్వ
7. రుం అంనదానవి
8. నోదిగళుం కుసుమా
9. త్రవివర్జితరుం ఆకు
10. శిసిద్ధాంత కుటుంబిని నా
11. దరుంనయనాయాక
12. నటి నాట్య రంగ విభూ
13. షణరుం పంచాదిఉ
14. ప్రతిష్టకరుం అనాత
15. నాత[1] రుం షరణాగత
16, వ్రజ[2]రుం మణిరత్నక
17. చిత యుత్తుంగశ్రీశైలసిక
18. ర సింహాశనారుఢ[5] శ్రీమా
19. హెశ్వరదేవరు స్తానాపతి[6]
20. ఓంకార రాసి దేవరు యొక
21. ——————శ్రీ

---

1. అనాథనాథ
2. శరణాగత వజ్రపంకజరుం
3. మణిరత్నఖచిత
4. శ్రీశైల శిఖర
5. సింహాసనారుఢ
6. స్థానాపతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడమటిపల్లి శాసనము

-: ೦ :-

ఈ శాసనము దేవరకొండ తాలూకాలోని పడమటిపల్లి గ్రామము వెలుపలనున్న శిథిల శివాలయ ప్రాంతమునకు దగ్గరనున్న బావిచెంత పడియున్నది. శాసనశిల పెద్దది. రెండు ప్రక్కల చెక్కబడినది. పడమటిపల్లి, దేవరకొండ కల్వకుర్తి మార్గములో దేవరకొండకు ఎనిమిదిమైళ్ళ దూరములోనున్న గ్రామము. పడమటిపల్లి, తూర్పుపల్లి పూర్వము పెద్దపట్టణముగా నుండెను. ఈ రెండు గ్రామములలో శిథిలములైన దేవాలయములు, మంటపములు, ఇండ్లపునాదులు బావులు కనిపించుచున్నవి.

ఈ శాసనము తెల్లరాతిపై చెక్కబడినది. శాసనారంభమున సూర్యచంద్రుల ప్రతి బింబములు పానవట్టముతో గూడిన శివలింగము, చెక్కబడినవి. శాసనమున మొదటి ప్రక్క 18 పంక్తులు, రెండవ ప్రక్క 7 పంక్తులు మొత్తము 25 పంక్తులున్నవి.

శాసనాక్షరములు పదమూడవ శతాబ్ది పూర్వార్థమున వెలసిన తెలుగు శాసనములలోని అక్షరములను పోలియున్నవి. శాసనాక్షరములు కొన్ని పెద్దవిగను, కొన్ని చిన్నవిగను, చెక్క బడినవి. శాసనారంభమున శ్లోకము లేదు. ఇది తెలుగు శాసనము. శాసనాంతమున వ్యాసగీతా శ్లోకమున్నది. ఇందు ద్విత్వాక్షరములు, సంయుక్తాక్షరములు, 'ర' పొల్లునకు పూర్వాక్షరము ద్విత్వముగను వ్రాయబడినవి.

కందూరి భీమదేవచోడ మహారాజు శ్రీ పర్వత శ్రీ మల్లినాథదేవరకు పడమటిపల్లి లోని ఆకుతోటను దానమిచ్చు సందర్భమున ఈ శాసనమును వేయించెను. కందూరి చోడవంశ ప్రశస్తికల శాసనమిది. శాసనము శకసంవత్సరము 1157 లో అనగా క్రీ. శ. 1235 లో వేయించి నట్టిది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడమటిపల్లి శాసనము

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1. స్వస్తి శ్రీజయశ్చా
2. భ్యుదయాశ్చ శక
3. వర్షంములు 1157 అ
4. గు మన్మధ సంవత్సర చై
5. త్రశుద్ధ 1 గు॥ స్వస్తి సమ
6. ధిగత పంచమహా
7. శబ్ద మహామండలేశ్వ
8. ర వీరమహేశ్వర కోడూ
9. ప్పూఁరవరాధీశ్వర సూ
10. య్యఁవంశోద్భవ కులతిలక
11. కాశ్యపగోత్ర కరికాలాన్వ
12. య నామాది సమస్త ప్రశస్తి
13. సహితం శ్రీ మన్మహా మండ
14. లేశ్వర కందూరి భీమదేవ
16. చోడ మహారాజులు శ్రీ
16. పవ్వఁతం శ్రీ మల్లినాథ
17. దేవరకు శ్రీ పడమటి
18. పల్లిరమోస ఆకుతోంటను

రెండవ ప్రక్క

1. ఆచంద్రాక్కఁ స్థాయిగా
2. ఇచ్చిన దత్తి నడుపున
3. ది। స్వదత్తం పరదత్తం
4. వా యోహారేతి వసుం
5. ధరా షష్టివ్వఁషఁ స
6 హస్రాణి విష్టాయాం
7. జాయతే క్రిమి॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదంపల్లి శాసనములు

శాసనము

నల్లగొండ మండలములోని దేవరకొండ తాలూకా కేంద్రమునకు పదిమైళ్ళ దూరమున ఇదంపల్లి గ్రామమున్నది. గ్రామమునకు నాలుగు ఫర్లాంగుల దూరమున వాగు దగ్గరి చేనిలో రెండు శాసనములు చెక్కబడిన శిలయున్నది. ఇందు కందూరి ఉదయాదిత్య చోడమహారాజు వేయించిన శాసనము, ఒకటి, రెండు వైపులను, మూడు నాలుగు వైపుల చెఱకు బొల్లయరెడ్డి వేయించిన శాసనమును చెక్కబడినవి.

ఆకారాదికములు

ఇదంపల్లి గ్రామమునకు నాలుగు ఫర్లాంగుల దూరమున నున్నవాగు యొడ్డునగల చేనిలో ఈ శాసనశిల పడియున్నది. ఇది నల్లసరపురాతిపై చెక్కబడినది. ఈ శాసనశిల మొదటి ప్రక్క పానవట్టముతో గూడిన శివలింగము, రెండవ ప్రక్క నంది చెక్కబడినవి. శాసనశిల నాలుగవ ప్రక్క సూర్యచంద్రుల ప్రతిబింబములు కలవు శాసనశిల పొడవు 4'-4''లు వెడల్పు 1'-2.5''లు. శాసన శిఖరము పొడవు 6''లు.

శాసనశిల మొదటి ప్రక్క 19 పంక్తులు
,, రెండవ ప్రక్క 21 ,,
,, మూడవ ప్రక్క 20 ,,
,, నాలుగవ ప్రక్క 20 ,,

మొత్తము 80 పక్తులుగల రెండు శాసనము లీశాసన శిలపై చెక్కబడినవి. ఇందొక్కొక్క శాసనము నలుబది పంక్తులతో గూడి యున్నది.

లిపి

ఈ శాసనములందాంధ్రదేశమున పదమూడు పదునాలుగు శతాబ్దములందు వాడుకలో నున్న తెలుగు లిపి వాడబడినది. లిపి చక్కగాను, అందముగాను కనిపించుచున్నది. ఈ శాసనములలో మొదట శివునిస్తుతించు శ్లోకములున్నవి. కందూరి ఉదయాదిత్య దేవచోడమహారాజు వేయించిన శాసనము శ. సం 1157 నాటిది. రెండవ శాసనము చెఱకుబొల్లి రెడ్డి వేయించినది. ఈ శాసనమున సంవత్సరము, తిథివార నక్షత్రాదులు పేర్కొనబడలేదు. కాని చెఱకు వంశీయులకు సంబంధించిన శాసనములు ఈ ప్రాంతమున కనిపించుచున్నవి. ఈ శాసనమున పేర్కొనబడిన బొల్లిరెడ్డి వంశీయుల శాసనములు, అమరాబాదు, కల్వకుర్తి ప్రాంతములందున్నవి. ఈ శాసనశిలపై చెక్కబడిన రెండు శాసనముల లిపులలో వ్యత్యాసము కనిపించుచున్నది. బొల్లి రెడ్డిశాసనము, ఉదయా దిత్యదేవ చోడమహారాజు వేయించిన శాసనము తరువాతిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాష

ఈ రెండు శాసనములందు తెలుగు భాష వాడపడినది. ఇందు ద్విత్వాక్షరములు, సంయుక్తాక్షరములు, పొలు 'ఁ', పూర్ణానుస్వారము వాడబడినవి. మొదటి శాసనము చివర రెండు శ్లోకములున్నవి.

ఈ శాసనములందు

గోడూప్పుఁర	—	గోడూర్పుర
సూయ్యుఁ	—	సూర్య
సవ్వుఁనమస్యంబుగా	—	సర్వనమస్యంబుగా
గంగకఱుతం	—	గంగాకఱుత-ఆదులలో

'ఁ' పూర్ణాక్షరము ద్విత్వముగను, పూర్ణానుస్వారమును వ్రాయబడినవి.

శాసనముల విషయము

శ. సం. 1157లో కందూరి ఉదయాదిత్య దేవచోడ మహారాజు వేయించిన శాసనమున ఉదయాదిత్య దేవచోడ మహారాజుకు కందూరి చోడుల ప్రశస్తి చేర్చబడినది. శ. సం. 1157 మన్మథ సంవత్సర భాద్రపద బహుళ ఏకాదశి ఆదివారమునాడు ఉదయాదిత్య దేవచోడ మహారాజు, తమతండ్రి సోమనాథదేవరకు. పుణ్యముగా నల్ల దామపల్లిని మహేశ్వర దేవరకు అంగరంగ భోగములకు ధూపదీప నైవేద్య తాంబూలాదులకు సర్వనమస్యంబుగా ధారవోసి ఇచ్చెను. ఈ ధర్మమునకు విఘ్నము కల్గించిన వారు గంగ దగ్గఱ పశువులను. బ్రాహ్మణులను చంపిన పాపమును పొందుదురనియు శాసనమున జప్పబడినది. శాసనాంతమున "స్వదత్తం" అది రెండు శ్లోకములున్నవి.

చెఱకు బొల్లిరెడ్డి వేయించిన శాసనమున మొదట శివుని స్తుతించు శ్లోకమును, తరువాత శాసనము వేయించిన బొల్లిరెడ్డి బిరుదములున్నవి. బొల్లి రెడ్డి ఈ శాసనమున "సమస్త గుణగణాభరణ, పతిహిత చరణ, రణరంగ భైరవ, వైరిభకంఠీరవ శరణాగత వజ్రపంజర వీరావతార, చాములూరి పురవరాధీశ్వర—సుజనైకమిత్ర, పరాంగానాపుత్ర" అని వర్ణింపబడినాడు. చెఱకు బొల్లి రెడ్డి మహేశ్వర దేవరకు, అంగరంగ భోగములకు, నైవేద్యమునకు ఇచ్చిన దత్తిని తెలుపు శాసనమిది.

కాల నిర్ణయము

ఈ శాసనములలో చెఱకుబొల్లిరెడ్డి వేయించిన శాసనమున శక సంవత్సరముగాని, ప్రభవాది సంవత్సరముల పేర్లుగాని మాస, తిథి వారములుగాని పేర్కొనబడలేదు. చెఱకువంశీయుల శాసనములబట్టి ఈ శాసనమున శ. సం. 1175 ప్రాంతమున వేయింపబడినట్లు భావింపవచ్చును. ఇక కందూరి ఉదయాదిత్య చోడమహారాజు వేయించిన శాసనము శ. స. 1157 నాటిది. అనగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రీ. శ. 1235లో వేయించినట్టిది. మల్లేపల్లి శిలాశాసనము గూడ క్రీ. శ. 1235 నాటిదే. ఒకే కాలమున ఇద్దరు రాజులొకే సంవత్సరమున వేర్వేరు శాసనములను వేర్వేరు ప్రాంతములందు వేయించినట్లు తెలియుచున్నది. మల్లేపల్లి శాసనమును వేయించిన భీమదేవ చోడమహారాజు, ఇదంపల్లి శాసనమును వేయించిన ఉదయాదిత్య దేవచోడ మహారాజు. భీమగోకర్ణులవలె అన్నదమ్ములై ఇద్దరును కలిసి పరిపాలనా వ్యవహారములు చూచుచుండిరని భావింపవచ్చును. భీమదేవచోడ మహారాజు శాసనమునందాతని తండ్రిపేరు పేర్కొనబడలేదు. కాని ఇదంపల్లి శాసనమును వేయించిన ఉదయాదిత్య దేవచోడ మహారాజు తండ్రిపేరు సోమనాథదేవచోడ మహారాజు. ఇదంపల్లి శాసనము ననుసరించి కందూరి చోడులలో ఇద్దరు ఉదయాదిత్యచోడనామధేయు లున్నట్లు తెలియుచున్నది.

ఇదంపల్లికి దగ్గరలోనున్న పడమటిపల్లి గ్రామము వెలుపల దేవాలయము దగ్గరలోనున్న బావివద్ద కందూరి భీమదేవచోడమహారాజు వేయించిన శ.సం. 1157 నాటి శాసనమీ సంపుటిలో చేర్చబడినది. భీమ గోకర్ణ చోడ మహారాజులు మొదటి ఉదయనచోడ మహారాజు కుమారులు. వీరిద్దరు కలిసి రాజ్యమేలినట్లు మామిళ్ళపల్లి శాసనము1 వలన తెలియుచున్నది. అట్లే భీమ ఉదయాదిత్య దేవచోడులు కలిసి కందూరిచోడ రాజ్యమును పాలించియుందురు. ఇట్లు అన్నదమ్ములు కలిసి ఏక కాలమున రాజ్యము పాలించుట ఈ కందూరి చోడులలోనే కనిపించును—

1. Hyd. Arc. Series No. 19. Mn. 27

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదంపల్లి శాసనము

ఉదయాదిత్య దేవచోడుని శాసనము

శాసనము - మూలము

శాసనము - మొదటి ప్రక్క

1. ఓం నమస్తుంగ శిర
2. శ్చుంబి చంద్రచామ
3. ర చారవే త్రైలోక్య నగ
4. రారంభ మూలస్తం
5. భాయి శంభవే స్వస్తి స
6. మధిగత పంచమహా
7. శబ్ద మహామండలే
8. శ్వర వీరమాహెశ్వర
9. గోడూప్పుర్ర వరా
10. ధీశ్వర సూయ్యర్వం
11. శోద్భవ కులతిలక
12. కాశ్యపగోత్ర కరి
13. కాలాన్వయ నామాది
14. సమస్త ప్రశస్తి సహితం శ్రీమ
15. న్మహా మండలేశ్వర కం
16. దూరి ఉదయాది
17. త్య దేవచోడ మహా
18. రాజులు 1157 గు మ
19. న్మధ సంవత్సర భాద్రప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. ద బహుల 11 ఆదివారం
2. నం దమతండ్రి సోమనాథ
3. దేవరకుం బుణ్యంముగా
4. నల్లదామపల్లి ప్రోలు శ్రీమ
5. హేశ్వర దేవరకు నంగ
6. భోగ రంగభోగ ధూపదీప
7. నై వేద్య తాంబూలాదుల
8. కు సర్వ్వ నమస్యంబుగా
9. ధారవోసి ఇచ్చిరి దీ
10. నీ ఎవ్వరేనిం దప్పు చింతి
11. ంచినవారు గంగ్గకఱుతం బ
12. సులం బ్రాహ్మలా జంపిన పాపా
13. నం బోయిన వారు॥ స్వదత్తంప
14. రదత్తం వా యోహరేతి వసు
15. ంధరా షష్టివ్వర్షః సహస్రాణి
16. విష్టాయాం జాయతే క్రిమి
17. స్వదత్తం పరదత్తంవా
18. హరథూమం నరా
19 ధిప ప్రపద్యంతు య
20. శాలం నరకేదుఃమే
21. ణసం॥ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇదంపల్లి శాసనము

చెఱకు బొల్లిరెడ్డి శాసనము

మూడవ ప్రక్క

1. ఓం నమస్తుంగ శిర
2. శ్చుంబి చంద్రచామ
3. ర చారవే త్రైలోక్య
4. నగరారంభ మూల
5. స్తంభాయ శంభవే
6. స్వస్తి సమస్త గుణ
7. గణాభరణ పతి
8. హిత చరణ ర
9. ణరంగ భైరవ
10. వైరికంఠీరవ
11. శరణాగత వజ్రపంజర
12. వీరావతారపి చాము
13. లూరి పురవరాధీ
14. స్వర[1] పరమహేశ్వ
15. ర సకలహారుద
16. ప్ర—డ్ల రేక రేవ ది
17. త విజయలక్ష్మి
18. కమనిమల్ల భ
19. యలోభ మల్లభ
20. సుజనైక మిత్ర

---

1. పురవధీశ్వర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ ప్రక్క

1. పటాంగనాపు
2. త్ర పరమగాంగే
3. య నామాది సమ
4. స్త ప్రశస్తి సహితం
5. శ్రీమతు సామం
6. త చెఱుకుబొల్లి రె
7. డ్డి శ్రీ మహేశ్వరదేవ
8. రకు అంగరంగభోగము
9. కు నివేద్యతంబు
10. సర్వ్వసమస్యంబుగ ధారవో
11. సి యిచ్చిన దత్తి దీనె
12. వా రినిం జెఱ్చినవారు
13. గంగకఱ్తకవిల జ
14. ంపినందు పసుల బ్రా
15. హ్మలం జంపినందు త
16. నయిరుసురుల వారు
17. సినవందు।। స్వదత్తం
18. పరదత్తంవా యోహరేతి
19. వసుంధర షష్టివర్ష సహస్రాణి
20. విష్టాయాం జాయతే క్రిమి।।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగా మోతుకూరు శాసనము

శాసనము

ఈ శాసనము నల్లగొండ మండలములోని మిర్యాలగూడ తాలూకా అగామోతు కూర గ్రామమునగల శివాలయమున నున్నది. కందూరిచోడ వంశమునకు చెందిన రామనాథ దేవచోడ మహారాజు వేయించిన శాసన మిది. నునుపుగా చెక్కబడిన శిలా స్తంభము నాలుగు వైపుల ఈ శాసనము చెక్కబడినది. అగామోతుకూరు గ్రామము మిర్యాలగూడ నల్లగొండ రోడ్డులో మాడ్గులపల్లి గ్రామము నుండి, ఆరుమైళ్ళ దూరమున నున్నది.

ఆకారాదికములు

ఈ శాసనము తెల్లరాతిపై నాలుగు వైపుల చెక్కబడినది. శాసనశిల భూమిలో పాతబడినది. శాసనమున్న ఆలయమున శివలింగము, అంజనేయస్వామి విగ్రహములున్నవి. శాసనము మొదటిప్రక్క గణపతి విగ్రహము, రెండవ ప్రక్క పానవట్టముతో గూడిన శివలింగమును, మూడవప్రక్క ఆవు-లేగ నాలుగవప్రక్క సూర్యచంద్రుల ప్రతిబింబములు చెక్కబడినవి. శాసనము మొదటిప్రక్క 25 పంక్తులు, రెండవప్రక్క 30 పంక్తులు, మూడవప్రక్క 33 పంక్తులు నాలుగవ ప్రక్క 16 పంక్తులు మొత్తము 104 పంక్తులలో శాసనమున్నది. శాసనారంభమున శ్లోకములులేవు. శాసనాంతమున ధానఫలమును, దానమునకు వ్యతిరేకముగా నడచినవారికి గలుగు పాప ఫలమును తెలుపునట్టి శ్లోకములున్నవి.

లిపి

తెలుగుదేశమున పదమూడవ శతాబ్ది ఉత్తరార్థమున వాడుకలోనున్న తెలుగు లిపి ఈ శాసనమున వాడబడినది. శాసనము కాకతీయుల శాసనముల పద్ధతిని వేయింపబడినది. ఈ శాసన లిపి, పిల్లలమర్రి[1] బూర్గుగడ్డ[2] ఇర్విన్ బొల్లేపల్లి[4] శాసనముల లిపిని పోలియున్నది. శాసనమున ద్విత్వాక్షరములు, పూర్ణానుస్వారము. "౬" వాడబడినవి. శాసనాక్షరములు కొన్ని వరుసలలో పెద్దవిగాను, మరికొన్ని వరుసలలో చిన్నవిగాను, చెక్కబడినవి. శాసనారంభమున పెద్దపెద్ద అక్షరములతోను, శాసనాంతమున చిన్నచిన్న అక్షరములతోను, వరుసలు కనిపించును. ఒకటి, రెండు, మూడు ప్రక్కలలోని చివరి పంక్తులలోగల అక్షరములు, చిన్నవిగా చెక్కబడినవి.

---

1. తెలంగాణ శాసనములు Vol. 1 కాకతీయ శాసనములు.
2. ''
3. భారతి-జూన్ 1969.
4. భారతి-మార్చి 1969.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా ష

ఈ శాసనము తెలుగుభాషలో వేయింపబడినది. శాసనాంతమున శాసవమును పాటించిన వారికి కలుగు పుణ్యమును. పాటింపని వారికి కలుగు పాపమును, మూడుశ్లోకములలో జెప్పబడినవి. శాసనము మొదటిప్రక్క ఐదవ పంక్తిలో "సమధిగత" బదులు "సమధిగజ" అని చెక్కబడినది.

పంచ మహా శబ్ద	—	పంచ్చమహాశబుద
కాకతీయ	—	కాకెతియ్య
సేయుచుండగాను	—	సేయుచుండ్డంగాను
సిధ్యర్థము	—	సిద్య ర్త్థము
చిన్నాలు	—	సిన్నాలు
సర్వమాన్యము	—	సవ్వర్మాన్యము

ఈ శాసనమందు కొన్ని నేడు వాడుకతోలేని పదములున్నవి. ముయ్యడ పెరుగు, సిన్నాలు, ముయ్యడనేయి ఇత్యాదులు ముఖ్యమైనవి. తెలుగు భాషకు సంబంధించిన విశేషము లెక్కువ లేకున్నను, శాసనమువలన ఆనాటి ఆంధ్రుల సాంఘిక విషయములను కొంతవరకు తెలిసికొనుట కవకాశమున్నది, దేవాలయములకు రాజులుకాని, భక్తులుగాని, దానమిచ్చునప్పుడు కట్టడిగా, అనేక వస్తువులను, దేవర అంగ రంగ దూప దీప నైవేద్యములకు జెందునట్లు శాసనబద్ధము గావించి చక్కని యేర్పాట్లు చేయుచుండిరి. ఈ శాసనమునగల యేర్పాట్లట్టివే యని తెలిసికొనవచ్చును.

శాసన విషయము

ఈ శాసనమును కందూరి రామనాథ దేవచోడమహారాజు శకవర్షము 1204 చిత్రభాను వైశాఖశుద్ధ సప్తమీ గురువారమునాడు తన తండ్రిపేర వీరమల్నాథదేవరను ప్రతిష్ఠచేసి తనకు ధర్మార్థముగా దేవరకు అంకరంగ భోగాది సమస్త ప్రయోజనములు కలుగునట్లు అనేక వృత్తులను పెట్టు సందర్భమున వేయించెను. శాసనారంభమున కాకతి రుద్రమదేవి ప్రశంస కలదు. కందూరి రామనాథదేవచోడ మహారాజునకు కందూరి చోడవంశీయుల ప్రశస్తి చేర్చబడినది. కందూరి చోడవంశీయులకు సంబంధించిన శాసనములలో మొదటి శాసనము తొండరస చోళ మహారాజు వేయించిన కొలనుపాక శాసనము[1] ఈ వంశీయులకు సంబంధించిన శాసనములలో చివరి శాసనమిప్పటికి ఈ అగమోతుకూరు శాసనమేయని భావింపవచ్చును—

1. A.P. Govt. Arch Series No. 3. Ng. 48.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాల నిర్ణయము

ఈ శాసనము కందూరి రామనాథదేవచోడ మహారాజు శ. సం. 1204 చిత్రభాను సంవత్సర వైశాఖశుద్ధ సప్తమీ గురువారమునాడు వేయించెను. శ. సం. 1204 క్రీ.శ. 1282వ సంవత్సరమునకు సమానము. మల్లెపల్లి, ఇదంవల్లి, పద్మటిపల్లి శాసనములు, శ. సం. 1157లో వేయింపబడినవి. తరువాత ఈ అగామోతుకూరు శాసనము మాత్రమే లభించినది. భావి పరిశోధనలవలన మరికొన్ని శాసనములు లభించినయెడల కందూరి చోడరాజుల సమగ్ర చరిత్ర తెలిసికొనుట కవకాశమేర్పడును. ఈ శాసనకాలమునాటికి ఆంధ్రదేశము నేకచ్ఛత్రాధిపత్యముగా కాకతి రుద్రమ పాలించుచుండెనని భావింపవచ్చును. కాకతి రుద్రమ రుద్రమహాదేవులుగా ఈ శాసనమున పేర్కొనబడినది. ఈ శాసనకాలమునాటికి కంచూరి చోడులు పానుగల్లు మండల ప్రాంతమును మాత్రమే కాకతీయుల సామంతులుగా పాలించుచుండిరని భావించవచ్చును. ఈ శాసనమున పేర్కొనబడిన కొన్ని పదము లానాటి ప్రజాజీవితమును తెలుపును—

మఱుతురు = నివర్తనము = ఇరువది దండముల ప్రమాణముగల భూమి = లేక రెండు వందల హస్తముల పరిమితిగల భూమి.

నిత్యపడ్లు = ప్రతిరోజు దేవాలయమునకు సమర్పించు కట్టడి వస్తువులు, నైవేద్యాదులు.

ముయ్యడ = మూడు అర్ధలు— లేక ఒకటిన్నర.

మేలోగిరాలు - మేలైన ఆహార పదార్థములు లేక భోజనము (నైవేద్యముగ నిర్ణయించినవి).

మాడ = అర్ధదీనారము లేక పది రూపాయలు.

వ్రిత్తులు, వృత్తులు = దేవుని సేవకు ఇచ్చు భూములు.

అంగరంగ భోగములు = మూలస్థాన దేవరకు ఉత్సవిగ్రహములకు, స్నానవసనాభరణ గంధపుష్ప ధూపదీప నైవేద్యాది వైభవములు...మరియు గీత వాద్య నృత్యాది వైభవములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగా మోత్కూరు

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1. స్వస్తి శ్రీమన్మహామండ్డలే
2. శ్వర కాకెతియ్య రుద్రమహా
3. దేవులు సుఖసంకథానినో
4. దంబులం బ్రిథివిరాజ్యంబు సే
5. యుచుండంగాను స్వస్తి సమధిగజ[1]
6. పంచ్చమహాశబుద మహామం
7. డ్డరేశ్వర వీరమహేశ్వర కోడూరి
8. పురవరాధీశ్వర సూయ్యవంశోద్భవ
9. కులతిలక కాస్యపగోత్ర కరికాలా
10. న్వయ నామాది ప్రశస్తి సహితం
11. శ్రీమన్మహామండ్డలేశ్వర కందూరి రా
12. మనాథదేవ చోడమహారాజులు
13. శకవరుషములు 1204 అగు చిత్ర
14. భాను సంవత్సర వైశాఖశుద్ధ 7 గు।
15. నాండు తమతండ్రి పేరటను వీరమల్నా
16. థ దేవరంబ్రతిష్ట సేసి తమకు ధమ్మార్
17. ర్థముగాను అంరంగ భో
18. గాది సమస్త ప్రయోజన సి
19. ద్ధ్యర్త్థము[2] ఆచంద్రార్క్కతా
20. రకముగాను సర్వ్వమాన్యముగా
21. నుం బెట్టిన వ్రిత్తులు నీరునేల పొల
22. ము మ్రోంతుకూరను ముంకనాయి
23. నిచెఱ్వు వెనకను ఊటపొలమున
24. ను కుంట్టచేను రె1 = అకత్తువను క్రిం
25. దికాల్వను రె॥ మీందికాల్వను రె 2

---

1. సమధిగత
2. సిద్ధ్యర్త్థము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. కొఱనిలును లోకసముద్రానను
2. తిప్పకాల్వను రె॥ వెలి వొలము
3. చంద్రుతిప్పను రె॥ 2 బొంమకం
4. ట్టను కొమరినాయని చెఱువె
5. నకను రక్కసలసాయను రె। ఇదా
6. లకు సుంకమందు దేవరాయం
7. మాడను వీసామున్ను ఇంతపట్టు
8. న్ను డిగిరాలకున్ను దీపాల
9. కూను। రంగ్గభోగానకు నూంక
10. నా ఇని చెఱువెనకను ఏపూరి
11. బ్రాహ్మని చేత క్రయముగొం
12. నది రె॥ బొంమ్మకంట్టను సూ
13, రెడి లోకసముద్రానను క్రింద్ది
14. కాల్వను రె॥ ప్రమాదీచ సంవత్సరమా
15. ఘు బ 14 గు నాండు శ్రీపర్వ్వతంమీం
16. దను పాతాళగంగ్గలోను ధారవోసిం
17. ద్ది నూంకనేని చెఱువెనక ఊటపొలము
18. నను। బొంమకంటను సూరెడ్డి లోకస
19. ముద్రం వెనకను రె। రుద్రమకాల్వను రె॥ మోం
20. తుకూరను నీరునేల పొలమును దేవరాయ
21. ము మఱుతురు చింనాలును వెలివొలము
22. నేను పుట్టి చింన్నాలూను। తాడూరు
23. పాలకు మాడను రెండు వీసాలూను
24. రంగ భోగానకు బొంమకంటను
25. నీరునేల పడివ రాయము మఱు
26. తురు నీరు నేలాను వెలివొలానను
27. పుట్టి చింన్నాలూను। దీపాలకు దో
28. సపాడన పెదకాలువను సర్వ్వ
29. మాన్యముగాను తెంతుమఱు
30. తురులున్ను నీరునేలాను। గుగ్గి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1. లానకుం ద్రానకూ విడము మంచి పో
2. ంకలకుంను మంచాకులకూ కప్పూర
3. రానకూను కస్తూరికిని యింగువు మిరి
4. యాలకూను పువుతోంటవాని జీ
5. తమూను పిండివంటకూను
6. ముప్పవురాన సర్వమాన్యము
7. గాను రెండు మ
8. ఋతురు సేను నీరునేలాను
9. దీపాలకు మ్రోంతు
10. కూరను ఆకుందొంటరికి దేవ
11. రాయము మూడ రెండు వీసాలు
12. ంను। మ్రోంతుకూరి పడుమటి
13. పానుగంటితెరు వుత్తరానను
14. తాంబట్టింపిన మామిండి
15. తోంట అంగరంగ భోగాన
16. కుంను। అంగభోగానకు చలి
17. వందిరి కుంటతూప్పర్ణనను వెలి
18. వొలము రెండుపుట్లు నేనున్న
19. యింతవట్టు ప్రిత్తులుంను యి
20. చ్చిరి।। ఆ స్థానపతులు దేవర
21. కు నడిపి నిత్యపడ్లు । రాజనపు
22. బియ్యము ముత్తుము పె
23. సలు ముయ్యడ । నేయి మూ
24. ండుతవ్వలు । రెండు పిండివంట
25. లున్న । పాసముంను । పది మేలో
26. గిరాలుంను । ముయ్యడపెరుగు
27. ంను । మిరియాలు-రెండుం
28. ను । యింగువు మూడు సిన్నాల ఎ
29. త్తున్న । మంచిపోంకలు పదేనుం
30. ంను । మంచాకులు నలుపదేను
31. గంధము ఎండాదికి యిరువయి
32. తులములుంను। కస్తూరికిని కప్పు
33. రమూను ఈ ధర్మ దప్పక నడిపేది।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ ప్రక్క

1. ఈధర్మము ప్రతిపాలించిన వారి
2. కి ననంత పుణ్యమవును। ఈ ధర్మ
3. మునకు బాధసేయువార్కి పంచమ
4. హాపాతకము లవును॥ అది
5. అట్టిదకదా పెద్దలవచనములు
6. స్వదత్తాం పరదత్తాంవా యోహ
7. రేతి వసుంధరాం। షష్టిర్వర్షస
8. హస్రాణి విష్టాయాం జాయతే క్రిమి
9. శత్రుణోపి కృతోధర్మః పాలనీయ్య ప్రయ
10. త్నతః శత్రురేవభవేచ్ఛత్రు ధర్మశత్రున్న కస్య
11. చిత్॥ సామాన్యోయంధర్మసేతుం
12. నృపాణాం కాలే కాలే పాలనీయో భవ
13. ద్భిః। సర్వానేతాన్భావినః పార్థివేం
13. ద్రాన్భూయోభూయో యాచతే రా
15. మచంద్రః॥ మంగళ మహా శ్రీ శ్రీ
16. శ్రీ — — —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెరూరు శాసనములు

శాసనములు :-

నల్లగొండ మండలములోని మిర్యాలగూడ తాలూకాలోనున్న పెరూరు గ్రామమున శ్రీ స్వయంభూ సోమేశ్వరాలయమున మూడు శిలా శాసనములున్నవి. అందొక శాసన శిలపై నాలుగు ప్రక్కల తొమ్మిది శాసనములు చెక్కబడినవి. శాసన శిల మొదటిప్రక్క చాళుక్య విక్రమవర్షములు 44లో వేయింపబడిన కన్నడ శాసనమున్నది. రెండవ ప్రక్క చాళుక్య విక్రమవర్షములు 44లో వేయింపబడిన రెండు కన్నడ శాసనములును, శకవర్షము 1212లో వేయింపబడిన తెలుగు శాసనమును, మూడవప్రక్క చాళుక్య భూలోకమల్లుని కాలపు మూడు తెలుగు శాసనములును, రెండవ జగదేకమల్లుని కాలపు తెలుగు శాసనమును చెక్కబడినవి. నాలుగవవైపు మహామండలేశ్వర కందూరి భీమనచోడ మహారాజును పేర్కొను తెలుగు శాసనమున్నది. ఇట్లొకే శాసనశిలపైని వివిధకాలములకు, వివిధభాషలకు సంబంధించిన శాసనములు మనకచ్చటచ్చట కనిపించుచున్నవి. ఇట్టి శాసనములను, మహారాజులు, వారి సామంత మాండలికులు, దండనాధులు, బంట్లు వేయించినట్లు కనిపించుచున్నది.

ఈతొమ్మిది శాసనములు చెక్కబడిన శిల అన్నివైపుల పగిలిపోవుటవలన, అక్షరములచ్చటచ్చట చెడిపోవుటవలనను, రెండు శాసనము లసంపూర్ణముగ నున్నవి.

పెరూరు నాగార్జునసాగర్ కు పన్రెండు మైళ్ళ దూరములోనున్న గ్రామము. ఈ గ్రామమునగల సోమేశ్వరాలయ మతి ప్రాచీనమైనది. ప్రతి సంవత్సరము శివరాత్రి మహోత్సవము లిచట జరుగును. చుట్టుప్రక్కలమన్న గ్రామములనుండియు, దేవరకొండ, మాచర్ల మిరియాలగూడెం పట్టణములనుండియు భక్తు లీయుత్సవములలో పాల్గొనుటకు వచ్చెదురు. పెరూరు సుప్రసిద్ధ క్షేత్రమైన ఏలేశ్వరమున కిరువది మైళ్ళ దూరములో నున్నది. ఏలేశ్వరము నాగార్జునసాగర జలముత మునిగిపోయినది.

కృష్ణానదికి ఉపనదియైన అహల్యానది యొద్దున పెరూరు గ్రామమున్నది. నల్లగొండ-నాగార్జునసాగర్ రోడ్డుపై అహల్యానది రోడ్-డాం, ప్రక్కనుండి పెరూరు చేరుటకు సమితి రోడ్డుకలదు. పెరూరు అహల్యానది రోడ్ డాం నుండి మూడుమైళ్ళ దూరములో నున్నది. ఈ గ్రామము పెద్దవూర సమితిలోనిది. అహల్యానదిని స్థానికులు 'హాల్యా' నదియని వ్యవహరింతురు.

ఆకారాదికములు :-

ఈ శాసనములుగల శిల నల్లరాతిలో మలచబడినది. శాసనము మొదట ప్రక్క సూర్య చంద్రుల చిహ్నములు, నంది, పానపట్టముతో గూడిన శివలింగము, ఆవు, లేగ చిహ్నములున్నవి. శాసన శిల ఎత్తు ఎనిమిది అడుగులు, వెడల్పు 2.5 అడుగులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya.Samaj Foundation Chennai and eGangotri

శాసనశిల క్రింది భాగము పగిలిపోయినది. రెండవప్రక్క మధ్యభాగము, క్రింది భాగము పగిలినది. మూడు నాలుగువైపుల శిలామధ్యభాగను పగిలినది. శాసనశిల అంచులు సైతము పగిలి అక్షరము లగుపడకుండ నున్నవి. కొన్ని అక్షరములు సష్టాస్పష్టముగనుండి చదువుటకు వీలులేకుండ నున్నవి. శాసనశిల మూడవప్రక్క అక్షరములు చెదరిపోవుటవలన చదువుటకు వీలుకాలేదు.

శాసనాక్షరములు నల్లసరపు రాతిపై చక్కగా చెక్కబడినవి. ప్రభుత్వశాసన పరిశోధన శాఖవారి శాసనముల ప్రతిబింబములను రెండు సంవత్సరములకు పూర్వము తీసికొనిపోయినట్లు తెలిసినది. ఈ శాసనశిలపై చెక్కబడిన శాసనముల లిపికిని భేదము కనిపించును.

శాసనములలో ఈక్రింది సంఖ్యలమేర పంక్తులున్నవి.

మొదటి శాసనము	—	49	పంక్తులు
రెండవ శాసనము	—	34	,,
మూడవ శాసనము	—	12	,,
నాలుగవ శాసనము	—	14	,,
ఐదవ శాసనము	—	23	,,
ఆరవ శాసనము	—	10	,,
ఏడవ శాసనము	—	11	,,
ఎనిమిదవ శాసనము	—	10	,,
తొమ్మిదవ శాసనము	—	46	,

మొత్తమీశాసనములలోని వరుసల సంఖ్య 209.

లిపి :-

ఆంధ్రదేశమున 12, 13, శతాబ్దులలో వాడుకలోనున్న కన్నడాంధ్ర, తెలుగులిపు లీశాసనములందు వాడబడినవి. 1, 2, 3, 5, 6, 7, 8, 9 శాసనములలిపి, తెలుగు-కన్నడలిపి. అక్షరములు పొంకముగా వ్రాయబడినవి. ఇవి గుండ్రని అక్షరములు. నాలుగవ శాసనలిపి. ఇందలి అక్షరములు కాకతీయుల కాలమున వెలసిన శాసనాక్షరములను పోలియున్నవి. ముఖ్య ముగా ఆకాలమున వెలసిన దుద్దెద1 తాడువాయి2 గుణపవరము3 నాగులపాడు4 బొల్లేపల్లి5 దుప్పపల్లి 6 శాసనాక్షరముల నీ శాసనాక్షరములు పోలియున్నవి.

---

1. A,P, Govt, Archaeological Series No. 22.
2. భారతి మే, 1971
3. తెలంగాణ శాసనములు, vol. I. కా.శా. No. 43.
4. తెలంగాణ శాసనములు vol. I.
5. భారతి-మార్చి, 1969.
6. భారతి-మే, 1971.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నడ శాసనములందును, తొమ్మిదవ శాసనమందును కనుపించు లిపి, పశ్చిమ చాళుక్యరాజుల కాలమున, ముఖ్యముగా చాళుక్య త్రీభువవమల్ల ఆరవ విక్రమాదిత్యుని కాలమున వేయింపబడిన శాసనముల లిపిని, అటుపిమ్మట భూలోకమల్లుని కాలమందును, చాళుక్య ప్రతాపచక్రవర్తి రెండవ జగదేకమల్లుని కాలమున వెలసిన శాసనముల లిపిని, శాసనములలోని పోలియున్నవి శాసనాక్షరములు కొన్ని వరుసలలోనివి పెద్దవిగను, మరికొన్ని వరుసలలోనివి చిన్నవిగను చెక్కబడినవి. ఈ శాసనములలోని లిపి చందుపట్ల[1] కొలనుపాక[2] గంగాపురము[3] జడ్చర్ల[4] శాసనముల లిపులను పోలియున్నది. కన్నడ ప్రభువులైన కల్యాణీ చాళుక్య ప్రభువుల కాలమున వెలసిన ఈ శాసనములలో కొన్ని తెలుగు భాషలో వేయింపబడుట విశేషము. ఆయా వంశపు రాజు లాయా ప్రాంతములను పాలించుచు, రాజభాష కన్నడమైనను, తెలుగైనను, ప్రాంతీయభాషలలో అనగా స్థానిక ప్రజలు వ్యవహరించు భాషలలో శాసనములను వేయించుటనుబట్టి ఆనాటి రాజులకుగల ప్రజాభిమానము తెలియుచున్నది. భూలోకమల్లుని కాలమందును, వెలసిన శాసనము లాంధ్రభాషలో వేయింపబడినవి. ఆరవ విక్రమాదిత్యుని కాలమున వెలసిన శాసనములలో నధికభాగము కన్నడములోను, సంస్కృతములోను వేయించినట్టివి.

భాష :-

ఈ శాసనములలో ద్విత్వాక్షరములు, వర్గ పంచమాక్షరములు, అనుస్వారమునకు బదులు అనునాసికాక్షరములు. 'ౘ' రకారపొల్లు 'ౘ' రకారపొల్లుకు పూర్వాక్షరము ద్విత్వముగాను, వ్రాయబడినవి, కొన్నిపదములు విడివిడి అక్షరములుగా వ్రాయబడినవి. కన్నడ శాసనములలోని ప్రశస్తి సంస్కృత పదభూయిష్టముగా నున్నది. శాసనములన్నియు, స్వయంభూ సోమేశ్వరాలయమునకు భూమి దానమిచ్చు సందర్భమున వేయించినట్టివి. ఒక శాసనమున పలువురు విప్రులకు భూమిదాన మిచ్చినట్లు తెలుపబడినది. మొదటి శాసనములోని భాష కన్నడము. వచనములో నున్నది. శాసనాంతమున వ్యాసగీతా శ్లోకము లున్నవి. 1,2,3 శాసనములు కన్నడ భాషలో వేయింపబడినవి. చాళుక్య విక్రమశకము 44 వికారి సంవత్సర వైశాఖ అమావాస్య ఆదిత్యవారము సూర్యగ్రహణ నిమిత్తమున వేయింపబడినవి. చాళుక్యరాజులకు గల ప్రశస్తి ఈ శాసనములందు వర్ణింపబడినది. తెనుగుశాసనములందు నైతము శాసనాంతమున వ్యాసగీతా శ్లోకము లున్నవి. కన్నడభాషలో వేయింపబడిన శాసనములా కాలపు కన్నడ వచన రచన సరళిని తెలుపును.

శాసనములలో

మహామండలేశ్వరం బదులు మహామణ్డలేశ్వరం,
కందూరు; కన్దూరు,
ఆచంద్రార్క-ఆ చంద్రార్కౘ.

---

1. అప్రకటితము.
2. A.P. Govt. Aachaeological Series No.3 Ng. 48
3. తెలంగాణ శాసనములు vol. I. చా.శా. No. 24
4. Hrderabad Archaeological SeriesNo.19Mn12&13.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండు-రెన్డు,
నడపంగలవారు-నడపంగ్గలవారు,
మూండు-మూన్డు,
సూర్యగ్రహణ-సూయ్యర్యగ్రహణ

ఆదులు వ్రాయబడినవి.

శాసనముల విషయము :-

మొదటి శాసనము చా.వి.శ. 44 వికారి సంవత్సర వైశాఖ అమావాస్య ఆదివారమున సూర్యగ్రహణ నిమిత్తమునం దియబడినది. శాసనారంభమున చాళుక్య త్రిభువనమల్ల విక్రమాదిత్యుడు పేర్కొనబడినాడు. అతని కుమారుడు, సామంతుడును అయిన కుమార తైలపుడు కందూరు నాడును పాలించుచున్నట్లును శాసనము పెరూరి శ్రీ స్వయంభూసోమేశ్వర దేవునికిని, బ్రాహ్మనులకును, భూమిని దానమిచ్చు సందర్భమున వేయించినట్లును తెలియుచున్నది. శాసన ప్రతిగ్రహీతల పేర్లు తెలుపబడినవి. శాసనము చివర వ్యాసగీతా శ్లోకములున్నవి. పెరూరు ప్రతిబద్ధ తాడిమట్ట గ్రామము ధారాపూర్వకముగా దానమీయబడినట్లు శాసనమందున్నది

రెండవ శాసనము చాళుక్య విక్రమ వర్షము 44 వికారి వైశాఖ అమావాస్య ఆదివారము సూర్యగ్రహణ నిమిత్తము పెరూరి శ్రీ స్వయంభూసోమేశ్వరదేవరకు సమస్త ప్రజాను శ్రీమత్కబ్బట్టియ వడ్డరామలద దణ్డనాయకరు ధారాపూర్వకముగా, భూమిని గద్యాణములను దానమిచ్చు సందర్భమును పురస్కరించుకొని వేయింపబడినది.

మూడవ శాసనము చాళుక్య విక్రమ వర్షమును 44 వికారి వైశాఖ అమావాస్య ఆదివారమునాడు సూర్యగ్రహణ నిమిత్తమున పెరూరి స్వయంభూసోమేశ్వరదేవర అఖండ పమునకు, శ్రీమతి పెరియకందునాడ వడ్డరావళఢణికారి ధూమాతురదాసి బొల్లమరాజును పేజ్జుకద ఢణికారి మదూవాసి, వైశ్రవణి నాయకుంగూడ దానమిచ్చిన విషయమును తెలుపును.

నాలుగవ శాసనము శ్రీ రుద్రకుమారుడు రాజ్యము చేయుచుండ శకవర్షములు 1212 వికృతి భాద్రపద బహుళ 15 మంగళవారము సూర్యగ్రహణమున పెరూరు సోమేశ్వర దేవర కంగ రంగభోగములకు కొంపల్లి గ్రామమును, ఆచంద్రార్కముగా ధారవోసి యిచ్చిన సందర్భమున వేయింపబడినది.

ఐదవ శాసనము, పెరూరి శ్రీ స్వయంభూసోమేశ్వర దేవరకు ముమ్మడి నాయకుడు తమ తల్లిదండ్రులకు పుణ్యముగా సోమేశ్వరాలయము సన్నిధి బయ్యన భట్టరు నల్లిల్లు నిల్పియిచ్చిన, పెరూరి పొలము వృత్తిని తెలుపు సందర్భమున వేయబడినది. .

చాళుక్య భూలోకమల్ల వర్షాలు 11 ఉత్తరాయణ సంక్రాంతి నిమిత్తమున యాజ్ఞవల్క్య కేశవభట్టు ఎత్తించిన కేశవదేవరకు ధూపదీప నివేద్యములకు ధారాపూర్వకముగా సేసి తాడిమట్టు దేవభోగమునం దిచ్చిన వృత్తి-విషయమీ ఆరవ శాసనమందున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూలోకమల్ల వర్షాలు 15 సాధారణ ఆశ్వయుజ అమావాస్య ఆదివారము సూర్యగ్రహణ నిమిత్తమున శ్రీమతుకిబ్బట్టెయ వడ్డరాలువ మంత్రి సుంకాధికారి అంబేనాగదేవ దండనాయకులు యాజ్ఞవల్క్య కేశవభట్టరు నిల్పిన కేశవదేవర అంగభోగ నివేద్యములకు గద్యాణములు, వెలివోలము, అఖండదీపమునకు రూకయిచ్చిన విషయమును ఏడవశాసనము తెలుపుచున్నది.

చాళుక్య ప్రతాప చక్రవర్తి రెండవ జగదేకమల్లుని 9వ రాజ్య సంవత్సరమున క్రోధన ఆషాఢ అమావాస్య ఆదివారము సూర్యగ్రహణ సమయమున మల్లనాయకుడు తమ తల్లిదండ్రులకు ధర్మముగా దాన మొసంగిన విషయము ఎనిమిదవ శాసనము తెలుపుచున్నది.

కందూరి భీమన చోడమహారాజుల బంటు పెరూరి మనుమ మల్లనాయకులు-సోమేశ్వర దేవరకు దేవగృహ మెత్తించి దేవభోగమునకు రూకలు దానమిచ్చిన విషయమును-తొమ్మిదవ శాసనము తెలుపుచున్నది.

కాల నిర్ణయము :-

ఈ తొమ్మిది శాసనములలో మొదటి మూడు శాసనములు కన్నడభాషలో వేయింపబడినవి. ఆరు శాసనములు తెలుగుభాషలో నున్నవి. మూడు కన్నడ శాసనములు చాళుక్య విక్రమవర్షము 44 వికారి సంవత్సర వైశాఖ అమావాస్య ఆదివారం సూర్యగ్రహణ నిమిత్తమున వేయింపబడినవి. ఒకేరోజు, మొదటిశాసనమును, మహారాజు పుత్రుడగు కుమార తైలపుని సామంతుడు జాయెమయ్య. రెండవ శాసనమును సమస్త ప్రజలు, ముప్వరు దండనాయకులు మూడవ శాసనమును. బొల్లమరాజు వేయించెను. మొదటి శాసనమున ఆరవ విక్రమాదిత్యుడు, అతని కుమారుడును, కందూరు 1100 పాలకుడగు కుమారతైలపుడును పేర్కొనబడినారు. కుమార తైలపుని మాండలికుడు జాయెమయ్య పేరూరు స్వయంభూసోమేశ్వరదేవర అంగరంగభోగములకు, ధూపదీపనైవేద్యములకు, బ్రాహ్మణులకు పెరూరు ప్రతిబద్ధమైన తాడిమట్ట గ్రామము నగ్రహారముగా జేసి ఇచ్చెను. చాళుక్య విక్రమవర్షము 44 క్రీ.శ. 1120కి సమానము.

రెండవశాసనము సమస్తప్రజలు, శ్రీమత్కిబ్బట్టయ వడ్డరామలదణ్ణనాయకుడు పట్టభట్ట దణ్ణనాయకులు. సోమేశ్వరదేవర కంగరంగభోగములకు, ధూపదీపనైవేద్యములకు దానమిచ్చిన విషయమును తెలుపుచు వేయించినట్టిది.

మూడవ శాసనము వలన పేరూరి సోమేశ్వరదేవునికి అఖణ్డదీపమునకు పెరియకందునాడు వడ్డరావళభణి కారి బొల్లమరాజాదులు దానమిచ్చిన విషయము తెలియుచున్నది.

నాల్గవ శాసనము శ.సం.1212 వికృతి భాద్రపద బహుళ అమావాస్య ఆదివారము సూర్యగ్రహణ నిమిత్తమున శ్రీ రుద్రకుమారుడు రాజ్యము చేయుచున్న కాలమున మల్లనాయడు, సబ్బినాయడు, దేవరాయడు, పేరూరి సోమేశ్వరదేవర కంగరంగభోగములకు, కొంపల్లిగ్రామమును ధారవోసియిచ్చు సందర్భమున వేయింపబడినది. శ.సం. 1212 క్రీ.శ. 1290కి సమానము.

ఐదవ శాసనము మొదటి మూడు పంక్తులు చెదరిపోవుటవలన, కాలము తెలిసికొనుటకవకాశము లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరవ శాసనమును పెరూరు కేశవదేవరకు ధూపదీపనివేద్యాలకు, తాడిమట్టభోగమందు, కేశవభట్టుకు, భూమినిదానమిచ్చు సందర్భమున మండలిక గుండయ చాళుక్యభూలోకమల్ల వర్షాలు 11 నల సంవత్సర ఉత్తరాయణ సంక్రాంతి నిమిత్తమున వేయించెను. చాళుక్యభూలోక మల్ల వర్షాలు 11 క్రీ.శ. 1137కు సమానము. చాళుక్య ఆరవ విక్రమాదిత్యుడు తనపేర విక్రమ శకము నారంభించెను. అతని కుమారుడు చాళుక్య మూడవ సోమేశ్వరుడు. సోమేశ్వరునికి భూలోకమల్లుడను నామాంతరము కలదు ఇతనికి సర్వజ్ఞ చక్రవర్తియను బిరుదమున్నది. ఇతడు తండ్రివలె భూలోకమల్లశకము నేర్పఱచెను. ఇతని పరిపాలనాకాలము క్రీ,శ.1126-1138.

ఏడవ శాసనము భూలోకమల్లవర్షాలు 15 సాధారణ ఆశ్వయుజ అమావాస్య ఆదివారము సూర్యగ్రహణము నిమిత్తము అంబేనాగదేవ దండనాయకులు, కేశవదేవర అంగభోగములకు, నివేద్యములకు, గద్యాణములు నిలిపెను. చాళుక్య భూలోకమల్ల వర్షాలు 15 క్రీ.శ. 1141 కు సమానము.

ఎనిమిదవ శాసనము చాళుక్య ప్రతాపచక్రవర్తి రెండవ జగదేకమల్ల వర్షాలు 9 క్రోధన ఆషాఢ అమావాస్య సోమవారము సూర్యగ్రహణ నిమిత్తమున, మల్లయనాయకుడు తన తల్లిదండ్రులకు పుణ్యముగా భూమిని దాన మిచ్చిన విషయమును తెలుపును. జగదేకమల్లుడు భూలోకమల్ల మూడవ సోమేశ్వరుని కుమారుడు. ఇతని పరిపాలనాకాలము క్రీ.శ. 1138-1155. ఈ శాసనము జగదేకమల్ల వర్షాలు 9 క్రీ.శ, 1147లో వేయింపబడినది.

తొమ్మిదవ శాసనము కందూరి భీమన చోడమహారాజు బంటు వేయించినది. ఇందు శక సంవత్సరము గాని, ప్రభవాది సంవత్సరములుగాని పేర్కొనబడలేదు.

ఈ తొమ్మిది శాసనములలో ఆరు శాసనములు, సూర్యగ్రహణ పుణ్యకాలములం దీయబడినవి. ఆరవ శాసనము ఉత్తరాయణ సంక్రాంతి పుణ్యదినమునా డీయబడినది. మూడు, తొమ్మిది సంఖ్య గల శాసనములందు దానమిచ్చిన సంవత్సరముగాని, శకసంవత్సరముగాని పేర్కొనబడలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1వ శాసనము

1. స్వస్తి సమస్తభువనాశ్రయ శ్రీ పృథ్వీవల్లభ మహా
2. రాజాధిరాజపరమేశ్వర పరమభట్టారకం సత్యాశ్రి
3. య కులతిలకం చాళుక్యాభరణం శ్రీమత్త్రిభు
4. వన మల్ల దేవర విజయరాజ్య   త్తరోత్తరా
5. భివృద్ధి ప్రవర్ధమాన మాచంద్రార్కతారంబరం స
6. లుత్తమిరె లింగ్గదహూలయులు సుఖసంకథా వి
7. నోదదిం రాజ్యంగెయ్యుత్తమిరె తత్పాద పద్మోపజీ
8. విగళుప్ప స్వస్తి సమధిగతపంచమహాశబ్ద మ
9. హామణ్డలేశ్వరం కుమారం తైలపదేవరు కన్దూరుహ
10. సిరదనూఱు పాలముమం దుష్టనిగ్రహశిష్టప్రతి
11. పాలనయింద మాళుతమట్టుతన్నపసాయితమణ్డలీ
12. కంజాయెమయ్యనల్లిపడిస శ్రీ మచ్చాళుక్యవిక్రమవర్షద 44 కెనె
12. యువికారి సంవత్సరదవైశాఖ అమావాస్య ఆదిత్యవారదన్దుసూర్య్య
14. గ్రహణనిమిత్తదినె పెరియ ఇప్పత్తిఅకూడియు పెరూర శ్రీస్వయం
15. భూసోమేశ్వరదేవర అంగ్గభోగకె పాత్రపామలకె ధూపదీపనివేద్య
16. కే దినుభాగ అనియ మహాజన....... వాగి పెరూర
17. ప్రతిబద్ధ తాడిమట్టయుం అగ్రహారం ధారాపూర్వకమ్మాడి
18. కొట్టధమ్మర్ఇల్లియభాగక.......మహాజనవారారె
19. శ్వర కుప్పణభట్టోపాధ్యాయరు ఆగరమకంకేశవభట్టరు
20. .....రజన్నయభట్టరు మేడయభట్టరు కాడవడంగరు కుప్పణప
21. దియసాసియరు వాగెపడంగరు మాధవభట్టరు సాధ్యాణ
22. భట్టరు మాహేశ్వరపోలమనాయకరు తాతంభట్టరు చంద్ర
23, సెమడగెరు నారాయణభట్టరు చంద్ర
24. శేఖరపండితరు జోతిదుప్రోలెభట్టరు కొమ్మపడంగరు కొ
25. .....ట్టరు ఆరాస్యభట్టరు అరలయభట్టరు చామనభట్టరు
26. ......రు గుప్పషదంగరు కేశవభట్టరు ప్రోలెపడగరు
27. .....ణభట్టరు రాజనొభట్టరు ప్రోలెపడగరు
28. భట్టరు.....
29. త్తు మూవత్తునాల్కు భాగదవరుం.....
30. నంత శరదగదిం పదరతుసాదన యిప్పత్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

31. య ల్గొబ్బరిగె యెరడు పుట్టి కెయ్యుమా.....
32. పనాగిహద కొన్డు పుత్రానుపౌత్రికం సుఖమ ....
33. భవిసువరు మంగళమహా శ్రీశ్రీశ్రీ దేవరభోగదల్లి మ
34. హేశ్వర సిద్ధభట్టరిగె ఎరడు పుట్టి కెయ్యుదిసగట్టమ త్తరు పరమదా
35. మూరె చట్టంగ్గెలరడు పుట్టి కెయ్యుడినుగద.....ము....
36. వాగిమాడి.....
37. ......
38. .....
39. .....
40. మద్వంశజాః పరమహీపతి వంశజా వాపాపాద పేత మనసోభువిభావిభూ
41. పాః యేపాలయన్తి మమధమ్మన్ మిదం సమస్తం తేషాంమయావిరచితాంజలి రేషమూ
42. ర్ధ్ని౯సామాన్యోయం ధమ్మ౯సేతు నృపాణాం కాలేకాలే పాలనీయో భవద్భిః
43. సర్వా౯ నేతాన్భావినః పార్థివేన్ద్రాన్ భూయోభూయో యాచతే రా
44. మభద్రః॥స్వదత్తాం పరదత్తాం వా యోహరేత వసున్ధరాం షష్టివర్ష౯
45. వ౯ సహస్రాణి విష్టాయాం జాయతే క్రిమిః బహుభిర్వ౯సుధాదత్తా బహు
46. భిశ్చానుపాలితా యస్యయస్యయదాభూమి స్తస్యతస్యతదాఫలం
47. అనియమ...లోభ.,.నరా...పితగోద...
48. ....
49. ....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెరూరు శాసనము



మొదటి ప్రక్క



రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెరూరు శాసనము



మూడవ ప్రక్క



నాలుగవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2వ శాసనము

1 ఓం స్వస్తి సమస్తభువనాశ్రయ (శ్రీపృథ్వీవల్ల
2 భ మహారాజాధి రాజపరమేశ్వర పరమభ)
3 ట్టారకం సత్యాశ్రయకులతిలకం చాళుక్యాభరణం)
4 శ్రీమత్త్రిభువనమల్ల దేవర విజయరాజ్య ముత్త
5 రోత్తరాభివిద్ధి ప్ర(వ)ర్ధమాన మాచంద్రార్కతారంబ
6 రం సలుత్తమిరె లింగదహూలయబీడినోళ్ సుఖ
7 సంకథావినోదదిం రాజ్యం గెయ్యుత్తమిరే తత్పా
8 దపద్మోపజీవిగళు గంగ్గరమూవతాఱబి
9 డుగళువరుం హతతడుతుపాడినెంతు బిడుగ
10 ళవరుం తుదిలసంతతుం ఆదవఙ్ఞెయవరుం బలం
11 జిగరుం ఱుమడువళు నటఙ్ఞాహొడువరుం
12 ళంకరపాడియవరుం సమస్తవాద ప్రజెయె
13 ల్లమం కూడి శ్రీమచ్చాళుక్య విక్రమవర్షద 4
14 4 నేయ వికారి సంవత్సరద వైశాఖ అమావా
15 స్య ఆదిత్యవారదందు సూర్య్యగ్రహణ నిమి
16 త్తదిం పేరూర శ్రీ స్వయంభూ సోమేశ్వర దేవరిగె
17 సమస్తవాదం త్తప్పభిణ్ణకెల్న నూఱహోఱింగ్గె ఎ
18 రడు హోగదల్ కడింతేవం మానవం కొట్టధమ్మర్గం
19 దేవర అంగభోగకె పాత్రపామలకె దూపదీ
20 పనివేద్యకె ఈ ధర్మ్మవ నాచంద్రార్కస్థాయి యా
21 గి మకెరమకలతరదిద్ద న్నిడనుంవరు॥కుప్ప
22 న భట్టోపాధ్యాయర వంశకే పేరుసుకేడ వడ్డరావు
23 ల దణ్డనాయకరు సమస్తవాద న్తచ్చి పేఱువప్ర
24 జ యెల్లమం కూడి సోమేశ్వర సన్నిధియలుబిడిన
25 లోన్దున్డుపాణవం మకలతరదిద్దం కొట్టులమ్మర్గవన్న
26 డసువరు॥ శ్రీమత్కిబ్బట్టయ వడ్డరామలద దణ్డ
27 నాయకరు పేరూర శ్రీ స్వయంభూ సోమేశ్వరదే
28 వరిగె సూర్య్యగ్రహణ నిమిత్తదిం ధారాపూర్వ్వకమ్మర్గ
29 డ శ్రీమత్సహవాసి పట్టభట్టదణ్డనాయకం కొ
30 ట్టగద్యాణం హన్నెరడు ఇదాచదాయన మన్మడివ
31 డ్డరామలద డణ్డనాయకం ముద్రానేదఎట్టపయ్యం
32 .....దగద్యాణవామఇన్తుతెకదంగన హస్తిగ.....
33 .....పహాతింగ్గె సుంకవం పరి....
34 ....ర.....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3వ శాసనము

1 శ్రీమచ్చాళుక్య విక్రమవర్షద 44 నెయ వికారి సంవత్సరద వైశా
2 ఖ అమావాస్య ఆదిత్యవారదందు సూర్య గ్రహణ నిమి
3 త్తదిం పెరూర శ్రీ స్వయంభు సోమేశ్వరదేవరగె అఖణ్డదీపకె
4 శ్రీమతు పెరియకందునాడ వడ్డరావళ భణికారి దూమ
5 ఉరదాసి బొల్లమరాజను పెజ్జంకదభణికాఱి మదూవా
6 సి వైశ్రవణి నాయకనుం కూడి తింగళిగె ఇవరొన్దు హణవ
7 చరొండు హణనిసా ఎరడు హణవం కొట్టుధర్మ్మవనాచంద్రార్క
8 స్థాయి యాగి నడసువరు॥ మహేశ్వర జన్నయభట్టరుఅవ
9 గావువం కొణబన్టడె డిన్సు చద్దింగ్గె ఆచంద్రార్క వెరడుసుం
10 మా పరిపాలి॥ ఆచాబ్బబేణ్డగాడి ధర్మ్మవం ప్రతిపాలసిదమ
11 ని వారణాసి కురుక్షేత్ర గంగాయమున సంగమదలుకొడి
12 గ భ క్తకాగిట్ట-పాణరిగె కొడి కన్యాదానవంకొడికపిలడు.

—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4వ శాసనము

1 శ్రీ రుద్రకుమారుడు ప్రిథివిరాజ్యం సేయుచూ నుండగాను
2 స్వస్తిశ్రీ శకవరుషంబులు 1212 అగునేంటి వికృతి
3 సం భాద్రపద బహుళ 15 మ। సూర్య్యగ్రహణ
4 —ఈ గుడికటించిన సబ్బమల్యాయుని యమరగంగ వల్లిమల్లా
5 —ండు సర్వ్వనాయండు దేవరాయండును పెరూరిశ్రీస్వయం
6 భూ సోమనాథదేవర కంగరంగభోగానకై కొంపల్లి ధారవో
7 సి యిచ్చిన దాచంద్రార్కస్థాయిగాను మంగళమహా శ్రీశ్రీశ్రీ
8 ఈ ధర్మ్మము ప్రతిపాలించిన వారికి....! సామాన్యోయంధర్మ్మసేతు
9 నృపాణాం కాలేకాలే పాలనీయో భవద్భిః ! సర్వ్వా నేతాన్భావినః పార్థ్థివేం
10 ద్రాన్ భూయోభూయో యాచతే రామచంద్రః । మద్వంశజాః పరమహీపతి వంశజావా
11 పాపాదపేత మనసో భువిభావి భూపాః । ఏ పాలయంతి మమధర్మ్మ
12 మిమం సమస్తం తేభ్యో మయా విరచితోంజలి రేషమూర్ధ్ని శ్రీ సోమేశ్వ
13 ర దేవరకు కొంపల్లిని నిత్యము....రాజనారా....
14 ....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5వ శాసనము (ఎ)

1 ....
2 ....
3 ....
4 ముమ్మడి నాయకు
5 దండ్రులు గుండనాయక ప.....
6 కులకు ధమ్మ్రమ్ముగాం పెరూరి శ్రీస్వయంభూ
7 సోమేశ్వర దేవర సన్నిధి బయ్యనబట్టరు నల్లిల్లు1
8 నిల్పి యిచ్చిన వ్రిత్తి పెరూరి పొలమున పు
9 డపుకు రెడుండిన నాచాంద్రాక్కర్ స్థాయిగా
10 నెవ్వరేలిన నడుపం గలవారు——

---

1 బ్రాహ్మణ అగ్రహారము

5వ శాసనము - బి

అక్షరములు చదువుటకు వీలుగా లేవు

6వ శాసనము

1 స్వస్తి సమస్త్రప్రశస్తి సహితుౕలై
2 న శ్రీమణ్డలిక గుణ్డయస్వస్తి శ్రీమచ్చాళాక్యభూలో
3 కమల్ల వర్షములు 11నల సంవత్సరం ఉత్తరాయ
4 ణ సంక్రాంతి నిమిత్తమున యాజ్ఞవల్క్య కేశవభ
5 ట్టు యెత్తించిన కేశవ దేవరకు ధూపదీప
6 నివేద్యములకు ధారాపూర్వ్వకము సేస తాడి
7 మట్ట దేవభోగమునం దిచ్చిన వ్రిత్తి పాడు
8 ......రెండుపుడమత్తురు(అ)
9 చంద్రార్క స్థాయిగా నడపంగలవారుదానినడప
10 శేని గంగకత్త పేయి కవిలల జంపినవారు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7వ శాసనము

1 స్వస్తి శ్రీమచ్చాళుక్య భూలోకమల్ల వర్షము
2 లు (15)సాధారణ సంవత్సర అశ్వయుజ
3 అమావాస్య ఆదిత్యవారము సూర్యగ్రహణ ని
4 మిత్తమున శ్రీమత్కిబ్బట్టె వడ్డరాలువ మంత్రి
5 సుంకాధికారి అంబేనాగదేవ దండనాయకు
6 లు యాజ్ఞవల్క్య కేశవభట్టరు నిల్పిన కేశవదేవర
అంగభోగ
7 నివేద్యములకు ఆ గద్యాణముల జ్వాబేలు
8 కలోడి ముప్పదింటికి సుంకములుం ఒడిపడి
9 కడ అలవెలివోలము సర్వకాలము రెండుమా
10 డలుం పిరిడూరిరాంటరియ కయ నాయకుని సము
11 కమున నఖండదీపమునకు నేల రూక యిచ్చిరి

8వ శాసనము

1 స్వస్తి శ్రీమత్ప్రతాప చక్రవర్తి చాళుక్య జగదేకమల్ల
2 వర్ష 9 యగు క్రోధన సంవత్సర ఆషాఢ అమా
3 వాస్యయు సోమవారము సూర్యగ్రహణ నిమిత్తము
4 న శ్రీమత్యదువరము మల్లయనాయకుండు తమ
5 తండ్రులు గుండనాయక పల్లెనాయకులకు పుణ్య
6 ముగాం బెరూరి శ్రీ స్వయంభూసోమేశ్వర దేవర పూజా
7 రిం గామన పెగ్గడ కొడుకు మల్లయభట్టో(పాధ్యాయుల)
8 (సముఖమున) పెట్టిన మూండు (మట్లపట్టును)
9 మత్తురు నాచంద్రార్కస్థాయిగా ధారాపూర్వకముగా
10 సేసి యిచ్చిరి దీని నడ్డై రీతినం నడపం గలవారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9వ శాసనము

1 స్వస్తి సమధిగత పంచమహాశ
2 బ్ద మహామణ్డలేశ్వరం వీరమహేశ్వరం
3 కోడూరుపురవరేశ్వరం సూర్య్యవంశో
4 ద్భవ కులతిలకం కాశ్యపగోత్ర కరికా
5 లాన్వయ నామాది సమస్త ప్రశస్తిసహి
6 తం శ్రీ మన్మహామణ్డలేశ్వరం కన్నూ
7 రి భీమనచోడ మహారాజుల బంటు
8 స్వస్తి సమస్త నిజనామాంక మాలికా
9 ప్రశస్తి సహితం శ్రీమతు పేరూరి మా
10 మనుమ మల్లయ నాయకులు శ్రీ
11 స్వయంభు సోమేశ్వరదేవర కెత్తించిన
12 దేవగ్రిహము వారి పుత్రానుపౌత్రి
13 కముగా నిల్పిన మటూరి కులధర్మ్మమడి
14 ని నాచంద్రార్క్కస్థాయిగా దేవరకునడచు
15 చున్న వ్రిత్తి యాపెరూరి నకరము దేవర
16 భోగమున కుత్తమమింద్ద రెణ్డురూకలు
17 మధ్యమమింద ముయ్యడ్డమ కనిష్ట
18 మింద ముప్పాదికయుంగ్గాం దెలుంగు నకరము
19 నకచి నకరపు నీ ధర్మ్మము ప్రతిపాలిం
20 చి నడపంగ్గలవారు అంద్దుల సమయము
21 పెద్దవీసాము సేసి నడపంగ్గలవారు అ
22 ందుల తెలివారుగానుగనే బుడ్యంకు సే
23 సి......కు నడపంగ్గలవా
24 రు అగ్గడిదన. ...వండు
25 సేసి బియమింగ్గలవారు ఆ నక
26 రేశ్వరదేవరకు విష్ణుదేవరకు దెలుగు
27 నకరేశ్వరదేవరకు నివేద్యములకు మూ
28 ణ్డుదేవరలకు మూండు సద్దిగెములు వరిబి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

29 యము నడపువారు అన్దుల కానడమమ్మి
30 న వీరలకు రూక నరవీసాము గొనువా
31 రు పోంకల పెఌ్క నిరువడేను ఆకుచెఌ్కంగట్టు
32 లమాపున సవలయ జొన్న మోపున మానెందు
33 కొల్చుబణ్డి నిరుమసవ త్త పెఌ్కనడ్డెందు వాసుదేవ
34 .....ణ్డిను దూనిచిన పెఌ్కనేనుపలచులుబొడ్డునం
35 ....దు పలపుమీదిం యాలనావల పెఌ్క మానం
36 ....అందుల గొల్ల కాంఘులుఎంటంగ్గడుపు నెనుకకొ
37 ....దివియనేతికిం గలవారు అన్దులకు నాయ
38 ....నవారు ఎంబడిరెణ్డు గూడం బెట్టి యొందెను
39 ....గా వషాఽప్రతి నడపంగ్గలవారు ఆనాయకు
40 ...వారికి రెణ్డుగద్యాణము లింగలవాండు మ
41 ...ము వారెల నూరగద్యాన మింగలవారు ఆదే
42 ...వారికి మేడితూము నడపంగ్గలవారు దే
43 వర ...ములము వెట్టెడి కొమటి కిలుదేఌవరి
44 ...వారము అందుల...ముగుడుచుచున్న రట్టడి
45 ...పెగ్గడలైన వారు రెణ్డుసేసి రూక
46 ...వారి కొఌరూకల...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేడెయభట్టు

బొల్లేపల్లి శాసనము

నల్లగొండ మండలములోని భువనగిరి తాలూకా కేంద్రమునకు సుమారు ఎనిమిది మైళ్ళ దూరమున బొల్లేపల్లి గ్రామమున్నది. భువనగిరి - నల్లగొండ మార్గములోగల నాగిరెడ్డిపల్లి నుండి బొల్లేపల్లికి పోవచ్చును. బొల్లేపల్లి గ్రామము నానుకొని మూసీనది కుపనదియైన చిన్నయేరు ప్రవహించుచున్నది. గ్రామమునకు తూర్పున నదికి ఇవతలి యొడ్డునగల శివాలయము ఆవరణములో రెండు శాసనములున్నవి.

ఈ ఆలయము పూర్తిగా మట్టితో నిండి దిబ్బగా కనిపించుచుండుటవలన గ్రామ సర్పంచు శ్రీ రావి లక్ష్మీకాంతరెడ్డిగారి ప్రోత్సాహమున గ్రామీణులు 1968 మే మాసములో మట్టిని త్రవ్వించినారు. చెక్కుచెదరని శివాలయము వెలుసడినది. గర్భగుడి, శివలింగము, మంటపము విగ్రహములు భిన్నముకాకుండ నున్నవి. ఆలయ ముఖమంటపము, భూమిలోనికి కొద్దిగా క్రుంగిపోయినది. మంటప స్తంభములలో నాలుగు ఒరిగిపోయినవి. మంటపమున పఱచిన బండలు పగిలిపోయినవి ఆలయము ఉత్తరాభిముఖముగా నున్నది. ఆలయమునకు తూర్పున పైన పేర్కొనిన శిలాశాసనములున్నవి.

శ్రీ రావి నారాయణరెడ్డిగారు దేవాదాయశాఖవారికి-ఆలయ మతిపురాతనమైనదనియు, దానికి దగిన రక్షణ కల్పించి, పూజ, నైవేద్యాదులు జరుగునట్లు చూడవలసినదని వ్రాసినారట. దేవాదాయశాఖాధికారి యొకరు బొల్లేపల్లికివచ్చి, ఆలయమును చూచి, వెళ్ళినట్లు గ్రామము మాలీపటేలుగారి వలన తెలిసినది.

మైలారు దేవర కాలయనిర్మాణము గావించి, ప్రతిష్టచేసిన సందర్భమును పురస్కరించుకొని, పశ్చిమ చాళుక్యుల సామంతుడును, కొల్లిపుర ప్రభువును, అగు మేడెయభట్టు వేయించిన శాసనమొకటియు, కాకతి రుద్రమదేవి పాలించుకాలమున వెలసిన శాసనమొకటియు ఇచటనున్నవి. ఇవి రెండును తెలుగు శాసనములు.

శాసనము

ఈ శాసనము కల్యాణీ చాళుక్య ప్రభువగు రెండవ జగదేకమల్లుని పదియవరాజ్య సంవత్సరమున కొల్లిపుర ప్రభువగు మేడెయభట్టు, మైలారదేవర ప్రతిష్టగావించు సందర్భమున వేయించెను. రెండవ జగదేకమల్లుని, పెర్మాడి జగదేకమల్లుడని యందురు. ఇతనికి శ్రీ మచ్చాళుక్య ప్రతాపచక్రవర్తియను బిరుదము కలదు. ఇతని పరిపాలనాకాలము ప్రశాంతముగ గడిచినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ మహారాజు సుమారు 19 సంవత్సరములు చాళుక్య రాజ్యమును పాలించెను. ఇతడు క్రీ.శ. 1138-1149 వరకు పాలించినట్లు చారిత్రకులు నిర్ణయించినారు.[1] కాని ఇతని పరిపాలనము క్రీ.శ. 1136-1155 వరకు సాగినట్లు శాసనములవలన తెలియుచున్నది.

బాదామీ చాళుక్యుల పరిపాలనము క్రీ.శ. 750 ప్రాంతమున అంతరించెను. రాష్ట్రకూటులు మాన్యఖేటము రాజధానిగా రెండువందల సంవత్సరములు బాదామీచాళుక్యుల పాలనములో నున్న భూభాగములను పాలించిరి. బాదామీచాళుక్య వంశీయుడగు రెండవ తైలపరాజు క్రీ.శ. 973లో రాష్ట్రకూట వంశమును నిర్మూలించి క్రీ.శ. 996వ సంవత్సరము నాటికి కొలనుపాక రాజధానిగా, రాష్ట్రకూటుల పాలనమున నున్న ప్రాంతములన్నిటిని పాలించెను. ఈతని వంశీయులు సుమారు రెండువందల సంవత్సరములు కళ్యాణీ చాళుక్య రాజ్యమును పాలించిరి. బాదామీ చాళుక్యులలో చివరి రాజు రెండవ కీర్తివర్మ. కౌథెం శాసనమువలన రెండవ కీర్తివర్మ మొదలు కల్యాణీ చాళుక్యరాజ్యస్థాపకుడగు రెండవ తైలపుని వరకుగల రాజుల పేళ్ళు తెలియుచున్నవి. ఈ రాజుల మధ్యకాలము రెండువందల సంవత్సరములు.

బాదామీచాళుక్య విజయాదిత్యుడు

- విక్రమాదిత్యుడు
  - రెండవ కీర్తివర్మ
- మొదటి భీముడు (కళ్యాణీ చాళుక్యవంశము)
  - మూడవ శక్తివర్మ
  - మొదటి తైలపుడు
  - మూడవ విక్రమాదిత్యుడు
  - అయ్యన
  - రెండవ భీముడు
  - నాలుగవ విక్రమాదిత్యుడు
  - రెండవ తైలపుడు (కల్యాణీ చాళుక్య రాజ్యస్థాపకుడు) (క్రీ.శ. 973-996)

కల్యాణీ రాజ్యస్థాపకుడగు రెండవ తైలపుడు క్రీ.శ. 973-996 వరకు పాలించెను. అతని యనంతరము క్రమముగా సత్యాశ్రయుడు (997-1008), త్రిభువనమల్ల విక్రమాదిత్యుడు

1. A.P. Govt. Archaeological Series No, 6 Page 72

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1008-1015, జగదేకమల్ల జయసింహుడు 1015-1042, మొదటి సోమేశ్వరుడు 1042-1068, భువనైకమల్ల సోమేశ్వరుడు 1068-1076, త్రిభువనమల్ల ఆరవ విక్రమాదిత్యుడు 1076-1126, మూడవ సోమేశ్వరుడు 1126-1136, రెండవ జగదేకమల్లుడు 1136-1155, మూడవ తైలపుడు 1155-1161, నాలుగవ సోమేశ్వరుడు 1182-1200 కళ్యాణీ చాళుక్యరాజ్యమును పాలించిరి. మొదటి సోమేశ్వరుని కాలమున రాజధాని కల్యాణినగరమునకు మార్చబడినది. అంతకు పూర్వ మీ వంశీయులకు కొలనుపాక, మాన్యఖేటము, రాజధానులుగా వర్ధిల్లినవి. ఈ వంశమున చివరిరాజైన నాల్గవ సోమేశ్వరుడు అంతఃకలహములవలన వెంటనే సింహాసన మధిష్ఠింపలేకపోయెను.[1]

ఈ బొల్లేపల్లి శాసనము రెండవ జగదేకమల్లుని పదియవరాజ్య సంవత్సరమున వేయించినది. కావున అప్పటికి తెలంగాణములోని భువనగిరి, నల్లగొండ మండలములు కాకతీయుల అధికారము క్రిందికి రాలేదని స్పష్టమగుచున్నది.

సమకాలిక రాజవంశములు :

కళ్యాణీనగరము రాజధానిగా పశ్చిమ చాళుక్యరాజ్యమును రెండవ జగదేకమల్లుడు పాలించు కాలమున ఆంధ్రదేశమును వివిధ మండలాధిపతులు పాలించుచుండిరి. అందు చాళుక్య చోళులు. వెలనాటి చోడులు, కాకతీయులు ముఖ్యులు.

1. చాళుక్య చోళులు :

కుళోత్తుంగచోళుని పరిపాలనాకాలము క్రీ.శ. 1070-1120; ఆతని కాలమునందాంధ్రదేశ ప్రతినిధులుగను, అతని తరువాత చాళుక్య చోళ రాజ్యాధినేతలుగను ఈ క్రింది రాజులు పాలించిరి. రాజరాజముమ్మడి చోళుడు. 1076-1079; వీరచోడుడు 1079-1084; రాజ రాజ చోడగంగు 1084-1089. రెండవ పర్యాయము వీరచోడుడు. 1089-1094; వీరపెర్మాడి దేవుడు. 1094-1107; పరాంతకదేవుడు 1107-1118; రెండవ విక్రమచోడుడు. 1118-1135; రెండవ కుళోత్తుంగుడు. 1135-1150; రెండవ రాజరాజచోడుడు. 1150-1173; రాజాధిరాజు 1173-1179; ఇందు రెండవ కుళోత్తుంగుడు కళ్యాణీచాళుక్య రెండవ జగదేకమల్లుని సమకాలికుడు.

2. వెలనాటి చోడులు :

వెలనాటిచోడులాంధ్రదేశ ప్రతినిధులుగా పాలించుచు చోళరాజుల సామంతులుగ వ్యవహరించిరి. అందు గొంకరాజు 1076-1108; చోడరాజు 1108-1132; రెండవగొంకరాజు 1132-1163; వీరరాజేంద్రుడు 1163-1180; మూడవగొంకరాజు 1180-1186; పృథ్వీశ్వరుడు 1286-1208; వీరిలో రెండవగొంకరాజు, రెండవ జగదేకమల్లుని కాలమువాడు.

---

1. Indiau Antiquary vol. xvi P.15-24.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. కాకతీయులు :

కాకతీయులు చాలకాలము వరకు పశ్చిమ చాళుక్యుల సామంతులుగ వ్యవహరించుచు, వారి బిరుదములనే ధరించుచుండిరి. కాకతీయ రాజన్యులలో మొదటి బేతరాజు క్రీ.శ. 1000-1050; మొదటి ప్రోలరాజు. 1050-1080; రెండవ బేతరాజు 1080-1115: రెండవ ప్రోలరాజు 1115-1158; రుద్రదేవుడు 1158-1195: మహాదేవరాజు 1195-1199; గణపతిదేవుడు 1199-1261: రుద్రమదేవి 1258-1296; రెండవ ప్రతాపరుద్రుడు 1290-1326; ఆంధ్రదేశమును పాలించిరి.

రెండవ జగదేకమల్లుని కాలమున, చాళుక్య చోళరాజ్యమును రెండవ కుళోత్తుంగ చోళుడును, వెలనాటి చోడరాజ్యమును, రెండవ గొంకరాజును. కాకతీయ రాజ్యమును, రెండవ ప్రోలరాజును పాలించుచుండిరి.

చాళుక్య చోళ సామ్రాజ్యాధినేతయగు రెండవ విక్రమచోళుని పాలనాకాలము క్రీ.శ. 1118-1135. ఇతని అవసాన కాలమున, మాండలికరాజులగు వెలనాటి చోడులు, పశ్చిమ చాళుక్యులను వేంగీమండలమునుండి తఱిమివేసిరి. రెండవ కుళోత్తుంగచోళుడు క్రీ.శ. 1133లో యౌవరాజ్యాభిషిక్తుడై సైన్యముల నడిపి కృష్ణానదికి దక్షిణముననున్న కుంతల సైన్యముల దఱిమి, కృష్ణదాటి పశ్చిమ చాళుక్య సైన్యమును, గోదావరి నదివరకు వెంటాడి వేంగీరాజ్యమును కల్యాణి చాళుక్యుల కబంధ హస్తముల నుండి విడిపించెను. కాని పశ్చిమ చాళుక్యుల అధికారము తెలంగాణమున నెలకొనియుండెను. వెలనాటి గొంకరాజు ఈ యుద్ధమున కుళోత్తుంగచోళునికి సహాయపడెను.

కాకతీయులలో రెండవ బేతరాజు కల్యాణీ చాళుక్య చక్రవర్తియగు ఆరవ విక్రమాదిత్యుని సామంతుడు. ఇతనీ పాలనాకాలము 1080-1115; ఆరవ విక్రమాదిత్యుడు 1076-1126, వరకు పరిపాలించెను. రెండవ ప్రోలరాజు పరిపాలనాకాలము 1115-1158, ప్రోలరాజు కాకతీయ రాజ్యమును పాలించుకాలమందు పశ్చిమ చాళుక్య రాజ్యమును ఆరవ విక్రమాదిత్యుడు, మూడవ సోమేశ్వరుడు, రెండవ జగదేక మల్లుడును ఒకరి తరువాత నొకరు పాలించిరి. కాకతి ప్రోలరాజు పై ముువ్వురు రాజులకు సామంతునిగ వ్యవహరించెను. కాని రెండవ జగదేకమల్లుని తరువాత మూడవ తైలపుని కాలమున కాకతి ప్రోలరాజు విజృంభించి తైలపుని అధీనమందున్న తెలుగు భూభాగములను జయించి, తైలపుని బంధించి కల్యాణీచాళుక్యరాజ్య వంశముపై గల అభిమానముతో, గౌరవముతో విడిచిపుచ్చెను.[1] అప్పటినుండి కొలనుపాక ప్రాంతము కాకతీయ సామ్రాజ్యాంతర్భాగమయ్యెను.

---

1. హస్త్యారోహణకర్మ కర్మఠగతిం చాళుక్య చూడామణిం శశ్వద్యుద్ధనిబద్ధగర్వారమతిం యుద్ధేభ బంధ క్షణాత్ శ్రీమత్తైలపదేవమంబుదనిభ స్తంభేరమ స్తంభనాత్। ప్రఖ్యాతోరిపు కంఠఖండన విధే భక్త్యానురాగా జ్జహౌ; ---వేయి స్తంభాలగుడి శాసనము పంక్తులు ; 27-30.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనము ఆకారాదికము లు :

బొల్లేపల్లి మైలారదేవర ఆలయ ఆవరణలో ఈ శాసనపు స్తంభము భూమిలో పాతబడియుండ, త్రవ్వించి వెలికితీసి శాసనప్రతిబింబముల తీసికొలుట తటస్థించినది. శాసనశిల నల్లగానున్నది. శాసనాక్షరములు చెక్కబడినంతవరకు నునుపుగానుండి తరువాతిభాగము గరుకుగా నున్నది. శాసనశిల పొడవు 1.37 మీటర్లు. వెడల్పు 0.34 మీటర్లు-శాసనారంభమున సూర్య చంద్రుల చిహ్నములున్నవి.

శాసనాక్షరములు శాసనశిలకు నాలుగువైపుల చెక్కబడినవి. శాసనము మొదటిప్రక్క 21 పంక్తులు; రెండవప్రక్క 23, మూడవప్రక్క 18, నాలుగవ ప్రక్క 20 పంక్తులును గలవు. మొత్తము శాసనము 82 పంక్తులలో కలదు. ఇది తెలుగు శాసనము. శాసన విషయమంతయు తెలుగువచనములో నున్నది. చివరనున్న రెండు వ్యాసగీతాశ్లోకములు సంస్కృతములు. శాసన మున కల్యాణీనగరము, కొల్లిపురము, భువనగిరి, బ్రహ్మపురి, లేక బ్రహ్మదేవరపల్లి పట్టణములు పేర్కొనబడినవి.

లి పి

క్రీ.శ. పండ్రెండవ శతాబ్దమునం దాంధ్రదేశమున వాడుకలోనున్న తెలుగులిపి ఈ శాసనమున వాడబడినది. శాసనము వేయించినవాడు కొల్లిపురప్రభువు మేడెయభట్టు. శాసన మందచ్చటచ్చట కొన్ని కన్నడ పదములున్నవి. ఈ ప్రాంతమున పశ్చిమచాళుక్యుల కాలమున వెలసిన శాసనము లన్నియు కన్నడ సంస్కృత భాషలలో నున్నవి, తెలుగు శాసనము కనిపిం చుట విశేషము. ఇందు కన్నడ శాసనములలోవలె చాళుక్యవంశ ప్రశస్తి కలదు. శాసనాక్షర ములు చక్కగా చెక్కబడినవి. ఈ శాసనాక్షరములు చందుపట్ల శాసనముల అక్షరములను పోలి యున్నవి. శాసనము చెక్కిన శిల్పి పేరుగాని, శాసనరచయిత పేరుగాని ఇందు పేర్కొనబడలేదు.

భా ష

శాసనారంభమునుండి, చివరి వ్యాసగీతాశ్లోకము వరకుగల శాసనభాగమంతయు వచన ములో నున్నది. శాసనశిల నాలుగవవైపు పదునొకండవపంక్తి చివరినుండి వ్యాసగీతాశ్లోకము లారంభమగుచున్నవి. శాసనారంభమున సూర్యచంద్రుల చిహ్నములును, మూడవప్రక్క పై భాగమున డమరు త్రిశూల చిహ్నములును ఉన్నవి. శాసనము మొదట చాళుక్య ప్రశస్తి కన్నడభాషలో నున్నది. ఇందు పృథ్వీవల్లభం, చాళుక్యాభరణం, ఇత్యాది పదములున్నవి. శాసనమందొకటి రెండు కన్నడ పదములున్నను, శాసనమంతయు తెలుగుభాషలో వ్రాయబడినది. 'ర' కారమునకు పూర్వాక్షరము ద్విత్వముగను, పుష్పబదులు పుఃప ఆదులు కనిపించుచున్నవి.

ప్రవర్ధమాన-ప్రవర్ద్ధమాన
ఆచంద్రార్క-ఆచంద్రార్క్క
ప్రతాపచక్రవర్తి-ప్రతాపచక్రవర్త్తి
స్వర్గ-స్వర్గ్గ
పుష్ప-పుఃప ఇత్యాదులు శాసనమందచ్చటచ్చట కనిపించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసన విషయము

జగదేకమల్లుడు కల్యాణిపురము రాజధానిగా చాళుక్యరాజ్యము నేలుచుండ నాతని రాజ్యవర్షములు 10 ప్రభవ సంవత్సర వైశాఖ శుక్ల అక్షతృతీయ శనివారమునాడు వేంగి నాంటిలోని కొల్లిపుర ప్రభువును అప్పనభట్టు బొల్లనమ్మ దంపతుల వరపుత్రుడును, పొద టూరి సౌదర మల్లెనాయక బిరుదనాయకుల తండ్రియునగు మేడెయభట్టు, భువనగిరి ప్రతిబద్ధ మైన బొల్లేపల్లి తూర్పున నన్దనవనమున సుధాధవళితో త్తుంగరమ్యమైన ఆలయమున మైలార దేవరను ప్రతిష్ఠచేసి, ఆ దేవరకు అక్షత గంధ పుష్పధూప దీపనైవేద్య తాంబూల వస్త్రాభరణా ద్యంగభోగములకు ద్రవ్యనిధి నేర్పఱచి, బ్రాహ్మణులకు ప్రతి పదిరూకలమాడలును, దేవర పూజారి మల్లీకేయతల్లి గంగనవకు చీరలకు రెండు మాడలును, పాడెడువారికి ఐదు గద్యలును రాకాట వారికి మూడు గద్యలును, రంగవల్లి పెట్టువారికి ఒక మాడను, ఏర్పాటుచేసెను. ప్రతిష్ఠాదులకు నూటొక్క మాడపెట్టెను. ఇతని కుమారుడు పొదటూరి సౌదర మల్లెనాయ కులు ఒక చెఱువుక్రింద నీరు నేల ఒక మఱుతురును, బొల్లేపల్లి పడమటి శివద్వారము పడుమట పుర యేను పుట్లుపట్టు వెలివొలమును ధారాపూర్వకముగా నిచ్చెను.

కాలనిర్ణయము :

రెండవ జగదేకమల్లుని పదియవ రాజ్య సంవత్సరమున వేయించిన శాసనమిది. శాస నమున కల్యాణిపురము పేర్కొనబడినది. మొదటి సోమేశ్వరుని కాలమున కల్యాణినగరమును రాజదానిగా మార్చుట వలన కొలనుపాక ఇత్యాదినగరములు, సామంత మాండలికరాజుల యధీన మందుండెను. రెండవ జగదేకమల్లుని పరిపాలనాకాలమున క్కొల్లిపాక లేక కొల్లిపురము లేక కొలనుపాక, వేంగినాటిలో నుండెను. మేడెయభట్టు కొల్లిపుర ప్రభువుగా ఈ శాసనమున వర్ణింప బడినాడు ఇతడు భారద్వాజ గోత్రుడు. ఈ శాసనమున పేర్కొనబడిన వేంగినాడు. వేంగి విషయము మాత్రముకాదు. వేంగో రాష్ట్రము, వేంగినాడు, వేంగీ విషయములు వేర్వేరు మండలములు. వేంగో రాష్ట్రము నెల్లూరు మండలములోను, వేంగినాడు తెలంగాణములోను, వేంగీ విషయము గోదావరి మండలములోను వుండెను. ఈ తెలంగాణములోని వేంగినాడు పశ్చిమచాళుక్యులకు సంబంధించినది. ఈ శాసనమున పేర్కొనబడిన భువనగిరి, బొల్లేపల్లి, నందన వనము లేక నందనము, ప్రొద్దుటూరు, బ్రహ్మపురి లేక బ్రహ్మదేవరపల్లి - భువనిగిరి - రామన్న పేట తాలూకాలలో నున్న గ్రామములు.

శాసనము చాళుక్య ప్రతాపచక్రవర్తి జగదేకమల్లవర్షాలు 10- ప్రభవ సంవత్సరము వైశాఖ శుక్ల తదియ శనివారమున వేయింపబడినది. ఇందు పేర్కొనబడిన ప్రభవ సంవత్సరము శా.శ 1068కి సరిపోవును. అనగా రెండవ జగదేకమల్లుని పదియవ రాజ్యసంవత్సరము శక సంవత్సరము 1068 అగును. లేక క్రీ.శ. 1146 అగును. కావున ఇతడు రాజ్యమునకు వచ్చిన సంవత్సరము క్రీ.శ. 1036 అగుచున్నది, జగదేకమల్లుని పరిపాలనాకాలము క్రీ.శ. 1136-1155. ఇతని యనంతర మితని యనుజుడు మూడవ తైలపుని కాలమున కాకతి రెండవ ప్రోలరాజు చాళుక్యరాజ్యభాగములపై దండెత్తి యుద్ధములొనర్చి తైలపుని బంధించి, చాళుక్య రాజ్యముననున్న తెలుగు భాగములగు నల్లగొండ, కొలనుపాక, మహబూబునగర ప్రాంతము లను తన రాజ్యమున జేర్చుకొని, తైలపుని గౌరవముగా విడిచిపుచ్చెను. కాకతి రుద్రదేవుని కాలమునాటికి కల్యాణీ చాళుక్యరాజ్యము పతనమయ్యెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేండెయభట్టు
బొల్లేపల్లి శాసనము

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1 ఓం, స్వస్తి సమస్త భువనాశ్ర
2 య శ్రీ పృథ్వీవల్లభ మహా
3 రాజాధిరాజ పరమేశ్వ
4 ర పరమ భట్టారక సత్యాశ్ర
5 య కులతిలక చాళుక్యా
6 భరణం శ్రీమజ్జగదేకమ
7 ల్ల దేవర విజయరాజ్య
8 ముత్తరోత్తరాభివృద్ధిప్రవ
9 ర్ధమానమాచంద్రార్క తారంబు
10 కల్యాణిపురము నెలవీటు సు
11 ఖసంకథా వినోదంబున
12 రాజ్యంబు సేయుచునుండ
13 శ్రీమచ్చాళుక్య ప్రతాపచ
14 క్రవర్తి జగదేకమల్ల వర్షాలు
15 10గు ప్రభవ సంవత్సర వైశా
16 ఖ శుక్ల పక్ష ము త్రితీయ
17 యు వడ్డవారము నాండు వేంగి
18 నాటిలోని కొల్లిపురము ప్ర
19 భువు భారద్వాజగోత్ర పవిత్రుం
20 డు మెడెయభట్టు తత్పుత్రుండు
21 శ్రీమత్ పొదటూరి పొదర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేడయభట్టు బొల్లేపల్లి శిలాశాసనము



మొదటి ప్రక్క



రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేడయభట్టు దొల్లేపల్లి శిలాశాసనము



మూడవ ప్రక్క



నాలుగవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

మల్లినాయక బిరుదనా
యకుల బ్రహ్మపురి అ
ప్పనభట్టు తత్సతి బొ ల్ల
నమ్మ తద్దంపతుల వర
పుత్రుండు మేడెయ
భట్టుశ్రీమతు పెంజెలు
మైలారదేవర పంపా్పన
భువనగిరి ప్రతిబద్ధము
బొల్లేపల్లి ముందటి ఈ
త్త గాము తూర్పున నన్దన
వనములోపల సుధా
ధవళితో త్తుంగరమ్య
మైన నవాలాడము సేయిం
చి యందు మేడెయభ
ట్టు శ్రీ మైలారదేవరను
ప్రతిష్ట సేసిరిం అదే
వర నగరికి వచ్చుచన్ద్రి
రావులోన దేవరకు న
ఖత గంధ పుష్ప ధూ
ప దీపనై వేద్యతాంబూ
ల వస్త్రాభరణాద్యంగ
భోగములకుం దగిన
ద్రవ్యము నినిధిగొన

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1 ద్రవ్యవ్యయము అధ్యక్షుకుం
2 డెడు బ్రాహ్మణ జీవితము
3 నకు వర్షం ప్రతిపదిరూకల
4 మాడలు॥ దేవరపూజారి
5 మల్లి కేయతల్లి గంగనవకు
6 చీరెలకు మాడలు 1 పాడె
7 డు వారికి గద్యలు 5 రాకా
8 ట వారికి గద్యలు 3 రంగవ
9 ల్లి వెట్టుబారికి మాడ 1 ఇట్టి
10 ధలకు నీమార్గ్గమున మేడె
11 యభట్టు పరిరవించిన దేవ
12 కార్య్యము దప్పక నడిపిన వా
13 రు స్వర్గ్గ గాములు నడపకత
14 ప్పినవారు నరకగాములు॥
15 మేడెయభట్టు దేవర ప్ర
16 తిష్ఠాది బ్రయము వెల
17 విపది సేసి రూక
18 మాడలు మాటయొకటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ ప్రక్క

1 దేవరకు పొదటూరి
2 సౌదర మల్లెయనా
3 యక బిరుదనాయ
4 కులు నిర్వాణిచెఱు
5 వు పిఱుద నిండుమ
6 ఱుతురు 1.బొల్లేప
7 ల్లి పడుమటి శివద్వా
8 రము పడుమటిపుర
9 యేనుపుట్టు పట్టువెలి
10 వొలమును ధారాపూ
11 ర్వకము సేసిరి । స్వద
12 త్తాంపర ద త్తంవా యో
13 హరేతి వసుంధరాం ష
14 ష్టింవర్ష సహస్రాణి వి
15 ష్టాయాంజాయతే ।కిమి
16 ః1 శతుర్భిణోపి కృతోధ
17 మ్మః పాలనీయః ।పయ
18 త్నతః।శతుర్రేవహి శ
19 తుర్స్యాత్ ధమ్మఃశత్రు
20 న్నః కస్యచిత్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శనిగరం శిలాశాసనము

శాసనము :-

ఈ శాసనము కరీంనగరం మండలములోని శనిగరం గ్రామమున నున్న పార్థేశ్వర దేవాలయమున నున్నది. ఈ ఆలయము శిథిలమగుటవలన గ్రామీణులు చుట్టు గర్భగుడివలె దానిని నిర్మించి, పైన రేకులు కప్పినారు. ఆలయమునకు ప్రాకారకుడ్యము నిర్మించినారు. ఆలయమున గల శివలింగము ఎత్తైనది. ఎత్తైన పానవట్టముకలిగి శివలింగము గంభీరముగ కనిపించుచున్నది. శనిగరం గ్రామమున శిథిల దేవాలయము లున్నవి. ఈ ఆలయముముందు చిన్న అరుగు, మంటపమువలె నిర్మింపబడినది. ఎత్తైన నందివిగ్రహము చూచుట కందముగ నున్నది. ఆలయ ఆవరణలో పశ్చిమ చాళుక్య ప్రభువగు ప్రతాపచక్రవర్తి రెండవ జగదేకమల్లుని కాలపు శిలాశాసన మున్నది. శాసనము లందు శనిగరం గ్రామము శనిగరంగానే పేర్కొనబడినది. ఈగ్రామము పూర్వము మహాసామంతాధిపతులకు రాజధానిగా నుండెననుటకు నిదర్శనములున్నవి. శనిగరం గ్రామమున కాకతి వంశమునకు జెందిన ముగ్వురురాజులకు సంబంధించిన శాసనములున్నవి. మొదటి ప్రోలరాజు, రెండవ బేతరాజు, రెండవ ప్రోలరాజుకాలపు శాసనములివి. ఈ శాసనము రెండవ ప్రోలరాజు కాలమున వేయించినట్టిది.

హైద్రాబాదు-కరీంనగర్ రోడ్డుపై హైద్రాబాదుకు 78మైళ్ళదూరమున శనిగరం గ్రామమున్నది. రోడ్డునుండి నాలుగు ఫర్లాంగుల దూరంలో గ్రామమున్నది గ్రామము హుస్నాబాదు పంచాయతీసమితిలో నున్నది.

ఆకారాదికములు :-

ఈ శాసనము తెల్లరాతిపై నాలుగువైపుల చెక్కబడినది. శాసనశిల నాలుగువైపుల నునుపుగా చెక్కబడినది. అక్షరములు అందముగ చెక్కబడినవి. శాసనశిల ఎత్తు 4' - 9''లు. (శాసనాక్షరములు ఒక్కొక్కప్రక్క 8'లు చెక్కబడినవి). శాసనశిల వెడల్పు 1,3ప్రక్కలు, 11"లు, 2, 4 ప్రక్కలు, 12.5"లు. శాసనశిలను త్రవ్వించవలసిన అవసరము లేకుండ ప్రతిబింబములు తీయుటకు వీలైనది.

శాసనము మొదటిప్రక్క సూర్యచంద్రులును, రెండవవైపు గోవు-లేగ, మూడవవైపు పానవట్టముతోకూడిన శివలింగము, నాలుగవవైపు నందివిగ్రహము చెక్కబడినవి. శాసనము మొదటిప్రక్క 23 పంక్తులు, రెండవప్రక్క 25, మూడవప్రక్క 28, నాలుగవప్రక్క 29 పంక్తులు మొత్తము 105 పంక్తులున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లిపి :-

ఈ శాసనము నంధ్రదేశమున ముఖ్యముగా తెలంగాణ ప్రాంతమున పన్రెండవ శతాబ్ది పూర్వార్థమున వాడుకలోనున్న తెలుగు కన్నడ లిపి వాడబడినది. శాసనలిపి మేడెయభట్టు బొల్లేపల్లి శాసనము[1] బొల్లయ నాయకుని పెద్దకడుమూరు శాసనముల[2] లిపిని పోలియున్నది. శాసనాక్షరము లచ్చటచ్చట స్పష్టాస్పష్టముగ నున్నవి. కొన్నిచోట్ల ద్విత్వాక్షరములు క్రిందివరుసలోనికివచ్చి ఆ రెండు వరుసలు కలిసియేయున్నట్లు కనిపించుచున్నవి. అక్షరములు కొన్ని పెద్దవిగను, మరికొన్ని చిన్నవిగను చెక్కబడినవి. ఈ శాసనశిల క్రిందివైపు వంకరగానున్నది.

భాష :-

ఈ శాసనము కన్నడభాషలో వేయింపబడినది. ఇందు మొదట చాళుక్యుల ప్రశస్తియున్నది. కల్యాణీ చాళుక్య ప్రభువగు రెండవ జగదేకమల్లుని కాలమున వేయించిన శాసనమిది. శాసనమును కమ్మకులాభరణుడును ఆత్రేయ గోత్రీకుడుమ శ్రీమద్దండనాయక మండపరసరు. శ్రీ పార్థేశ్వరదేవర నిత్యనైవేద్యమునకు భూమిని దానమిచ్చు సందర్భమున వేయించెను. ఈ శాసనమున వరుసగా చాళుక్యచక్రవర్తి రెండవ జగదేకమల్లుడు, మహామండలేశ్వర కాకతిప్రోలరాజు, సబ్బిసవదొర రేపోల్లకురువరసరు, శ్రీ మద్దండనాయక మండపరసరు పేర్కొనబడినారు. వీరు వరుసగా ఒకరికొకరు సామంతులు.

రెండవ జగదేకమల్లుని సామంతుడు కాకతి ప్రోలరాజు, మహామండలేశ్వరుడు; ప్రోలరాజు సామంతుడు మహాసామంతుడైన రేపోల్ల కుఱువరసరు; అతని దండనాయకుడు మండపరసరు, శనిగరం ప్రాంత పాలకుడు, శనిగరం సబ్బిసాయర మండలములోని భాగము, ఈ సబ్బినాట అనేక సామంతులు, సామంతాధిపులు మహాసామంతాధిపులు ఉండిరి. అందు శనిగరం ప్రాంతపాలకుడు మహాసామంతాధిపతి. శాసనారంభమున శ్లోకములు లేవు. మూడవ ప్రక్క 25వ పంక్తినుండి వ్యాసగీతాశ్లోకము లారంభమై నాలుగవప్రక్క 22వ పంక్తి వరకున్నవి. శాసనాంతమున కన్నడ వచనమున్నది.

---

1. భారతి-మార్చి 1969.

2. తెలంగాణ శాసనములు, vol ii క.చా.శా.నం. 36.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనమున భాషావిశేషములు, ప్రాచీన శాసనములలోవలె నున్నవి. ఇందు 'ౙ' వాడబడినది. ప్రవర్ధమానబదులు-ప్రవర్ద్ధమాన; ఆచంద్రార్క-ఆచంద్రార్‌ర్క ఆదులు కనిపించుచున్నవి. ఆంధ్ర కర్ణాటభాషల కొకేలిపి ఈకాలమున వాడబడినది. ప్రోలరాజు ఇతర శాసనములలోని భాష వలె ఈ శాసనభాషయున్నది. సంస్కృతపదములు ఎక్కువగానున్న ఈ శాసనమున ఒక్కొక్క మండలాధీశుని బిరుదములు తెలుపబడినవి. ఈ శాసనమువలన మహాసామంతాధిపతి పేరు అతని దండనాయకుని పేరు తెలియుచున్నవి.

శాసన విషయము :-

ఈ శాసనమును మహాసామంతాధిపతి మండపరసరు వేయించెను. శాసనమున కల్యాణీ చాళుక్యప్రభువగు రెండవ జగదేకమల్లుడు, అతని సామంతుడు మహామండలేశ్వరుడును ఐన కాకతి ప్రోలరాజు మొదట పేర్కొనబడినారు. ప్రోలరాజు తరువాత సౌదర రేపోల్ల కుఱువరసర-అతని పాదపద్మోపజీవి మండపరసరు పేర్కొనబడినారు. మండపరసరు కమ్మకులాభరణుడు. (శ్రీ) పార్థేశ్వరదేవరకు నిత్యనైవేద్యములకు శకసంవత్సరము 1071-శుక్లచైత్ర శుద్ధ 15 గురువారము విష్ణు సంక్రాంతి వ్యతీపాత సోమ గ్రహణ నిమిత్తమున భూమిగానుగ దానమిచ్చినట్లు శాసనమున వ్రాయబడినది. ఈ శాసనమున రెండవ జగదేకమల్లుడు "స్వస్తిసమస్తభువనాశ్రయ శ్రీపృథ్వీవల్లభ మహారాజాధిరాజపరమేశ్వర పరమభట్టారక సత్యాశ్రయకులతిలక చాళుక్యాభరణ" అని వర్ణింపబడినాడు

కాకతిప్రోలరాజు-"తత్పాదపద్మోపజీవిత సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర నన్మకుండాపురవరేశ్వర పరమమాహేశ్వర పతి హితచరితం శ్రీ మన్మహా మండలేశ్వర కాకతీయ ప్రోలరసర" అనియు, సబ్బి సౌదర రేపోల్ల కుఱువరస" తత్పాదపద్మోపజీవిత సమస్తోపేత సమధిగత పంచ మహాశబ్ద మహాసామంత విజయలక్ష్మీకాంతం కామనికామ నామాది సమస్త ప్రశస్తిసహితుడు" గాను, మండపరసరు "తత్పాదపద్మోపజీవిత సమస్తోపేతసమధిగత పంచమహాశబ్ద మహాసామంతాధిపతి మహాప్రచండదండనాయక వస్తుగుణ వస్తునాయక కమ్మకులాభరణ, ఆశ్రితదీనపోషణ సుజన పవిత్రయాత్రేయగోత్ర" అని వర్ణింపబడినారు. శ్రీ మండపరసరు శ్రీపార్థేశ్వరదేవరకు దానమిచ్చు సందర్భమున ఈ శాసనమును వేయించెను.

బరాట తొంతెయనూరు నేలమత్తురు-కసుకాడ పదిమర్తులు, మనికర 10 మర్తురులు. కొల్లచిత్త గాణమున 20 మర్తులు - శ్రీ చంద్రాభరణపండిత దేవత కాలుగడిగి ధారాపూర్వకముగా దానమిచ్చెను. శాసనాంతమున దానఫలమును తెలుపు శ్లోకములున్నవి. మూడవప్రక్క 25వ పంక్తినుండి దానశ్లోకము లారంభమై నాలుగవప్రక్క 22వ పంక్తితో పూర్తియగుచున్నవి. తరువాత ఆరు పంక్తుల కన్నడ వచనమున్నది. ఇంతటితో శాసనము ముగిసినది. శాసనము మండపరసరు వేయించినది. అతఁడు తనపై అధిపతుల నందరిని పేర్కొనినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శాసనమున చాళుక్య ప్రతాపచక్రవర్తి బిరుదాంచితుడగు రెండవ జగదేకమల్లుడు పేర్కొనబడినాడు. రెండవ జగదేకమల్లుడు క్రీ.శ. 1136-1155 వరకు కల్యాణీ చాళుక్య రాజ్యమును పాలించెను. కాకతి రెండవ ప్రోలరాజు పాలించిన కాలము క్రీ.శ. 1115-1158. ఈ శాసనమును వేయించిన సంవత్సరము శ.సం.1071, అనగా క్రీ.శ.1149 అగుచున్నది. కాకతి ప్రోలరాజు, రెండవ జగదేకమల్లుని సామంతుడుగా పాలించు కాలమున సబ్బిమండలమున ప్రోలరాజు ఆధీనములోనున్న మహాసామంతులు కొన్ని ప్రాంతములను పాలించుచుండిరి. అందు రేపొల్లకుఱువరసరు, అతని సామంతుడు శ్రీ మండపరసరు ఆదిగాగలవారుండిరి. అందు శనిగరం ప్రాంతపాలకుడు మహాసామంతాధిపతి కమ్మకులాభరణుడునైన మండపరసరు, శ్రీ పార్థేశ్వరదేవర నిత్యనైవేద్యములకుగాను క్రీ.శ.1149లో ఈ శాసనమును వేయించెను. శాసనమును మండపరసరు వేయించుచు చక్రవర్తిని, రాజును, తనపైనున్న మహాసామంతాధిపతిని పేర్కొనుటవలన ఇతని ప్రభుభక్తి ఎట్టిదో తెలియుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శనిగరం శిలాశాసనము

శాసనము - మొదటి ప్రక్క

1. స్వస్తి సమస్త భువ
2. నాశ్రయ శ్రీ
3. పృథ్వీవల్లభ మహా
4. రాజాధిరాజ పరమే
5. శ్వర పరమ భటారకం
6. సత్యాశ్రియ కుల
7. తిలకం చాళుక్యాభర
8. ణం శ్రీమజ్జగదేక మ
9. ల్ల దేవర విజయ
10. రాజ్యము త్తరో త్తరా
11. భివృద్ధి ప్రవర్ధమా
12. న మాచంద్రార్క తా
13. రం సలుత్తమిరె త
14. త్పాదపత్మోపజీవి
15. త సమధిగత
16. పంచ మహాశబ్ద మ
17. హా మండలేశ్వర న
18. న్మ కుండాపురవరేశ్వ
19. ర పరమ మహేశ్వ
20. రం పతిహిత చరి
21. తం. వినయ విభూషణం
22. శ్రీ మన్మహామండ
23. లేశ్వర కాకతీయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. ప్రోలరసర తత్పాద
2. పద్మోపజీవిత సమ
3. స్తోపేత సమధిగత
4. పంచమహాశబ్ద మ
5. హా సామంతం విజయ
6. లక్ష్మి కాంతం కామనీకామ
7. దెవ మఱువుగెకావనా
8. మాది సమస్త ప్రసస్తి సహి
9. తం శ్రీమతు సబ్బిస హ
10. శ్రిము సవదొర రేపాల్ల
11. కుఱువరసరం తత్పాద
12. పద్మోపజీవిత సమ
13. స్తోపేత సమధిగత పంచ
14. మహాశబ్ద మహాసామం
15. తాధిపతి మహా ప్రచం
16. డ దండనాయకం వస్తుగు
17. ణవస్తు నాయకంకమ్మ
18. కులాభరణం యాశ్రితది
19. న పోషణం సుజన పవి
20. త్రం యాత్రేయ గోత్రం శ్రీ
21. మద్దండనాయకం మండ
22. పరసరు శ్రీ పార్ద్వేశ్వర
23. దేవరిగె నిత్యనివేద్య
24. క్కంనంబాదివి గంత
25. షోధనరాహారక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1. పృడదానక్కం శక వ
2. ర్ష1071 నెయ
3. శుక్ల సంవత్సరద చై
4. త్రశుద్ధ 15 యు గు
5. రువారంవిషు సంక్రాం
6. తివ్యతీపాతసోమ
7. గ్రహణది తుట్టర్వ్వ
8. కంనూ మెంబరాటదం
9. తొఱెయ మూడణద
10. నీరు నేలమత్తు రుంకి
11. సుకాడదమర్త్తరు ప
12. త్తుమనిక రదమత్త
13. రు పత్తుమంతాటన (తనే)
14. ల పన్నెరడు కొల్లబంత్త
15. ము (మ)ంగాణమునుం చం
16. ద్రాభరణ పండితదేవ
17. రకాలు (లం) గడిగి ధారాపూ
18. ర్వకం మాడికొట్టైరు॥
19. గోకర్ణ్ణవంశ నిప
20. భూషణశీతగోమా
21. న్ ధామత్రిలోకభవసం
22. స్థితన ప్రభు (ణ్యా) భాగీరథీ
23. జలవిజూట శరణ్యాదేవ
24. యాత్రేయ గోత్రనిధివ
25. ర్ధనుమండపార్య్యున్॥
26. సామాన్యోయంధర్మ
27. సేతుర్న్నృపాణాంకా
28. లేకాలేపాలనీయోభ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ ప్రక్క

1. వద్భిః స్సర్వ్వా నేతాన్భావినః
2. పార్త్థివేంద్రాన్భూయో
3. భూయోయాచతేరా
4. మభద్రః।। బహుభిర్వ్వసు
5. ధాదత్తా రాజభిస్సగరాది
6. భిః యస్యయస్యయదాభూ
7. మిత్త (స్త) స్య తస్యతదాఫలం।।
8. కపాలం నా (భిదా) నేనస్వమూం
9. సం నురయా సహ ఇంద్ర ప్రి (పృ)
10. చ్ఛతిచాండాలఃకిమమేధ్య
11. మతఃపరం (మ్ దేవి (వ) బ్రాంహ్మణ
12. విత్తంహియోహరేతి (త) మనీషి
13. ణ (ః) పాదపాంశుగతః కల్ప
14. కోటి దుర్గ్గతిసంస్థితే।। కోటిప
15. యక్షాలెపన్నికోర్టితపో
16. ధనరవేదద్విజ (రం) కోదకోటి
17. యేనెకోటి తీర్త్థాది కోటి
18 మహాదీనదొళలిదనింతి
19. దనళిద॥ స్వదత్తాంపరద త్తంవా
20. యోహరేతివసుంధర షష్టి
21. వ్వర్షసహస్రాణివి ష్టాయాం
22. జాయతేక్రిమి (ః) చిత్తపె (వి) ళితి
23. ధర్మ్మమనెత్తానుంకిదిప్తె ,
24. మిడుబగెదధునరస్వాతి
25. దకుటుంబ సహితంయ (న్తి)
26. న్నడరౌరవక్కెపుళ
27. పుళనుళొడురు
28. కొండో-జనమగనెసు
29. — పాజ —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నల్లపయ్య నాయకరు రాచూరు శాసనము

శా స న ము

మహబూబు నగర మండలము కల్వకుర్తి తాలూకాలోని రాచూరు గ్రామమున కేశవదేవర ఆలయ సమీపమున నున్న ఇంటి గోడప్రక్క ఈ శిలాశాసన మున్నది. పశ్చిమ చాళుక్య రాజగు మూడవ తైలపుని కాలమున ప్రెగ్గడ నల్లపయ్య నాయకరు రావితొలుతి శ్రీ మల్లికార్జున దేవరకు నందాదివియలు పెట్టించు సందర్భమును పురస్కరించుకొని వేయించిన శాసనమిది. రాచూరు కేశవదేవర ఆలయమున గల మల్లిసెట్టి వేయించిన శాసనములు, ఇదివరలో ప్రకటింపబడినవి,1

ఆకారాదికములు

ఈ శాసన శిలా ఫలకము పొడవు 3.5 అడుగులు, వెడల్పు 3 అడుగులు, శాసన శిలాఫలకము క్రింది భాగమున కొంత విఱిగిపోయినది. శాసనము తెల్లరాలిపై చెక్కబడినది, రాయి గరుకుగా నుండుటవలనను, అక్షరములు లోతుగా చెక్కబడి యుండకుండుటవలనను, శాసన ప్రతిబింబము పేపరుపై తీసికొనుట కనుకూలముగ లేనందున. రెండు మూడు ఛాయా ప్రతిబింబములు తీయుట తటస్థించినది,

ఈ శాసన శిల గరుకుగానున్నది. శాసన భాగమున్నంతపర కైనను రాతిని నునుపుగా చెక్కి యుండలేదు. అంచులవరకు అక్షరములు చెక్కబడినవి, శాసనారంభమున శైవమత చిహ్నములైన చంద్రుడు, వృషభము, శివలింగము, నంది, సూర్యుని ప్రతిబింబములు చెక్కబడినవి.

ఈ శాసనము మొత్తము 17 పంక్తులలో వ్రాయబడినది కాని, 16,17 పంక్తులు చదువుటకు వీలులేకుండనున్నవి. శాసన శిల క్రింది భాగము విఱిగిపోవుటవలన కొన్ని అక్షరములు సగము సగము మాత్రమే కనిపించు చున్నవి.

1, ఆంధ్రపత్రిక — 'సౌమ్య' ఉగాది సంచిక మార్చి 1969.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లిపి

ఈ శాసనమున ఆంధ్ర దేశమున పండ్రెండవ శతాబ్దిలో వాడుకలోనున్న తెలుగు కన్నడ లిపి వాడబడినది. తెలుగు కర్ణాటక భాషలకే లిపి, కాకతీయ రాజన్యులలో గణపతి దేవ మహారాజు పరిపాలనా కాలమువరకు గల శాసనములలో కనిపించు చున్నది, కాని రుద్రమదేవి కాలమునాటికి తెలుగు లిపి మారిపోయినది. తెలుగుభాషా స్వరూపము మారి, గ్రంథములందు తెలుగు పదములు విరివిగా నుపయోగింపబడినవి. రుద్రమదేవి పరిపాలనా కాలమునాటికి. తెలుగు పదములు విరివిగా నుపయోగింపబడినవి. రుద్రమదేవి పరిపాలనా కాలమునాటికి, తెలుగు లిపి నేటి లిపికి సన్నిహితముగా మారినదనుటకు బొల్లేపల్లిలో లభించిన రెండు శిలాశాసనములలోని1 లిపిని పరిశీలించిన మనకీ విషయము స్పష్టమగును. ఈ శాసనమున కొన్ని అక్షరములు స్పష్టాస్పష్ట ముగా నుండి చదువుటకు వీలు లేకుండనున్నవి.

భాష

ఈ శాసనము కన్నడ భాషలో వేయించబడినది. కల్యాణి చాళుక్యుల శాసనములు, వారి సామంత మాండలికుల శాసనములుకన్నడ భాషలో వేయింపబడినవి. కాకతి ప్రోలరాజు కాలమున వెలసిన శాసనములుకూడ కన్నడభాషలో వేయింపబడినవి శాసనారంభమునుండి తొమ్మిది పంక్తుల వరకు చాళుక్య వంశ ప్రశస్తి, శాసనము వేయింపబడిన సంవత్సరము, తిథి వారములు పర్వదినము పేర్కొనబడినవి, ‘ఱ’ వాడబడినది. ‘ర’ కారమునకు పూర్వాక్షరము ద్విత్వముగను, అనుస్వారము నకు బదులు, అనునాసికాక్షరములు వ్రాయబడినవి. మల్లికార్జున బదులు మల్లికార్జ్జున; ప్రవర్ధమాన బదులు ప్రవర్ద్ధమాన అనియు సంక్రాంతి బదులు సంక్రాన్తియు వ్రాయబడినవి.

శాసన విషయము

ఈ శాసనము కల్యాణి చాళుక్య ప్రభువగు మూడవ తైలపదేవుని కాలమున ప్రెగ్గడ నల్లపయ్య నాయకరు వేయించినది. శాసనమున తైలపదేవునికి చాళుక్య ప్రశస్తి చేర్చబడినది. తైలపదేవుడీ శాసనమున “సమస్త భువనాశ్రయ శ్రీ పృథ్వీవల్లభ మహా రాజాధిరాజపరమేశ్వర, పరమ భట్టారక, సత్యాశ్రయ కుల తిలక చాళుక్యా భరణ శ్రీ “మత్తైలపదేవర” అని వర్ణింపబడి నాడు. ఈ తైలపదేవుడు రెండవ జగదేకమల్లుని సోదరుడు, మూడువ సోమేశ్వరుని రెండవ కుమారుడు. త్రిభువనమల్ల ఆరవ విక్రమాదిత్యుని మనుమడు. ఇతనికి త్రైలోక్యమల్ల నూర్మాడి తైలపుడని పేరు. ఇతని పరిపాలనా కాలము క్రి. శ. 1155-1161;

---

1. భారతి-మార్చి 1969.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శాసనమును తైలపదేవుని సమస్త ప్రధాని బణ్ణిగె యధికారియసగు, ప్రెగ్గడ నల్ల పయ్య నాయకరు, రావితొలుతి శ్రీ మల్లికార్జున దేవరకు నన్దాదివియలు పెట్టించిన సందర్భమున వేయించెను. శాసనాంతమున "స్వదత్తాం పరదత్తాంవా" శ్లోకమున్నది.

కాల నిర్ణయము :-

ఈ శాసనము త్రైలోక్యమల్ల నూర్మాడి తైలపుని కాలమున చాళుక్య విక్రమవర్షము 80, ప్రమోదూత సంవత్సర ఫాల్గుణ బహుళ అమావాస్య బుధవారము విష్ణు సంక్రాంతినాడు ఈయబడినది. కావున శాసనము వేయించిన సంవత్సరము క్రీ. శ. 1156,

కాకతి రెండవ ప్రోలరాజు పరిపాలనా కాలము క్రీ. శ. 1115-1158; శక సంవత్సరము 1070లో వేయింపబడిన సిరికొండ శాసనము[1] ప్రకారము కందూరి ఉదయన చోడమహారాజు, కల్యాణి చాళుక్య ప్రభువగు, రెండవ జగదేకమల్లుని సామంతుడని తెలియచున్నది. అనగా క్రీ. శ. 1148 వరకు ఉదయనచోడుడు జగదేకమల్లుని సామంతుడే. కాకతి రెండవ ప్రోలరాజు శ. సం. 1071 అనగా క్రీ.శ. 1149 వరకు రెండవ జగదేకమల్లుని సామంతుడుగా నున్నట్లు తెలియుచున్నది.[2]

కాకతి రెండవ ప్రోలరాజు, కందూరి ఉదయనచోడ మహారాజు ఇద్దరును, జగదేకమల్లుని సామంతులు. రెండవ జగదేకమల్లుని మరణానంతరము, కాకతి ప్రోలరాజు విజృంభించి అనేక మాండలికుల జయించెను. కల్యాణి చాళుక్య తైలపునోడించి, గౌరవముగా విడిచిపుచ్చెను. చాళుక్య సామ్రాజ్యాంతర్గతమై యున్న కొలనుపాక మండలమును తన సామ్రాజ్యమున చేర్చుకొనెను. అప్పటికి కందూరు మండలము తైలపుని స్వాధీనమం దుండెను. ఉదయన చోడ మహారాజు కందూరు నాటిని తైలపుని సామంతునిగా పాలించుచుండెను. ఉదయనచోడుడు మహామండలేశ్వరుడు, కల్యాణీ చాళుక్యుల సామంతుడు. బలపరాక్రమసంపన్నుడు. చాళుక్య రాజ్యపు సరిహద్దులందుగల కందూరునాడును పాలించువాడు. కావున ప్రోలరాజు ఉధయన చోడుని చెలిమి గోరెను.

క్రీ. శ. 1157 నాటి రాచూరు శాసనమందును[3] క్రీ. శ. 1162 నాటి జడ్చర్ల శాసన మందును[4] ఉదయన చోడమహారాజు స్వతంత్రుడుగా నున్నట్లు శాసనములలోని ప్రశస్తినిబట్టి తెలియుచున్నది. ఈ శాసనములలో శక సంవత్సరము వాడబడినది. ఉదయనచోడమహారాజు కల్యాణీ చాళుక్య ప్రభునకుగాని, కాకతి ప్రోలరాజునకుగాని, రుద్రదేవునకుగాని సామంతుడై నట్లు పేర్కొనబడలేదు, ఉదయనచోడునికి పూర్వులైన కందూరి చోడరాజుల శాసనములందు చాళుక్య విక్రమశకము వాడబడినది.

---

1. భారతి-ఫిబ్రవరి 1970
2. శనిగరం శిలాశాసనము
3. ఆంధ్ర పత్రిక-సౌమ్య ఉగాది సంచిక 1969,
4. **Hyderabad Archaeological Series No. 19 Mn 12 & 13.**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకతి ప్రోలరాజు, తైలపదేవుని, గోవిందరాజును జయించిన పిమ్మట, మంత్రకూట ప్రభువగు గుండరాజును ముట్టడింపవచ్చిన జగద్దేవునోడించిన పిదప వెలనాటిని జయింపదలచెను. వెలనాటి రాజునకు 'కాకతి ప్రోల నిర్దహన' అను బిరుదమున్నట్లు దాక్షారామ శాసనము వలన తెలియుచున్నది,

ప్రోలరాజు మరణానంతరము కందూరి ఉదయనచోడ మహారాజు విజృంభించి, తన కుమారులగు భీమ, గోకర్ణుల ప్రోత్సాహమున స్వాతంత్ర్యము ప్రకటించి, విశాల సామ్రాజ్య నిర్మాణ ప్రయత్నమందుండెను. మూడవ తైలపుడు క్రీ. శ. 1161 ప్రాంతమున మరణింప ఉదయన చోడుని జ్యేష్ఠ కుమారుడు భీమదేవచోడుడు కల్యాణీ రాజ్యభాగము లాక్రమించి. కాకతి రుద్రదేవునిచే ఓడింపబడి, కాకతీయ సామంతుడుగా నుండ నంగీకరించెను.

మూడవ తైలపదేవుడు క్రీ. శ. 1155 ప్రాంతమున చాళుక్య సింహాసన మధిష్ఠించెను. ఈ శాసనము చాళుక్య విక్రమవర్షము 80 ప్రమోదూతనామ సంవత్సరము ఫాల్గుణ బహుళ అమావాస్య బుధవారము విషు సంక్రాంతి దినమున నీయబడినది, కావున ఈ శాసన కాలము క్రీ.శ, 1156-1157; శక సంవత్సరము 1079 నాటికి కల్యాణీ చాళుక్యుల పరిపాలనము కందూరి మండలమువ అంత ంచినది.

రావితొలుతి గ్రామము పూర్వము ప్రసిద్ధమైన నగరము, మల్లిసెట్టి వేయంచిన రాచూరు శాసనములందును 'రావి తొలుతి' పేర్కొనబడినది. రావి తొలుతి నేటి రాచూరు. ఇచట కల్యాణీ చాళుక్యుల పాలనలోను. కందూరి చోడులు పాలించునాడును 'సరవదర' నివసించుచుండెనని తెలియుచున్నది. కోడూరు మున్నూటిని పాలించు 'సరవదర' రావితొలుతి పోతినాయకుని ప్రశంస శక సంవత్సరము 1079లో వేయింపబడిన రాచూరు శాసనమున నున్నది. కాకతి ప్రోలరాజు తైలపదేవుని క్రి, శ. 1156న ఓడించియుడును. ఉదయన చోడమహారాజు తైలపదేవుని మాండలికునిగా నుండ నంగీకరింవక క్రీ. శ, 1157లో స్వతంత్రుడయ్యెను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వల్లపయ్య నాయకరు రాచూరు శాసనము

శాసనము - మూలము

1 స్వస్తి సమస్త భువనాశ్రయ శ్రీ పృథ్వీ వల్ల
2 భ మహారాజాధిరాజ పరమేశ్వర పరమభ
3 ట్టారక సత్యాశ్రయ కులతిలక చాళుక్యాభరణ శ్రీ
4 మ త్తైలపదేవర విజయరాజ్య ముత్తరోత్తరాభి వ్రి
5 ద్ధి ప్రవర్ధమాన మాచంద్రార్క తారంబరం కల్యాణపురదనె
6 లె విడినోల్ సుఖసంకథా వినోదదిం రాజ్యం గెయుత్తమి
7 రె శ్రీమచ్చాళుక్య విక్రమవర్షద (80 ప్రమోదూత) సంవత్సరద ఫా
8 ల్గుణ బహుళ దమవాసె బుధవార విషుసంక్రాన్తి నిమి
9 త్తద శ్రీమ త్తైలప దేవర ధర్మ్మవాగి సమస్త ప్రధాని ద
10 హెదెయ సాదబణ్ణిగెయధికారి పెగ్గడె నల్లపయ్య నా
11 యకరు రావితొఱు తియ శ్రీమల్లికార్జ్జున దెవరిగె న
12 న్దా దివిగె గద్దె మఱయొకలుమ-క- తెనివెదవగా
13 దె-కు దొయనెన్దిగ సాళవవాగి-శ్రీ బల్లవరసర ధర్మ్మ
14 వాగిబిట్టెయా । స్వదత్తం పరదత్తం వా యొహ రేతివ
15 సుంధరా షష్టివర్ష సహస్రాణి విష్టాయాం జాయాతే
16 క్రిమిః ఈధర్మ్మవ
17 రణాసియం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంగపాడు శాసనము

ఆంధ్రప్రదేశ్‌లోని నల్లగొండ మండలము చారిత్రకముగా ప్రసిద్ధిజెందినది. ఈ మండలము ప్రాచీన కాలము నుండియు, వివిధ మతములకు, విభిన్న సంస్కృతికి, వివిధ రాజ వంశీయుల పాలనకు నిలయమై అపూర్వమైన శోభతో విలసిల్లిన ప్రాచీనాంధ్ర మహా నగరములను[1] కలిగి ఆంధ్రదేశ చరిత్రలో ననుపమానమైన స్థానమలంకరించినది. జైన, బౌద్ధమతము లిచటి రాజుల ఆశ్రయమును పొంది వర్ధిల్లినవి. ఇచటి జైనవసదులు, బౌద్ధారామ విహారములు[2] పూర్వ వైభవమును చాటుచున్నవి. శైవ వైష్ణవ మతము లిచట వ్యాపించి, ప్రజల ను తేజపరచినవి. అసమాన శిల్పకళాశోభితములైన బృహదాలయము[3] లీ ప్రాంతమున నేటికిని నిలిచియున్నవి. ఆంధ్ర దేశచరిత్రకు సంబంధించినంత వర కీ ప్రాంతమును వరుసగా శాతవాహనులు, ఇక్ష్వాకులు, విష్ణు కుండినులు, పశ్చిమ చాళుక్యులు, కాకతీయులు, పద్మనాయకులు. గోలకొండ నవాబులు పాలించిరి. ఆ యా రాజవంశీయుల పరిపాలనా కాలమున వారి వారి, సామంతులు, మాండలికులు, నల్లగొండ మండలములోని వివిధ ప్రాంతాలను పాలించిరి.

ఈ మండలమున వివిధ రాజవంశీయులకు, వారి వారి సామంత, మాండలికులకు సంబంధించిన శాసనము లసంఖ్యాకముగా నున్నవి. ఈ శాసనములలో గొన్ని చదువుటకు వీలుకానంత వరకు చెడిపోయినవి.

శాసనము

ఈ శాసనము నల్లగొండ జిల్లా, మిర్యాలగూద తాలూకా కేంద్రమునకు, ఆరుమైళ్ళ దూరమున మిర్యాలగూడ - నాగార్జునసాగర్ రోడ్డు పైనున్నట్టియు, నేడు శిథిలావస్థలో నున్నట్టియు నగు కోటప్రక్కన శిథిల దేవాలయము చెంతనున్నది. ఇది నల్లరాతిపై నాలుగు వైపుల చెక్కబడినది. తుంగపాడు, తుంగపాడు వాగుయొడ్డున నున్న గ్రామము. శిథిలమైన పట్టణము వాగునకు తూర్పుదిశలో నున్నది. తుంగపాడువాగు, పెద్ద దేవులపల్లి రిజర్వాయరు అలుగు (మత్తడి) మిగులు నీటివలన నేర్పడి, పవిత్రమైన కృష్ణానదిలో కలియుచున్నది.

ఆకారాదికములు

ఈ శాసనము నల్లరాతిపై నాలుగు వైపుల చెక్కబడిది. శాసనారంభమున సూర్య చంద్రుల చిహ్నములను, పానవట్టముతో గూడిన శివలింగమును శాసనశిల రెండవ ప్రక్క నంది

---

1. కొలనుపాక, సిరికొండ.
2. ఇంద్రపాల నగరము, ఫణిగిరి, గాజులబండ, సిరికొండ.
3. పిల్లలమఱ్ఱి, పానగల్లు, ఇంద్రపాలనగరము, నాగులపాడు, గణపవరము, వాడపల్లి, చందుపట్ల.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనశిల నునుపుగా చెక్కబడినది. శాసనాక్షరములు పొంకముగా విగ్రహమును చెక్కబడినవి. శాసనమున కాకతి రుద్రదేవుని ప్రశంసయున్నది. నుండి చక్కని వరుసలలోను చెక్కబడినవి. శాసనమున కాకతి రుద్రదేవుని ప్రశంసయున్నది. శాసనము మొదటి ప్రక్క 25 పంక్తులు, రెండివప్రక్క 21 పంక్తులు, మూడవప్రక్క 20 పంక్తులు మొత్తము 76 పంక్తులున్నవి. ఈ శాసనము శక సంవత్సరము 1102లో వేయింపబడినది. శక సంవత్సరము 1102. క్రీ. శ. 1180కి సమానము. శాసనము వేయించిన కాకతి రుద్రదేవ మహారాజు కాకతి ప్రోలరాజు జ్యేష్ఠపుత్రుడు. మహావీరుడు. ఆంధ్రదేశము నేకచ్ఛత్రాధి పత్యముగ పాలించిన వాడు.

రుద్రదేవునికాలమున కాకతి సామ్రాజ్యము మహోన్నత స్థితియందుండెను, రుద్ర దేవుడు వేయించిన ఈ శాసన విషయ మతి స్వల్పము. శాసన శిల రెండవప్రక్క 9వ పంక్తినుండి వ్యాస గీతా శ్లోకము లారంభమగుచున్నవి ఇట్టిశ్లోకముల సంఖ్య ఆరు, శాసనశిల మూడవప్రక్క పూర్తిగా ఈ శ్లోకములున్నవి. నాలుగవ ప్రక్క శాసనము రక్షించినవారికి కలుగు ఫలమును, రక్షింపని వారికి కలుగు పాప ఫలమును, వచనములో చెప్పబడినధి,

ఈ శాసనము తెలుగు భాషలో వేయింపబడినది. శాసనమున 12వ శాతాబ్ద్యంతమున ఆంధ్రదేశమున వాడుకలో నున్న తెలుగు లిపి వాడబడినది. ఇందలి అక్షరములు, గుండ్రి ఖత్తు అక్షరములు. ఆరు శ్లోకములు తప్ప తక్కిన శాసనమంతయు తెలుగు వచనములో నున్నది. శాసనము "స్వస్తిశ్రీ"తో నారంభమగుచున్నది. శాసనమున ద్విత్వాక్షరములు "ε" రకారపొల్లు వాడబడినవి. కొన్ని చోట్ల పూర్ణాను స్వారము వ్రాయబడినది. నేడు మనము వ్రాయు లిపికి శాసనమున వ్రాయబడిన లిపికిని కొలది భేదము కనిపించుచున్నది. శాసనమున

శార్వ్వరి	బదులు	శావ్వεరి
వర్ష్షములు	—	వష్షεములు
నాడు	—	నాండు
శ్రీపర్వ్వత	—	శ్రీ పవ్వεత
తూర్ప్పున	—	తూప్పృεన
ఆచంద్రార్క్క	—	ఆచంద్రాక్కε
షష్టిర్వ్వర్ష్ష	—	షష్టివ్వεష్షε
బహుభిర్వ్వసుధా	—	బహుభివ్వε సుధా

బదులు వ్రాయబడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శాసనమందలి లిపి కాకతీయులనాటి శాసనముల లిపిని పోలియున్నది. ముఖ్యముగా పంద్రెండవ శతాబ్దిలో వెలసిన రుద్రదేవుని వేయి స్తంభాల గుడి శాసనము[1] పిల్లలమఱ్ఱి[2]. నాగుల పాడు[3], అన్నవరము[4] శాసనాక్షరములను పోలిన అక్షరము లీ శాసనమునందున్నవి.

శాసనము నాలుగవ ప్రక్కనగల తెలుగుభాష నేడు మనము వాడుచున్న భాషకు సన్నిహితముగా నున్నది. శాసనమున కాకతి రుద్రదేవ మహారాజు, "స్వస్తి సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర పరమ మహేశ్వర, పరహిత చరిత, వినయ విభూషణం, అనుమకొండ పురవరేశ్వర కాకతీయ రుద్రదేవ మహారాజులు" అని వర్ణింపబడినాడు.

ఈ శాసనమున కాకతి రాజన్యులలో అసమాన ప్రతిభావంతుడును, కాకతిరాజ్య విస్తీర్ణమునకు గారకుడైన రుద్రదేవ మహారాజు వర్ణింపబడినాడు, ఇందు కాకతి రాజన్యులకుకల చిరుదావళి ఇతనికి జేర్చ బడినది, సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర, పరమమాహేశ్వర, పరహిత చరిత, వినయభూషణ, ఆది బిరుదములు ఇతనికి పూర్వము కాకతీరాజ్యమును పాలించిన రాజులు వేయించిన శాసనములందు వ్రాయించినట్టివి. కాని శాసనకాలము నాటికి కాకతి రుద్రుడు సర్వస్వతంత్రుడు. పశ్చిమ చాళుక్య రాజులకు సామంతుడు కాని, మహా మాండలికుడు కాని కాడు, కందూరినాడును పాలించు ఉదయనచోడమహారాజు, ఆతని పుత్రులు, భీమగోకర్ణులును రుద్రదేవుని సామంతులైయుండిరి. వంశాచారము ననుసరించి ప్రశస్తి చేర్చబడినదే కాని. న్యాయముగా, రుద్రదేవునికి మహామండలేశ్వరాది బిరుదముల అవసరము లేదు. సకల సామంత రాజ్యము లితని స్వాధీనమై యుండుట, పశ్చిమ చాళుక్య రాజ్యము పతనమగుట, చూడ కాకతి రుద్రుడు సర్వాంధ్ర దేశమునకు చక్రవర్తిగా గుర్తింపబడినాడు, కాకతిరుద్రదేవ మహారాజు, శ్రీపర్వతమునకు ఈశాన్య ద్వారమైన ఏలేశ్వర క్షేత్రమునకు, ఆచటి ఆరాధ్యదైవమగు, ఏలేశ్వర మహాదేవర అంగభోగ ధూపదీప నైవేద్యములకు, (సత్రమునకు (అంబటిపల్లి) లోని పెద్ద కాలువ, (పడుబాటు నీళ్ళుపోవు కాలువ) తొరకల కాలువ, తూర్పు దనదపెగ్గడ చెఱువు పడమట చెఱువు, అడుగూడి, అస్థాన చతుస్సీమ సహితముగా ఆచంద్రార్కముగా ధానము గావించెను. శాసన విషయము తరువాత దానఫలమును తెలుపు ఆరు శ్లోకములున్నవి, దానశాసనమును రక్షించిన వారికి కలుగు పుణ్యఫలము, దానశాసనమును పాటింపని వారికి కలుగు పావ ఫలము తెలుపబడినది,

కాల నిర్ణయము

ఈ శాసనమును కాకతి రుద్రదేవ మహారాజు శక సంవత్సరము 1102 శార్వరి సంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమి గురువారము నాడు వేయించెను. శకసంవత్సరము 1102 క్రీ. శ. 1180కి

1. తెలంగాణ శాసనములు vol. I. కాకతీయ శాసనములు-No. 5
2. ,, ,, ,, 7
3. ,, ,, ,, 10
4. ,, ,, ,, 12

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమానము. అప్పటికి రుద్రదేవమహారాజు కాకతి సింహాసనమధిష్టించి 22 సంవత్సరములు. రుద్రదేవ మహారాజు రెండవ ప్రోలరాజు ప్రథమపుత్రుడు. ప్రోలరాజు క్రీ. శ 1112-1158 వరకు పాలించెను. కాకతి రుద్రదేవుడు క్రీ. శ. 1158లో సింహాసన మధిష్టించి, అవిచ్ఛిన్నముగా నాంధ్రదేశమును 37 సంవత్సరములు అనగా క్రీ. శ. 1195 వరకు పాలించెను. ఈ శాసనము, రుద్రదేవుని 22వ విజయరాజ్య సంవత్సరమున వేయింపబడినది. రుద్రదేవుడు అనుమకొండ శాసనమును శక సంవత్సరము 1064 చిత్రభాను సంవత్సర మాఘశుద్ధ 13 వడ్డవారమునాడు తన పేర రుద్రేశ్వరమును, శ్రీవాసుదేవర, శ్రీ సూర్యదేవరలను ప్రతిష్ఠించిన సందర్భమున వేయించెను. శక సంవత్సరము 1064 క్రీ. శ. 1162కు సమానము. అనగా హనుమకొండ శాసనము వేయించు కాలము నాటికే కాకతిరుద్రుడు కందూరి భీమదేవచోడమహారాజు నోడించి, అతని సోదరియగు పద్మావతీదేవిని వివాహమాడి యుండెను. రుద్రదేవుని నాలుగవ విజయరాజ్య సంవత్సరమున అనుమకొండ శాసనము వేయింపబడినది, అనుమకొండ శాసనము వలన రుద్రదేవుడు కందూరి ఉదయనచోడ, భీమదేవచోడులనోడించి, పద్మావతిని వివాహమాడినట్లు తెలియుచున్నది. ఈ శాసనము వేయించుకాలము నాటికి రుద్రదేవు డాంధ్ర దేశమున కేకైక ప్రభువు. సమస్త సామంత మాండలిక ప్రభువులకు ప్రభువు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంగపాడు శాసనము

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1. స్వస్తిశ్రీ శక వర్ష
2. ములు 1162 యగు
3. శార్వ్వరి సంవత్సర ఆ
4. షాఢ శుద్ధ 15 గురు వా
5. రము నాంటు స్వస్తి స
6. మధి గత పంచ మ
7. హా శబ్ద మహా మండ
8. లేశ్వర పరమ మా
9. హేశ్వర పరహిత చ
10. రిత వినయ విభూ
11. షణ అనుమకొండ
12. పురవరేశ్వర నామా
13. ది సమస్త ప్రశస్తి
14. సహితం శ్రీమన్మ
15. హా మండలేశ్వర కాక
16. తీయ రుద్రదేవ
17. మహారాజులు
18. శ్రీ పర్వ్వతను ఈ
19. శాన్య చ్వాళ శ్రీ యే
20. లేశ్వర మహాదేవర
21. కు అంగ భోగ రంగ
22. భోగ ధూప దీప ని
23. వేద్యముల కూ సత్రా
24. నకూ అంబలి పలి
25. ప్రవిష్టము తికేపాటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. పెద్ద కాల్వ పిన్న కాల్వ ప
2. డుం గాలువ తొరకల
3. కాల్వాం దూర్పున దన
4. దె ప్రెగ్గడ చెఱ్వు పడమట చె
5. వ్వ చెఱ్వు అడుగూడి ఆ
6. స్థాన చతుస్సీమ సహి
7. తమై ఆ చంద్రార్క
8. స్థాయిగా నిచ్చిన దత్తి.
9. స్వదత్తం పరదత్తం వా,
10. యోహ రేత వసుంధ
11. రా షష్టిర్వర్ష సహస్రా
12. ణి విష్ఠా యాం జాయతే
13. క్రిమిః స్వదత్తా ద్విగుణ
14. ంపుణ్యం పరదత్తాను
15. పాలనం పరదత్తా పహా
16. రేణ స్వ దత్తా నిష్ఫలం
17. భవేత్। బహుభిర్వ్వ
18. సుధా భుక్తా రాజభి
19. ర్భాను పాలితా యెస
20. యెస్య యదా భూమి స్త
21. స్యతస్య తదా ఫలం।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంగపాడు శిలాశాసనము



మొదటి ప్రక్క



రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంగపాడు శిలాశాసనము



మూడవ ప్రక్క



నాలుగవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1. మద్వంశ జాః పర మ
2. హీ పతి వంశ జావా
3. పాపా దపేత మనసో
4. భువి భావి భూపా
5. ః యే పాల యంతి మ
6. మ ధర్మ్మ మిమం స
7. మ స్తం తేభ్యో మయా
8. విరచి తాంజలి రేష మూ
9. ర్ధ్నాః ॥ ఆదిత్య చంద్రావని
10. లో నలశ్చ ద్యో భూమి
11. రాపో హృదయం య యా
12. శ్చ అహాశ్చ రాత్రిశ్చ యుభయేతి
13. సంధ్యా ధర్మాశ్చ జానాతి న
14. రస్య వృత్తం॥ సామాన్యో
15. యం ధర్మ్మ సేతుర్ నృపా
16. ణాం కాలే కాలే పాలనీయో
17. భవద్భిః సర్వ్వా నేతాన్భావి
18. నః పార్థివేంద్రాన్భూయో
19. భూయో యాచతే రామ
20. చంద్రః॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ ప్రక్క

1. ఈ శాసనముచం గలం
2. త వట్టు నకు ఎడికు న
3. సి నాను ఎవ్వ రేని విఘ్న
4. ము సేసినా దీన్కి యోవా
5. ము సేసికొన్న వారూ ను
6. గంగక త్తు వే ఇ నెమ్నా ఱు
7. గవిలం బొడ్చిన వారి గ
8. తికిం బోదురు వారణా
9. సి లోన బ్రాహ్మనిం జంపిన
10. వారి గతికిం బోదురు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇర్విన్ శాసనము

మహబూబునగర మండలము కల్వకుర్తి తాలూకాలోని ఇర్విన్ లేక ఇరువెంటి గ్రామమున కాకతి రుద్రమదేవి ఓరుగల్లు రాజధానిగా తెలుగు దేశమును పాలించు కాలమున, మహాసామంత వావిలాల రుద్రయరెడ్డి తమ అప్పరుద్రసానిగారికి పుణ్యముగా శ్రీ ఇంద్రేశ్వర పాత్ర భోగానికి భూమిని దానమిచ్చు సందర్భమున వేయించిన శాసనమున్నది

హైద్రాబాదు-కల్వకుర్తి రోడ్డుపైనున్న అమనగల్లు గ్రామము నుండి పదిమైళ్ళ దూరమున నున్న ఇర్విన్ గ్రామమువరకు జిల్లాపరిషత్తు రోడ్డు కలదు.

ఇంద్రేశ్వరాలయము

ఇర్విన్ గ్రామమును నంటి చిన్న ఏరు ప్రవహించుచున్నది. ఏటి యొడ్డున బ్రాహ్మణపల్లి రోడ్డు కుడిప్రక్క శిథిల రూపముననున్న ఇంద్రేశ్వరాలయమున్నది. ఈ ఆలయ సమీపమున శిథిల దేవాలయ చిహ్నములు కనిపించుచున్నవి. నంది విగ్రహములు, శక్తి విగ్రహములు, మహానాగములు చెక్కిన శిలాఫలకములు వీరభద్రుని విగ్రహములు విశేషముగా నున్నవి.

ఇంద్రేశ్వరాలయ గోపురము పడిపోయినది, గ్రామీణులు గర్భగుడి బాగుచేయించి ఒక గది కట్టించినారు. గ్రామ ప్రజలు ఇంద్రేశ్వరాలయమునకు వచ్చి పూజలు చేయుచుందురు, ప్రతి సంవత్సరము శివరాత్రి ఉత్సవము లిచట జరుగును,

ఇంద్రేశ్వరాలయ శిథిల ముఖద్వారము ముందు ఎత్తైన నంది విగ్రహమున్నది. అది నల్ల సరపురాతితో నిర్మించినట్టిది, చూచుట కందముగ నున్నది.

ఇర్విన్ గ్రామమున అచ్చటచ్చట శిథిల రూపముననున్న శివాలయములు, హనుమదాలయములు, భైరవుని విగ్రహములు కనిపించుచున్నవి. ఈ శిథిల ప్రాంతమున పూర్వము ఇరువెంటి పట్టణముండి యుండును;

ఇరువెంటి గ్రామమునకు రెండుమైళ్ళ దూరమున గిరికొత్తపల్లి గ్రామమున్నది. ఇచట ఎత్తైన గోపురముగల చెన్నకేశవాలయమున్నది.

శాసనము - ఆకారాదికములు

ఈ శాసనమును కాకతి రుద్రమ పాలించు కాలమున. మహాసామంత చెఱకు ఇమ్మడి బొల్లయరెడ్డిగారి వియ్యము మహాసామంత వావిలాల రుద్రయరెడ్డి తమ అప్ప రుద్రసానిగార్కి పుణ్యముగా ఇంద్రేశ్వర దేవరకు భుమిదానమిచ్చు సందర్భమున వేయించెను. శాసనము తెల్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాతిపై చెక్కబడినది. శాసనశిల ఎత్తు నాలుగు అడుగుల మూడు అంగుళములు: వెడల్పు ఒక అడుగు అక అంగుళము.

శాసనారంభమున సూర్యచంద్రుల ప్రతిమలును పానవట్టముతో కూడిన శివలింగము చెక్కబడి యున్నవి. ఇవి శైవమత చిహ్నములు. రెండవప్రక్క వృషభము. డాలు కత్తి చెక్కబడినవి. మూడవవైపు నంది చెక్కబడినది. కాని శాసనము రెండవ ప్రక్కతోనే అంతమైనది. అది తెలుగు శాసనము. శాసనమున మొదటిప్రక్క 19 పంక్తులు, రెండవ ప్రక్క 16 పంక్తులు మొత్తము 35 పంక్తులున్నవి.

లిపి

ఆంధ్రదేశమున 13 వ శతాబ్దిలో వాడుకలోనున్న తెలుగు లిపి ఈ శాసనమున వాడబడినది. శాసనాక్షరములు ఈ కాలమున వెలసిన కాకతీయుల ఇతర తెలుగు శాసనములలోని అక్షరములను పోలియున్నవి. ఆధునిక తెలుగు లిపికి సన్నిహితముగా ఈ శాసన లిపి ఉన్నది. శాసనారంభమున శుభప్రతిపాదకమైన "స్వస్తి(శ్రీ)" వాడబడినది. శాసనాంతమున మంగళమహా (శ్రీ) శ్రీ (శ్రీ) వ్రాయబడినది.

భాష

శాసనమంతయు తెలుగుభాషతో వ్రాయబడినది. శాసనము చివర వ్యాస గీతాశ్లోకములుగాని, దానఫలమును తెలుపు శ్లోకములుగాని లేవు. చేయుచునుండగాను-బదులు సేయుచూనుండాగాను అనియు, శకవర్షాలు-బదులు శకవషాఁలు అనియు; చెఱకు ఇన్మడి బదులు చిఱకుయన్మ అనియు వ్రాయబడినవి.

శాసన విషయము

శ్రీ మన్మహామండలేశ్వర కాకతీయరుద్రదేవ మహారాజు పృథ్వీరాజ్యము చేయుచున్న కాలమున శక సంవత్సరము 1193, ప్రజాపతి సంవత్సరము పుష్యబహుళ అష్టమీ శనివారము మకర సంక్రమణ కాలమున మహాసామంత చెఱకుయన్మ బొల్లయరెడ్డివారి వియ్యము మహాసామంత వావిలాల రుద్రయరెడ్డి తమ అప్ప రుద్రసానిగారికి పుణ్యముగాను ఇరువెంటి ఇంద్రేశ్వర దేవర పాత్ర భోగానకు కంభలంమ కాల్వ సుఱాడ్ల కాల్వ క్రింద అడ్డాను, మడ్ల కాల్వనుపాతికాను, కార్తీక వైశాఖాలు సూర్యచంద్రులు కలంతకాలము వృత్తిగా నిచ్చెను. కార్తీక వైశాఖాలు-అనగా కార్తీక వైశాఖమాసములందు వచ్చు పంటలని అర్థము. కార్తీక మాసమున వచ్చు పంటను వానాకాలపు పంట లేక ఆబివంట అందురు. వైశాఖ మాసములో వచ్చు పంటను యాసంగి లేక వేసంగి, తాబి వంట అందురు.

శాసన కాలము

ఈ శాసనము శాలివాహన శకవర్షము 1193 ప్రజాపతి సంవత్సరము పుష్యబహుళ అష్టమీ శనివారము మకర సంక్రమణ కాలమున వేయింపబడినది. శక సంవత్సరము 1193 పుష్యబహుళ అష్టమీ శనివారము మకర సంక్రాంతి క్రీ. శ. 1272 జనవరి 5వ తేదికి సమానమగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకతి గణపతిదేవ మహారాజు జీవించియున్నప్పుడే రుద్రమదేవి రాజ్యభారము వహించి యుండును. క్రీ. శ. 1260 ప్రాంతము నుండి రుద్రమదేవి, రుద్రదేవ మహారాజను పేర రాజ్యమేలు చుండెనని భావించవచ్చును. రుద్రమదేవి సామంతులుగా, చెఱకు, వావిలాల వంశీయులు, వ్యవహరించినారు. అమరాబాదు ప్రాంతము చెఱకు యిన్మడి వంశపు రెడ్ల ఆధీనమందుండెనని అచటి శాసనములవలన తెలియుచున్నది. రుద్రమదేవి పాలించునాటికి కందూరిచోడవంశ మంతరించినది. వర్ధమానపురము రాజధానిగా కందూరినాడును గోనవంశీయులు పాలించుచుండిరి. చెఱకువంశీయులు, వావిలాల వంశీయులగు రెడ్లకు చెఱకువంశపు రెడ్లతో సంబంధ బాంధవ్యములున్నట్లే శాసనము వలన తెలియుచున్నది. చెఱకు ఇన్మడి వంశీయులలో బొల్లయరెడ్డి ప్రసిద్ధుడు ఇతని వంశీయులగు చెఱకు ఇన్మడివిశ్వనాథదేవర ప్రశంస వేరొక శాసనమున[1] కనిపించుచున్నది. బొల్లయరెడ్డిని పేర్కొను రెండు శాసనములు[2] అమరాబాదులో లభించినవి. ఇందు శక సంవత్సరము 1186 రక్తాక్షి సంవత్సరమున చెఱకు యిన్మడి విశ్వనాథదేవర ఆయురారోగ్యాభివృద్ధికి "శ్రీసిద్ద మహాలక్ష్మని ప్రతిష్టచేసి శుక దేవరలు కీర్తికుంట వెనుక కాలువ ఇంమ్మడిదేవర ఇచ్చినది. ఒక మర్తురు, నకరలపల్లి పడమటి వెనుక పాతికడు, ఆయూరు తూర్పున గణేశ్వర దేవరకు ఉత్తరాన వెలిపాలమునం పెద్ద గద్దంటి తూర్పు దెసన కేతనేనికుంట వెనక ఒక మర్తురు-తాడికొలన పడమటి కాలవ మంచిరాజు పాదిక-మాదేవి-నేలగాన్గు పాట కాలువ పొలమునకు పాదిక-పెలయ మట్టి పడిమటి వల్న శంకరుడు (5) పందును -దేవన పెద్దిచేని తూర్పున రేకులచేను ఖ 1. సుఖదేవరలు లక్ష్మదేవికి త్రికాలముం పూజ దూపదీప నివేద్యాలు నడుపుమని నారజియ కొడుకు ఆంనజియకు ఇచ్చిరి."

శక సంవత్సరము 1208 లో ఇమ్మిడి బొల్లయరెడ్డి ఆయురారోగ్యాభివృద్ధిని గోరి వేయించిన శాసనమున "అమరావతి యిమ్మడి దేవరకు గుటి వెనుక పాతిక భూమి ఇచ్చెను. పెద్ద బొల్లి శెట్టి కొడుకు మాదిశెట్టి ఈ పురమున వాకిలి చవికేను చేయించెను. ఇమ్మడి శెట్టి బొల్లయరెడ్డి వారికి రాజ్యాభివృద్ధిగాను యిమ్మడిదేవరకు పుణ్యముగాను ఇచ్చిన పతి చూరు గుండాల కాలువ నీరు నేల పాతిక. ఆ దిక్కునసే వెలివొలము అయిదుంబావు బొల్లయరెడ్డి ఇమ్మడిదేవరకు పుణ్యముగాను కీర్తికుంట వెనుక మల్లినాథదేవుని చేద పడుమట అర్థ నేల ఇచ్చెను."

శక సంవత్సరము 1212లో వేయించిన శాసనమున "బొల్లయరెడ్డికి పుణ్యముగాను, ఆగటునాయడు బొప్పెరిపోచె మైలారదేవరకు, సోగసిరికాలువ వృత్తిగా నిచ్చెను. కోమటి నరసింహశెట్టి పోచెంగారిచే ఈ కాలువ దేవరకిప్పించి పరచి చెల్లించెను. బొల్లయరెడ్డిగారు వీఁ ఈవి తన ఈవిగా చెల్లించెను" అని యున్నది.

బొల్లయరెడ్డి సుమారు నలుబది సంవత్సరములు మహాసామంత పదవి నిర్వహించినట్లు శ. సం. 1193 నాటి ఇర్విన్, శ. సం. 1212 నాటి అమరాబాదు శాసనములనుబట్టి భావింపవచ్చును.

---

1. Hyderabad Archaeological Series No.19 Mn. 5,
2. Hyderabad Archaeological Series No. 19 Mn 4 & Mn. 6.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇర్విన్ శాసనము

మొదటి ప్రక్క

1. స్వస్తిశ్రీ జయ
2. శ్చాభ్యుదయాశ్చ
3. శక వర్షాఁలు
4. 1173 అగు ప్రజా
5. పతి సంవత్సరపు
6. ష్య బహుళ 8 శని
7. వారము నాడు
8. మకర సంక్రమణ
9. కాలమందు స్వస్తి
10. శ్రీ మన్మహా మండ
11. లేశ్వర కాకతియ్య
12. రుద్రదేవ మహా
13. రాజులు పృథ్వీ
14. రాజ్యము సేయు
15. చూ నుండా (డం) గాను
16. శ్రీమన్మహాసామ
17. ంత చెఱుకు యన్మ బొ
18. ల్లయరెడ్డి వారి వి
19. య్యము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క.

1. శ్రీమన్మహా సామ
2. ంత వావిలాల రుద్ర
3. య రడ్డివారు తమ
4. అప్పరుద్రసాని గార్కి
5. ఋణ్యముగాను
6. ఇరువెంటి ఇంద్రే
7. శ్వర దేవర పాత్ర భో
8. గానకు కంబలంబు
9. గాల్వను సుజ్జాల్ల కాల్వ
10. ను అడ్డాను - మడ్లకా
11. ల్వను పాడికాను గా
12. త్రీణక వైశాఖాలు సూ
13. య్యా చంద్రుల కల
14. ంత గాలమూ వి
15. త్తిగా నిచ్చిరి మంగ
16. ళ మహా శ్రీ శ్రీ శ్రీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బొల్లేపలి శాసనము

ఈ శాసనము బొల్లేపల్లి ఆలయ ఆవరణములో రెండవ జగదేకమల్లుని కాలమున మేడెయబట్టు వేయించిన శిలా శాసనము దగ్గర నున్నది. ఈ శాసనము కాకతిరుద్రదేవ మహారాజు కాలమున శకవర్షాలు 1189 ప్రభవసంవత్సర అషాఢ శుద్ధ పాడ్యమి గురువారమునాడు వేయింపబడినది. కాకతి రుద్రమాంబ రుద్రదేవమహారాజను పేర రాజ్య పరిపాలనము గావించెను. రుద్రమాంబ పరిపాలనా కాలము క్రీ.శ. 1258-1289, రెండవ జగదేకమల్లుని కాలపు మేడెయభట్టు శాసనము వెలసిన నూట యిరువది సంవత్సరములకీ శాసనము వేయింపబడినది. ఈ రెండు శాసనములను ప్రభవ సంవత్సరములో నీయబడినవి.

ఈ శాసనము శాసనశిలకు నాలుగు వైపుల చెక్కబడినది. శాసనాక్షరము లున్నంతవరకు నునువుగా చెక్కబడి మిగిలిన. భాగము గరుకుగా నుంచబడినది. శాసనము మొదటి వైపు 20 పంక్తులను, రెండవ వైపు 20 పంక్తులును, మూడవ వైపు 22 పంక్తులును నాలుగవ వైపు 31 పంక్తులును ఉన్నవి. మొత్తము శాసనము 93 పంక్తులలో నున్నది.

శాసన స్తంభము పొడవు 1.45 మీటర్లు, వెడల్పు 0.30 మీటరు, శాసనము మూడవ ప్రక్క పై భాగమున సూర్యచంద్రుల చిహ్నములున్నవి.

ఈ శాసనమున కొన్ని అక్షరములు పెద్దవిగను, మరికొన్ని చిన్నవిగను ఉన్నవి, ఆంధ్రదేశమున పదమూడవ శతాబ్ది ఉత్తరార్ధమున వాడుకలోనున్న తెలుగు లిపి ఈ శాసనమున వాడబడినది.

మేడెయబభట్టు శాసనమున పేర్కొనబడిన మైలారదేవుడే ఈ శాసనమున పేర్కొనబడిన మల్లయ దేవుడు. మైలారదేవుని పేరు మల్లయదేవునిగా మారియుండవచ్చును. ఇందు పేర్కొనబడిన వాడపత్రి భువనగిరి తాలూకాలో నున్న వడపత్రి గ్రామము. స్వయంభూదేవాలయమీ గ్రామమున నుండి యుండవచ్చును.

ఈ శాసనము బొల్లేపల్లి గ్రామమును పేర్కొనుచున్నది. మేడెయభట్టు శాసన లిపికిని ఈ శాసన లిపికిని ఎంతో వ్యత్యాసమున్నది నూట ఇరువది సంవత్సరముల కాలములో లిపి తవ పూర్వ స్వరూపమునే కోల్పోయినది. ఈ శాసనలిపి ఆధునిక తెలుగు లిపికత్యంత సన్నిహితముగా మన్నది.

శేకూాల ఏడింణ్ల రడ్లు బొల్లేపల్లి మల్లయదేవునికి, ఒక మత్తురు నీరు నేల ముప్ఫయి మత్తుల వెలిపొలము నిచ్చు సందర్భమున ఈ శాసనము వేయించినారు. శాసనాంతమున స్థానాపతుల పేళ్ళు తెలుపబడినవి. శాసనాంతమున వ్యాసగీతాదులు కూడ లేవు. శాసనము పూర్తిగా బిరుదములు, ప్రశస్తితో నిండిపోయినది. కాకతీయుల కాలపు శాసనము కావున, ఈ ప్రశస్తిగల రెడ్డి వంశీయులకు సంబంధించిన ఇతర శాసనములు లభించిన వారి చరిత్రను సమన్వయ పరచుకొనుటకు తోడ్పడును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బొల్లేపల్లి శాసనము - తేటాల ఏడిండ్లరెడ్ల శాసనము

శాసనము - **మూలము**

మొదటి ప్రక్క

1. స్వస్తిశ్రీ విజ
2. యాభ్యుదయ
3. శ్చ శకవరుషంబు
4. లు 1189 అగు
5. నేటి ప్రభవ
6. సంవత్సర ఆ
7. షాఢ శుద్ధ పా
8. డ్యమి గురు
9. వారావ స్వ
10. స్తిశ్రీ మను
11. మహా మం
12. డలేశ్వర కాక
13. తియ్య రుద్ర దేవ
14. మహారాజులు
15. ఉత్తరోత్తరాభి వృ
16. ద్ధిగాం బ్రిథివీ రా
13. జ్యంబు సేయుచు
18. నుండంగాను
19. స్వస్తి సమస్తగుణ
20. గణాశ్రయ వీర ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. లక్ష్మీ నివాస బ
2. ంధు జన చిం
3. తామణి। దీన
4. జన కల్పవృక్ష
5. భగవతీ వరప్ర
6. సాద। లబ్ధవి
7. జయుండు
8. ను। సంగీత వి
9. ద్యా వినోద
10. చతురుదధి
11. వసుంధర ఆర్థి
12. విరుద నాయక
13. జంపి దేవండు
14. ను। అశిముశ
15. ల కణయ కంప
16. ణ తోమర ను
17. శిండి భిండివా
18. ల ముద్గర కామ్ముక
19. శాస్త్ర విద్యా పా
20. రంగతుండు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బొల్లేపల్లి తేరాల ఏడిండ్ల రెడ్ల శాసనము



మొదటి ప్రక్క



రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బొల్లేపల్లి తేరాల ఏడిండ్ల రెడ్ల శాసనము

మూడవ ప్రక్క



నాలుగవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1. పరనారీ దూరుం
2. డును। పతిహిత
3. చరితు డుండును ! స
4. మరసౌపర్ణుండు
5. ను। విడినాయక
6. గజకేసరి । బిరు
7. ద నాయక జీమూ
8. త పవనుండును ।
9. గడిగోట మల్లండు
10. ను। సమర జయా
11. జ్ఞు ణ నుండును। సత్య
12. హరిశ్చంద్రుండును
13. విభవ దేవేంద్రు
14. ండును। విద్వజ్జన
15. రతుకుండును। ప
16. ర బల శిక్షకుండు
17. ను తురకరిపర
18. తుండును ఉదా
19. ర కర్ణుండును శ్రీ
20. మద్ నిజవంశ వా
21. ర్ధి వర్ధన సుధా
22. కరుండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ ప్రక్క

1. వాడపత్తి శ్రీ స్వయ
2. ంభూదేవ దివ్య శ్రీపా
3. ద పద్మా రాధ కుం
4. డును। లాడింగ ము
5. న్నీరు వడల సగన గరు
6. డ నామాది సమ
7. స్త ప్రశస్తి సహితు
8. లైన శ్రీమతు తేఅ
9. ల ఏడిండ్ల రడ్లును
10. బొల్లైపల్లి మల్లయ
11. దేవునికి పురము పు
12. డ్ల యతి అంతవట్టు నిచ్చి
13. తిమి ప్రవిత్తిసీరు నేల
14. మరుతురున్ను వెలి
15. వొలము ముఫయి
16. మరుతురున్ను కా ర్తీ
17. క వై శాఖాల సర్వ్వ మా
18. న్యముగానిచ్చితిమి।
19. ఇంతవట్టు లేద
20. న్నందప్ప గంగక ర్తి
21. కవిలంబొడ్చిన పాప
22. ము॥ రాజ్యాలు ఎన్ని చె
23. దిరినాను మల్లి సెట్టి
24. కా సూరి మనుమం
25. డు మల్లిమల్లె సెట్టి
26. పూజారి జాతగొండ
27. పూజారి రేవపలుని
28. పురమునకు స్థాన ప
29. తులు దిరుగారాన పా
30. రుహాచతు పాపా
31. తుకులు॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తాడువాయి శాసనము

ఈ శాసనము నల్లగొండ మండలము, హుజూర్‌నగర్ తాలూకా తాడువాయి గ్రామములోని శ్రీ చెన్నమల్లికార్జున మహాలింగదేవాలయ ఆవరణలో నుండెను. దేవాలయము శిథిలము కాగా, చాలాకాలము క్రిందట కీ.శే. శ్రీ రాజానాయని వేంకటరంగారావు బహద్దరు వారు, తమ నడిగూడెం కోటలోనికి శాసనము నతి జాగ్రత్తగా తరలించి భద్రపఱచినారు. నడిగూడెం రాజాగారి కోటలో గోడప్రక్క ఈ శాసన మున్నది. శాసనము నల్లరాతిపై మూడు వైపుల చెక్కబడివది. ఇందు మొదటి రెండు వైపుల మారయ గణపయ రెడ్డిగారు వేయించిన శాసనమును, మూడవ వైపు చెఱకు అన్నయ రెడ్డిగారు వేయించిన శాసనమును చెక్కబడినవి.

ఆకారాదికములు :-

నల్లరాతిపై చెక్కబడిన ఈ శాసనము త్రవ్వించి ప్రక్కకు నిలిపి ప్రతిబింబములు తీయవలసి వచ్చినది. శాసనారంభమున సూర్యచంద్రుల చిహ్నములు చెక్కబడినవి. శాసన శిలపొడవు 3. 4''లు. వెడల్పు 1,3. ప్రక్కలు 1. 2''లు. శాసవ శిఖరము ఎత్తు 10''లు. ఇది నల్లసరపు రాతిపై చెక్కబడిన శాసనము. మొదటిప్రక్క 21 పంక్తులు రెండవ ప్రక్క 28 పంక్తులు. రెండవ శాసనము మూడవప్రక్క చెక్కబడినది. ఇందు 24 పంక్తులు గలవు. మొదటి శాసనమున కాకతి ప్రతాపరుద్రదేవ మహారాజు పేర్కొనబడినాడు.

లిపి

ఈశాసన శిలపై మూడువైపుల చెక్కబడిన రెండు శాసనములు తెలుగు బాసలో వేయింపబడినవి. శాసన లిపి, పదమూడు, పదునాలుగు శతాబ్దులలో ఆంధ్రదేశమున, ముఖ్యముగా తెలంగాణ ప్రాంతమున వాడుకలో నున్న లిపిలో వ్రాయబడినది. శాసనాక్షరము లందముగ లేవు. పంక్తులు వంకరగా నున్నవి. కొన్ని యక్షరములు చిన్నవిగను, మరికొన్ని పెద్దవిగను చెక్కబడినవి. శాసనారంభమున ''ఓం'' గుర్తు కలదు కొన్ని సంయుక్తాక్షరములను విడదీసి వ్రాయుట జరిగినది. శాసనాక్షరములు కాకతిరుద్రమనాటి బొల్లెపల్లి[1] శక సంవత్సరము 1187 నాటి శార్ఙ్గపాణి దేవరాజుల పానుగల్లు[2]. శక సంవత్సరము 1214 నాటి ప్రతాపకుమార రుద్రదేవ మహారాజును పేర్కొను గంగిదేవని గణపవరము [3] శాసనాక్షరములను పోలియున్నవి.

---

1. భారతి-మార్చి 1969
2. తెలంగాణ శాసవములు Vol. I కా. శా. సం. 34
3. తెలంగాణ శాసనములు Vol. I కా. శా. సం. 43

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భా ష

ఆంధ్రదేశమున 13, 14 శతాబ్దులలో వాడుకలోనున్న తెలుగుభాష ఈ శాసనములందు వాడబడినది. శిల్పి అక్షరములను కడు జాగరూకతతో చెక్కినాడు. శాసనమున.

త్రైలోక్య బదులు త్రయలోక్య

వర్షంబులు బదులు వరుషంబులు

శార్వరి బదులు శార్వ్వరి

కార్తీక బదులు కార్త్తిక

మల్లికార్జున బదులు మల్లికార్జ్జున

వ్రాయబడినవి. చక్కని తెలుగుభాషలో వ్రాయబడిన ఈ శాసనములు కాకతీయుల నాటి తెలుగు భాషాస్వరూపమును తెలిసికొనుటకు తోడ్పడుచున్నవి.

శాసనముల విషయము

శాసనారంభమున శివుని స్తుతించు శ్లోకము కలదు. శ్లోకము తరువాత "స్వస్తి "వచనముతో శాసన మారంభమగుచున్నది. శాసనము 1222లో శార్వరి సం. కార్తికశుద్ధ 15న వేయింపండినది. ఇందు మహామండలేశ్వర కాకతియ్య ప్రతాప రుద్రదేవ మహారాజు వర్ణింపబడినాడు. ప్రతాపరుద్రదేవ మహారాజు పరిపాలనలో చెఱకు జగద్దాడు మారయ్య రెడ్డికి పుణ్యముగాను, తాడువాయి శ్రీ చెన్నమల్లికార్జున మహాలింగ దేవునికి అందలి ప్రజలు-కేతులెంక, ఆచంద్రార్కముగా తాడువాయి పర్వాయములో మాడ పదిరెండు-12 బవిసుల రీతి నొసంగిరి. ఈ మహాదేవునికి, నేలమట్టి గ్రామీణులు అ యూరి సిద్దాయమందు ఈ ప్రకార మొసంగిరి. అగసాల దేవోజు-ఏటిమడి, వనము ఈ మహాలింగదేవున కొసంగెను. శాసనాంతమున దానము పాటించిన వారికి కలుగు ఫలము "స్వదత్తా ద్విగుణం" అను శ్లోకమును చెప్పబడినవి.

శాసన కాలము

ఈ శాసనము శక సంవత్సరము 1222, శార్వరి కార్త్తిక శుద్ధ పౌర్ణమినాడీయబడినది. శ. సం. 1222 క్రీ.శ. 1300 కు సమానము. కాకతి ప్రతాపరుద్రదేవ మహారాజు ఓరుగల్లు పట్టణమును రాజధానిగా ఆంధ్రదేశమును పాలించు కాలమున చెఱకు వంశీయులు, వారి బంధువులు, సామంతులు నేటి నల్లగొండ మండలములోని దేవరకొండ, మిర్యాలగూడ, హుజూర్ నగర్ ప్రాంతములను పాలించుచుండిరని తెలియుచున్నది. శాసనమున కాకతి ప్రతాపరుద్రుడు, చెఱకు వంశీయులు, కేతులెంక ప్రశంస కలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శాసన శిల మూడవవైపు చెక్కబడిన 24 పంక్తుల శాసనమును, శక సంవత్సర 1228 ప్లవంగ శ్రావణ శుద్ధ ద్వాదశి గురువారమున మహాసామంతుడైన చెఱకు జగద్దాడు అన్నయ రెడ్డి పాలించు కాలమున అతని క్షేమముగోరి చెన్నమల్లికార్జున దేవునికి, మామిడితోట, పందుము పొలము, అల్లుసూరిశెడ్డి దానమిచ్చు సందర్భమున వేయించెను. మొదటి శాసనము వెలసిన ఆరు సంవత్సరముల తరువాత ఈ శాసనము వేయింపబడినది. ఈ శాసనమున పేర్కొనబడిన చెఱకు జగద్దాడు అన్నయరెడ్డి మొదటి శాసనమున పేర్కొనబడిన చెఱకు జగద్దాడు మారయ గణపయ రెడ్డి కుమారుడు కావచ్చును. ఈ శాసనము శ. సం. 1228 నాటిది కావున శాసన కాలము క్రీ.శ. 1306. శాసనారంభమునగాని చివరగాని శ్లోకములు లేవు. శాసనాంతమున ధర్మము ప్రతిపాలించిన వారికి అన్ని ధర్మముల ఫలము కలుగునని తెలుపపడినది. మొదటి శాసనమున పేర్కొనబడిన తాడువాయి, నేలమఱ్ఱి గ్రామములు హుజూర్ నగర్ తాలూకాలో నున్నవి. హైద్రాబాదు విజయవాడ రోడ్డుపై మనగాల, బరాకత్‌గూడ మధ్యనున్న సమితి రోడ్డు నుండి తాడువాయి, నేలమఱ్ఱి గ్రామములకు వెళ్ళవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనము మూలము

మొదటి పత్రిక

1. ఓం. సమస్తుంగ శిర
2. శ్చుంబి చంద్ర చా
3. మర చారయేత్।
4. త్రయిలోక్య నగ
5. రారంభ మూల
6. స్తంభాయ శంభ
7. వే॥ స్వస్తి శ్రీ శకవ
8. రుషంబులు 1222
9. అగు నేంటి శార్వ్వరి
10. సంవత్సర కార్త్తిక
11. క శు 15 శు 1 స్వస్తి
12. శ్రీ మను మహా
13. మండలేశ్వర కా
14. కతియ్య ప్రతాప
15. రుద్రదేవ మ
16. హారాజులు ప్రి
17. థివీ రాజ్యము సే
18. యు చుండం
19. గాను॥ స్వస్తి శ్రీ మం
20. న్మహాసామంత చెఱ
21. కు జగదాడు మార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. య గణవయరడ్డి వారికి
2. ం బుణ్యాముగాను తా
3. డువాయ శ్రీ చెన్నమ
4. ల్లి కార్జున మహాలింగ
5. దేవునికి అందుల స
6. మస్త ప్రజాను కేతులె
7. ంకం గారుంన్ను ఆచంద్రా
8. ర్కస్థాయిగాను అంగరంగ
9. భోగానకుం దాడువాయ
10. సర్వ్వాయ మందున్ను గట్టైనా
11. ను మాడ ఐదిరెండేసి బవి
12. సుల లెక్కను ఇచ్చిరి।
13. ఇ దేవునికి నేలమట్టి స
14. మస్త ప్రజాను ఆ యూ
15. రి సిదాయ మంద్దుంన్ను
16. యిక్రమానవె ఇచ్చిరి
17. అగసాల దేవోజు తా
18. ంబెట్న యేటిమడి తా
19. డివనము ఇ దేవుని
20. కేటి పాలకు ఇచ్చెను
21. ఇ ధమ్మ ఎవ్వరేని ఇట్లు ప్ర
22. తిపాలింప వారికి
23. అనేక ధమ్మార్లు నేసిన ఫ
24. లము। స్వదత్తా ద్విగుణ
25. ంపుణ్యం పరదత్తాను
26. పాలనం। పరదత్తాప
27. హారేణ స్వదత్తా నిష్ప
28. లం భవేత్।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1. ఓం స్వస్తి శ్రీ శకవర్షా
2. లు 1218 అగు నేం
3. టి ప్లవంగ సంవత్సర
4. శ్రావణ శుద్ధ 12 గురు...
5. వారాన స్వస్తి శ్రీ మన్మహా
6. సామంత చెఱకు జ
7. గదాడు అన్నయ్య రడ్డివా
8. రు రాజ్యము సేయు
9. చుండంగాను చెన్నమల్లి
10. కార్జున దేవునికి ఆచం
11. ద్రార్క స్థాయిగాను అన్నయ
12. రెడికి రంగనాథ-ఎంగా
13. రవ్రిత్తి పందుముం దలి
14. వాలము గొని ఇచ్చి ప్ర
15. తిపత్రము గార గొ
16. న్న చోనకె ఎములలోని వ
17. ందుమును న 10 అందు
18. లోని మా-మిడి తోం
19. టను ఆచంద్రార్క స్థాయి
20. గాను అల్లుసూరిశెడ్డి ఇ
21. చ్చెను॥ ఈ ధర్మ్మణం
22. ప్రతిపాలించినవారికి
23. సర్వ్వజ్ఞమైన ధర్మ్మార్ణ లాం సే
24. సినట్టి ఫలం॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుప్పల్లి శాసనము

శా స న ము

నల్లగొండ మండలము రామన్నపేట తాలూకా దుప్పల్లి గ్రామమున శ్రీ కీసర వేంకట రామారెడ్డిగారి ఇంటి ఆవరణములో ఈ శాసన మున్నది. ఇది నల్లసరపురాతిపై నాలుగు వైపుల చెక్కబడిన తెలుగు శాసనము. కాకతి ప్రతాపరుద్ర దేవ మహారాజు కాలమున వేయింప బడిన శాసనమిది. దుప్పల్లి మూసీనదీ తీరముననున్న గ్రామము. వలిగొండ గ్రామము నుండి తొరూరు సర్వీసులో దుప్పల్లి గ్రామము చేరవచ్చును

మూసీనదీ తీరమున శిథిలమైన దేవాలయము లున్నవి. శిథిలరూపమున నున్న దుప్పల్లి గ్రామము మూసీనదీ నానుకొనియే యున్నది. ఇప్పటి దుప్పల్లి మూసీనదికి రెండు పర్లాంగుల దూరములో నున్నది. మూసీనదీ తీరమున పురాతనమైన దేవాలయములు, నగరములు, గ్రామములు, శిథిలరూపమున కనిపించుచున్నవి. సంగం, ఇంద్రపురి, వలిగొండ, వేములకొండ, లక్ష్మాపురం, దుప్పల్లి, నాగులబండ, సూరారం, మున్నగునవి శిథిలనగరములు, మూసీనదీ తీరమున నున్నట్టివి. రామన్నపేట తాలూకాలోనివి.

ఈ శాసనము మూసీనదీ తీరమున శిథిల శివాలయము చెంత భూమిలో పూడియుండెను మూసీనది నుండి, దుప్పల్లి చెఱువులోనికి నీటి కాలువ తీయించుచుండ ఈ శాసనము బయల్పడినది. శ్రీ కీసర వేంకట రామారెడ్డిగారు శాసన శిలను భద్రముగా అచటి నుండి తరలించి, తమ ఇంటి ఆవరణములో పాతించిరి. శాసనము మొదటి ప్రక్క, ఆవు, లేగ, చిహ్నమును, పానపట్టముతో గూడిన శివలింగమును చెక్కబడినవి. శాసన శిల ఎత్తు 5'. 8 '; వెడల్పు 1.' 2"; 2. 4 వైపుల 11.5'' లు కలదు. శాసనము మొదటి ప్రక్క 16 పంక్తులు రెండవ ప్రక్క 16 పంక్తులు మూడవ ప్రక్క 21 పంక్తులు, నాలుగవ ప్రక్క 26 పంక్తులు. మొత్తము 79 పంక్తులుగల శాసనమిది.

లిపి

ఆంధ్రదేశమున, 13, 14 శతాబ్దములలో వాడుకలో నున్న తెలుగు లిపి ఈ శాసనమున వాడబడినది. శాసనాక్షరములు మూడు ప్రక్కల ఒకే పరిమాణములోను, నాలుగవ ప్రక్క చిన్నవిగను చెక్కబడినవి. ఈ శాసనములోని అక్షరములు, పెరూరు[1] దుద్దెడ[2] బొల్లేపల్లి[3] మల్లేపల్లి[4]

---

1. అప్రకటితము
2. అప్రకటితము
3. భారతి - మార్చి - 1969
4. భారతి - ఆగస్టు - 1970

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనాక్షరములను పోలియున్నవి. శాసనములోని కొన్ని పదములు, సంక్షిప్తముగా వ్రాయబడినవి. శుద్ధ బదులు "శు" గురువారము బదులు "గు" కనిపించుచున్నవి. కొన్ని సంయుక్తాక్షరములు విడగొట్టబడి వ్రాయబడినవి. శాసనములోని పంక్తులు చక్కని వరుసలలో నున్నవి.

భాష :-

ఈ శాసనమంతయు తెలుగు, శాసనము నాలుగవ ప్రక్క నాలుగవ పంక్తినుండి వ్యాసగీతా శ్లోకములు 17వ పంక్తి వరకు వ్రాయబడినవి. ఇవి మూడు శ్లోకములు. 18వ పంక్తి నుండి శాసనాంతము అనగా 23వ పంక్తివగకుగల శాసనభాగము వచనములోనున్నది. ఇందు దానమును విఘ్నముచేసిన వారికి గలుగు పాపము తెలుపబడినది.

ఇందు "ర్" వాడబడినది "ర్"కు పూర్వాక్షరము ద్విత్వముగా వ్రాయబడినది.

శకవర్ష	—	శకవరుష
సర్వమాన్యము	—	సవ్వర్మాన్యము
ధర్మసేతునృపాణాం	—	ధమ్మర్సేతునృపాణాం
పార్థివేంద్రాన్	—	పాత్థిర్వేంద్రాన్
షష్టిర్వర్ష	—	షష్టివ్వర్షర్

శాసన విషయము

ఈ శాసనమున కాకతి రెండవ ప్రతాపరుద్రుని ప్రశంసకలదు. శాసనారంభమున మహామండలేశ్వరుడగు కాకతి ప్రతాపరుద్రదేవమహారాజు సుఖసంకథా వినోదంబుల పృధ్వీరాజ్యము చేయుచుండ శకవర్షము 1228 పరాభవ సంవత్సర ఆషాడ శుద్ధ పౌర్ణమి గురువారమునాడు దుప్పల్లి బొల్లమరాజు, 32 పాళ్ళును రంగయ రుద్రదేవుడు మూడు పాళ్ళును, నాయంకరమందు కాశ్మీర దేవరకు రంగభోగానకై అష్టాదశ ప్రజాను ఇరుగారుం పాఱునట్టి భూమిని సర్వమాన్యముగా ధారలోసి యిచ్చిన విధము వర్ణింపబడినది.

పబ్బ సముద్రము వెనుక నేరెడచేను ముయ్యడ్డాను, నాగుల తూమువకు కుద్రుచేను మఱుతురును, కాస్యని చెఱువు వెనుకను రావి చేను అడ్డాను, నారాయణ దేవర చెఱువు వెనుక తామరపడె చేను మయ్యడ్డాను మొత్తము నాలుగు మఱుతురులు అడ్డ దానమిచ్చిరి. తామరపడ చేనును ప్రతి క్షేత్రము సోమయకాలువ క్రింద ఇచ్చినట్లు శాసనమున నున్నది. దేవర భోగమునకు మాడలు పెట్టిరి. ఈ దానమునకు విఘ్నము చేసినవారు గంగ కఱుత గవిలలు బొడిచిన పాపానం బోవువారని వ్రాయబడినది శాసనము నాలుగవ ప్రక్క 1. సామాన్యోయం ధమ్మర్సేతునృర్పాణాం 2. స్వదత్తా ద్విగుణం పుణ్యం, 3. స్వదత్తం పరదత్తంవా, అను శ్లోకముల పిదప దానము విఘ్నము చేసిన కలుగు పాపఫలము తెలుపబడినది.

కాల నిర్ణయము :-

ఈ శాసనము కాకతి రెండవ ప్రతాపరుద్రుని పరిపాలనా కాలమున శక సంవత్సరము 1218 అనగా క్రీ.శ. 1306 పరాభవ సంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమి నాడీయబడినది.

దుప్పల్లి గ్రామము ఇందుపుకేల సీమలోనిది, కాకతి ప్రభువుల ప్రతినిధి ఇందుపుకేల సీమకు కేంద్రమైన ఇంద్రపాలనగరము నుండి పాలంచుచుండెను. దుప్పల్లికి చేరువలోనున్న నాగుబండ, కూరెళ్ళ గ్రామములందు కాకతీయులకు సంబంధించిన శాసనము లున్నవి. ఇవి కాకతి రెండవ ప్రతాపరుద్రుని కాలమున వేయించినవే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దు ప్పల్లి శాసనము

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1. స్వస్తిశ్రీ మన్మహామం
2. డలేశ్వర కాకతియ్య ప్ర
3. తాప రుద్రదేవ మ
4. హా రాజులు సుఖ
5. సంకథా వినోదం
6. బు లం బ్రిథివి రాజ్య
7. ము సేయుచుం
8. డంగాను శకవరు
9. షంబులు 1228
10. అగు పరాభవ సంవ
11. త్సర ఆషాడ శు 15
12. దుప్పల్లి బొల్లమరాజు
13. మాప్పదియ ఒకపాలా
14. ను రంగయరుద్ర దేవం
15. డు మూండు పాడ్లాను
16. నాయంకణము ఎలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రకర్షం

1. తాండి ఆ కాశ్మీర దే
2, వరకు రంగ భోగా
3. నకై అష్టాదశ ప్రజా
4. ను విలిచి ఇరుగాల
5. వుం బాజకు స
6. వ్వగ మాన్యముగా
7. ను ధార వోసిన చే
8. ను పబ్బ సముద్ర
9. ము వెనుక నెరడచేను
10. ముయ్యేడ్డాను నా
11. గుల తూమునను
12. కుద్రు చేను మత్తు
13. రుంను కాస్వానిచే
14. రువు వెనకను తా
15. వి చేను అడ్డాను నా
16. రాయణ దేవరచేని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దువ్వల్లి శిలాశాసనము



మొదటి ప్రక్క



రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుప్పల్లి శిలాశాసనము



మూడవ ప్రక్క



నాలుగవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ పత్రిక

1. చెఱుపు వెనక దామ
2. రపడె చేను ముయ్యా
3. డ్డాను వెరసి నాలుగు
4. మఱు తురున్ను అడ్డ ఇ
5. ందుణను అనిగడ్డన ని
6. మిత్తమై తామరపడె
7. చేను ముంపెనేని ఆ చే
8. నికై ప్రతి క్షేత్రము సో
9. మయకాల్వమోర
10. వాతను జలగ వారె
11. మఱుతురు ఇచ్చు
12. వారు ఊళ్లను రొళ్లిత
13. మకుం జేసెడి వారు
14. బడి పలచము మాడ
15. ను చిన్నపిలంబాదిక
16. వల్నాను మాడం బాడి
17. క గెజదేవర భోకానకై
18. ఇచ్చిరి ఈ మేరకు ఎవ్వరు వి
19. ఘ్నము చేసినాను వారు
20. గంగకఅతం గవిలం బొ
21. డిచిన పాపానం బోవువారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాలుగవ ప్రక్క

1. మఱిన్ని దేవ బ్రాహ్మణ
2. ను గమయ ద్రోహానా
3. ను పడువారు ఇవిట్టిది
4. సామాన్యోయం ధర్మ్మసే
5. తున్నృపాణాం కాలే కాలే
6. పాలనియోఁ భవదిః।స
7. ర్వానేతాన్ భావినః పార్థి
8. వేంద్రాన్ భూయోభూ
9. యోయాచతే రామచంద్రః
10. స్వదత్తం ద్విగుణం పుణ్యం
11. పరదత్తాను పాలనం
12. పూర్వ్వ ధత్తపహరణం
13. సదత్తం నిష్ఫలంభవేత్॥
14. స్వదత్తం పరదత్తం వా
15. యోహరేతి వసుంధరా
16 షష్టివ్వర్షసహస్రాణి
17. విష్టాయాంజాయతే క్రిమి
18. సమస్తమైన ప్రజాను కూడికెలి
19. పాడిపాలకై విడిచిన పన్నుపట్టి
20. చందములందున్ను విలిచి
21. కొనెడివారు మాడను వీ
22. సముసేసి పెట్టువారు ఈ
23. ధర్మ్మానకు విఘ్నముచేసి
24. న వారు ప్రజకు వెలికి వా
25. సియముభిన్నము సేసి
26. న పాపానం బోవువారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందుకూరు శాసనము

శాసనము

ఈ శాసనము నల్లగొండ మండలము దేవరకొండ తాలూకాలోని కందుకూరు గ్రామమున శిథిలమైన జనార్దన దేవాలయము ప్రక్కనగల రాళ్ళ మధ్య నున్నది. కందుకూరు గ్రామమును, జనార్దన కందుకూరని యందురు, కందుకూరి అష్టాదశ ప్రజలు, కరణాలు సోమనాథ దేవర అంగరంగ భోగములకు మాన్యము నిచ్చు సందర్భమున ఈ శాసనము వేయించినారు. కందుకూరు గ్రామము, దేవరకొండ-కల్వకుర్తి రోడ్డు పైనున్న పడమటి పల్లి గ్రామమునకు ఆరు మైళ్ళ దూరమున ఏటి యొడ్డున నున్నది. కందుకూరు గ్రామము చేరుటకు పడమటిపల్లి నుండి సమితి రోడ్డు కలదు.

ఆకారాదికములు

ఈ శాసనశిల కందుకూరి గ్రామమున శిథిలమైన ఆలయము ప్రక్క రాళ్ళ క్రింద పూడియుండ త్రవ్వి తీయించి శాసన ప్రతిబింబముల తీసికొనుట జరిగినది. శాసనము నల్లరాతిపై మూడు వైపుల చెక్కబడినవి, శాసన శిల పొడువు మూడు అడుగుల పదునొకండంగుళములు, శాసన శిఖరము ఎత్తు 6''లు. శాసన శిల వెడల్పు 11.5''లు. శాసనము మొదటి ప్రక్క 20 పంక్తులు, రెండవ ప్రక్క 27- పంక్తులు, మూడవ ప్రక్క 24 పంక్తులు, మొత్తము 71 పంక్తులు కలది. శాసన శిల నాలుగవ ప్రక్క గరుకుగానున్నది, శాసనము కాకతి రెండవ ప్రతాపరుద్రుని పరిపాలనా కాలమున వేయింపబడినది. శాసనము మొదటి ప్రక్క శివలింగము, సూర్యచంద్రుల ప్రతిబింబములు, వృషభము చెక్కబడినవి.

లిపి

ఆంధ్రదేశమున పదునాలుగవ శతాబ్ది ప్రథమార్థమున వాడుకలో నున్న తెలుగు లిపి ఈ శాసనమున వాడబడినది. ఈ శాసనాక్షరములు గుండ్రముగా నుండి చక్కని వరుసలలో చెక్కబడినవి. శాసనాక్షరములు, పదునాలుగవ శతాబ్దమున వెలసిన శాసనములలోని అక్షరములను పోలియున్నవి, ముఖ్యముగా ఆ కాలమున వెలసిన కాకతీయులకు, వారి సమకాలికులకు సంబంధించిన శాసనాక్షరములను పోలియున్నవి. ఆగా మోతుకుదు[1] ఉేకుమాల[2] నాగులపాడు[3] మేళ్ళ చెఱువు[4], మాఉేడు[5], శాసనాక్షరములను ఈ శాసనాక్షరములు పోలియున్నవి.

---

1 భారతి - ఆగస్టు 1970
2 తెలంగాణా శాసనములు Vol. కాకతీయ శాసనములు- No. 48
3 ,, ,, 47
4 ,, ,, 50
5 ,, ,, 49

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనాక్షరములు చిన్నవిగను, అందముగను ఉండి. చక్కని వరుసలలో చెక్కబడినవి. శాసనమును చెక్కిన శిల్పి కడు జాగురూకత వహించినను దీర్ఘాక్షరములకు బదులు హ్రస్వాక్షరములు, హ్రస్వాక్షరములకు బదులు దీర్ఘాక్షరములు చెక్కినాడు.

భాష

శాసనమంతయు తెలుగు భాషలో వ్రాయబడినది. మూడవ ప్రక్క దానఫలమును తెలుపు శ్లోకములున్నవి. శాసనాంతమున ప్రతాపరుద్ర నృపతి ప్రశంసగల శ్లోకమున్నది. శాసలశిల మూడవప్రక్క ఏడు శ్లోకములున్నవి. ఈ శాసనమున రెండవ ప్రతాపరుద్ర చక్రవర్తి "కాకతి పురాధీశ్వర" అని పేర్కొనబడినాడు, ఇందు భాషా విశేషములు కనిపించవు. కాని శకవర్ణాలు.

సర్వ — సర్వ్వ
చంద్రార్క — చంద్రార్క్క
స్థాయి — స్థాఇ. అదులు

కనిపించుచున్నవి. చిన్నాలు, మఱుతుర్లు, గొల్లవారు, అష్టాదశ ప్రజ, కరణాలు, కోమటివారు గానుగువారు, చాకలి, కుమ్మరి మున్నగు కులములవారు పేర్కొన బడుటవలన, వివిధ వృత్తుల నవలంబించువారు, అష్టాదశ ప్రజలు గ్రామమున నివసించు చుండిరనియు, వారు దానధర్మములకు సంబంధించిన కార్య కలాపములందు పాల్గొను చుండురనియు తెలయుచున్నది.

శాసన విషయము

ఈ శాసనమున మొదట కాకతి ప్రతాపరుద్రదేవ మహారాజు ప్రశంస కలదు. ఇందు కాకతి ప్రతాపరుద్రుడు "సమస్త భువనాధీశ్వర స్వయంభుదేవర శ్రీ పాదపద్మారాధక పరబల సాధక కాకతి పురవరాధీశ్వర కాకతియ్య ప్రతాపరుద్రదేవ మహారాజులు ఓరగంటి మొదలి పట్టణంబుగాను, సుఖ సంకథా వినోదంబుల పృథ్వీ రాజ్యము చేయుచుండంగాను" అని వర్ణింపబడినాడు. ఈ శాసనము శక సంవత్సరము 1238 ఆనందనామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి గురు వారము నాడీయబడినది. కందుకూరి అష్టాదశ ప్రజ, కరణాలు, కందుకూరి చెఱువుల వెనుక కాలువల ఊటనీను మఱుతురు చిన్నం, గొల్లవారు, కోమటివారు, గానుగవారు, కుమ్మరివారు, మున్నగువారు కలసి భూమిని దానమిచ్చినారు. రుద్ర సముద్రము వెనుక వ్రిత్తి నీరునేల రెండు కార్లు పండునట్టి పొలము నిచ్చిరి. శాసనాంతమున "సామాన్యోయం ధర్మ సేతు నృపాణాం" ఆది శ్లోకములున్నవి,

కాలనిర్ణయము

ఈ శాసనము శక సంవత్సరము 1238 ఆనందనామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి గురు వారము నాడీయబడినది. శక సంవత్సరము 1238 క్రీ.శ. 1316కు సమానము. కాకతి రెండవ ప్రతాపరుద్రుని కాలమున కందుకూరు గ్రామము వంగూరు విషయములో నుండెను, వంగూరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహబూబునగర మండలము కల్వకుర్తి తాలూకాలోనున్న గ్రామము. పూర్వము వంగూరు విషయముగా ప్రసిద్ధి చెందినది. కందుకూరు గ్రామము వంగూరునకు పదినైదు మైళ్ళ దూరములోనున్నది. ఈ ప్రాంతమున కాకతి రెండవ ప్రతాపరుద్రుని కాలపు శాసనము లచ్చటచ్చట కనిపించుచున్నవి. అప్పారెడ్డిపల్లి, చరికొండ, అమరాబాదు, ఉమామహేశ్వరము మున్నగు ప్రాంతములందు కాకతీయులకు సంబంధించిన శాసనములున్నవి. ఈ శాసనమున దానమీయబడినట్లు పేర్కొనబడిన భూములు, కందుకూరు చెఱువుల క్రిందనున్నట్టివి. కందుకూరు చెఱువులలోనికి కందుకూరు వాగునుండి కాలువలద్వారా నీరు వచ్చును. కాకతి ప్రతాపరుద్రుని కాలమున వివిధ ప్రాంతములను పాలించు సామంతులు, దండనాయకులు, ప్రజలు మహారాజు క్షేమముగోరి దేవాలయములకు భూములను దాన మిచ్చుచుండిరి. కందుకూరి అష్టాదశ ప్రజలు సోమనాథ దేవాలయమునకు భూములు దానమిచ్చు సందర్భమున ఈ శాసనమును వేయించి తమ భక్తిని ప్రకటించుకొనినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందుకూరు శిలాశాసనములు

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1. స్వస్తిశ్రీ సమస్త భువనాధీశ్వ
2. ర స్వయంభు దేవ దివ్యశ్రీ పా
3. ద పద్మారాధక అనుమకుండ పు
4. రవరాధీశ్వర కాకతియ్య ప్రతాపరు
5. ద్రదేవమహారాజులు ఓరుగల్లు
6. మొదలి పట్టనంబుగా సుఖ సంక
7. థా వినోదంబున పృథివి రాజ్యంబు
8. సేయుచుండంగాను స్వస్తిశ్రీ జా
9. త కాభ్యుదయ శకవరుషాలు
10. 1288 అగుసేంటి ఆనంద సంవత్స
11. ర జ్యేష్ఠ శుద్ధ 1 గు. కందుకూరి సో
12. మనాథ దేవర అంగరంగభోగానకు
13. కందుకూరి అష్టాదశ ప్రజను కరణా
14. లున్ను స్వామ్యనుమతానం పన్ను వి
15. డిచింది కందుకూరి చెఱువుల వెను
16. క కాలువల ఊట సర్వ్వాయవ నీరువేల
17. లాను స్తానమాన్యాల సహితము
18. ను ఉతురుని చిన్నం దేవ బ్రా
19. హ్మణ వృత్తులను మఉతురు
20. ని చిన్నం మగ్గాన చిన్నం మాల మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందుకూరు శిలా శాసనము

మొదటి ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కందుకూరు శిలా శాసనము



మొదటి ప్రక్క



రెండవ ప్రక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. గానను అడ్డుగు గొల్లవారు
2. డాందునను చిన్నఁబండు
3. దొరుజితానమతన చిన్నం
4. కాదుడివారు ఇందె చిన్నంగా
5. న్గవారు గానుగన చిన్నం దేవ గార
6. గు ఒకటి శాకులవారు రెండు చిన్నా
7. లు నడ్డుగు కనుమరోజులు రెం
8. డు చిన్నాలు వడ్డగోడులు రెండు
9. చిన్నాలు మంగణజులు రెండు చి
10. న్నాలు కుమ్మరి సారె చిన్నం చొప్పు
11. న పవిడ్లు రెండు చిన్నాలు నడ్డుగు
12. మాదిగులు రెండు చిన్నాలు నడ్డుగు
13. ఇడగులు రెండు చిన్నాలు నడ్డుగు
14. ఉప్పంచిన మున చిన్నం తూము
15. నాయఁ అమ్మకముబడి నెవ్వరు
16. హరి మడెముయ్యేడ అడ్డవట్టి
17. సుంఖాలవల్న రెండు మాడలు
18. తూఘునాయంవారు రెండు
19. మాడలు చొప్పున రెండు చిన్నాలు
20. నడ్డుగు రుద్రసముద్రమున
21. నేక ప్రవిత్తి నీరునేల ఇరుగారుం
22. బారు మణుతురు ఇంత వ
23. ట్టు ఆ చంద్రార్క స్థాఇగ ఇచ్చి
24. నది॥ అరిబడిని మాడలు సగ
25. వెలివొలాన ఆయబడిని
26. వన్య తూము అగసాలలు
27. కుం పమారజింతాం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రక్క

1. సామాన్యోయం ధర్మ్మ సేతు
2. నృపాణాం కాలే కాలే పాలనీ
3. యోభవద్భి సర్వ్వా నేతాన్భావిన
4. పార్థివేంద్రాన్భూయోభూయో
5. యాచతే రామచంద్రః॥ షష్టివర్
6. ష సహస్రాణి విజ్ఞశ్వన శతాని చ
7. వసంతి నరకేమా గే దేవద్రవ్యాప
8. హారిణా। స్వదత్తాంద్విగుణం పు
9. ణ్యం పరదత్తానుపాలనం పరదత్తా
10. ప హారేణ స్వదత్తం నిష్ఫలంభవే
11. త్। శాస్త్ర మనస్తుతి మహామ
12. స్త స్త పాతకినామసి దేవద్రవ్య పద
13. జన్తునిష్క్రిది ఇకే దాచన । స్వద
14. త్తాం పరదత్తంవా యోహరే
15. తనరాధమ ప్రాపయత్యాదు నర
16. కే రత్న శు - న్నక వింశతి॥ షష్టివర్ష
17. సహస్రాణి స్వర్గే తిష్టతిపాలక
18. ఆక్షేప్తాచానుమంతా చ తాన్యే
19. వనరకే వసేత్ భూయాదయం
20. భువన మంగళ నామధేయ రా
21. మశ్చ సంచాన భూదరపి సపన
22. య శ్రీ వీరరుద్ర నృపతే వనశం
23. క భూప్యా చూడామణి కృతచా
24. మాంశారజానబోనా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నెకల్లు శాసనము

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ తాలూకాలోని కన్నెకల్లు గ్రామము కాకతి రాజుల కాలమున ప్రసిద్ధిగన్న పట్టణము. నేడది పెద్దపూర సమితిలో గ్రామ పంచాయతీగల పెద్ద గ్రామము.

మిర్యాలగూడ - నాగార్జున సాగర్ రోడ్డుపై పేంపాడు ప్రక్కనుండి కన్నెకల్లు గ్రామము వరకు జిల్లా పరిషత్తు రోడ్డు కలదు. మిర్యాలగూడ నుండి కన్నెకల్లు గ్రామము చేరుటకు సర్వీసు కలదు.

కన్నెకల్లు గ్రామము ప్రాచీనమైనది. గ్రామము వెలుపల పెద్ద కోట యున్నది. కోటలో శిథిలమైన శివాలయము లున్నవి. కోట నానుకొని యున్న విశాలమైన ప్రాంతము పూర్వము పట్టణముగా వర్ధిల్లినట్లు తోచును. సుమారు అరమైలుదూరము వరకు శిథిల నగర చిహ్నములు కనిపించు చున్నవి. ఆ ప్రాంతమందే నాలుగు శిథిల శివాలయము లున్నవి. ఆ ఆలయముల నంటియే కన్నెకల్లు తటాక మున్నది. తటాకములో కొన్ని శిథిల మంటపముల ఛాయలు, స్తంభములు కనిపించు చున్నవి. శిథిలాలయముల ప్రాంతమున చెక్కు చెదరక నిలిచియున్న విగ్రహములున్నవి.

నల్లరాతితో మలచబడిన రెండు నందులు, శిల్పకళా శోభితములై యున్నవి. అందొక దానికి పదమూడు మువ్వలు గల పెద్ద గంటపట్టెడ ఎంతో అందముగా మలచబడినది. కొమ్మల చుట్టు పట్టెడ త్రాడు కలిగి కాళ్ళు మడచి కూర్చొని. శివాలయమున కభిముఖముగా నిశ్చల ధ్యానముతో నున్నట్లు కనిపించు నంది విగ్రహము చూపరుల నాకర్షించుచు, పూర్వ వైభవమును చాటుటకు నిలిచినట్లు కనిపించు చున్నది.

రెండవ నంది విగ్రహము మొదటిదానికన్న ఎత్తైనది. నల్లరాతితో మలచ బడినది ఈ నంది ముక్కు కుడి రంధ్రము, దాని పై భాగము విరిగిపోయినది. ఈ నందికి 24, 24 మువ్వల కన్న పెద్దగా కనిపించు గంటలతో పెద్ద గంటగల పట్టెడ ఒకే గంటగల పట్టెడ, పూసలు పట్టెడలు, కొమ్ముల క్రింద మూడు పట్టెడ త్రాళ్ళు మూపురముపై నుండి తోక క్రింది వరకు చక్కని నగిషీ పనిగల పట్టెడ త్రాడు, చూచుట కందముగ కనిపించు చున్నవి.

ఈ నందులకు చేరువలో ఒక శిలపై పడగవిప్పి తక్కిన శరీరమును మెలికలుగా చుట్టుకొని గంభీరముగ కనిపించు మహానాగము చెక్కబడిన శిలకు దగ్గరలో దేవీ విగ్రహము చెక్కబడిన శిల యున్నది. ఆలయమునకు చేరువులో శిథిలమైన ప్రాంతములందు భిన్నమైన పాన వట్టములు, శివ లింగములు కనిపించు చున్నవి. శిథిలమైన ఒక శివాలయము చెంత నల్లరాతిపై మహిషాసుర మర్దని చెక్కబడినది. ఈ విగ్రహము చూడ ముచ్చటగా నున్నది. ఇచట వీరగల్లు కలదు. ఈ విగ్రహము ప్రక్కన విల్లు ధరించి, దక్షిణ హస్తమున విల్లు, వామహస్తమున. అమ్ముధరించి యున్న మన్మధుడు, మన్మధుని నడుముపై చేయివేసి నిలిచిన రతీదేవి చెక్కబడిన రాయి క్రింద బడియున్నది. ఈ విగ్రహములు సర్వాలంకార శోభితములై యున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రామీణులు ప్రతి సంవత్సరము శ్రావణ మాసమున పూజించి జాతరలు చేయు ముత్యాలమ్మ విగ్రహము చిన్న గుడిలో స్థాపింప బడినది. విగ్రహము నిండ పసుపు కుంకుమతో బొట్లు పెట్టబడినవి. విగ్రహము చూచుటకు, గంభీరముగ నున్నది.

వామహస్తమున త్రిశూలము దక్షిణహస్తమున పరశువు నంటి ఆయుధము ధరించి నిలిచిన దిగంబర విగ్రహము చెక్కబడిన శిల, ఈ ఆలయ శిథిలముల కనతి దూరములో పడి యున్నది. ఒక శిథిల శివాలయము చెంత ఎత్తైన గణపతి విగ్రహ మున్నది. గణపతి విగ్రహము ఉదరము చుట్టు మహానాగము చుట్టబడినది. గణపతి కోరలు పెరికి వేయబడినవి. నల్లరాతితో మలచబడిన ఈ విగ్రహము చక్కని చెక్కడములతో వివిధాలంకారములతో శోభాయమానముగా నున్నది.

యుద్ధవీరుడు వామహస్తమున డాలు దక్షిణ హస్తమున పొడవైన బల్లెము ధరించి నట్లు ఆ బల్లెము చివర శత్రు సైనికుడు వ్రేలాడుచున్నట్లును చిత్రింపబడిన వీరగల్లు శిథిలాలయములకు చేరువలో నున్నది.

సప్త మాతృకలు, వారి వాహనములు. ఆయుధములు చెక్కబడిన శిల వినాయకుని విగ్రహమునకు ఏబది గజముల దూరములో నున్నది.

కన్నెకల్లు గ్రామమున భూమిలో మూడు పాళ్ళు క్రుంగిపోయిన దేవాలయమున్నది. ఇది విశాలమైన మంటపము కలిగియున్నది. గర్భగుడి, అంతరాళ మంటపము, మంటపము, ముఖ మంటపము కలిగి చక్కని శిల్ప సంపదతో కూడియున్న స్తంభములు కల ఈ ఆలయము జీర్ణావస్థలో నున్నది, ఈ ఆలయము భూమిలో పూడుకపోయి యుండుట వలనను, ఆలయము కనిపించనంతగా చుట్టు పెంటకుప్పలు, రాళ్లు, తుమ్మచెట్లు ఉండుట వలనను, తెలిసినవారు చెప్పుటనుబట్టి ఆలయమున్నట్లు గ్రహింప వీలగుచున్నది. ఈ దేవాలయము సైతము పశ్చిమ చాళుక్యుల కాలమున నిర్మించినట్టిదే.

ఆలయ కుడ్యములపై చెక్కబడిన రెండు శాసనములలో మొదటి శాసనారంభమున సూర్య చంద్రుల చిహ్నములు, శివలింగము చెక్కబడినవి. ఇది తెలుగు శాసనము, పదునాలుగు పంక్తులలో నున్నది. దేవాలయము నిర్మించి, శివుని ప్రతిష్ఠించిన, పిదప, దేవర అంగరంగ భోగ రూపదీప నైవేద్యాదులకు భూమి దాదమొనంగుచు వేయించిన శాసనము కానరాలేదు. శిథిల ప్రాంతమందు త్రవ్వించిన కన్నెకల్లు గ్రామమున మరికొన్ని ముఖ్యమైన శాసనములు బయలు పడవచ్చును.

మొదటి శాసనము పదునాలుగు పంక్తులలో తెలుగు వచనములో వ్రాయబడినది. ఈ శాసనము కాకతిరుద్ర కుమారునికి పుణ్యముగా వేయింపబడినది. సర్వార్థశాలిని, మల్లినాథదేవరకు అంగరంగ భోగాదులకు ఎఱంబల్లీ ఆడ్లవలనాను, రెండుకార్లు పండునట్టి భూమిని దానమిచ్చు సందర్భమును - పురస్కరించుకొని ఈ శాసనమును వేయించెను. ఈ శాసనమున పేర్కొనబడిన ఎఱ్ఱబల్లి - కన్నెకంటికి దగ్గరలో నున్న ఎఱ్ఱబల్లీ గ్రామము నేటికిని కనిపించు చున్నది. ఈ శాసనము క్రోధన సంవత్సరములో వేయింపబడినది.

రెండవ శాసనము కూడ క్రోధన సంవత్సరములో వేయింపబడినదే. ఇది ఆరు పంక్తులలో నున్న శాసనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రెండు శాసనములేగాక, కన్నెకంటి గ్రామము వెలుపల ఆంజనేయస్వామి దేవాలయమున తెల్లరాతిపై రెండు వైపుల నొక తెలుగు శాసనము చెక్కించబడినది. ఈ శాసన శిల రెండవ వైపుగల అక్షరములు చదుపుటకు వీలుగాకుండ చెదిరి పోయినవి.

కన్నెకల్లు గ్రామము పశ్చిమ చాళుక్య ప్రభువులకు సామంతులుగానున్న వంశీయులకు రాజధానిగా నుండెను. కాకతీయుల కాలమందును ఈ గ్రామము ప్రసిద్ధి కెక్కినదే. కాకతి రాజన్యుల దండనాథులు కాని, సామంతులుగాని కన్నెకల్లు గ్రామమున నివసించి, చుట్టుప్రక్కల ప్రాంతములను పాలించుచు ప్రభువులకు విధేయులై యుండిరని భావింప వచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నెకల్లు శాసనములు

మొదటి శాసనము

1. క్రోధన సంవత్సర చైయి
2. త్రి శుద్ధ 1 గురువారానా
3. స్వస్తిశ్రీ మన్మహా మండలే
4. శ్వర కాకతి రుద్ర కుమారు
5. నికి పుణ్యముగాను స్వస్తి
6. శ్రీమతు సర్వార్ద్ధశాలి
7. ను మల్లమంచి రాజుగారు
8. కన్నెకంటి మల్లినాథ దేవర
9. కు ఎఱంబల్లి అడ వలనామ
10. సుఖు సేసి యె గాఅపక గ
11. ంప సహితముగాను ఈ దేవ
12. ర అంగ రంగ భోగానకు ఈచు
13. వారు దీని ళేదని వారి
14. కి దోశ (ష)ము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'సిరికొండ' కోట, ఆలయములు మంటపముల దృశ్యము



సిరికొండలోని నారాయణ దేవర ఆలయము.
వేణుగోపాలస్వామి ఆలయమని నేడు పిలువబడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri







కన్నేకల్లు - నాగరాజు



ఆలయకుడ్య శిల్పము.

కన్నేకల్లు శిలా శాసనము

సప్తమాతృకలలో ముగ్గురు



కన్నేకల్లు, నాగినులు, గణపతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ శాసనము

1. కోధిన సంవత్సర చైత్ర శు 1 లు గురు
2. వారాన ఇతఅ ఎఱ్ఱగూరయ భ
3. క్తుండు తాడ్లవల్న మల్లి నా.
4. త దేవర భోగానకుంమా
5. డ చెఱకు మారయకు బొ
6. ల్లయకు పుణ్యముగాను—

ఆంజనేయ స్వామి ఆలయ శాసనము

మొదటి ప్రక్క

1. వికారిసంవత్సర చైత్ర శుద్ధ
2. పంచమి గురువారమున స్వస్తి
3. శ్రీ గణపేశ్వర దేవరకు మగు
4. —బంలయ కనవరి దేవుండు
5. నీరు నే
6. ల మఱుతురు 1 అమపల క
7. లువ నీరు సమఱుగ 1 వెలి పొ
8. లము ఖ 1 కంద...—
9. ———
10. ———

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శనిగరం శిలాశాసనము

శాసనము

శనిగరం చెఱువు అలుగుప్రక్క చెఱువు కట్టమీద కట్టమైసమ్మ గుడికి ఎదురుగా గోలకొండ నవాబగు అబ్దుల్లా కుతుబ్షా కాలమున వేయింపబడిన శిలాశాసన మున్నది. ఈ శాసనము శనిగరం పెద్ద చెఱువు పొర్లు మత్తడి లేక అలుగు కట్టించిన సందర్భమున వేయింపబడినది. శాసనము శక సంవత్సరము 1786 అనగా క్రీ.శ. 1864 లో వేయింపబడినట్లున్నది. కాని గోలకొండ రాజ్యము కీ.శ. 1687లో మొగలు సామ్రాజ్యమున చేర్చబడినది. శాసనమును చెక్కిన శిల్పి శ. సం. 1786 ను. 1586 కు బదులుగా చెక్కినట్లు భావింపవచ్చును. శ.సం. 1586 క్రీ.శ. 1664కు సమానము. కావున శ.సం. 1586. అబ్దుల్లా కుతుబ్షా పరిపాలించిన కాలమునకు సరిపోవుచున్నది.

బహమనీ సామ్రాజ్యము మహమూదు సుల్తానుతో విచ్ఛిన్నమై బీజపూరు, అహమ్మద్ నగర్, గోలకొండ, బెరారు. బీదరు రాజ్యములుగా నేర్పబడినది. క్రీ. శ. 1518లో మలిక్ కులీకుతుబుల్ముల్క - సుల్తాన్ కులీ కుతుబ్షా అను పేరుతో రాజై గోలకొండ రాజ్యమును. పాలించుచు, గజపతులనోడించి, రాచకొండ, దేవరకొండ దుర్గములను జయించెను. కాని విజయ నగరాధీశుడగు శ్రీకృష్ణదేవరాయలచే నోడిపోయెను. ఇతని పరిపాలనా కాలము క్రీ. శ. 1518-1543. తరవాత ఇతని కుమారుడు జంషీద్ కుతుబ్షా క్రీ.శ. 1543-1550 వరకు పాలించెను. జంషీద్ కుతుబ్షా తరువాత సుభాన్ కుతుబ్షా రాజయ్యెను. కాని జంషీద్ కుతుబ్షా తమ్ముడును, సుభాన్ కుతుబ్షాకు పినతండ్రియు నగు ఇబ్రాహీం కుతుబ్షా విజయనగరమున కేగి అళియరామరాజు సహాయమున గోలకొండ రాజ్యమాక్రమించి క్రీ. శ. 1550-1580 వరకు పాలించెను. ఇత డాంధ్ర భాషాభిమాని. తెలుగు కవులను పోషించెను, ప్రజాసౌకర్యము లేర్పఱచెను తల్లికోట యుద్ధమున రామరాజు మరణింప ఇబ్రహీం కుతుబ్షా పరిసర రాజ్యములను జయించి గోలకొండ రాజ్యమును విస్తరింపజేసెను. ఇతడనేక పండితులను పోషించెను. మసీదులను కట్టించెను.

ఇబ్రహీం కుతుబ్షా అనంతర మాతని కుమారుడు మహమ్మద్ కులీకుతుబ్షా రాజయ్యెను ఇతడు రాయలసీమ తూర్పు భాగమును జయించెను. ఈ రాజు భాగ్యవతి అను ప్రియురాలి పేర భాగ్యనగరమును నిర్మించెను. భాగ్యనగరమే నేటి హైదరాబాదు నగరము. క్రీ.శ. 1599లో కులీ కుతుబ్షా తన కుమారుడగు హైదర్ పేర భాగ్యనగరమునకు హైదరాబాదు అను పేరు పెట్టెను. ఇందు చార్మీనార్ మక్కామసీదు మొదలగు కట్టడములను నిర్మించెను. ప్రజలకు నీటివసతి కల్పించెను.

మహమ్మద్ కులీ కుతుబ్షా తరువాత అతని సోదరుని కుమారుడు మహమ్మద్ కుతుబ్షా గోలకొండ నవాబయ్యెను. ఇతని పరిపాలన కాలము కీ. శ. 1612-1626 అటుపిమ్మట అబ్దుల్లా కుతుబ్షా సుల్తానయ్యెను. ఇతడు క్రీ శ. 1626 లో రాజ్యమునకువచ్చి సుమారు నలుబది సంవత్సరములు గోలకొండ రాజ్యమును పాలించెను. నేటి ఆంధ్రప్రదేశ్ ప్రాంతమంతయు ఈ సుల్తాను అధీనమందుండెను. ఇతని మంత్రి రాజ్యతంత్రజ్ఞుడైన మీర్ జుమ్లా. ఇతడు ఢిల్లీ చక్రవర్తుల కొలువులో నుండి దక్కను చేరి గోలకొండ రాజ్యమునకు మంత్రి యయ్యెను. రాజుతో ఇతనికి సరిపడలేదు. ఔరంగజేబు కుమారునితో మీర్జుమ్లా కుట్రచేసి గోలకొండ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజ్యమును మొగలుల వశముచేయ బూనెను. సమయము కనిపెట్టి ఔరంగజేబు దండయాత్ర గావించి గోలకొండనవాబు తనకు సామంతుడుగా నుండునట్లు చేసెను.

అబ్దుల్లా కుతుబ్‌షా అనంతర మాతని అల్లుడు అబుల్ హసన్ కుతుబ్‌షా రాజయ్యెను. కాని క్రీ. శ. 1687 లో ఔరంగజేబు గోలకొండను ముట్టడించి జయించి మొగలు సామ్రాజ్య మున చేర్చెను. ఇంతటితో గోలకొండ రాజ్యమంతరించెను.

శాసనము - ఆకారాదికములు

శనిగరం చెఱువు కట్టమీద ఉన్న ఈ శాసనము పొడవు 4 అడుగులు, వెడల్పు ఒక అడుగు, శాసనము తెలుగు భాషలో వేయింపబడినది. కాని ఇందు ఉరుదు పదము లెక్కువగా నున్నవి. గోలకొండ నవాబుల పరిపాలనాకాలమున వెలసిన తెలుగు శాసనము లన్నింటిలోను ఉరుదూ పదములు, అన్యభాషా పదములు విశేషముగ నున్నవి. శాసనము తెల్లరాతిపై చెక్క బడినది. శాసనాక్షరము లున్నంతవరకు శాసనశిల నునుపుగా చెక్కబడినది. శాసనము రెండు ప్రక్కల మాత్రమే చెక్కబడినది. శాసన శిల పై భాగమున 'శ్రీ' గుర్తును తరువాత అడ్డుగీతను చెక్కబడినవి. శనిగరం చెఱువు చాలా పెద్దది. ఈ చెఱువు క్రింద సుమారు 500 ఎకరముల భూమి సేద్యమగుచున్నది. మూనేరు నదికి ఉపనదియైన పెద్దవాగు లేక శనిగరం వాగుపై ఈ చెఱువు నిర్మింప బడినది. చెఱువునిండిన పిదప నీరు పొర్లిపోవుటకు వీలుగా మత్తడి, లేక కతువ లేక అలుగు నిర్మింపబడినది. శనిగరం చెఱువు పొర్లు మత్తడి, దేవాలయముల రాతితో నిర్మింపబడి నది. చెఱువు నిర్మించిన ప్రాంతమున ప్రాచీనదేవాలయము లుండెను. అవి శిథిలముకాగా, ఆ దేవాలయముల స్తంభములతోను, రాతితోను అలుగు నిర్మింపబడినది, ఆ ప్రాంతమున దేవాలయ శిథిల చిహ్నములున్నవి. చెఱువులో అలుగు దగ్గర శిథిల దేవాలయ చిహ్నములు కనిపించుచున్నవి, దేవాలయముల అడుగులు పునాదులు, స్తంభములు కనిపించుచుండుట వలన ఆ ప్రాంతమున పూర్వము శనిగరంపట్టణ ముండియుండునని భావింపవచ్చును.

శాసనారంభమున సూర్యచంద్రుల చిహ్నములు చెక్కబడినవి. శాసనము 34 పంక్తు లలో చెక్కబడినది. మొదటి ప్రక్క 16 రెండవ ప్రక్క 18 పంక్తులును ఉన్నవి. తెలంగాణ మున పెద్ద పెద్ద చెఱువులు నిర్మింపబడినచోట్లు పూర్వము ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రములు, నగరములు, దేవాలయములు శిథిలములైన ప్రాంతములందు తటాకములు నిర్మింపబడినవి. ప్రసిద్ధమైన స్థలము లెల్లప్పుడు ప్రజాహిత కార్యముల కుపయోగపడుచుండును. తెలంగాణమున ఓరుగల్లు మండలమునన్నున్న ప్రాచీన తటాకములలో పాకాల, రామప్ప. లక్నావరం; ధర్మసాగరం ముఖ్యమైనవి. చారిత్రక దృష్టితో చూచినను ఆ ప్రాంతములు ముఖ్యమైనవే. అల్లే నల్లగొండ మండలమున ఇంద్రపాలనగర శిథిల ప్రాంతమున ఆసఫ్‌నహర్ రిజర్వాయరు. పానుగల్లు సమీపమున ఉదయ సముద్రము, ప్రొద్దుటూరు ప్రాంతమున నగం కతువ పేర్కొనదగినవి. నాగార్జునసాగర్, శ్రీశైలము, పోచంపాడు ప్రాంతములు, చరిత్ర ప్రసిద్ధి గన్నట్టివే. ఈ శాసన మున్న ప్రాంతము పూర్వము మహా సామంతాధిపతులకు రాజధాని నగరముగ వర్ధిల్లి యుండును.

లిపి

ఈ శాసనమున పదునేడవ శతాబ్ది ఉత్తరార్థమున తెలుగుదేశమున వాడుకలో నున్న లిపి వాడబడినది. నేటి తెలుగు లిపికి సన్నిహితముగానున్న ఈ శాసన లిపిలో 'ఱ' వాడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడినది. అవసరము లేనిచోట్ల ద్విత్వాక్షరములు వ్రాయబడినవి. శాసనము చిన్నది. శాసన విషయముకూడ కొద్దిది, ఈ క్రింది పదములు గమనింపదగినవి.

శకవర్ష బదులు — శకవర్షః
ప్లవంగ — ప్లవంగ్గ
సంవత్సర — సంవ్వత్సర
కట్టించిన — కట్టించ్చిన
పొర్లు — పొలుః
బ్రాహ్మణ — బ్రాంహ్మణ
నడిపించవలె — నడిపించ్చవలె

భాష

ఈ శాసనము తెలుగు భాషలో వేయింపబడినది. శాసనారంభమున గాని, శాసనాంతమున గాని, వ్యాస గీతా శ్లోకములుగాని. సుత్తి శ్లోకములుగాని లేవు. శాసనమున ఉరుదూ పదము లెక్కువగా నున్నవి. ఆయా పదముల కర్థములీ క్రింద నీయబడుచున్నవి.

1 హజరతి సులుతాను = హజరత్ సుల్తాన్.
హజరత్ = ప్రభువునకుగాని గొప్పవానికిగాని చెప్పబడెడు బిరుదు.
సుల్తాన్ = రాజు లేక ప్రభువు
2 అబుల్లా కుతుబ్ శాహ = అబ్దుల్లా కుతుబ్ షాహ = గోలకొండ నవాబు
3 ఫర్మాను = ఫర్మాన్. రాజాజ్ఞ
4 సైదుముజాఫరు = సైదు (సయ్యద్) ముజఫర్ = వ్యక్తి పేరు
5 సరిఖెలు = సర్కిల్ = సరిఖైల్ = ఇష్టుడు = అనుగు
6 శాహి = శాహ్ = షాహ్ = ప్రభువు
శాహి = గొప్ప
7 శలవు = సెలవు = ఆజ్ఞ
8 మెహది బెనుహావలుదారు = ఒక సైనికోద్యోగి లేక కరగ్రాహి = ఆరణాధిపతి
9 దివాణం = న్యాయస్థానము లేక ప్రభుత్వములు
10 శిపాయి = సిపాయి = సైనికుడు
11 హొన్నులు = బంగారు నాణెము
12 స్న = సన్ = సంవత్సరము
13 ఆలపు = వెయ్యి

శాసన విషయము

ఈ శాసనము శనిగరం పెద్దచెరువు పొర్లు మత్తడి కట్టించిన సందర్భమున వేయింపబడినది. శాసనము క్రీ. శ. సం. 1586 ప్లవంగ సంవత్సర శ్రావణ మాసమున వేయబడినది. హజరత్ సుల్తాను అబ్దుల్లా కుతుబ్ షా ఫర్మాను సెలవున సైదు ముజాఫరు శనిగరం చెఱువుకట్టమీద శాసనశిల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేయించెను. ఇందు మత్తడి నిర్మాణమునకు 540 హొన్నులు ఖర్చైనట్లు తెలుపబడినది. నరసింహ క్షేత్రమున దేవబ్రాహ్మణ వృత్తులు ముప్పది పెట్టబడినవి. ఈ శాసనము 1070 ఫసలీలో వేయింప బడినది. ఎవ్వరు ప్రభుత్వము చేసినా ఈ ధర్మము నడపింపవలెనను కట్టటి చేయబడినది.

కాల నిర్ణయము

శాసనారంభమున "వర్తమాన వ్యవహార చాంద్రమాన శాలివాహన శకవర్ష 1788 అగు ప్లవంగ్గ నామ సంవత్సర శ్రావణ మా॥సం॥" అని చెక్కబడినది. ఇందు శా॥ శ. 1586 కు బదులు 1786 వ్రాయబడినది. అబ్దుల్లా కుతుబ్షా పరిపాలనా కాలము, క్రి. శ. 1626-1672 శ.సం. 1566. క్రీ.శ. 1664 కు సమానమగును. కావున శాసనమున పేర్కొనబడిన శ. సం. 1786 క్రీ.శ. 1864 కు సమానము. అప్పటికి గోలకొండ రాజ్యము పతనమై 177 సంవత్సరము లగుచున్నది. కావున శాసన లేఖకుని పొరపాటువలన 1586 కు బదులు 1786 వ్రాయబడినది.

***

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శవిగరం శిలా శాసనము

అబ్దుల్లా కుతుబ్షా - శాసనము

శాసనము - మూలము

మొదటి ప్రక్క

1. వ ర్తమాన వ్య
2. వ హార చాంద్ర
3. మాన శాలివా
4. హన శకవర్ష
5. 1786[1] అగుష్ల
6. వంగ్గ నామ సం
7. వ్వత్సర శ్రావణ
8. మాసం 1 హిజి
9. రతి సులుతా
10. ను అబ్దుల్లా కు
11. తుబు శా హ
12. ఫర్మాను శల
13. వున సైదు ము
14. జాఫరు సరిఖే
15. శాహి కా
16. ర కిర్దుగ నను

---

1. 1586.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రక్క

1. కట్టించిన శన్గరం
2. పెద్ద చెరువు పొలుజ
3. మ త్తడి మెహది బె
4. ను హ వాలుదారు దివా
5. ణం శిపాయి హార కా
6. రాయర్కను కట్టించి
7. న లెఖ్ఖ హొన్నులు 540.
8. ను॥ స్న సమాను జు
9. తై ను అలపు స్న 1070
10 య నరసింహ క్షేత్ర
11, మున దేవబ్రాంహ్మణ
12. ధర్మ వృత్తులు ము
13. ప్పయి వీలై నె యవ్వ
14 రు ప్రభుత్వం చేసి
15. నా నడిపించ్చవలె
16 రాజా విభవ
17. ధర్మో జయతు
18. శవణతాం।।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథములు

1. Andhra Pradesh Government Archaeological Series.
2. Annual Report of the Archaeological Survey of India.
3. Annual Report of the South Indian Epigraphy.
4. Copper Plate Inscriptions of Andhra Pradesh Government Museum of Hyderabad.
5. Epigraphia Carnatica.
6. Early Dynasties of Andhra Desa.
7. Early History of India
8. Epigraphia Indica.
9. Epigraphia Indo Moslemica.
10. Epigraphical Report.
11. Guptha Inscriptions (Central India Inscriptions)
12. Hyderabad Archaeological Series.
13. History of Orissa.
14. Indian Antiquary.
15. Indian Coins.
16. ndian Inscriptions.
17. Journal of Andhra Historical Research Society!
18. Journal of Bengal Oriental Research Society
19. Journal of Bombay Branch of Asiatic Society.
20. Journal of Indian History.
21. Madras Journal of Literary Society.
22. Report of Archaeology Department His Exaulted Highness of Nizam's Dominions
23. Select Inscriptions.
24. South Indian Inscriptions.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. అనుమకొండ శాసనము
2. ఆంధ్రుల చరిత్ర.
   ఆంధ్ర పత్రిక సంవత్సరాది సంచిక
4. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక
5. కళింగదేశ చరిత్ర
6. కల్యాణీ చాళుక్యుల శాసనములు
7. తెలంగాణ సాసనములు
8. పండితారాధ్య చరిత్ర
9. భారతి.
10. వేయి స్తంభాలగుడి శాసనము
11. శారద.
12. శివతత్త్వసారము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Date

DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar